# హిందూమత పవిత్ర గ్రంథం



- హిందూ మతపు పుట్టుపూర్వోత్తరాలు
- హిందూ మతపు ప్రాథమిక సూత్రాలు
- స్మృతిశాస్త్రం – తరచూ వినిపించే ప్రశ్నలు
- హిందూమతం & వేదమంత్రాలు
- కృష్ణుడు & భగవద్గీత శ్లోకాలు
- దైనందిన ప్రార్థన
  – ప్రతి హిందువు నిర్వహించవలసినది
- భజన – భగవంతుని కీర్తించటం
- స్వర్గం & నరకం
- విగ్రహారాధన
- కులవ్యవస్థ
- మనుస్మృతి
- ఉపనిషత్‌లు
- భగవాన్ మహావీరుడు
- శంకరాచార్యుడు
- స్వామివివేకానందుని వేదాంతం



నన్ను భూమికి పంపిన భగవంతుడు నాలోనే ఉన్నాడు; ఆ ఈశ్వరుడు యీ జీవిత పోరాటాన్ని నిర్వహించడంలో నన్ను ఒంటరిగా వదలి వేయలేదు.

– వేదం

అపౌరుషేయత్వానికి లొంగిపోకు. హీనమైన దుర్బల హృదయత్వాన్ని విసర్జించి, సన్నద్ధతను సంతరించుకో. నీ శత్రువులను వధించు. ఇదే ధర్మం.

– భగవద్గీత

గోవు ఎన్నడూ అబద్ధమాడదు, రాయి ఎన్నడు దొంగతనం చేయదు. అయినప్పటికీ గోవు, గోవుగానే, రాయి, రాయిగానే ఉంటాయి. మానవుడు దొంగతనం చేస్తాడు, అబద్ధాలు చెబుతాడు, కాని మానవుడే దేవతగా, అనగా భగవంతునిగా మార్పు చెందుతాడు. ఆనందాన్ని అనుభవించని పక్షంలో పరిత్యాగం ఆవిర్భవించదు; తొలుత ఆనందాన్ని అనుభవించు, పిమ్మట పరిత్యాగాన్ని అలవర్చుకొనవచ్చు.

– ఉపనిషత్

నీవు గృహస్థువు; ఎవరైనా నిన్ను చెంపమీద కొడితే, నీవు దానికి ప్రతిగా కంటికి కన్ను, పంటికి పన్ను తొలగేటట్లు ప్రత్యర్థిపట్ల వ్యవహరించని పక్షంలో, నీవు వాస్తవంగా పాపివి అవుతావు.

– మను, VIII, 350

వీరులు మాత్రమే ప్రపంచాధిపత్యాన్ని సాధిస్తారు. అందువల్ల నీ వీరత్వాన్ని ప్రదర్శించు; పరిస్థితులకు అనుగుణంగా నీ ప్రత్యర్థిపై విజయం సాధించేందుకు చతుర్విధ రాజకీయసూక్తులైన సామరస్యం, ప్రలోభం, విగ్రహం, బహిరంగయుద్ధం లాంటి వాటిని వినియోగించు. అప్పుడు నీవు ప్రత్యర్థిపై విజయం సాధిస్తావు, నీవు ధార్మికుడివవుతావు. (ఋజువర్తనుడు)

– స్మృతిశాస్త్రం

'సుగుణం' అన్నపదం 'వీరోచితాన్ని' సూచించే 'వీరుడు' అన్న పదాన్నుండి ఆవిర్భవించింది; పురాతన కాలంలో ఉత్తమవీరుడు మహోన్నతమైన సుగుణిడిగా పరిగణింప బడేవాడు.

– స్వామివివేకానంద

# హిందూమత పవిత్ర గ్రంథం

హిందూమత పుట్టుపూర్వోత్తరాలు • హిందూమతపు ప్రాథమిక సూత్రాలు • స్మృతిశాస్త్రం • తరచూ వినిపించే ప్రశ్నలు • వైదిక విశ్వాసపు హిందూమతం & వేదమంత్రాలు • కృష్ణభగవానుడు, భగవద్గీత, భగవద్గీత శ్లోకాలు • దైనందిన ప్రార్థన – ప్రతి హిందువు నిర్వహించవలసినది • భజన – భగవంతుని యశస్సును కీర్తించటం • స్వర్గం, నరకం • విగ్రహారాధన • కులవ్యవస్థ • మనుస్మృతి • ఉపనిషత్‌లు • విష్ణువు దశావతారాలు • భగవాన్ మహావీరుడు • శంకరాచార్యుడు • హిందూ సన్యాసి స్వామి వివేకానందుడు – అతని వేదాంతం • ముఖ్యమైన హిందూమత పదాల అర్థం.

హిందూ మత, ధార్మిక సంస్థ

# విషయ సూచిక


పేజి నెం.

1. హిందూమత పుట్టుపూర్వోత్తరాలు .................. 6
2. హిందూమతపు ప్రాథమిక సూత్రాలు .................. 10
3. స్మృతిశాస్త్రం-తరచు వినిపించే ప్రశ్నలు .................. 12
4. వైదిక విశ్వాసపు హిందూమతం .................. 48
5. వేదమంత్రాలు .................. 52
6. కృష్ణభగవానుడు, భగవద్గీత .................. 83
7. భగవద్గీత శ్లోకాలు .................. 91
8. దైనందిన ప్రార్థన - ప్రతి హిందువు నిర్వహించవలసినది .................. 105
9. భజన-భగవంతుని యశస్సును కీర్తించటం .................. 110
10. స్వర్గము & నరకము .................. 111
11. విగ్రహారాధన .................. 113
12. కుల వ్యవస్థ .................. 118
13. మనుస్మృతి .................. 126
14. ఉపనిషత్‌లు .................. 129
15. విష్ణువు దశావతారాలు .................. 131
16. భగవాన్ మహావీరుడు .................. 135
17. శంకరాచార్యుడు .................. 136
18. హిందూసన్యాసి స్వామి వివేకానందుడు & ఆయన వేదాంతం .................. 139
19. ముఖ్యమైన హిందూమత పదాలకు అర్థం .................. 143

# రచయిత తొలిపలుకులు

"హిందూమత పవిత్ర గ్రంథం" అనబడే ఈ రచన హిందూ పవిత్ర గ్రంథాల అవలోకనం. ఇది విస్తృత హిందూ మత సాహిత్యం నుండి సేకరించటానికి చేసిన కృషి ఫలితం. దీనిలో మముక్ష హిందువుకు దైనందిన ఈశ్వర ప్రార్థనలో అవసరమైన ముఖ్య సుభాషితాలు పొందుపరచబడ్డాయి. వీటిని పవిత్ర గ్రంథాల నుండి సేకరించటం జరిగింది. ఎవరి దగ్గరైనా హిందూ మతసంబంధమైన మౌలిక, ప్రామాణిక రచనలు ఉంటే వాటిని ప్రచురణకర్తకు పంపిస్తే తదుపరి ముద్రణల్లో చేర్చటానికి వీలుంటుంది.

సనాతన ధర్మం, చాలామంది ఋషులు, మునుల దివ్యసందేశాల ద్వారా మానవాళికి ఈశ్వరుడందించిన కానుక. ఇతర మతాలన్నీ వ్యక్తిగత ప్రతేకాకర్షణ పైన, మద్దతుదారుల ప్రాతిపదికను పెంపొందించుకొంటూ, యితర ఆధ్యాత్మిక మార్గాలను గుర్తించకుండా మనుగడ కొనసాగిస్తుంటే, హిందూమతంలో మాత్రం తద్భిన్నంగా ఉదార సంప్రదాయం ఉంది. కానీ హిందూ మతానుయాయులకు, కుహనామతాంధుల జోక్యానికి తావులేకుండా అర్చనను తమ యిష్టం వచ్చిన రీతిలో నిర్వహించుకొనటానికి సంపూర్ణమైన స్వేచ్ఛ ఉంది. ఈ గ్రంథం అశేష మానవాళి ప్రయోజనాన్ని ఆకాంక్షిస్తూ ఈశ్వరానుగ్రహంతో రచింపబడింది. ఈ రచన ద్వారా రచయిత ఎలాంటి కీర్తి ప్రతిష్ఠలనాకాంక్షించటం లేదు.

భగవంతుడు ఈ గ్రంథ పాఠకులకు సచ్చిదానందాన్ని, వారి వారి నిజ జీవితాల్లో విజయాన్ని ప్రసాదించు గాక!

ప్రొఫెసర్ డా. సత్యజిత్ చక్రబర్తి
ధర్మకర్త
హిందూ మత, ధార్మిక సంస్థ

# అనువాదకుని మనవి

ఈ రచనను తెనిగించటం చాలా క్లిష్టమైన పని. అయినా నా ఓపినంత మేరకు ప్రయత్నించి పూర్తి చేశాను. ఇందులో లోపాలుండవచ్చు, తెలియజేస్తే వాటిని సరిచేసుకొంటానని మనవి చేస్తున్నాను.

నాకు యీ అనువాదం చేసేందుకు అవకాశం కల్పించిన డా. చేకూరి రామారావు గారికి, వారి మిత్రులు శ్రీ పి.యస్. రెడ్డి గారికి, ప్రొ.డా. సత్యజిత్ చక్రబర్తి గారికి, శ్రీ కె. రాజీవ్ లాల్ గారికి కృతజ్ఞతాభివందనాలు.

ఈ అనువాద నిర్వహణలో సలహాలనిచ్చిన శ్రీ కె.వి. పూర్ణేశ్వరరావు గారికి నేను సదా ఋణగ్రస్తుణ్ణే.

అనువాదం చేసే సమయంలో అన్ని విధాల నాకు సహకరించిన నా జీవన సహచరి, శ్రీమతి ఎం.యస్. రాజ్యంకు; కొంచెం ఆలస్యంగానైనా, చక్కగా డి.టి.పి. చేసి యిచ్చిన చి. విజయ్ శేఖర్‌కు నా కృతజ్ఞతలు.

– ఎం.వి. చలపతిరావు

# హిందూ మతం పుట్టుపూర్వోత్తరాలు

హిందూమతానికి 20,000 సంవత్సరాల ఉనికి ఉంది[1]. అది మానవ నాగరికతలో అవిర్భవించిన మొదటి మతం. ఈశ్వరుని ఉపదేశాలు ప్రపంచానికి అందించిన వారు ముగ్గురు ప్రవక్తలు[2]; వారు మధ్య భారతదేశపు బ్రహ్మ, దక్షిణ భారతపు విష్ణువు, (నారాయణుడు, వేంకటేశ్వరస్వామి లేక బాలాజీ అని ప్రసిద్ధిచెందినవారు), ఉత్తర భారతంలోని కాశ్మీరపు మహేశ్వరుడు. (ఆయనను శివుడని, రుద్రుడని, శంకరుడని కూడా అంటారు) ఈ త్రిమూర్తుల ఆదేశాలు చాలా శక్తివంతమైనవి; వారి కృషి చాలా విస్తారం; దానిని పురస్కరించుకొని వారి సందేశాలు భారత ఉపఖండాన్ని, యింకా చాలా దేశాలను ప్రభావితం చేశాయి. ఎలాంటి ప్రసార సాధనాలు లేని ఆ పురాతన కాలంలో వారి సందేశాలు విస్తారంగా వ్యాప్తి చెంది సనాతన ధర్మంగా నెలకొన్నాయి.

ఈ ముగ్గురు మహాపురుషులను ఆదిదేవతలంటారు; యీ ముగ్గురు తర్వాతికాలంలో హిందూమతంగా ప్రసిద్ధిచెందిన సనాతన ధర్మానికి ప్రధాన ప్రతిపాదకులు. వారు వేదాలను ఆవిష్కరించారు.

హిందూమతం ఒక గ్రంథ ఆధారం కాదు; అలాగే దాని ఆవిర్భావం ఏ మానవ వ్యక్తికీ సంబంధించింది కాదు. హిందువులు వేదాలను అపౌరుషేయాలంటారు — అంటే ఏ పురుషుడు, మానవుడు వాటిని రచించలేదని, భగవంతుని వాక్కులను వ్యాప్తి చేయటంలో మానవుడు ఉపకరణం మాత్రమే అని అర్థం.

హిందూమతం అన్న పేరు సింధునది తూర్పుతీర ప్రాంతంలో నెలకొన్న నాగరికతను వర్ణించేందుకు మధ్యఆసియా వారు వాడిన పేరు. వాళ్లు 'స' శబ్దాన్ని 'హ'గా పలికేవారు; అందువల్ల సింధునది తీర ప్రాంతవాసులను హిందువులనేవారు. వాళ్లు భారతదేశం మీద దండయాత్రలు చేసి యీ దేశ పాలకులయ్యారు; వాళ్లు పెట్టిన పేరు ప్రజాదరణ పొందింది. క్రీ.పూ.4500 నుండి 3500 మధ్య భారతదేశ వాయవ్యసరిహద్దు, అశ్వారూఢులైన ఆక్రమణదారుల దాడులకు గురైంది. క్రమంగా వాళ్లు చాలా ప్రాంతాలపై దాడిచేసి, వాటిని జయించారు.

హిందూమతపు మొదటి పేరు సనాతన ధర్మం; దాని ప్రధానతత్త్వ సూత్రాలే వైదిక మతానికి ప్రాతిపదిక. దండయాత్రలు చేసిన వారిగా, పాలకులుగా భారతదేశం వచ్చిన వారు క్రమంగా స్థానిక జనాభాలో కలిసిపోయి, హిందూ వేదాంతపు ప్రాథమిక సూత్రాలను అనుసరించి, వారి విదేశీ వ్యక్తిత్వాన్ని కోల్పోయారు.

హిందువులు భగవంతుని ఈశ్వరుడని పిలుస్తారు. ఈశ్వరుడు సర్వోన్నత వ్యక్తి; ఆయన పరిపూర్ణుడు, సర్వవ్యాపి, శాశ్వతుడు; ఆది, అంతం లేనివాడు; రూపం, రంగులేనివాడు; వర్ణనాతీతుడు. ఆయన సర్వశక్తిమంతుడు; తన అభీష్టాలను నెరవేర్చుకొనేందుకు ఆయనకు ఎలాంటి సేవకులు అవసరం లేదు.

ఈశ్వరుడు మహాపురుషులను తన ఔన్నత్య ప్రదర్శన కొరకు, సృష్టి ప్రయోజనం కొరకు భూమి మీదున్న విభిన్నప్రాంతాలకు మానవ రూపంలో పంపుతాడు. ఈ మహాపురుషులను కొన్ని భారతీయ భాషల్లో దేవతలు అంటారు.

భక్తులు ఈశ్వరుని గురించి ప్రార్థనలు చేసి, దేవాలయాల్లో దేవతల జీవితం, కార్యకలాపాలు, బోధనలను గురించి ఉత్సవాలు జరుపుకొంటారు. దేవతలు ముఖ్యంగా అతీంద్రియ శక్తులు గల మానవులు. అయినప్పటికీ వారి అవతారాల చారిత్రకకాలం, సామాజిక పరిస్థితులు, భౌగోళిక ఉనికితో పెనవేసుకొని ఉన్నాయి.

సాధారణ మానవులు దేవాలయాల్లోని రూపాలను పూజిస్తారు. దేవతా రూపం భక్తునికి పూజ్యనీయమైన వస్తువేకాక, అది ఈశ్వరుని గురించిచేసే గాఢమైన ప్రార్థనలకు ఏకాగ్రతా కేంద్రం అవుతుంది.

వేదాలను చదివి, అర్థం చేసుకొన్న వ్యక్తికి, అనగా మతపరమైన వేదాంతపు అంతరార్థాన్ని గురించి పరిజ్ఞానం గల వ్యక్తికి విగ్రహారాధన అవసరం లేదు. అతడు లేదా ఆమె ఈశ్వరుని నిజస్వభావాన్ని ముందే పూర్తిగా అవగాహన చేసుకోవటం వల్ల విగ్రహారాధన నిరర్థకం అని భావిస్తారు.

ఈశ్వరుడొక్కడే ప్రార్థనార్హుడు. ఈశ్వరుడు సర్వవ్యాపి, సర్వశక్తిమంతుడు; భౌగోళిక హద్దులు లేక సౌరవ్యవస్థ ఆయన శక్తిని నియంత్రించలేవు. మానవులందరు ప్రార్థనలతో, కర్మకాండలతో ఆయనను చేరుకొంటారు.

సనాతన ధర్మపు ప్రారంభ చారిత్రక కాలంలో హిందువులు ఏకేశ్వరోపాసకులు; ఒకే ఈశ్వరుని పట్ల విశ్వాసం కలిగి ఉండేవారు. హిందువులు హరప్పా, మొహంజదారో నాగరికతల నుండి విగ్రహారాధనను నేర్చుకొన్నారు. మొహంజదారో, హరప్పావాసులు సూర్యుని, శివలింగాన్ని, మాతృదేవతలను, మరికొన్ని జంతుచిహ్నాలను ఆరాధించేవారు.

విగ్రహారాధన మెసపొటేమియా, (ఈజిప్ట్) సుమేరియా (పర్షియా) నాగరికతల ప్రభావ ఫలితం. ఆ రోజుల్లో హరప్పా, మొహంజదారోలోను, మెసపొటేమియా

(ఈజిప్ట్)లోను వార్తా ప్రసారాలకు చిత్రలిపి వినియోగించబడేది. హరప్పా, మొహంజదారో నాగరికతలు క్రీ.పూ.1470కు ముందు విలసిల్లాయి. క్రీ.పూ.1470వ సంవత్సరంలో ఓ పెద్ద సముద్రాంతర్గత భూకంపం ఉన్నత తరంగాలతో ముంచెత్తటంతో సింధునదికి వరదలు రావటం, ఆ తీర ప్రాంతాలు వరదలకు గురికావటం జరిగిందని హిందూ పవిత్ర గ్రంథం చెప్తోంది. హరప్పా, మొహంజొదారోలు బురదతో కప్పివేయబడ్డాయి. ఆ జలాల ఉధృతి తగ్గిన తర్వాత మానవులు, జంతువులు, వృక్షాలు వెంటనే నశించి, దట్టమైన బురద పొరల్లో చిక్కుకొని పోవటం జరిగింది.

హరప్పా, మొహంజొదారో నాగరికత విలసిల్లిన ప్రదేశాలు, నిర్మాణాలు, గృహోపకరణాలకు అధికంగా కలపను వినియోగించాయి. నిర్మాణాల కొరకు, వాటి నిర్వహణకు కలప విస్తారంగా ఉపయోగించటం జరిగింది. దానివల్ల అడవులను నరికి వేయటం జరిగింది. అడవులను నరికివేయటంతో పర్యావరణ సమతౌల్యానికి ముప్పు కలిగింది; ప్రకృతి శాపం హరప్పా, మొహంజొదారో నాగరికతలు అంతరించటానికి కారణంగా పరిణమించింది.

విగ్రహారాధన వాస్తవంగా దేవతలు లేక మహాపురుషులైన నాయకులను అర్చించటమే. దేవతలు ప్రధానంగా మానవులు; అందువల్లే కొన్ని సందర్భాల్లో ఒక ప్రాంతదేవతను యితర ప్రాంతాల్లో అర్చించటం జరిగేది కాదు. అయినప్పటికీ, ఈశ్వరుడు ఏ విధంగా ఉన్నా, ఏ పేరున ఉన్నా, అన్ని ప్రార్థనలను స్వీకరిస్తాడు.

ఋగ్వేదకాలం ప్రారంభంలో, శ్రమ విభజన అమలులో ఉన్నప్పటికీ కులవ్యవస్థ, బాల్యవివాహాలు, సతీసహగమనం లాంటివి లేవు. కుటుంబంలో ఒక వ్యక్తి అధ్యాపకునిగాకాని, మతబోధకునిగా కాని ఉండవచ్చు; మరొకడు యుద్ధతంత్రంలో నిమగ్నమై ఉండవచ్చు; అదే కుటుంబానికి సంబంధించిన మరొకడు హస్తకళాకారుడు కావచ్చు. ఒక వృత్తిలో ఉన్న వారు మరో వృత్తిలోని వాళ్లను వివాహం చేసుకోవటం, వృత్తులు మారటాన్ని సమాజం సాధారణంగా ఆమోదించేది.

వేదాధ్యయనంలో స్త్రీలు పురుషులతో సమానస్థాయిలో పాల్గొనేవారు. అపల, ఘోష, విశ్వవర, లోపాముద్ర, విశాఖ, యింకా మరికొంతమంది వేదయుగ ప్రారంభకాలానికి సంబంధించిన ప్రసిద్ధ పండితురాండ్రు. వివాహ విషయంలో స్త్రీల అభీష్టానికి ప్రాముఖ్యత ఉండేది. స్త్రీలు కూడా ఆయుధాలను వాడటం నేర్చుకొని, యుద్ధంలో పాల్గొనేవారు. ముద్గలిని యుద్ధతంత్రంలో ప్రసిద్ధి వహించిన స్త్రీ సైనాధ్యక్షురాళ్లలో ఒకరు. జీవితానికి సంబంధించిన అన్ని రంగాల్లోను స్త్రీలు తమ

భర్తలతో భాగస్వామ్యం వహించేవారు.

హిందువులు ప్రాథమికంగా ఏకేశ్వరోపాసకులు; వారు సర్వశక్తిమంతుడైన ఈశ్వరుని విశ్వసించేవారు. ఈశ్వరుణ్ణి దేవత, దేవుడు, ఈశ్వరన్, కడవుళ్, ఇరైవాన్ అని కూడా అనేవారు. దేవతలు, ఈశ్వరుని గుణగణాలు కలిగిన మానవాతీతశక్తులున్న నాయకానాయికలుగా గౌరవింపబడేవారు.

నోట్స్:

1. *భారతదేశంలో కొల్‌కతా-700 009లో, మహాత్మాగాంధీరోడ్‌లో 78/1లో ఉన్న మండల్‌బుక్ హౌస్ ప్రచురించిన ప్రసిద్ధ చరిత్రకారుడు, రచయిత, కాల్‌కూట్ రచించిన చారిత్రక సిద్ధాంత వ్యాసంలో 26వపుటలో కలియుగం 3179 సంవత్సరాల క్రితం ప్రారంభమైందని వ్రాశాడు. శకాబ్దానికి సంబంధించిన భారతీయ కాలమాన గణనం, అంటే సంవత్సరాల గణనం కనిష్క చక్రవర్తి కాలం నుండి ప్రారంభమైంది. క్రీ.శ. 2005వ సంవత్సరం అంటే శకాబ్దంలో 1927. దీన్ని బట్టి యిప్పటికి కలియుగ కాలం సుమారు 5106 సంవత్సరాలు. (3179+1927 సంవత్సరాలు) బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరులకు ఈశ్వరాదేశం లభించి, సనాతన ధర్మం ప్రతిపాదింపబడినప్పుడు సత్యయుగం ప్రారంభమైందని మనకు తెలుసు. మానవ పరిణామక్రమంలో నాలుగు యుగాలున్నాయి; యివి ఆవృతమౌతుంటాయి. అవి సత్యయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం. ప్రతి యుగంలో సుమారు 5,000 సంవత్సరాలకు పైబడి ఉంటాయి. దీన్నిబట్టి సనాతన ధర్మం సుమారు 20,000 సంవత్సరాల కంటే కొంచెం అధిక కాలం నుండి ఉన్నట్లు తెలుస్తోంది. మనం కలియుగాంతంలో ఉన్నాం; హిందువులు సముచితంగా సత్యయుగారంభాన్ని ఆశించవచ్చు. సత్యయుగంలో మానవులందరికీ తిండి, యిల్లు, బట్టల్లాంటి ప్రాథమికావసరాల విషయంలో కొరత ఉండేదికాదు. స్త్రీ, పురుషులందరి కార్యకలాపాల్లో నిజాయితీ, సత్యసంధత ఉండేది; వారికి వాస్తవిక దృక్పథం ఉండేది. ప్రజలందరు పరస్పర గౌరవంతో శాంతియుతంగా, పరస్పర ప్రేమాభిమానాలతో జీవించేవారు.*

2. *కొంతమంది హిందూఋషులు, తత్త్వవేత్తలు, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే రూపరహిత ఈశ్వరుని మూడు అవతారాలని దృఢంగా విశ్వసిస్తారు.*

# హిందూమత ప్రాథమిక సూత్రాలు

1. విజ్ఞాన సముపార్జన చేయాలి; అమాయకత్వం ఒక విధంగా నేరమే. ప్రతి వ్యక్తికి తన శక్తి సామర్ధ్యాలకు అనుగుణంగా అనుబంధాన్ని విడనాడి కర్తవ్యాన్ని నిర్వహించే హక్కు మాత్రమే ఉంది. ఫలితం, కృషికి, పరిస్థితులకు అనుగుణంగా ఉంటుంది.

2. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా దానం చేయాలి. ఆ దానం సరియైన సమయంలో, ప్రదేశంలో అర్హుడైన వ్యక్తికి లేక అర్హవిషయాన్ని గురించి చేయాలి.

3. మానవదేహం పడవలాంటిది; ఈ మానవుని జీవన సముద్రాన్ని తరింపజేసి అమరత్వం దరికి చేర్చటమే దాని ప్రధాన ఉపయోగం. ఈశ్వరుడు ఆత్మకు పునర్జన్మను ఆదేశించాడు. అంటే మానవుడు మరల మరలా జన్మించి యీ జీవితంలోను, గత జన్మలలోను చేసిన కర్మల ఫలితంగా ప్రారబ్ధాన్ని అనుభవిస్తాడు. ఒక వ్యక్తికి లేక వర్గానికి సంభవించే ప్రమాదాలు. అనూహ్యమైన విపత్తులు, మహోన్నత విజయాలు పూర్వజన్మల సంచిత పాపపుణ్యాల ఫలితమే.

4. ప్రతి వ్యక్తి హృదయపూర్వకంగాను, ఆత్మపూర్వకంగాను, శక్తికొలది ఈశ్వరుని ప్రేమించాలి. ఈశ్వరుని పట్ల ఉపేక్ష ప్రదర్శించే వ్యక్తి మానవాళికి శత్రువు.

5. ఏ వ్యక్తీ హత్య చేయకూడదు; వ్యభిచరించరాదు. దొంగతనం చేయకూడదు, అబద్ధం చెప్పకూడదు. ఇతరుల ఆస్తిని అపేక్షించకూడదు; నిజాయితీగా జీవించాలి; స్నేహస్వభావం కలిగి ఉండాలి, కష్టించాలి.

6. ఎవరు యితరుల ధర్మోల్లంఘనలను, పాపాలను క్షమించగలరో వారి పాపాలను ఈశ్వరుడు క్షమిస్తాడు.

7. దుఃఖకారణాన్ని ఛేదించటమే అంతిమలక్ష్యంగా ప్రతి వ్యక్తి తన మానసిక శక్తిని ఆ లక్ష్యాన్ని చేరే బాణం లాగ పదును పెట్టాలి.

8. ప్రార్థన చేయటానికి మంత్రం, స్తోత్రం తెలియనవసరం లేదు. ప్రార్థన, ధ్యానం, విధ్యుక్తం కాదు. ప్రతి వ్యక్తి ఈశ్వరుని కొరకు తన హృదయాన్ని తెరచి ఉంచాలి.

దీనికి పురోహితుడు అవసరం లేదు.

9. ఆత్మకు మృతి లేదు. అంటే జీవితం పునరావృతం అవుతుంది. మరణంతో శరీరం అంతమౌతుంది కాని ఆత్మ చెదరకుండా ఉంటుంది. ఆత్మ శస్త్రంచే ఛేదించబడదు; అగ్ని చేత దహింపబడదు.

10. జీవితం, మంచి, చెడుల నిరంతర సంఘర్షణ. ప్రతి వ్యక్తి తన ఆలోచనలు, మాటలతో మంచి వ్యక్తిని గాయపరచకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి.

11. ఎవరైనా కోపం, అసూయ, భయం, విచారం లాంటి ప్రాణాంతక ఉద్రేకాలకు లోనుకారాదు. ఈశ్వరుని దీర్ఘకాలిక ప్రణాళికను గురించి ఆశావహంగా ఉండి, చివరకు అంతా సక్రమంగానే జరుగుతుందని విశ్వసించాలి.

12. ప్రతి వ్యక్తి నగ్నంగానే ప్రపంచంలోకి ప్రవేశిస్తాడు, అలాగే నిష్క్రమిస్తాడు. అందువల్ల యీ అల్ప జీవితకాలంలో తన పరిసరాలను మెరుగుపరచేందుకు కృషి చేయాలి; అంటే తన పరిసరాలను, ప్రస్తుత స్థితి కంటే చనిపోయేముందు మెరుగుపరచాలి.

13. ఈ విశ్వంలోని ప్రతిదీ ఈశ్వర సృష్టే; ప్రతి వ్యక్తికి ఈశ్వరుని కానుకలను వినియోగించుకొనే విషయంలో సమాన హక్కులు, బాధ్యతలున్నాయి. ఈశ్వరుని రాజ్యంలో ఏ ఒక్కనికి ప్రత్యేక హక్కు లేదు.

14. పది సంవత్సరాలు పైబడిన వారందరు రోజుకు రెండుమార్లు ఈశ్వరుని గురించి ప్రార్థన చేయటం అవశ్యం. ఉదయం మంత్రాలను పఠించి ఆ రోజు చేయబోయే పనుల్లో విజయం లభించేందుకు ప్రార్థన చేసి, సాయంత్రం మంత్రాన్ని పఠించి విఫలమైన వాటినన్నిటి గురించి ఆత్మశోధన చేసుకోవాలి. ప్రతి వ్యక్తి రోజులో ఒకమారు పదినిమిషాలపాటు ప్రాణాయామం చేయాలి. నెలకోమారు పౌర్ణమి రోజు రాత్రి భోజోత్సవాన్ని నిర్వహించాలి, లేని పక్షంలో ఆ ఉత్సవానికి హాజరు కావాలి. వారానికోమారు సమిష్టి ప్రదేశానికి, అంటే దేవాలయానికి వెళ్లి సమాజసభ్యులతో సంయుక్తంగా ప్రార్థనలు చేయాలి. పురోహితుడు ప్రార్థనను నిర్వహించి గీతలోనివిగాని, వేదశాస్త్రాల్లోనివిగాని, ఉపనిషత్తులలోనివి గాని కనీసం ఐదు శ్లోకాల అర్థాన్ని గురించి వివరించి, వాటి సారం ఏవిధంగా నేటి మానవాళికి ఉపయోగకరంగా ఉండగలదో వివరించాలి.

# స్మృతి శాస్త్రం

## (తరచూ వినిపించే ప్రశ్నలు)

స్మృతి శాస్త్రం, దైనందిన జీవన విధానాన్ని గురించి ప్రశ్నలు, సమాధాన రూపంలో ఉన్న గ్రంథం. ఈ గ్రంథం, విభిన్న హిందూశాస్త్రాలను గురించి స్మృతుల రూపంలో గొప్ప హిందూ ఋషుల సూక్తులు కలిగినట్టిది. ఈ స్మృతి శాస్త్రానికి చాలా రూపాంతరాలున్నాయి.

ప్రశ్న 1. ఈశ్వరుని పట్ల విశ్వాసానికి నిదర్శనం ఏమిటి?
సమాధానం: విశ్వాసపాత్రుడైన భక్తునికి ధైర్యం జీవనవిధానంగా ఉంటుంది. ధైర్యం, వ్యక్తి హృదయంలోకి అవసరమైన క్షణంలోనో లేక అత్యవసర సమయాల్లోనో అనూహ్యంగా ప్రవేశించేది కాదు. ఏ వ్యక్తికైనా పాఠాలు ధైర్యాన్ని బోధించలేవు. అది మిగతా విషయాల్లాగే మన అలవాట్ల వంటిది. ధైర్యం, వ్యక్తి జీవితంలో భాగం; ప్రార్థన ద్వారా, ఈశ్వరేచ్ఛకు విధేయంగా ఉండటం ద్వారా ధైర్యాన్ని పెంపొందించుకోవచ్చు. ఈశ్వరుని నిజంగా విశ్వసించే వ్యక్తి, దైవశక్తికి ప్రతికూలంగా ఏదీ నిలబడలేదని, చివరికి అంతా సక్రమంగా జరుగుతుందని తెలుసుకొంటాడు. వాస్తవంగా మతం పట్ల పూర్తి విశ్వాసం గల వ్యక్తి భయాన్ని అధిగమించి, ధైర్యంగా కార్యోన్ముఖుడౌతాడు.

ప్రశ్న 2. భగవంతుడంటే ఎవరు?
సమాధానం: ఈశ్వరుడే భగవంతుడు. హిందూమతంలో భగవంతుణ్ణి 'ఓమ్' అని నిర్వచించారు. అయనకు ప్రతీక ॐ. ఈశ్వరుడు అవిభాజ్యుడు; ఆయన సర్వశక్తిమంతుడు; అన్నింటినీ నిర్వహిస్తాడు; అన్ని కారణాలకు కారణం. ఆయన సర్వశక్తిమంతుడు కావటం చేత తన అభీష్టసిద్ధికి ఎవరి సాయం అవసరం లేదు. ఆయన కాలం ప్రారంభమైనప్పటి నుండి ఉన్నాడు; అనంతుడు. ఈశ్వరుని పుట్టుకకు తల్లిదండ్రుల అవసరం లేదు. ఆయనకు ఏ తల్లిదండ్రులు నామకరణం చేయలేదు. ఆయనకు భక్తులే ఆ పేరు పెట్టారు. అందువల్ల ఈశ్వరుని పేరు అంత ముఖ్యం కాదు.

ప్రశ్న 3. ఈశ్వరునికి, దేవతకు భేదం ఏమిటి?
సమాధానం: ఈశ్వరుడు అన్నింటినీ నిర్వహించగల సర్వశక్తిమంతుడైన అవిభాజ్యుడు; అన్ని కారణాలకు కారణుడు. దేవతలు ప్రధానంగా, ప్రవక్తలుగా ఈశ్వరుని చేత భూమికి పంపబడిన మానవ వ్యక్తులు. ఈశ్వరుడు తన దయ, ప్రేమను పురస్కరించుకొని తన దూతలను భూమికి ఆచార్యులుగా రక్షకులుగా పంపిస్తాడు; వాళ్లు తమ కార్యకలాపాలే

ఉదాహరణలుగా ప్రజాబాహుళ్యానికి మార్గదర్శకులుగా వ్యవహరించి, వారి మనసులను తేజోవంతం చేసి, ప్రపంచాన్ని జీవించేందుకు సుగమమూ, సురక్షితమూ అయిన ప్రదేశంగా చేస్తారు. వాళ్లలో భగవంతుని వైభవం ప్రతిబింబినట్లుంటుంది. దేవతానుయాయులు, వాస్తవంగా ఈశ్వరానుయాయులే. దేవత రూపంలోని ఈ దూతను ఈశ్వరుని వార్తాహరునిగా పరిగణించి ప్రజలు తమ గౌరవాన్ని, కృతజ్ఞతను, ప్రశంసను విభిన్న రూపాల్లో ప్రదర్శిస్తారు. కొంతమంది విగ్రహాలను తయారుచేస్తారు; కొంతమంది వాళ్ల పేరును జపిస్తారు; మరి కొంతమంది వాళ్లపట్ల పూజ్యభావంతో జానపద గీతాలను రచిస్తారు. దేవతలను ఈశ్వరుని దూతలని విశ్వసించటం జరుగుతోంది. ఈశ్వరుని దూతలు ఈశ్వరునికి యిష్టమైన వారు. వీళ్లు తమ ప్రార్థనలకు సమాధానాలిస్తారని కూడా ప్రజలు విశ్వసిస్తారు. ఏది ఏమైనప్పటికీ ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా ఈశ్వరుని గురించి బిగ్గరగా ప్రార్థనా మంత్రాలను పఠిస్తే చాలామంచి ఫలితాలు లభిస్తాయి. మంత్రాలను చదవటానికి రోజుకో పది నిమిషాలు పట్టవచ్చు; అయినప్పటికీ అలా చేయటం మానవునికి స్వర్గంలో జీవించే విషయంలో రక్షణ కల్పిస్తుంది.

ప్రశ్న 4. ఈశ్వరుడు సర్వోన్నతుడైతే, దేవతలనారాధించటం ఈశ్వరుని అవమానించటం కాదా?

సమాధానం: భగవద్గీతలో ఈశ్వరుడు సర్వోన్నతుడని, సర్వశక్తిమంతుడని చెప్పబడింది. ఆయన ఎంత గొప్పవాడంటే, వ్యక్తులు ఆయన స్థానంలో ఆయనకు సంబంధించిన దూతలను పూజించినా ఆయన ఏవిధంగాను పట్టించుకోడు.

నోట్: ఉదాహరణ - గౌరవనీయుడు, శక్తిమంతుడైన వ్యక్తి తనకు, తన క్రింది ఉద్యోగులకు, చీమలాంటి చిన్న ప్రాణి గౌరవం చూపకపోయినా ఏమీ పట్టించుకోడు. అలాగే వ్యక్తులు దేవత పట్ల గౌరవం ప్రదర్శించినా ఈశ్వరుడు పట్టించుకోడు. అయినా, మానవునికి, చీమకు మధ్య పోలిక సరియైంది కాదు. ఈశ్వరుడు మానవుని కంటే అనంతమైన విధాలుగా గొప్పవాడు. ఆయన దయను చూపిస్తాడు కాని కోపం ప్రదర్శించడు. ఏది ఏమైనా నరానరి భగవంతుని ప్రార్థించటం ఉత్కృష్టం, సత్ఫలితదాయకం.

ప్రశ్న 5. మనం యీ స్వార్థపూరిత ప్రపంచం వల్ల విచారగ్రస్తులమైనప్పుడు, పూర్తిగా ఆధ్యాత్మికంగా ఉండటానికి ఉత్తమమమైన మార్గం ఏమిటి?

సమాధానం: ఈ ప్రపంచంలో మానవుని మనుగడకు కార్యకలాపాలకు, ఆధ్యాత్మికత

మధ్య సమన్వయమే ముఖ్య సూత్రం. మన కార్యకలాపాలతోను, పరిశ్రమతోను మనం మేఘాలను అధిగమించే ఈశ్వర దేవాలయాన్ని నిర్మించవచ్చు. ఈశ్వరుడు అన్ని రకాల వైభవాలతో ఆ దేవాలయంలో అధివసించవచ్చు. ఈశ్వరుడు ప్రతివ్యక్తికి జ్ఞానాన్ని, శక్తిని ధైర్యాన్ని, బలాన్ని, ఆవేశాలను కల్పించాడు. ఈ ప్రపంచాన్ని యిన్ని వైవిధ్యాలతో, విభిన్నతలతో ఈశ్వరుడు ఎందుకు సృష్టించాడు? ఈశ్వరునికి ఏదో లక్ష్యం, ఉద్దేశం ఉంది. వ్యక్తి తన దైనందిన కార్యకలాపాలు, ప్రయాసల నుండి వేరుపడటానికి ప్రయత్నిస్తే అది తీవ్రమైన స్వార్థమౌతుంది. అలా చేస్తే, వ్యక్తి, ఈశ్వరుని ప్రేమను కోల్పోతాడు. ఈశ్వరుని దేవాలయంలో వ్యక్తులకు శాంతి లభిస్తుంది; శూన్యం నుండి పరిపూర్ణ భావాన్ని పొందవచ్చు. ఈశ్వరునికి ప్రతిమలు, విగ్రహాలు లేవు.

ప్రశ్న 6. కాలప్రారంభంలో ఈశ్వరుని అభివ్యక్తీకరణ ఎలా ఉంది?

సమాధానం. ఎల్లెడలా అంధకారం ఆవరించి ఉంది; ఉన్నదంతా అస్పష్టమైన అస్తవ్యస్తత. ఈ శూన్యం చేత ఆవరించబడిన వ్యక్తి అవతరించాడు. ఆ వ్యక్తే ఈశ్వరుడు; ఆయన కృప వల్లే చలనం ఉన్న అన్ని వస్తువులు, చలనం లేనివి, నడిచేవి, ఈదేవి, ఎగిరేవి — బహుళరూప సృష్టి సృజించబడ్డాయి. ఆ అంధకారంలో అంతర్నిహితంగా ఉన్న రూపరహిత వాస్తవం ఈశ్వరుడు.

ప్రశ్న 7. ఈశ్వరుని వాస్తవనామం ఏమిటి? ఆయన తన సృష్టిని ఎలా శాసిస్తాడు?

సమాధానం. ఎక్కడ విశ్వమంతటికీ ఒకే ఒక నివాసం లభిస్తుందో, అక్కడ రహస్యంలో అంతర్నిహితంగా ఉన్న వాస్తవమే ఈశ్వరుని నామం. ప్రతి వస్తువు లేక జీవి అందులో విలీనమౌతుంది. దానినుండి ఆవిర్భవిస్తుంది. ఆ ఏకైక దైవానికి పేరులేదు. ఋషులు ఆయనను ఈశ్వరుడన్నారు. భగవంతుని ఔన్నత్యానికి ప్రతిబింబంగా ఆయన చేసిన సృష్టికి మేలుచేసేందుకు మానవరూపంలో ప్రవక్తలు భూమి మీద అవతరించారు; వారినే దేవతలంటారు. పవిత్రమైన వ్యక్తులు ఈశ్వరుని ప్రార్థించి, దేవాలయాల్లో దేవతల జీవితాన్ని గురించి, వాళ్ల కార్యకలాపాలు, బోధనల గురించి ఉత్సవాలు నిర్వహిస్తారు.

ప్రశ్న 8. హిందూ వివాహ విధానం ఎలా ఉండాలి?

సమాధానం. నిజమైన హిందూ వివాహం ఒక పురుషునికి, స్త్రీకి మధ్య సంభవించే

సంఘటన; అది స్థానికాచారాన్ననుసరించి, ఆ దేశపు చట్టానికి అనుగుణంగా విధి విహితంగా నిర్వహింపబడుతుంది.

ప్రశ్న 9. మనం రోజూ దేవాలయానికి వెళ్లవలసిన అవసరం ఉందా? పూజారి ఏమి చెయ్యాలి?

సమాధానం: మనం ప్రతిరోజూ ఆలయాన్ని సందర్శించి, భగవంతుని గూర్చి బృందగాన రూపంలో ప్రార్థన చేయటం మానసిక శక్తినిస్తుంది; దైవసంబంధమైన రక్షణకు మార్గాన్ని సుగమం చేస్తుంది.

పురోహితుడు ప్రార్థనా బృందగానాన్ని నిర్వహించి, భక్తులకు తమ సమస్యలను పరిష్కరించుకోవటంలో మార్గదర్శకంగా ఉండేందుకు వేదాల నుండిగాని, ఉపనిషత్తుల నుండిగాని, భగవద్గీత నుండి గాని, యింకా యితర హిందూ పవిత్రగ్రంథాల నుండిగాని ఐదు శ్లోకాల అర్థాన్ని చివరించాలి. పురోహితుడు స్నేహితునిగా, తత్త్వవేత్తగా వ్యవహరించి, హిందూ సమాజానికి మార్గదర్శకత్వం వహించి, నిరంతరం సమాజపు నైతిక, భౌతిక సౌకర్యాల స్థాయిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించాలి.

ప్రశ్న 10. మనం దైవాన్ని పూజించి, పూజారికి దక్షిణ చెల్లించాలా?

సమాధానం: దైవాన్ని పూజించటంతో పోల్చితే ప్రార్థన చేయటం మరింత ప్రయోజనకారి. పూజించటం విధ్యుక్తం కాదు. పూజారి ఆర్థికావసరాలను తెలుసుకొని, ఉన్నతార్థతలున్న వ్యక్తులు పూజారి వృత్తిని చేపట్టేందుకు వీలుగా తగిన ద్రవ్యాన్ని పూజారికి యివ్వాలి. మంచి పూజారులు, మంచి సమాజం రూపొందటానికి కారకులౌతారు.

ప్రశ్న 11. ముముక్షులైన హిందువుని అంత్యక్రియలు ఎలా ఉండాలి?

సమాధానం: అగ్ని పరమాత్ముని మరోరూపంగా పరిగణింపబడుతోంది. అందువల్ల ఆత్మ, పరమాత్మతో ఐక్యం చెందటానికి దేహాన్ని అగ్నిమీద పెట్టాలి. అయినప్పటికీ దేశంలో ఉన్న నియమాన్ని పాటించాలి.

ప్రశ్న 12. దాంపత్య భాగస్వామి పట్ల ద్రోహపూరితంగా చరించిన వ్యక్తిని ఏ విధంగా శిక్షించాలి? వ్యభిచరించినందుకు వ్యక్తిని ఏ విధంగా శిక్షించాలి?

సమాధానం: భాగస్వామి పట్ల ద్రోహం విశ్వాసభంగం. యజమాని - ఉద్యోగి, పన్ను చెల్లింపుదారుడు - పన్ను వసూలు చేసే ఉద్యోగి, ప్రభుత్వ కార్యాలయం - ప్రజలు

లాంటి ప్రజాసంబంధాల పరమైన చాలా రకాల విశ్వాసభంగాలున్నాయి. విశ్వాసద్రోహానికి వర్తించే శిక్షే యీ విషయంలో కూడా వర్తిస్తుంది. చట్టానికి ప్రాధాన్యం యివ్వాలి. వ్యభిచారం, భాగస్వామిని మోసం చేసిన నేరంగా పరిగణింపబడుతుంది; అందువల్ల మోసానికి సంబంధించిన చట్టం యీ విషయంలో కూడా వర్తిస్తుంది.

ప్రశ్న 13. మానభంగం జరిగితే ఏ శిక్ష విధించాలి?

సమాధానం: మానభంగం అత్యంత తీవ్రమైన హింస; అందువల్ల శిక్ష దానికి అనుగుణంగానే ఉండాలి.

ప్రశ్న 14. ఏ వ్యక్తి స్వర్గప్రవేశానికి అర్హుడు?

సమాధానం: స్వర్గప్రాప్తికి హిందువు రోజూ రెండుసార్లు మంత్రాలను పఠించాలి. కనీసం పది నిముషాల పాటు ప్రాణాయామం చేయాలి; భోజోత్సవంలో భాగస్వామి కావాలి.

తన జీవనోపాధికి కష్టపడి పనిచేసే వ్యక్తి, జీవనోపాధి విషయంలో యితరులకు సాయంచేసే వ్యక్తి, దురాశాపరుడు కాని వాడు, భక్తిభావంతో పవిత్రగ్రంథాలను గురించిన పరిజ్ఞానం సాధించే వ్యక్తి, జీవితంలో ఆ పరిజ్ఞానాన్ని పాటించే వ్యక్తి స్వర్గప్రాప్తికి అర్హుడైన వ్యక్తి.

ప్రశ్న 15. ప్రజల ఉపయోగం కొరకు దేవాలయ నిర్మాణానికి సాయం చేసిన వ్యక్తిని లేక దాని నిర్వహణకు సాయం చేసిన వ్యక్తిని స్వర్గంలో ఎలా సంభావించాలి?

సమాధానం: ప్రజల ఉపయోగం కొరకు దేవాలయం నిర్మించిన వ్యక్తి కొరకు లేదా దేవాలయ నిర్వహణకు తన ధనాన్ని లేక శక్తిని వినియోగించే వ్యక్తి కొరకు ఈశ్వరుడు స్వర్గంలో ఒక గృహాన్ని కేటాయిస్తాడు.

ప్రశ్న 16. విశ్వంలో ఈశ్వరుని స్థానం, సైతాన్ స్థానం ఏమిటి?

సమాధానం: ఈశ్వరుడు అంతిమ, పరిపూర్ణ ఆనందం, సైతాన్ బాధ. ఈశ్వరుని అనుచరులు సుఖమయ జీవితాన్ని గడుపుతూ అందరికీ ఆనందాన్నిస్తారు, శాశ్వతమైన స్వర్గసుఖాన్ని అనుభవిస్తారు. సైతాన్ అనుచరులు హింసాపూరితమైన, రహస్యమైన, మలినమైన జీవితాన్ని గడుపుతూ, వారితో సంబంధం ఏర్పరచుకొన్న వారికందరికీ బాధను సంక్రమింపచేస్తారు; వాళ్లందరూ నరకం పాలౌతారు. సైతాన్ అనుచరులు సంపదను హరిస్తారు. ఈశ్వరుని అనుయాయులు కష్టపడి పనిచేసి, ఈశ్వరుని సృష్టికి సేవచేయటం

ద్వారా తమ జీవనోపాధిని సంపాదించుకొంటారు. సైతాన్ మానవ భావన, దానికి భిన్నంగా ఈశ్వరుడు శాశ్వత సత్యం.

ప్రశ్న 17. పురోహితుడు కావాలంటే ఎవరైనా బ్రహ్మచారిగానే ఉండాలా?

సమాధానం: పూజారి ఉన్నతమైన విద్యనభ్యసించి, నిస్వార్థమైన, స్థిరమైన ప్రవృత్తి కలిగి, సమస్యలను వినటానికి ఓర్పు కలిగిఉండాలి. అతనికి సమస్యలతో సతమతమౌతున్న వ్యక్తికి పరిష్కారాలను చూపించి, ఓదార్పును చేకూర్చే విజ్ఞానం ఉండాలి. బ్రహ్మచర్యం అదనపు అర్హత కాదు. మంత్రాలు వల్లించటానికి మధురమైన కంఠం అదనపు అర్హత. బ్రహ్మచర్యం జీవన దృక్పథం, అంతకంటే మరొకటి కాదు.

ప్రశ్న 18. పురాతన కాలంలో ఋషులు ఎందుకు బ్రహ్మచర్యాన్ని అవలంబించారు?

సమాధానం: ఋషులు అధిక విజ్ఞాన తృష్ణ కలవారు. వారు విజ్ఞానం కలిగి ఉన్న, ఉచితమైన గురువును అన్వేషిస్తూ ప్రపంచంలోని చాలా ప్రాంతాలకు వెళ్లేవారు. ఆ రోజుల్లో పాఠశాలలు, కళాశాలలు, పుస్తకాలు ఉండేవికావు. గురువులు, తమ ఆశ్రమాల్లో విద్యార్థులకు మౌఖికంగా దీర్ఘకాలం పాటు బోధించేవారు. పలు సందర్భాల్లో, గురువు తన విద్యార్థులతో పాటు, తీవ్రమైన వాతావరణాన్ని, అడవుల్లో సంచరించే క్రూరమృగాలను, నరభక్షకులను తట్టుకొంటూ దేశంలోని మారుమూల ప్రాంతాలకు వెళ్తూ వుండేవారు. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబమూ, సంతానంతో అడవులను, నదులను దాటుకొంటూ వెళ్లటం కష్టంగా ఉండేది. చాలామంది ప్రజలు, అల్పాదాయ వర్గాలుగా ఉండేవారు. పాదుపు స్వల్పంగా ఉండేది. విజ్ఞానాన్ని అన్వేషిస్తూ దీర్ఘకాలంపాటు సుదూర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు కుటుంబపోషణ కొరకు ఏర్పాట్లు చేయటం కష్టంగా ఉండేది. అందువల్ల విజ్ఞానాన్వేషకులు, కుటుంబ జీవితం వల్ల సంభవించే ఆర్థికావసరాలను తొలగించుకోవటానికి సాధారణంగా బ్రహ్మచర్యాన్ని అవలంబించేవారు. ప్రజలు బ్రహ్మచర్యాన్ని పాటించిన ఋషులను, వారి ఉన్నతమైన విజ్ఞానాన్ని పురస్కరించుకొని అధికరంగా గౌరవించేవారు.

ప్రశ్న 19. మతపరమైన పవిత్రగ్రంథాలను ఎందుకు చదవాలి?

సమాధానం: పవిత్ర గ్రంథాలన్నీ ఈశ్వరుని స్ఫూర్తితోనే రచించబడ్డాయి. ఈ గ్రంథాలు జీవితానికి ధృవతారలాగా, మార్గదర్శకాలుగా పనిచేసి, వ్యక్తిని చెడు నిర్ణయాలు

తీసుకోకుండా ఉండేలాగ రక్షణను కల్పిస్తాయి.

ప్రశ్న 20. ఈశ్వరుడు విపత్తులను ఎందుకు కలిగిస్తాడు?

సమాధానం: ఈశ్వరుడు మానవులకు, అవయవాలను, వివేకాన్ని, అంతరాత్మను యిచ్చాడు. విపత్తులు కొంతమంది మానవులను ఈశ్వరుని పట్ల విశ్వాసాన్ని కోల్పోయేలా చేస్తాయి. విపత్తుల ద్వారా ఈశ్వరుడు మానవులను పరీక్షిస్తాడు.

ప్రశ్న 21. సమాజంలోని చాలామంది ప్రముఖులు విదేశీ శక్తులు చూపిన భౌతిక లాభాలకు ఆకర్షితులయ్యో లేక భూమినేలే రాజు పట్ల వ్యక్తిగత ప్రతీకారేచ్ఛ కొరకో విస్తృత ప్రజాబాహుళ్యపు ప్రయోజనాలను, భద్రతను నిర్లక్ష్యం చేశారు. అలాంటి వాళ్లను ఏమి చెయ్యాలి?

సమాధానం: దురదృష్టం కొద్దీ యిలాంటివాళ్లు మోసపూరితంగాను, శక్తివంతంగాను, లేక ప్రభావశాలురుగాను ఉంటారు; వాళ్లు మోసపూరితమైన తమ వాక్చాతుర్యంతో ప్రజాబాహుళ్యాన్ని అయోమయానికి గురిచేయగలరు. ఇలాంటి నీచమైన, మోసపూరితమైన వ్యక్తులకు వ్యభిచారం కొరకు తల్లిని విక్రయించే వ్యక్తులకు విధించే శిక్షను విధించాలి. ఎవరికైనా అలాంటి ధైర్యం లేనట్లైతే అలాంటి వ్యక్తి కొరకు నరకంలో అంధకారకూపం ఎదురు చూస్తుంటుంది.

ప్రశ్న 22. అవినీతిపరుడైన వ్యక్తి చక్కగా జీవిస్తుంటే, ఈశ్వరుడు వ్యక్తులను ఎందుకు నిజాయితీగా జీవించాలని ఆదేశిస్తాడు?

సమాధానం: అవినీతిపరుడైన వ్యక్తి మంచి ఆహారాన్ని భుజిస్తాడు. చిత్తశుద్ధి గల నిజాయితీపరుడు ఆనందమయ జీవితాన్ని గడుపుతాడు. అలాంటి వ్యక్తుల సంతానానికి భగవంతుని ఆశీస్సులు ఉంటాయి.

ప్రశ్న 23. ఉన్నతమైన సాధకులు ఎలా ప్రవర్తించాలి?

సమాధానం: ఉన్నతమైన సాధకులు "నేను ఎవరికీ కోపం కలిగించే ఎలాంటి మాటను పలుకకుండా ఉండేటట్లు, మీకు ఆగ్రహం కలిగించే పనిని చేయకుండా ఉండేటట్లు చేయండి" అని ఈశ్వరుని ప్రార్థించాలి.

ప్రశ్న 24. కుటుంబంలోను, సమాజంలోను స్త్రీ స్థానం ఎలా ఉండాలి?

సమాధానం: పక్షి పైకి ఎగరటానికి దాని రెండు రెక్కల్లోను సమానమైన పటుత్వం

ఉండాలి. అలాగే అన్ని విధాలైన ఆనందం కొరకు కుటుంబపరమైన, సాంఘికపరమైన అన్ని విషయాల్లోను స్త్రీకి, పురుషునికి సమానమైన స్థానం ఉండాలి.

ప్రశ్న 25. సన్యాసం స్వీకరించటం ద్వారా అంటే ప్రాపంచిక విషయాలను పరిత్యజించటం వల్ల మనం ఈశ్వరుని సంతోషపరచగలమా?

సమాధానం: సన్యాసం అంటే ప్రాపంచిక విషయాలను నిరసించి, వ్యక్తి స్వీయాధ్యాత్మికోన్నతికి కృషి చేయటం. ఆధ్యాత్మిక స్వార్థం అత్యంత తీవ్రరూపమైన స్వార్థం. అన్ని సమాజాల్లోను వ్యక్తి పూర్తిగా స్వార్థపూరితంగా మారటాన్ని నిరోధించే అనుపమాన విధానం అంతర్నిహితంగా ఉంది. ఈ స్వతస్సిద్ధ విధానమే, వ్యక్తి తన ప్రయోజనాలను కాపాడుకోవటానికి ప్రయత్నించినప్పటికీ, యితరుల సంక్షేమం పట్ల ఆసక్తిని ప్రదర్శించేలా చేస్తుంది. వాస్తవంగా, యితరుల ప్రయోజనాల పట్ల జాగ్రత్త వహించకుండా వ్యక్తిగత ప్రయోజనాలను పరిరక్షించుకోవటం సాధ్యం కాదు. సామూహిక ప్రయోజనమే ఎల్లప్పుడు వ్యక్తిగత ప్రయోజనాన్ని, యితరుల ప్రయోజనాలను పరిరక్షించేటట్లు చేస్తుంది. సంకుచితమైన వ్యక్తిగత ప్రయోజనం కూడా క్రమంగా వ్యక్తుల సంతానానికి, కుటుంబానికి, పొరుగువారికి, దేశానికి, అంతిమంగా ప్రపంచానికి విస్తరించి, అందులో విలీనమైపోయి, ఐక్యమైపోతుంది. ఈ ప్రపంచంలో ఈశ్వరునికి సంతృప్తి కలిగించేది — పనిని ఆరాధించటమే. సన్యాసం స్వార్థపూరిత పలాయనం.

ప్రశ్న 26. బ్రహ్మచర్యం అవసరం ఏమిటి? అది ఎవరికి అవసరం?

సమాధానం: విద్యార్జన సమయంలో మనసులో ఏకాగ్రత ఉండాలి; బ్రహ్మచర్యం ఏకాగ్రతకు సహాయకారి అవుతుంది.

జీవితానికి సంబంధించిన అన్ని ప్రాపంచిక ఆకర్షణలకు దూరంగా ఉంటానని ప్రమాణం చేసిన వ్యక్తికి తన ఇంద్రియాలను, విభిన్న దైనందినావసరాలను నియంత్రించవలసి ఉంటుంది. బ్రహ్మచర్యం ప్రాపంచిక సౌఖ్యాలను, జ్ఞానేంద్రియాల అవసరాలను త్యజించటంలో ఒక భాగం.

ప్రశ్న 27. ఈశ్వరుడు ఎందుకు అందరూ క్రమశిక్షణ కలిగిఉండాలని భావిస్తాడు?

సమాధానం: క్రమశిక్షణ బాధాకరమైనప్పటికీ, దాన్ని పాటించే వారికి ధర్మపరాయణత్వం

అలవడి, శాంతి కలుగుతుంది. ఈశ్వరుడు క్రమశిక్షణ గల వ్యక్తిని ప్రేమిస్తాడు.

ప్రశ్న 28. పరిస్థితుల మార్పుతో మానవుడు ఎందుకు మారతాడు?

సమాధానం: ఈ ప్రపంచం, వాస్తవాలకు అనుగుణంగా తన మనసును మార్పు చేసుకొనే తెలివిగల వ్యక్తిదే అవుతుంది. వివేకం గల మానవుని ఈశ్వరుడు ప్రేమిస్తాడు. జీవితంలో ఏమీ చేయనివారు కొద్దిగా చేసిన వారిని గురించి తీర్పు చెప్పటానికి అనర్హులు.

ప్రశ్న 29. వ్యక్తి తన నాలుకను ఎలా నియంత్రించుకోవాలి?

సమాధానం: ఉచితమైన ప్రదేశంలో ఉచితమైన మాటలాడటం ముఖ్యం; అలాగే ప్రలోభాన్ని కలిగించే క్షణంలో పొరపాటు విషయాన్ని చెప్పకుండా ఉండటం కూడా ముఖ్యమే. అప్రియమైన సత్యం వినే వ్యక్తిని బాధిస్తుంది. అధికారంలో ఉన్న ఏ వ్యక్తినైనా గౌరవించాలి.

ప్రశ్న 30. జీవనోపాధి కొరకు వ్యక్తి ప్రమాదకరమైన పనులను చేపట్టాలా?

సమాధానం: విఫలమైతే వ్యక్తి నిరుత్సాహానికి గురౌతాడు కాని ప్రయత్నించకపోతే నష్టపోతాడు. ఓటమి హీనమైన వైఫల్యం కాదు. మన పనులే మనలను నిర్ణయిస్తాయి; అలాగే మనమే మన పనులను నిర్ణయిస్తాము.

ప్రశ్న 31. ధైర్యం అంటే ఏమిటి?

సమాధానం: ధైర్యం భయానికి ప్రతిఘటన; భయం లేకుండా ఉండటం కాదు - భయంపై ఆధిపత్యం.

ప్రశ్న 32. విజేతను ఎలా ఎంపిక చేసుకోవాలి?

సమాధానం: వివేకవంతునితో సాహచర్యం చేసే వ్యక్తి విజ్ఞానవంతుడౌతాడు. మూర్ఖుల సాహచర్యం హాని కలిగిస్తుంది.

ప్రశ్న 33. ఈశ్వరుడు ఎవరికి జీవితంలో విజయాన్ని చేకూరుస్తాడు?

సమాధానం: శ్రమించటం విజయానికి మూల్యం; చేయవలసిన పని పట్ల అంకితభావం, విజయం లభించినా లేక వైఫల్యం ఎదురైనా దృఢనిశ్చయం కలిగి ఉండటం, మనం

చేయవలసిన పనికి ఉన్నత నైపుణత్యల నన్నింటినీ వినియోగించటం విజయానికి సోపానాలు. మనకు లభించే ఫలితం కృషికి అనుగుణంగా ఉంటుందని, అన్ని శక్తుల ఫలితంగా ఉంటుందని నిర్దేశింపబడి ఉంటుంది కాబట్టి ఫలితం కొరకు ఆరాటపడకూడదు. శ్రద్ధే మంచి అదృష్టానికి కారణంగా పరిణమిస్తుంది.

ప్రశ్న 34. ఋషిగా రూపొందాలంటే కుటుంబాన్ని, సామాజిక జీవనాన్ని వదులుకోవాలా?

సమాధానం: మన ఆత్మల ఆనందం కొరకు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నిమగ్నవటం కంటే మన విధులను, బాధ్యతలను నిర్వహించటం ఉత్తమం. మన విధులను విస్మరించి పూర్తిగా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నిమగ్నమవటం మంచిదికాదు. అలాంటి కార్యకలాపాలు ఆధ్యాత్మిక విలాసాలుగా పరిగణించబడతాయి. అవి ఈశ్వరుని సేవకు ఉపయోగించవు.

ప్రశ్న 35. బ్రహ్మచర్యం అంటే ఏమిటి?

సమాధానం: బ్రహ్మచర్యం అంటే ఆత్మనియంత్రణను పాటించటం; లక్ష్యం పట్ల దృష్టిని కేంద్రీకరించటం. బ్రహ్మచర్యం అంటే కామ నియంత్రణ మాత్రమే కాదు. కామం ఈశ్వరుడు ప్రసాదించిన వరం, దానిని సరియైన విధంగా వినియోగించటం పాపం కాదు.

ప్రశ్న 36. మతం జంతువులను చంపటాన్ని అనుమతిస్తుందా?

సమాధానం: ఆత్మరక్షణ కొరకు, ఆహారం కొరకు కనీస స్థాయిలో జంతువులను వధించటం అంగీకార యోగ్యమే. కాని కనీసస్థాయిని మించి జంతువులను వధించటం హింసగాను, పాపంగాను పరిగణింప బడుతుంది. చాలా జంతువులు, కీటకాలు, ఉదాహరణకు, పులి, బల్లి, సాలెపురుగు లాంటివి యితర జీవులను చంపటం ద్వారానే జీవిస్తాయి. ఆహారం కొరకు అన్ని విధాలైన వధను ఈశ్వరుడు నిషేధించినట్లైతే మాంసాహారంతో జీవించే జంతువులు పులి, చిరుతపులి, సాలెపురుగు లాంటి వాటిని ఆయన సృష్టించి ఉండేవాడు కాదు.

ప్రశ్న 37. భర్త మరణం తర్వాత హిందూ స్త్రీ వివాహం చేసుకొనవచ్చునా?

సమాధానం: భర్త మరణించినప్పుడు హిందూ స్త్రీ వివాహం చేసుకోవటానికి అనుమతి ఉంది. ఉదాహరణ: మహాభారతంలో హస్తినాపురపు రాజు, ధృతరాష్ట్రుని తండ్రి, విచిత్రవీర్యుడు యౌవనంలోనే చనిపోతే ధృతరాష్ట్రుని పితామహి, సత్యవతి, గతించిన విచిత్రవీర్యుని భార్య అంబిక, విచిత్రవీర్యుని పెద్దసోదరుడు భీష్మునితో వైవాహిక జీవితం నెరపాలని పట్టుబట్టింది. అయినప్పటికీ భీష్ముడు యౌవనంలోనే వివాహం చేసుకోకుండా యావజ్జీవితం బ్రహ్మచారిగానే ఉంటానని ప్రతిజ్ఞ చేయటం వల్ల, ఆయన తన సవతి తల్లి కోరికను మన్నించలేదు. అయినా సత్యవతికి జన్మించిన మరో పుత్రుడు, అనగా వ్యాసుడు ఆమె కోరికను మన్నించి అంబికతో సంగమించటంతో ధృతరాష్ట్రుడు జన్మించాడు.

ప్రశ్న 38. నా సహచరుడు పాపం చేసాడని తెలిస్తే, హిందువుగా నేను అతణ్ణి పరిత్యజించాలా?

సమాధానం: నీ సహచరుడు పాపం చేసినా నీవు అతనికి సాయం చేయాలి; మరిన్ని పాపాలు చేయకుండా పాపం చేసిన వ్యక్తిని నిరోధించాలి.

ప్రశ్న 39. పవిత్ర వ్యక్తి జీవనోపాధి కొరకు కష్టించి పనిచేయాలా లేక భిక్షాటన చేయవచ్చునా?

సమాధానం: పని చేయటానికి శక్తి, సామర్థ్యాలున్న ప్రతి వ్యక్తి తన కొరకు, యితరుల కొరకు పనిచేయాలి. అలాంటి వ్యక్తిపట్ల ఈశ్వరుడు దయతో వ్యవహరిస్తాడు. భిక్షాటనతో కాకుండా తన శ్రమతో జీవనోపాధి సంపాదించుకొనే వ్యక్తి పట్ల ఈశ్వరుడు దయాపూరితంగా ఉంటాడు.

ప్రశ్న 40. యజమాని పట్ల ఉద్యోగి ఎలా వ్యవహరించాలి?

సమాధానం: ఉద్యోగి కుటుంబానికి అవసరమైన ఆహారాన్నిచ్చే యజమాని విశ్వాసార్హుడు; అలాంటి వ్యక్తి పట్ల తిరుగుబాటు చేయటం ఈశ్వరునికి చికాకు కలిగిస్తుంది.

ప్రశ్న 41. అసూయను ఎలా నియంత్రించాలి? వరాన్ని ఎలా అభ్యర్థించాలి?

సమాధానం: ఈశ్వరుని దయను పొందటానికి సంపన్న వ్యక్తి తనకంటె తక్కువ సంపద ఉన్న వ్యక్తిని పరిశీలించాలి; పేద వ్యక్తి తనకంటే పేదరికంలో ఉన్న వ్యక్తిని పరిశీలించాలి.

నీవు మంచిదని భావించిన దాన్ని ప్రసాదించమని ఈశ్వరుని ప్రార్థించకూడదు. ఈశ్వరుడు ఏది నీకు మంచిదని భావిస్తాడో దాన్ని గురించి ప్రార్థించు.

ప్రశ్న 42. విజ్ఞానాన్వేషణ ఫలితం ఏమిటి?

సమాధానం: జీవితాన్ని పాండిత్య సముపార్జన కొరకు వెచ్చించి, బాల్యం నుండి, చితి పైకి చేరేంత వరకు విజ్ఞానాన్ని అన్వేషించే వ్యక్తి ఈశ్వరుని చక్కగా సేవించే వ్యక్తిగా పరిగణింపబడటం వల్ల భూగోళపు దూర మూలాల వరకు విజ్ఞానార్జన కొరకు పయనించాలి. ఈశ్వరుణ్ణి తెలుసుకొనేందుకు ముందుగా నీ గురించి నీవు తెలుసుకోవాలి. ప్రతి పవిత్ర స్త్రీకి, పురుషునికి విజ్ఞానార్జన విధ్యుక్త విధి. విజ్ఞాన సముపార్జన వల్ల, దాన్ని సాధించిన వ్యక్తికి మంచిని, చెడును గుర్తించటానికి వీలౌతుంది; అలాగే స్వర్గాన్వేషణలో ఆ సముపార్జన సరియైన మార్గాన్ని ఎంచుకోవటానికి సహాయకారిగా ఉపకరిస్తుంది.

ప్రశ్న 43. సంపదను కూడబెట్టిన వ్యక్తి అనాగరికంగాను, గర్విష్టిగాను మారిపోతాడు. అలాంటప్పుడు సంపదను కూడబెట్టడానికి వరుగులు తీయుటం పాపంగా పరిగణించబడుతుందా? ఈ భౌతిక ప్రపంచంలో వయోజనుడు ఎలా ప్రవర్తించాలి?

సమాధానం: ఈశ్వరుని రాజ్యంలో అన్ని చర్యలు వాటిని ప్రేరేపించిన లక్ష్యాలను అనుసరించి విచారించబడతాయి. గర్విష్టులుగాని, పరుషంగా మాట్లాడేవ్యక్తిగాని ఈశ్వరుని రాజ్యంలోకి ప్రవేశించలేరు. ఈశ్వరుని దృష్టిలో తృప్తిగల మానవుడే పవిత్రమైన వ్యక్తి; పుష్కలంగా ఉన్న ప్రాపంచిక వస్తువులు తృప్తి నివ్వలేవు. వ్యక్తి, ప్రపంచంలో తామరాకు మీద నీటిబిందువులా ఉండాలి. ఈశ్వరుడు యీ ప్రపంచాన్ని సంపన్నం చేయటానికి నిన్ను పంపించాడు కాబట్టి సంపదను సృష్టించు, కాని దానితో అనుబంధం పెంచుకోకు. నీకు ఎలాంటి విపత్తు సంభవించినా, అది నీ చర్యల ఫలితం కాదు. ఆయనను క్షమాభిక్ష కొరకు ప్రార్థించు.

ప్రశ్న 44. ఏ దేవాలయంలోనైనా ప్రధానార్చకుడిగా వ్యవహరించటానికి బ్రహ్మచర్యం

తప్పనిసరా?

సమాధానం: కాదు. బ్రహ్మచర్యం పాటించనవసరం లేదు. విద్యార్థికి అధ్యయనం చేసే విషయాలపై కేంద్రీకరించటానికి సహాయకారిగా ఉంటుంది కాబట్టి విద్యార్థి జీవితంలో బ్రహ్మచర్యం ప్రయోజనకారిగా ఉంటుంది. వయోజన జీవితంలో వ్యక్తి సాధారణ దైనందిన జీవనాన్ని నెరపుతున్నప్పటికీ బ్రహ్మచర్యం మనస్సుపై తీవ్రమైన ఒత్తిడిని కలుగజేస్తుంది.

ప్రశ్న 45. భిక్షం యివ్వటం విధ్యుక్తమా?

సమాధానం: భిక్షం యివ్వటం మంచిది, కాని హిందువులకు విధ్యుక్తం కాదు. మతపరమైన తత్త్వశాస్త్రం, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులకు సంబంధించింది కాదు, అనంతకాలానికి సంబంధించింది. ఈశ్వరుడు హిందువుల పట్ల దయాపూరుడు; భిక్షాటనపై ఆధారపడే వ్యక్తులు త్వరితగతిని హిందూ సమాజం నుండి అదృశ్యమౌతున్నారు. ప్రపంచం సంపన్నంగా ఉండటానికి ప్రతి ఒక్కరు పనిచేయాలి; దానితో భిక్షకులకు దానం చేయవలసిన అవసరం అంతరిస్తుంది. అయినప్పటికీ సంఘ సమిష్టి కార్యకలాపాల కొరకు, దేవాలయ నిర్వహణకు హిందువులు వారి ఆదాయంలో కనీసం ఒక శాతం దానం చేయాలి.

ప్రశ్న 46. హిందూమతం విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణాలను ఎలా పరిగణించాలి?

సమాధానం: హిందూమత బోధనలు, విజ్ఞానశాస్త్ర బోధనలు వాస్తవానికి ఒకే నాణెపు రెండు పార్శ్వాలు. ఉదాహరణకు అధర్వ వేదంలోని 19/5/2/3-5వ మంత్రంలో 'గగన దుహిత వర్ణన'ను చదివితే మనకు 99, 88, 77, 66, 55, 44, 33, 22, 11 మొదలైన అంకగణిత అనుపాతంలో భద్రతా సిబ్బంది నియామకం సూచన కనిపిస్తుంది. ఇలాంటి అంకగణిత అనుపాతశ్రేణే ఆర్యభట్టు, బ్రహ్మస్ఫూతుడు, సిద్ధార్థ శేఖరుడు, లీలావతి లాంటి వారు ప్రతిపాదించిన గ్రంథాల్లో వర్ణించబడింది. బ్రహ్మగుప్తుడు రచించిన బ్రహ్మస్ఫూత సిద్ధాంతపు 17వ శ్లోకంలో అంకగణిత అనుపాతం దిగువ సూచించిన విధంగా వర్ణించబడింది.

पदमेकहीनमुत्तरगुणिता संयुक्तमादिनाऽन्त्यधनम्
आदियुतान्त्यधनार्धं मध्यधनं पदगुणनं गणितम् ॥

– ब्रम्हगुप्त

– ब्राम्हस्फुटसिद्धान्त गणिताध्याय १७ सुत्र ॥

పదమేకహీనముత్తరగుణితా సంయుక్తమాదినాన్త్యధనమ్ ।

ఆదియుతాన్త్యధనార్థమ్ మధ్యధనమ్ పదగుణనమ్ గణితమ్ ॥

— బ్రహ్మగుప్త

— బ్రహ్మస్ఫూత సిద్ధాంత, గణితాధ్యాయ 17వ సూత్రమ్

ఈ శ్లోకం ప్రకారం ఎన్ సంఖ్య $టి_{ఎన్} = [ఎ+(ఎన్-1)బి]$

మధ్య సంఖ్య $ఎమ్_{ఎన్} = \frac{2ఎ+(ఎన్-1)బి}{2}$,

అన్ని సంఖ్యల మొత్తం $ఎస్_{ఎన్}=ఎన్/2[2ఎ+ (ఎన్-1)బి]$

హిందూ మతానికి విజ్ఞాన శాస్త్రపు అన్ని నూతనావిష్కరణలను విలీనం చేసుకొని, నూతన సత్యంతో మార్పుచెందే సరళస్వభావం ఉంది. హిందూమతపు యీ సరళ స్వభావం దానికి బలాన్నిచ్చి, మత మార్పిడులను ప్రోత్సహించే విదేశీమతాల దండయాత్రలను, ప్రతికూల విదేశీ పాలకులను, మత ప్రాతిపదికన జరిగిన గొప్ప యుద్ధాలను తట్టుకొని దాని ప్రధాన సూత్రాలను యధావిధంగా కాపాడుకొని, మార్పుకులోను గాకుండా ఉండే శక్తినిచ్చింది. విజ్ఞానశాస్త్రపు ఆవిష్కరణలు, హిందువులచే ఈశ్వరుని కానుకలుగా పరిగణింపబడ్డాయి, అనగా, యింతకు పూర్వమే ఈశ్వరునిచే ప్రసాదింపబడిన విషయం విజ్ఞాన శాస్త్రవేత్తల చేత ఋషుల చేత ఆవిష్కరింపబడుతోంది అని హిందువులు భావిస్తారు.

ప్రశ్న 47. హిందూపురోహితునికి ఎలాంటి వస్త్రాలు ఆదర్శపూర్వకమైనవి?

సమాధానం: సమకాలీన ప్రపంచంలో పనిచేయటానికి సౌకర్యంగా ఉండే ఎలాంటి వస్త్రాలైనా పురోహితునికి అనుకూలమే. కృష్ణుని కాలంలో ధోవతి, కొయ్యతో చేసిన పావుకోళ్లు ఉపయోగంలో ఉండేవి; పురోహితులు ఆ వస్త్రాలనే వాడేవారు. మంచివి, చౌకగా లభించే వస్త్రాలు అందుబాటులోకి రావటంతో పురోహితులకు సమకాలీన ప్రపంచంలో పనిచేయటానికి అనుకూలమైన వస్త్రాలను ఎంపిక చేసుకోవటానికి అవకాశం ఉంది. హిందూ పురోహితునికి వస్త్రాలు ప్రయోజనకరంగా ఉండాలి.

ప్రశ్న 48. పురోహితుడు ట్రౌజర్, జాకెట్ లాంటి అంతర్జాతీయ దుస్తులను ధరించవచ్చునా?

సమాధానం: శీఘ్రగతిని పనిచేసే విధానంలోను, శీతల వాతావరణంలోను ట్రౌజర్, జాకెట్ ఉచితమే. ఉష్ణ ప్రాంతంలో, ధోవతి, తేలికపాటి పాదరక్షలు ఉచితమే.

అయినప్పటికీ పురోహితుడు అతని విజ్ఞానం, అతను చేసే ప్రసంగాలు, ప్రజలు అతని నుండి పొందే సాంత్వన దృష్ట్యా పురోహితుడు సమాజానికి ఉపయోగకరమే. పురోహితుని యీ గుణాలేవీ ఆయన ధరించే వస్త్రాల వల్ల ప్రభావితం కావు. అందువల్ల పురోహితుని వస్త్రాల ప్రాముఖ్యం స్వల్పం; అందువల్ల వస్త్రాల విషయాన్ని వ్యక్తిగత అభిరుచికే వదలివేయాలి.

ప్రశ్న 49. హిందువుల వస్త్రాల్లో భాగమైన ధోవతికి సామాజిక, సాంస్కృతిక, మతజీవనంలో ప్రాముఖ్యం ఏమిటి?

సమాధానం: ధోవతి తక్కువ ఖరీదైన వస్త్రం; దాని వినియోగం సామాజిక జీవనంలో నిరాడంబరత్వాన్ని సూచిస్తుంది. అయినప్పటికీ ధోవతిని ధరించే వ్యక్తి శీఘ్రగతిని పనిచేయలేడు; అలాగే ఆత్మరక్షణ చేసుకోలేడు. ధోవతిని ధరించిన హిందువులు అన్ని సందర్భాల్లోను ట్రౌజర్ ధరించిన మధ్య ఆసియా ముట్టడిదారుల చేతిలో ఓడిపోయారు.

ప్రశ్న 50. జాతీయాభిమానానికి సంబంధించిన ముఖ్య కార్యక్రమాలను నిర్వహించే విషయంలో ధోవతిని ఆదర్శమైన వస్త్రం క్రింద పరిగణించవచ్చునా?

సమాధానం: ధోవతిని ధరించిన హిందువులు నిదానంగా పనులను నిర్వహించే వారిగా మారిపోయారు; వ్యక్తిగత హోదాలోను లేక సమిష్టిగా దేశంగాను, ఉదాహరణకు, సంపద, అధికారం, కీర్తి, ఆరోగ్యం లాంటి అన్ని రంగాల్లోను నిర్వహింపబడిన పోటీల్లో ఓటమి పాలయ్యారు. మంచి ఆహారం, మంచి గృహవసతి, దృఢమైన ఆరోగ్యం లేక యింకా ఎలాంటి సౌకర్యమయినా దుస్సాధ్యమైంది. హిందువులు తమకు తాము పట్టుగూళ్లను రూపొందించుకొని, ఎవరూ పోటీ చేయని రంగంలో కుహనాగర్వాన్ని పెంపొందించుకున్నారు; ఉదాహరణకు, చాలావరకు ఆహారం, సౌకర్యం, సంపద లాంటివి లేకుండా జీవించటం.

ప్రశ్న 51. హిందువులు శిలా విగ్రహాన్ని శక్తిమంతుడైన ఈశ్వరుని ప్రతీకగా భావించి గౌరవించటాన్ని ఈశ్వరుడు పాపంగా పరిగణిస్తాడా లేక సైతాన్‌కు ప్రతీకగా భావిస్తాడా?

సమాధానం: శిలా విగ్రహాన్ని గౌరవించటం పాపం క్రింద పరిగణింపబడదు. కాని శిలను గాని, విగ్రహాన్ని కాని ఈశ్వరుని ప్రతీకగా భావించటం లేక సైతాన్ ప్రతీకగా భావించటం అనవసరం. అయినప్పటికీ జనాన్ని ఒక ప్రదేశంలో సమావేశపరచటానికి ఉపయోగకరమైన

పద్ధతే. అన్ని మతాలకు సంబంధించిన మత బోధకులు ఏదో ఒక పద్ధతిలో యీ పద్ధతులనే ఉపయోగించి ప్రజలను ఒక ప్రదేశంలో సమావేశపరచారు. ఒక మార్గానుయాయులు, ఈశ్వరభావన పట్ల గౌరవం ప్రదర్శించటానికి విగ్రహం, దేవాలయం, గ్రంథం లాంటి ప్రతీకలను ఉపయోగిస్తారు; యితరులు సైతాన్ భావన పట్ల అగౌరవం ప్రదర్శించటానికి రాతి స్తంభ ప్రతీకను ఉపయోగిస్తారు. అయినప్పటికీ ఉన్నతమైన వారిలో అందరికంటే ఉన్నతుడైన ఈశ్వరుని విషయంలో యివి చాలా స్వల్ప విషయాలు.

ప్రశ్న 52. దొంగతనం చేసిన వ్యక్తి హస్తాన్ని ఖండించటం లాంటి కఠినమైన న్యాయాన్ని అమలు చేయటం మానవాళికి మేలు చేస్తుందా? ఈశ్వరునికి సంతోషమా?

సమాధానం: ఈశ్వరుడు అన్ని వస్తువులను, వ్యక్తులందరినీ సృష్టించాడు; ఆయన తన సృష్టి పట్ల నిర్దాక్షిణ్యంగా ఉండలేడు. దొంగ దయనీయమైన పేదరికం వల్ల దొంగతానానికి పాల్పడతాడు. జీవనోపాధిని సంపాదించు కొనేందుకు సమాజం సులభమైన అవకాశాన్ని కల్పించదు; కనీస జీవితావసరాల విషయంలో కూడ భద్రత కల్పించదు. ఒక దేశంలో దొంగతనం చేయవలసిన పరిస్థితులున్న వ్యక్తి మరో దేశంలో సామాజిక భద్రత పొందవచ్చు; ఆ వ్యక్తి మర్యాదకరమైన జీవితాన్ని గడపవచ్చు. ఈ విధంగా దొంగతనం ఈశ్వరుని పట్ల నేరం కాదు. దొంగతనం చేసిన వ్యక్తుల చేతులు ఖండించటం సామాన్య ప్రజలను భయపెట్టి, అణచివేయటానికి అన్యాయపూరితమైన, స్వార్థపూరిత పాలకులు అవలంబించే భీతిని కలిగించే యుక్తి కావచ్చు. సామాన్య ప్రజలు అలాంటప్పుడు భయంతో కంపించిపోయి, తమ న్యాయమైన వ్యథలను కూడా వ్యక్తం చేయరు.

ప్రశ్న 53. వివాహేతర సంబంధాలు నెరపే స్త్రీలకు ఉరిశిక్ష విధించటం లాంటి న్యాయం మానవాళికి శ్రేయస్కరంగాను, ఈశ్వరునికి సంతోషదాయంగాను ఉంటుందా?

సమాధానం: స్త్రీ, పురుషులందరికీ జీవితంలో సహజమైన ఆనందాలను పొందటానికి హక్కు ఉంది. అది ఈశ్వరుడు ప్రసాదించిన హక్కు. ఏ స్త్రీకైనా నిజాయితీలేని, దూషించే, నిర్దాక్షిణ్యమైన, అనాసక్తికరమైన, రోగపూరిత, నపుంసక భర్త లభిస్తే ఆమె యితర పురుషుల పట్ల ఆకర్షితురాలవటం వల్ల ఈశ్వరుని పట్ల ఏ విధంగాను అగౌరవం ప్రదర్శించినట్లు

కాదు. పలు సందర్భాల్లో నిజాయితీ లోపించిన, అధికార దుర్వినియోగం చేసే, నిర్దాక్షిణ్యమైన పాలకులు, పాలనా యంత్రాగంలోని ఉన్నత వర్గం ఉద్యోగులు వక్రమార్గాలను అనుసరించి పాలితులలోని స్త్రీలను ఈశ్వరాదేశం పేర లొంగదీసుకోవాలనుకొంటారు. అలాంటి చర్యల వల్ల ప్రభావితులైన పురుషులకు, భ్రష్టత్వం పొందిన స్త్రీలకు విడాకులిచ్చే హక్కు ఉంది; సమాజం అలాంటి స్త్రీలను భరణం లేకుండా విడాకులకు అంగీకరించమని ఒత్తిడి చేయవచ్చు. మరేవిధమైన శిక్ష అయినా ఈశ్వరునికి ప్రతికూలమే. ఏదిఏమైనా పరస్పర విధేయత వైవాహిక జీవితంలో స్త్రీ, పురుషులకు శాశ్వతానందాన్నిస్తుంది; సంతానాన్ని చక్కగా పెంచటానికి అనుకూలంగా ఉంటుంది, ఈశ్వరునికి సంతోషకరంగాను ఉంటుంది.

ప్రశ్న 54. హిందువులకు ఆత్మరక్షణార్థం ఆయుధం అవసరమా?

సమాధానం: పధ్నాలుగు సంవత్సరాలు పైబడిన హిందువులందరూ దేశపు చట్టం అనుమతించిన ఏదో ఒక ఆయుధాన్ని కలిగివుండాలి. అతిపేదవాడైనా యింటిలో ఒక కఱ్ఱను ఉంచుకోవాలి. ఆయుధం కలిగి ఉంటే అవసరమైన సమయంలో అది ధైర్యాన్ని, ఆత్మగౌరవాన్ని, రక్షణను కల్పిస్తుంది. ధైర్యవంతుడైన వ్యక్తి మాత్రమే ఈశ్వరుని ప్రేమను పొందగలడు.

ప్రశ్న 55. ఎలాంటి వర్గాన్ని లేక ప్రజలను హిందువులు ప్రోత్సహించాలి?

సమాధానం: హిందువులు ఆత్మగౌరవం, శక్తి, భద్రత, ఆర్థిక సంక్షేమానికి ప్రాధాన్యాన్నిచ్చే వర్గాన్ని లేక ప్రజలను సమర్థించాలి; హిందువుల ప్రయోజనాల పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిని వ్యతిరేకించాలి.

ప్రశ్న 56. ఒక వ్యక్తి మతమో లేక దేవతో అవమానింపబడితే ఆ వ్యక్తి ఏమి చేయాలి?

సమాధానం: ఒక వ్యక్తి తల్లిని ఎవరైనా చంపితే అతని పట్ల అతను ఎలా వ్యవహరిస్తాడో అదే విధంగా ఈశ్వరుణ్ణి గాని, దేవతనుగాని అవమానించిన వ్యక్తి పట్ల వ్యవహరించాలి.

ప్రశ్న 57. ఓ హిందువు యితర మతానికి చెందిన వ్యక్తిని హిందూ దేవాలయంలోకి అనుమతించాలా?

సమాధానం: పరిశుభ్రంగాలేని వ్యక్తులు, అంటువ్యాధులున్న వ్యక్తులను నిరోధించాలి. మిగిలిన వ్యక్తులందరు హిందూ దేవాలయాన్ని ఆధ్యాత్మిక సాంత్వనకు ఆశ్రయంగా

పరిగణించవచ్చు.

ప్రశ్న 58. భక్తుడు హిందూ దేవాలయాన్నుంచి ఏమి ఆశించవచ్చు?

సమాధానం: హిందూ దేవాలయం అన్ని వేళల తెరచి ఉండే ప్రార్థనా ప్రదేశంగా ఉండాలి. (సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు) దేవాలయాధికారులు భక్తుల నుండి పొందిన చందాలతో ఆకలిగొన్న వారికి ఆహారాన్ని పెట్టాలి. దేవాలయం, ప్రజలకు విద్య, వైద్య చికిత్స, ఉపశమనాన్ని కల్పించి, భక్తుల సంక్షేమార్థం సామాజిక కృషిలో భాగస్వామి కావాలి. భక్తులు దేవాయలంలోకి ప్రవేశించి, ప్రార్థనలు చేసేందుకు ఒక పెద్ద హాలు ఉండాలి.

ప్రశ్న 59. రాజీకీయాలు, మతమూ వేరు చేయబడాలా?

సమాధానం: రాజకీయాలు ఏదైనా విషయం పట్ల ప్రజల దృక్పథం. దృక్పథం, విలువలకు సంబంధించిన భావనల ఫలితం. విలువల అర్థం మతానువర్తన ఫలితం. మతం, రాజకీయాలు పరస్పరమిశ్రితాలు; సహజీవన సంబంధాలు కలిగిఉంటాయి. ఈ సంబంధం విస్మరింపబడినప్పుడు, రాజకీయాలు ప్రజల కొరకు కాకుండా, అవి నీతికరమైన వ్యక్తులు పాలకులుగా కొనసాగటానికి ఉపకరిస్తాయి.

*నోట్: ఈ విషయంలో మనం భారతాన్ని పరిశీలించవచ్చు. భీష్ముడు రాజకీయాలను నిర్లక్ష్యం చేసి మతాన్ని అనుసరించాడు; ఫలితంగా కౌరవులు వక్రమార్గాలు పట్టారు. ఆయన మతాన్ని, రాజకీయాలను మేళవించి ఉంటే అతని తండ్రి సత్యవతిని రెండవ వివాహం చేసుకోవడానికి అంగీకరించి ఉండేవాడు; కాని రాజకీయపరంగా చతురుడైన సత్యవతి తండ్రి చేసిన అసంబద్ధమైన ఒత్తిడికి లొంగిపోయేవాడు కాదు. సత్యవతి తండ్రి, భీష్ముడు సింహాసనం పట్ల తనకున్న హక్కును త్యాగం చేస్తేనే శంతనుని (భీష్ముని తండ్రి)తో సత్యవతి వివాహానికి అంగీకరిస్తానని అన్నాడు. ఫలితంగా భీష్ముడు రాజకీయాలను విడనాడి, ధర్మపరాయణంగా తన తండ్రి, శంతన మహారాజు కామనను సంతృప్తిపరచేందుకు ఆ షరతుకు అంగీకరించాడు. దానివల్ల అనర్థం సంభవించి కౌరవ వంశం వినాశం జరిగింది. మహాభారత యుద్ధంలో కొన్ని అక్షౌహిణుల అమాయక సైనికులు, యోధులు మరణించారు. భీష్ముడు అలా అంగీకరించకున్నట్లైతే ఆయనే ఉన్నతమైన, బలీయమైన, ధర్మపరాయణుడైన రాజుగా ఉండేవాడు. భీష్ముడు మతాన్ని, రాజకీయాలను మేళవించడంలో విఫలమయ్యాడు; అలా*

చేయుటం వల్ల ఆయన భారతదేశానికి ఒక శక్తివంతమైన, ఉన్నతుడైన రాజునందించలేకపోయాడు. భీష్ముడు రాజై ఉంటే, ఆయన కొన్ని లక్షల మందికి సహాయం చేసిన వాడయ్యేవాడు.

కృష్ణ భగవానుడు మరో ఉదాహరణ. ఆయన నిర్వహించిన అన్ని వ్యవహారాల్లోను రాజకీయాలను, మతాన్ని మేళవించాడు; భగవద్గీత దాని ఫలితమే. కృష్ణభగవానుడు రాజకీయాలను, మతాన్ని మేళవించడం ద్వారా కౌరవ సామ్రాజ్యాన్ని రూపుమాపి, పాండవుల ఉన్నతమైన, ధర్మపరాయణ ప్రభుత్వాన్ని నెలకొల్పగలిగాడు.

ప్రశ్న 60. రాజుగారి పట్ల ఎవరైనా ఎలా ప్రవర్తించాలి?

సమాధానం: ఎవరైనా రాజుగారి పట్ల విశ్వాసం కలిగి ఉండాలి. అలా ఉంటే రాజు దేశాన్ని సంఘటితం చేసే కార్యాన్ని నిర్వహించగలడు. దేశాన్ని సంఘటితం చేయటానికి చాలా మార్గాలున్నాయి. వాటిలో మంచి మార్గాలుండవచ్చు. కాని రాజును తన పద్ధతులను విడనాడేటట్లు చేయటం వల్ల ఏమీ సాధించటానికి వీలుకాదు. రాజు నిస్వార్థంగా కృషి చేసేవాడైన పక్షంలో ఆయన పట్ల పరిపూర్ణ విశ్వాసం ఉండాలి. రాజుగారి ప్రజాసంబంధమైన కృషి ముఖ్యం కాని ఆయన వ్యక్తిగత జీవితం ముఖ్యం కాదు.

ప్రశ్న 61. ఎవరైనా దేవాలయంలో జరిగే సమావేశాన్ని తన వ్యాపారాభివృద్ధికి వినియోగించుకోవచ్చునా?

సమాధానం: దేవాలయం వ్యక్తుల వ్యాపారానికి ప్రచారం చేసుకొనటానికి ఉపయోగించే ప్రదేశం కాదు. దేవాలయం, ఈశ్వరుని గురించి ప్రార్థన చేయటానికి, సమిష్టి సామాజిక సమస్యలను చర్చించటానికి ఉపయోగించే ప్రదేశం.

ప్రశ్న 62. పురోహితుడు శ్లోకాలను దోషపూరితంగా ఉచ్చరిస్తే ఏమి జరుగుతుంది?

సమాధానం: ఈశ్వరుడు అలాంటి తప్పిదాన్ని అర్థం చేసుకొని, తన అనుయాయుల పట్ల దయాపూరితంగా వ్యవహరిస్తాడు కాని పూజారికి ప్రార్థనా ఫలం లభించదు. వివేకవంతుడైన వ్యక్తికి సరియైన ఉచ్చారణ తెలిసి ఉంటే, పురోహితుడు ఒంటరిగా ఉన్నప్పుడు అతనికి సరియైన ఉచ్చారణ నేర్పాలి. పురోహితునికి ప్రజల సమక్షంలో యిబ్బంది కల్పించకూడదు.

ప్రశ్న 63. ఎలాంటి పని చాలా గౌరవనీయమైనది?

సమాధానం: శ్రమలో అధికార సోపాన పరంపర లేదని భగవద్గీత బోధిస్తుంది. ఎలాంటి పని హీనమైనది కాదు. చేయవలసిన పని ఉంటే అది మంచిదేనని, గౌరవనీయమైనదని పరిగణించాలి.

ప్రశ్న 64. ఈ ప్రపంచాన్ని ఎలా సుఖమయంగా మార్చవచ్చు?

సమాధానం: ప్రతి ఒక్కరూ ప్రపంచాన్ని మార్చాలని భావిస్తారు; కాని తనను తాను మార్పుచేసుకోవాలని భావించటం ఈశ్వరునికి అధిక ప్రీతిపాత్రంగా ఉంటుంది.

ప్రశ్న 65. ఈశ్వరుని భక్తులు విగ్రహారాధన చేయటానికి దేవాలయానికి ఎందుకు వెళతారు?

సమాధానం: విగ్రహారాధనకు సంబంధించిన మంత్రాలు దేవతల కృషిని గురించి పూర్తిగా పొగడ్తలతోను, ప్రశంసలతోను కూడి ఉంటాయి. దేవతలు ఈశ్వరుని దూతలుగా వచ్చిన హిందూ ప్రవక్తలు. విగ్రహారాధన, నాయకారాధనకు నిదర్శనం. అయినప్పటికీ నిత్యం ఈశ్వరుని గురించిన మంత్రాలను జపించటం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయి.

ప్రశ్న 66. ఏ దేవతైనా హిందువుల చివరి ప్రవక్తనని ప్రకటించుకోగలడా?

సమాధానం: ప్రవక్తలందరూ మానవులే. తాను మరో ప్రవక్తను పంపించాలా లేదా అన్న విషయంలో ఈశ్వరునిదే అంతిమ నిర్ణయం. ఏ మానవుడూ ఆ హక్కును, ఈశ్వరుణ్ణించి అపహరించటానికి వీలులేదు. నేటి వరకు కృష్ణభగవానుడే హిందువుల చివరి ప్రవక్తగా పరిగణింపబడుతున్నాడు.

ప్రశ్న 67. దేవాలయపు ప్రధానాధికారిని ఏ విధంగా గౌరవించాలి?

సమాధానం: ఏ దేవాలయ ప్రధానాధికారి అయినా సాధారణంగా సంరక్షకుడు / ధర్మకర్త / పాలకుడు లేక పూజారి అయి వుంటాడు. అలాంటి అధికారి భక్తులందరికి ప్రయోజకరంగాను, తద్వారా సమాజక్షేమానికి అనుగుణంగా వ్యవహరించేందుకు భక్తులందరు దేవాలయ ప్రధానాధికారి పట్ల గౌరవనీయమైన విధంగా సహకరించాలి.

ప్రశ్న 68. హిందువులు అధర్మాన్ని నిరూపిత సత్యంగా సహిస్తారా?

సమాధానం: హిందూమతం పూర్తిగా నిర్దేశిత విధికి భిన్నంగా స్వేచ్ఛాచింతనను సమర్థిస్తుంది. నిజమైన హిందువులు తమ విధిని నిర్ణయించుకొనే విషయంలో తొలుత తాము అశక్తులమని విశ్వసించని పక్షంలో అధర్మాన్ని ఎప్పుడూ సౌమ్యంగా సహించరు. “మనుష్యులు తమ స్వభావాన్ని ఉన్న దాన్ని మార్పు చేసుకొనంత వరకు, వాస్తవంగా ఈశ్వరుడు వాళ్ల పరిస్థితిలో మార్పు కలిగించడు,” అని వేదాలు చెప్తున్నాయి. పాలనా వ్యవస్థాపరమైన న్యాయాన్ని రక్షించే కార్యభారాన్ని వహిస్తున్న రాజు ఆ న్యాయాన్ని దుర్వినియోగం చేసే ప్రక్రియకు ప్రధానాధారం అని నమ్మకం కలిగినప్పుడు హిందువులు తిరుగుబాటు చేయవలసి ఉంటుంది.

ప్రశ్న 69. హిందువులకు ఎలాంటి రాజకీయ వ్యవస్థ అనుకూలం?

సమాధానం: రాజకీయాలు, ప్రభుత్వాన్ని ఏర్పరచి, నిర్వహించే కళ. రాజకీయ వ్యవస్థలో హిందూ వేదాంత వ్యాప్తి సాధ్యం కావాలి. హిందూపౌరుల సంక్షేమం కొరకు కృషిచేసే రాజు అత్యంత అభిలషణీయుడు. పూర్తిగా హిందూత్వం పట్ల అంకిత భావం లేకపోయినప్పటికీ, కనీసం దాని లక్ష్యాల పట్ల సానుభూతి గల రాజు అంగీకారయోగ్యుడు. ఇలాంటి నిదర్శనాన్ని పురస్కరించుకొని హిందూత్వం పట్ల అంకితభావం గల పాలనలో గాని లేక హిందూత్వం పట్ల అనుకూలత గల పాలనలో నివసించే హిందువు అలాంటి ప్రభుత్వం మనుగడకు, హిందూ వేదాంత వ్యాప్తి కొరకు చురుకుగా పనిచేయాలి. హిందూత్వం పట్ల వ్యతిరేకత ఉన్న పాలనలో నివసించే ఏ హిందువైనా, ఎలాంటి అవకాశం లభించినా, దానిని కూల్చేందుకు పోరాటం నిర్వహించాలి.

ప్రశ్న 70. హిందువు ఎప్పుడు, ఎలా పాలకుని పట్ల అవిధేయత ప్రదర్శించాలి?

సమాధానం: ఎవరు రాజు కావాలి లేక ఎందుకు రాజు పట్ల విధేయత ప్రదర్శించాలి అన్న వివాదాలు ఉత్పన్నమైనప్పుడు హిందువు పాలకుని పట్ల అవిధేయత ప్రదర్శించవచ్చు. వివేకవంతులైన హిందువులందరు చరిత్రను పరిశీలించి తోటి మతానుయాయులతో చర్చించాలి. అధిక సంఖ్యాక హిందువులు చాలా శతాబ్దాలపాటు విదేశీపాలకుల హస్తాల్లోను లేక వారి సంబంధితుల హస్తాల్లోను బాధలను అనుభవించారు. అందువల్ల అవిధేయత ప్రదర్శించేందుకు ప్రేరణ అలాంటి వాటి కంటే మరింత శక్తివంతమైనదిగా ఉండాలి. వర్గసహకారంతోనైనా అధర్మాన్ని, నిర్లక్ష్యాన్ని ప్రతిఘటించే హక్కును వినియోగించడంలో హిందువులు ఒక ముఖ్యపరిస్థితిని గమనించాలి. అలా ప్రతిఘటించడం వల్ల సంభవించే

ప్రయోజనం, నష్టాల కంటే అధిక ప్రాధాన్యం కలిగి ఉండాలి.

ప్రశ్న 71. హిందూనాయకుడు హోదాను, కులాన్ని, వర్గాన్ని తన రాజకీయ ప్రాముఖ్యాన్ని పెంచుకొనేందుకు ఉపయోగించవచ్చునా? ఎలాంటి పని హీనమైనది?

సమాధానం: హిందువులలో ఏ రూపంలోనైనా ఎలాంటి విభజననైనా ప్రోత్సహించేందుకు రాజకీయ విధానాలను లేక సిద్ధాంతాన్ని ఉపయోగించే వ్యక్తి ఎవరైనా ఈశ్వరునికి శత్రువు; అలాంటి వ్యక్తి నిర్మూలనార్హుడు. ఈశ్వరుని దృష్టిలో, శ్రమ విషయంలో అధికార సోపానం లేదు. ఏ పని హీనమైనది కాదు. చేయవలసిన పని ఉంటే అది మంచి పనే అని భావించవలసి ఉంటుంది.

ప్రశ్న 72. విగ్రహారాధనను వ్యతిరేకించే ఏకేశ్వర సిద్ధాంతానుయాయులు ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మార్పుచేస్తున్నారా? ఉపవాసం వ్యక్తిని పాపం నుండి విముక్తి చేస్తుందా?

సమాధానం: వైద్యశాస్త్రం, ఆహారసంబంధమైన విజ్ఞానం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, గణితశాస్త్రం లాంటి వాటి విషయంలో విగ్రహారాధన వ్యతిరేకుల కృషి కొంచెమే. వాళ్ల మతసంబంధమైన అత్యుత్సాహం, అమాయకులు, బలహీనులు, స్త్రీలు, జంతువుల పట్ల వాళ్ల హింస, క్రౌర్యానికి, చట్ట సమ్మతిని కల్పించింది. వాళ్లు విధేయపరులైన వారందరి మానసిక, భౌతిక భానిసత్వాన్ని మాత్రమే ప్రోత్సహించారు. నేరస్తులు కొద్దిరోజులపాటు తమ ఆహారపు అలవాట్లను నియంత్రించుకొంటేనో లేక దేవునికి మంచి కానుకలు సమర్పించుకుంటేనో ఆయన వాళ్ల పాపాలన్నిటిని క్షాళన చేస్తాడనే అసంగతమైన వాగ్దానాలతో నేరస్తులను అన్ని రకాల పాపాలు చేయటానికి ప్రేరేపించారు.

ప్రశ్న 73. క్రూరమైన శత్రువులు, ఘాతుకమైన సైన్యాలు ఈశ్వరుని పేరుతో దేశాలనన్నింటినీ ఎలా వశపరచుకోగలవు?

సమాధానం: తమ ప్రభావాన్ని అంగీకరించే భూభాగాన్ని విస్తరింప జేసుకోవటానికి తమ ప్రజలు ఈశ్వరుణ్ణి సంతోషపరచటానికి కృషి చేస్తున్నారని చెప్పి ప్రజలను మోసం చేయటానికి మహత్వోన్మాదులు ఎప్పుడు వర్గాంతర, వర్గబాహ్య మనస్తత్వ శాస్త్రాన్ని నైపుణ్యంగా వినియోగిస్తారు. విస్తరణవాదులు తమ ప్రాబల్యాన్ని నెలకొల్పుకోవటానికి ప్రాపంచిక విషయాసక్తులైన ప్రజలను ఆకర్షించటానికి లేక భయపెట్టటానికి ఈశ్వరుని పేరు వాడుకొంటారు. నిష్పాక్షికమైన ఆలోచనా విధానాన్ని అడ్డుకొనేందుకు, తరువాతి కాలంలో ఎలాంటి సైనిక తిరుగుబాటు సంభవించకుండా ఉండేందుకు వాళ్లు ఈశ్వరుని

పేరు వాడుకొంటారు.

ప్రశ్న 74. మేధావులను, నిపుణులను నిరంతరం సంప్రదించే నిరంకుశుడైన రాజు ఉత్తమమైన ఎంపిక కాగలడా?

సమాధానం: రాజు, పాలకులు, పాలితుల మధ్య సంప్రదింపులు ప్రారంభిస్తే, పవిత్రమైన న్యాయశాస్త్రంలోని అధర్మాన్ని ప్రతిఘటించే హక్కుకు ప్రాధాన్యం లభిస్తుంది; స్వతస్సిద్ధంగానే ప్రజాబాహుళ్యానికి ప్రజాస్వామ్యం అందుబాటులోకి వస్తుంది.

అయినప్పటికీ సంప్రదింపులు, నిరంకుశుడైన రాజు చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంటాయి కాబట్టి, అన్యాయానికి సంబంధించిన అంశాలు కొద్దిమంది పండితుల మేధోపరిధిలో ఉంటాయి కాబట్టి ప్రజాస్వామ్యం ఎప్పుడూ అమలులోకి రాదు. అందువల్ల నిరంకుశుడైన రాజు వాంఛనీయం కాదు.

ప్రశ్న 75. విజ్ఞానవంతుల సభ నిరంకుశుడైన పాలకునికి వ్యతిరేకంగా రక్షణగా పనిచేయగలదా?

సమాధానం: అన్యాయపూరిత పరిపాలకుడు ఎప్పుడూ మేధోపరంగాను, నైతికంగాను ప్రశస్తి వహించిన ఉన్నత స్థాయీ పురోహితుల సభను ఏర్పాటుచేసి, ఖడ్గశక్తి ప్రదర్శన ద్వారానో లేక కానుకలు యివ్వటంతోనో, అనుగ్రహం ప్రదర్శించటం ద్వారానో తన నిరంకుశపాలనకు ఆమోదాన్ని పొందుతాడు. తర్వాత తన పాలన దైవఘటితం అని చాటుకొని ప్రజలు ఆ పాలనను అంగీకరించవలసిన ఈశ్వరదత్త నిరూపిత సత్యం అని చెప్పుకొంటాడు.

ప్రశ్న 76. నిరంకుశ పాలన కలిగి ఉండటం మంచిదా లేక మొత్తం సమాజపు ఏకాభిప్రాయంతో నెలకొన్న పాలన మంచిదా?

సమాధానం: నాగరికత ప్రారంభం నుండి సంభవించిన వాస్తవ చారిత్రకోదాహరణలను పరిశీలిస్తే సమాజం మొత్తం పాలకుని ప్రతిష్ఠించటంలో ఎలాంటి పాత్రను నిర్వహించనట్లు తెలుస్తోంది. పాలకుడు అన్ని సందర్భాల్లోను బలప్రయోగం ద్వారానే ప్రతిష్ఠించబడి, దమనకాండతోనే పాలన నిర్వహించినట్లు తెలుస్తోంది. నిరంకుశ రాజరికాన్ని సమర్థించిన వారు సమాజపు న్యాయనిపుణులే. (మత, రాజకీయ నాయకులు) వారందరు దాన్ని

నిశ్శబ్ద ఏకాభిప్రాయంగా అంగీకరించేవారు.

ప్రశ్న 77. మతము, రాజకీయాలు ఎలా పరస్పర సంబంధాలు కలిగి ఉన్నాయి?

సమాధానం: ప్రజాబాహుళ్యం మనస్తత్వం ప్రకారం మతము, రాజకీయాలు కలిసి ఉంటాయి. అవి ఒక దాని నుండి మరొకటి విడవడి ఉండటం అసహజం. అవి పూర్తిగా విడివిడిగా ఉంటే మతం రాజకీయ పోషణ లేక కృశిస్తుంది; మతపరమైన నైతిక విలువల హద్దులు లేని రాజకీయాలు, అనైతికంగాను, స్వార్థ పూరితంగాను, రాక్షస స్వభావం కలవిగాను మారిపోతాయి.

ప్రశ్న 78. ఏ వ్యక్తి అయినా ఎలా పూజ చేయాలి?

సమాధానం: ఈశ్వరుని ప్రార్థిస్తూ జపం చేయటం మంచి పూజగా పరిగణించబడుతుంది. పూజ చేసేటప్పుడు నీటిని, యితర ద్రవ్యాలను వినియోగించటాన్ని పరిహరించాలి. అలా చేయటం అపరిశుభ్రం; ఈశ్వరునికి చికాకు కలిగిస్తుంది.

ప్రశ్న 79. పూజ ద్వారా ఉత్తమ ప్రతిఫలాన్ని పొందటానికి ఉపవాసం చేయాలా?

సమాధానం: ప్రతి వ్యక్తి పౌర్ణమి రోజు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం వుండి, చంద్రోదయం తర్వాత వంతులవారీగా నిర్వహింపబడే 'భోజోత్సవం' అనబడే సామూహిక విందుకు హాజరు కావాలి. ఆ విందుకు స్నేహితులను, పరిచయస్థులను ఆహ్వానించాలి. దీని వలన ఈశ్వరుని ఆశీర్వచనం లభిస్తుంది; భక్తులకు మంచి ఆరోగ్యం, సంపద సమకూరుతాయి. ఇతర దినాల్లో శుభ్రమైన వస్త్రాలు ధరించి, ఆందోళనా రహిత మనస్సుతో పూజచేయాలి. సామాజిక కార్యక్రమాలు నిర్వహించటానికి ఉపవాసం అవసరం లేదు. 'భోజోత్సవం'లో పాల్గొనటానికి ఆహ్వానింపబడే వారి సంఖ్యకు సమానమైన పితరులు ఆహారాన్ని పొందుతారని విశ్వసించటం జరుగుతోంది. మనం యితర వ్యక్తులను ఆహ్వానించవచ్చు, లేదా వారి నుండి ఆహ్వానాన్ని స్వీకరించవచ్చు; ఫలితం ఎల్లప్పుడు మంచిదిగానే ఉంటుంది.

ప్రశ్న 80. ఎవరు పురోహితుడు కావచ్చును?

సమాధానం: ఇరవై సంవత్సరాలు పైబడిన మంచి స్త్రీ, పురుషుడెవరైనా పురోహితుడు

కావచ్చు. పురోహితుడు విద్యావంతుడు, నైతిక వ్యక్తిత్వం, కలిగివుండి, హిందూమత పవిత్రగ్రంథాలను గురించి మంచి పరిజ్ఞానం కలిగిఉండి మంచి వక్త అయివుండాలి. పురోహితుడు భక్తుల సమావేశంలో వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత లాంటి వాటిని వివరించగలగాలి, భజన పాటలు పాడగల నైపుణ్యం ఉండాలి. పురోహితుడు, తన సంతానాన్ని, భక్తులను ఒకే విధంగా ప్రేమ పూరితంగాను, జాగ్రత్తగాను ఆదరించాలి. పురోహితుడు, భక్తులకు ప్రార్థన చేయుటంలో మార్గదర్శకుడిగా వ్యవహరించి, సామాజికోద్ధరణకు నాయకుడిగా వుండాలి.

ప్రశ్న 81. వ్యక్తులు విభిన్న దేవతలను ఎలా పూజించాలి?

సమాధానం: కనీసం పదిహేను మంత్రాలతో పూజించాలి. పదిహేను మంత్రాలు పఠించిన తర్వాత వ్యక్తిగత దేవత చేసిన ఘనకార్యాలను వల్లించి, ఆ దేవత చేసిన ఉన్నతమైన కృషిని కొనియాడాలి. దీనివలన భక్తులు వాటిని అనుసరిస్తారు. పురోహితుడు వాటిని పుస్తకంలోంచి కాని, తన జ్ఞాపకంలోంచి కాని స్వీకరించి చదవాలి. ప్రార్థనతో పాటు ఎలాంటి కానుకలు సమర్పించినా అవి భక్తుని సంపదను ప్రదర్శించేవే కాని ఈశ్వరునికి ఏవిధంగాను ఉపయోగకరం కాదు. ఈశ్వరుడు ఎలాంటి యితర వస్తువులను అంగీకరించడు.

ప్రశ్న 82. పురోహితుని ఆదాయం ఎలా ఉండాలి?

సమాధానం: పురోహితుడు తన జీతాన్ని దేవాలయ నిధుల నుండి పొందాలి. భక్తులు తమ నెలసరి ఆదాయంలో నూరవ భాగాన్ని దేవాలయ నిధికో లేక హిందూ సామాజిక సంస్థలకో, మనకు మానవ జీవితాన్ని, సంపదను యిచ్చినందుకు ఈశ్వరునికి కృతజ్ఞతాభావంతో దానంగా యివ్వాలి.

ప్రశ్న 83. భక్తులు దేవాలయానికి గాని లేక యితర సామాజిక సమస్యలకు గాని ఎందుకు ధనసహాయం చేయాలి?

సమాధానం: ఈ ప్రపంచంలోని మనుష్యులందరినీ ఈశ్వరుడు సమానంగా ప్రేమిస్తాడు. అయినప్పటికీ విభిన్న కారణాలను పురస్కరించుకొని ఒక వ్యక్తికి, యితరులతో పోలిస్తే,

అధికాదాయం ఉంటుంది. ఒక వ్యక్తి ప్రపంచ సంపదలో అధిక భాగాన్ని అనుభవిస్తూంటాడు; అది వాస్తవంగా అందరూ సమానంగా పంచుకోవలసింది. ఏ వ్యక్తి అయినా తన ఆదాయాన్ని యితరులతో పంచుకొంటే అధికాదాయం, సంపదోత్పత్తి పరమైన పాపం నుండి విముక్తుడౌతాడు. ఏ వ్యక్తి అయినా తన నెలసరి ఆదాయంలో కనీసం నూరవ వంతును దేవాలయానికి గాని లేక యితర సామాజిక కారణాలకు గాని దానం చేయటం ద్వారా అధిక సంపదను అనుభవించటం అన్న పాపం నుండి విముక్తుడౌతాడు.

ప్రశ్న 84. మంచి దానాలు చేయటానికి అనుగుణమైన విషయాలేవి?

సమాధానం: దేవాలయ నిర్మాణానికి భూమి యివ్వటం, ఆకలిగొన్న వారికి అన్నం పెట్టటం, రోగులకు, వృద్ధులకు మందులు, సాంత్వన చేకూర్చటం, ప్రజాబాహుళ్యానికి విద్యాసౌకర్యాలు ఏర్పాటు చేయటం, ఉద్యోగాన్వేషకులకు జీవనోపాధి కొరకు శిక్షణ ఏర్పాటు చేయటం, భయగ్రస్తులకు రక్షణ, భద్రత కల్పించటం లాంటివి మంచి దానాలకు అనువైన విషయాలు.

ప్రశ్న 85. ఏ వ్యక్తి అయినా ప్రార్థన చేయటానికి ఎంత సమయం వినియోగించాలి?

సమాధానం: ప్రతి వ్యక్తి రోజులో రెండుమార్లు అనగా ప్రాతఃకాలంలోను నిద్రించబోయే ముందు, ప్రార్థన చేయాలి. ఈశ్వరుని గురించి కనీసం ఐదు నిమిషాలు ప్రార్థన చేయాలి. క్రమం తప్పకుండా కనీసం పది నిముషాలపాటు ప్రాణాయామం అవిచ్ఛిన్నంగా చేయాలి. అయినప్పటికీ, ఈశ్వరుని ప్రార్థించిన తర్వాత కొన్ని గంటలపాటు విభిన్న దేవతలను గురించి ప్రార్థనలు చేయవచ్చు. పురోహితుడు ప్రార్థనా సమయ దీర్ఘతను నిర్ణయించటంలో వృద్ధులు, బాలురు, రోగగ్రస్తులకు శ్రమ కల్గించని రీతిలో ఉండే విధంగా జాగ్రత్త వహించాలి. స్వర్గప్రాప్తికి రోజుకు రెండుమార్లు, ఐదు నిముషాల పాటు ప్రార్థన, ప్రతిరోజు ప్రాణాయామం, నెలకోసారి 'భోజోత్సవం' అవసరం.

ప్రశ్న 86. దేవాలయ ప్రార్థనా సమావేశంలో భక్తులు ఎలా నిల్చోవాలి?

సమాధానం: సమావేశమందిరం పరిమాణాన్ని, భక్తుల సంఖ్యను బట్టి భక్తులు చతురస్రాకారంలో ఎటు చూసినా తొమ్మిదిమంది కాని, పన్నెండుమంది కాని ఉండేలాగ నిలబడాలి. ఇందుకు పురోహితుడు సాయపడతాడు. అంటే ఒక వరుసలో తొమ్మిదిమంది

ప్రక్కప్రక్కనే నిలబడాలి; మొదటి వ్యక్తి తర్వాత తొమ్మిదిమంది ఉండాలి; అనగా ఒక వరుసలో తొమ్మిదిమంది చొప్పున, సమావేశంలో 81 మంది వ్యక్తులు ఉండవచ్చు. ఒకవేళ 22 మంది ఉంటే మొదటి, రెండవ వరుసలో తొమ్మిది మంది చొప్పున 18 మంది, మూడవ వరుసలో నలుగురు ఉంటారు. దీనివల్ల 22 మంది, అంతకంటే అధికంగా సమావేశం ఉంటుంది.

ప్రశ్న 87. దేవాలయ సమావేశంలో స్త్రీలకు ఏ స్థానం ఉత్తమం?

సమాధానం: సమావేశాన్ని బట్టి ఎడమవైపు వరుసలలో సగభాగాన్ని స్త్రీలు వినియోగించవచ్చు.

ప్రశ్న 88. ఎందువల్ల దైనందిన ప్రార్థన ముఖ్యం?

సమాధానం: ప్రార్థన కంటికి కనిపించని పరికరం; అది సంపద ప్రాప్తికి సహకారి; ప్రాపంచిక జీవనంలోను, స్వర్గ జీవనంలోను సర్వతోముఖ విజయానికి హామీనిస్తుంది. నూరు సంవత్సరాల తర్వాత ఒక వ్యక్తికి సంబంధించిన విజయం, వైఫల్యం లాంటివన్నీ విస్మరించబడతాయి కాని యీ రోజు చేసే ప్రార్థన అతని లేక ఆమె స్వర్గ జీవితంలో మార్గనిర్దేశం చేస్తుంది.

ప్రశ్న 89. ఈశ్వరుణ్ణి ఎలా కలుసుకోవాలి?

సమాధానం: ఈశ్వరుణ్ణి ఎవరైనా కలుసుకోవాలని అభిలషిస్తే, ఈశ్వరుడు అలాంటి వ్యక్తిని కలుసుకోవాలని అభిలషిస్తాడు.

ప్రశ్న 90. ఈశ్వరుని గౌరవాన్ని కాపాడేందుకు ఏ హిందువైనా యితర ధర్మ వ్యక్తులకు శత్రువు కావాలా?

సమాధానం: అవివేకులైన మహత్వోన్మాదులు మాత్రమే ఒకే ఈశ్వరుని గౌరవాన్ని పరిరక్షించే వ్యక్తులుగా అధికారాన్ని అపహరిస్తారు. ఈశ్వరుడే అన్ని జాతులను సృష్టించి, తన దూత ద్వారా వారికి కర్మకాండను ఏర్పాటు చేశాడు. ఆయన అంగీకరించకపోతే ఎవరు మనుగడ కొనసాగించగలరు.

ప్రశ్న 91. ఎవరు స్వర్గానికి వెళతారు? ఎవరు నరకానికి వెళతారు?

సమాధానం: ఈ ప్రపంచంలో సురలు, అసురులని రెండు రకాల వ్యక్తులున్నారు.

సురలు సంపదను సృష్టించటానికి కష్టపడి పనిచేసి, యీ ప్రపంచాన్ని శాంతియుతంగా చేసి, అందరూ సుఖవంతంగా జీవించటానికి అనుగుణంగా ఉండేందుకు తమ సంపదను యితరులతో పంచుకొంటారు. వాళ్లు ఈశ్వరునిచే సృష్టింపబడినవారు. వాళ్లకు స్వర్గంలో శాశ్వతస్థానం ఉంటుంది. ఈశ్వరుని మనుష్యుల సంపదను హరించి, ద్వేషాన్ని, భయాన్ని వ్యాప్తిజేసేవారు అసురులు. అసురులు సైతానుకు సంబంధించిన ప్రవృత్తుల రూపాలు; శాశ్వతంగా నరకంలో దగ్ధమవ్వాలని దైవంచే నిర్దేశింపబడినవారు.

ప్రశ్న 92. ఎవరైనా నేరమో, పాపమో చేస్తే, పూజచేయటం వల్లగానీ, లేక దేవతకు కానుకలు సమర్పిస్తే శిక్ష తగ్గుతుందా?

సమాధానం: ఈశ్వరుడు గానీ, ఏ దేవతగానీ ఎలాంటి లంచం వల్ల ప్రభావితం కాడు. పూజ చేయటం, అవసరమున్న పురోహితులకు మాత్రమే సహాయపడుతుంది. హృదయపూర్వక పశ్చాత్తాపం, బాధితునకు సరియైన పరిహారం, నిత్యప్రార్థన మాత్రమే ఈశ్వరుని ప్రేమను, దయను పొందేటట్లు చేస్తాయి.

ప్రశ్న 93. విప్లవానికి భిన్నంగా హిందువులు ఓర్పుకు రూపాలు కారా?

సమాధానం: హిందువులు గత వేయి సంవత్సరాలుగా విదేశీపాలకులకు దాసోహమయ్యారు. వాళ్లు ఐక్యంగా లేకపోవటం వల్ల ధైర్యంగా ఎదురుతిరిగి పోరాడలేకపోయారు. విప్లవానికి బదులు వాళ్లు తమ దైనందిన అవమానపూరిత జీవనాన్ని, అహింసతో, శాంతికాముకత్వంతో నిగూఢం చేశారు. వాళ్లు, హిందూసమాజం షండత్వాన్ని సమర్థించే విధంగా చాలా వాదాలను ప్రతిపాదించారు. తమ పిరికితనాన్ని, బానిస దేశహోదాను సమర్థించుకోవటానికి, క్రౌర్యాన్ని సహించుకొనే విషయంలో తమకున్న అపారమైన సహనభావాన్ని గురించి గర్వపడటం ప్రారంభించారు.

ప్రశ్న 94. ఈశ్వరునికి సమస్యలు సృష్టించే సైతాన్‌ను నిర్మూలించటానికి హిందువులు ఏమి చేయియాలి?

సమాధానం: హిందువులు ఈశ్వరునికి అనంతమైన శక్తి ఉందని, సైతాన్ ఈశ్వరునికి సరికాబోదని విశ్వసిస్తారు. ఎవరైనా ఈశ్వరుని రాజ్యంలో సైతాన్ ఉన్నాడని, ఈశ్వరునికి సమస్యలు సృష్టిస్తున్నాడని అంగీకరిస్తే అలాంటి వ్యక్తి వాస్తవంగా ఈశ్వరుడు పరిమిత శక్తి గలిగిన, నిస్సహాయుడని విశ్వసించే వ్యక్తి. కాని ఈశ్వరుడు సర్వశక్తిమంతుడు. అలా ఈశ్వరుడు సర్వశక్తిమంతుడైన పక్షంలో, హేతుబద్ధంగా సైతాన్, ఈశ్వరునితో పాటు జీవనం కొనసాగిస్తూ ఆయనకు సమస్యలు సృష్టించలేడు.

సైతాన్ స్వభావం, చేష్టలు, నిశ్చయంగా మానవ ఘటనలే. ఈశ్వరుడు మనకు వివేకాన్ని, లోకజ్ఞానాన్ని, వివేచనాశక్తిని ప్రసాదించాడు. మానవులు వారి భౌతిక సంతుష్టి, అధికారం, సంపద మొదలైన వాటి పట్ల లాలసవల్లనే సైతాన్‌గా వ్యవహరించాలని నిర్ణయించుకొంటారు.

ప్రశ్న 95. ఎవరైనా ఈశ్వరుని గురించి నిత్యం ప్రార్థన చేయకపోతే ఆయనకు కోపం వస్తుందా?

సమాధానం: మానవుడు నిరంతరాయంగా ఈశ్వరుణ్ణి గురించి ప్రార్థన చేయాలని ఆయన భావించి ఉంటే, ఆయన మానవుణ్ణి భూమ్మీదకు పంపించి ఉండేవాడు కాదు. అలా భావించి ఉంటే ఆయన మానవుడు నిరంతరాయంగా తనను ప్రార్థించే విధంగా అతణ్ణి తన దగ్గరే ఉంచుకొనే వాడు. ఈశ్వరుడు యిలాంటి చిన్న విషయాలను గురించి బాధపడని మహోన్నత వ్యక్తి. అయినప్పటికీ మానవుడు వివేకవంతుడు కావటం వల్ల అతనికి ప్రార్థించే అవకాశం లభించింది. ప్రార్థన వల్ల జీవితంలో అన్ని ప్రాపంచిక రంగాల్లోను, అమర జీవనంలోను విజయం సాధించటానికి ప్రేరణ కలుగుతుంది. ఏ వ్యక్తి అయినా భగవంతుని ప్రార్థించకుండా ఒక జీవిత కాలంలో సాధించిన విజయాల కంటే, ఒక గంట ఆయనను ప్రార్థిస్తూ గడిపితే అధిక విజయాలు సాధించవచ్చు. ఉదాహరణకు సముద్రతీరంలో జీవించే వ్యక్తి ప్రతిరోజు సముద్రంలో స్నానం చేయకుంటే సముద్రం ఏ విధంగాను నష్టపోదు కాని, ఎవరైనా నిత్యం సముద్రంలో స్నానం చేస్తే అతను దృఢమైన ఆరోగ్యాన్ని పొందగలడు.

ప్రశ్న 96. ఈశ్వరుని రాజ్యంలో కొంతమంది మంచివాళ్లు, కొంతమంది చెడ్డవాళ్లు, కొంతమంది ఋషులు, కొంతమంది ఉగ్రవాదులు ఉండటం ఎలా సాధ్యం?

సమాధానం: ఈ భూమ్మీద జీవితకాలం స్వల్పమైన శిక్షణా సమయం. మానవునికి తెలివితేటలు, వివేచనా శక్తి యివ్వబడ్డాయి. ఇక్కడ మనకు మనం శిక్షణ పొంది, జీవన విధానాన్ని గురించి నిర్ణయించుకొంటాం. భూమ్మీద యీ స్వల్ప జీవితకాలంలో మన కార్యకలాపాల ప్రాతిపదికపై, స్వర్గంలోను, నరకంలోను మన స్థానం నిర్ణయింపబడుతుంది.

ప్రశ్న 97. మానవులందరు ఈశ్వరుని విశ్వసించే వారిగా మారితే అది ఈశ్వరునికి సంతోషకరంగా ఉంటుందా?

సమాధానం: మానవులందరు తన పట్లే భక్తిని ప్రదర్శించాలని ఈశ్వరుడు కోరుకున్నట్లయితే, ఆయన సర్వశక్తిమంతుడు కాబట్టి ఆ పనిని ఒక్క క్షణంలో చేసి

ఉండేవాడు. ఆయన అభీష్టాలేవీ నెరవేరకుండా ఉండవు. ఇతర విశ్వాసాలకు సంబంధించిన ప్రజలను ప్రలోభపెట్టటం ద్వారానో, లేక బలప్రయోగం ద్వారానో తమ విశ్వాసంలోకి మారిస్తే వాస్తవంగా ఈశ్వరుని అవమానించటమే. విభిన్న అర్చనా విధానాలున్న విభిన్న మానవ జాతులు ఈశ్వరునికి అసంతుష్టికరమైతే యిన్ని వైవిధ్యాలను ఆయన కాపాడేవాడు కాదు. సహజశక్తి ద్వారా అందరూ ఈశ్వరుని నామాన్ని జపించి ఉండేవారు. విభిన్న విశ్వాసాల ప్రజలు, వాళ్ల అర్చనా విధానాలను అనుసరించాలన్నది ఈశ్వరేచ్ఛ. అయినప్పటికీ, ఏ రూపంలో ప్రార్థన చేసినా అన్ని ఆయనకే చెందుతాయి.

ప్రశ్న 98. మానవుల వ్యక్తిగత మోక్షానికి ఈశ్వరుడు ఏ విధంగా బాధ్యత వహిస్తాడు?

సమాధానం: వేద సూక్తాలు, ఈశ్వరుణ్ణి, వ్యక్తిగత మానవ మోక్ష సంబంధమైన బాధ్యతల నుండి విముక్తి చేశాయి. మోక్షం, ప్రధానంగా మానవుని స్వీయచర్యా ఫలితం.

ప్రశ్న 99. కృష్ణ భగవానుడి లాంటి దేవత హిందూ ప్రజాబాహుళ్యాన్నంతటినీ పేదరికం, అనారోగ్యం లేని ఆధునిక జాతిగా మార్చటానికి తన శక్తిని ఎందుకు ఉపయోగించలేదు?

సమాధానం: వివేకవంతమైన మాటలు, ప్రసంగాల ద్వారా దైవసందేశాన్ని అందించటం, ధర్మప్రవర్తనలాంటి వాటికి ఉదాహరణలుగా ఉపకరించే ప్రధాన విధికి పరిమితం చేయటం ద్వారా సూక్తాలు దేవతలందరిని (అనగా దూతలను) పలుమార్లు 'ప్రతినిధి'గా, 'సంరక్షకుని'గా లేక మానవాళిపై 'సంపూర్ణాధికారి'గా వ్యవహరించరాదని హెచ్చరించాయి. కృష్ణ భగవానుడితో పాటు ఏ దేవత ఈశ్వరుని అధికారాన్ని అపహరించ లేదు.

ప్రశ్న 100. హిందూ స్త్రీ సంప్రదాయ విధానంలో వస్త్రాలు ధరించకపోతే ఈశ్వరుడు అసంతుష్టికి లోనౌతాడా?

సమాధానం: ఈశ్వరుని సంతుష్టి, అసంతుష్టులతో వస్త్రాలకెలాంటి సంబంధం లేదు. స్త్రీలకు వస్త్రధారణను గురించి సలహాలివ్వటం సమాజంలోని పురుషుల స్వభావ ప్రతిబింబం. పురుషులు, విద్యావంతులు, నాగరికులైన సమాజంలోని స్త్రీలకు తమ జీవన విధానం, వస్త్రధారణ విషయంలో స్వేచ్ఛనిచ్చారు.

ప్రశ్న 101. మనం హిందూ విశ్వాసానికి చెందిన వాళ్లం అని ఏదైనా గుర్తును ప్రదర్శించాలా?

సమాధానం: తాను హిందువును అని తెలియజేసుకోవటానికి ప్రతి హిందువు తత్సంబంధి

గుర్తును ప్రదర్శించటానికి అన్ని అవకాశాలు వినియోగించుకోవాలి. అలాగే ప్రతి హిందువు తన విశ్వాసాన్ని గురించి మాట్లాడటానికి, హిందూమత సందేశం వ్యాప్తి చేయటానికి ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలి. అలా చేయుటం వల్ల ఈశ్వరునికి సంతుష్టికరమైన సేవ చేసినట్లు అవుతుంది.

ప్రశ్న 102. హిందువుకు ఏ ఆహారపు అలవాట్లు వాంఛనీయం, నైతికం?

సమాధానం: వేదకాలంనుండి శాకాహార, మాంసాహార హిందువులున్నారు. అధికంగా కూరగాయలు, పండ్లు లభించే ప్రదేశాల్లో శాకాహారాన్ని స్వీకరించేవారు. గడ్డిపరక కూడా పెరగని ప్రదేశాల్లో, ప్రజలు మనుగడ కొనసాగించటానికి తప్పనిసరిగా మాంసాహారాన్నే స్వీకరించేవారు. జీవితానికి సంబంధించిన నైతిక నియమాలకు ఆహారానికి ఎలాంటి సంబంధం లేదు.

ప్రశ్న 103. భారతదేశంలో గోమాంసాన్ని భక్షించే వారికి ఎలాంటి శిక్ష ప్రత్యేకించబడింది?

సమాధానం: భారతదేశంలో వ్యవసాయానికి, దేశ ఆర్థిక వ్యవస్థకు గోవు ప్రధానాధారం కాబట్టి గోవధను నిషేధించవలసి ఉంటుంది. అధిక జనాభాను కలిగి, పేదరికంతో సతమతమౌతున్న భారతదేశంలో ఆహారం కొరకు గోవధను అనుమతిస్తే, అనతికాలంలోనే గోవులన్నీ భక్షింపబడతాయి; దానివల్ల పంటలు పండకపోవటం, పేదప్రజలు ఆకలితో మరణించటం జరుగుతుంది. పేద, గ్రామీణ ప్రజలను రక్షించేందుకు, వ్యవసాయావసరాలకు గోవును రక్షించాలి. ప్రజాబాహుళ్యాన్ని రక్షించటానికే, మతపరంగా గోవధను నిషేధించటం.

ప్రశ్న 104. ఎందువల్ల కొంతమంది హిందూదేవతలకు అధికహస్తాలు, శిరస్సులు ఉన్నట్లు చూపించటం జరిగింది?

సమాధానం: ఆయుధాలను ఉపయోగించటంలోను లేక విజ్ఞానరంగంలోను మానవాతీతమైన విజయాలు కథాగానం చేసేవారి హస్తాల్లో అత్యుక్తికిలోనై, దేవతలను గురించిన పౌరాణిక గాథలుగా రూపొందాయి. అత్యుత్సాహం గల కళాకారులు, శిల్పులు వాళ్ల విశృంఖలమైన, రూపకపూరిత ఊహలకు అనుగుణంగా అసహజమైన రూపాన్ని కల్పించారు. దేవతలు మానవులే; ఎవరూ సహజ న్యాయానికి అతీతులుగారు. అందరి దేవతలకు ఒక శిరస్సు, రెండు హస్తాలు ఉండేవి. దానిని హిందూ మంత్రాలు యీ క్రింది విధంగా వివరిస్తున్నాయి.

त्रिमस्तकानां ज्ञानम् एकशिरे अवस्थितं
चतुर्बाहुतुल्यबलं द्विहस्ते रोपितम् ॥
भक्तेच्छापूरणार्थं पुनः पुनः आविर्भूतम्
प्रणमामि त्वां हि ईश्वरप्रेरितदूतम् ।

త్రిమస్తకానాం జ్ఞానం ఏకశిరే అవస్థితమ్
చతుర్బాహుతుల్యబలమ్ ద్విహస్తే రోపితమ్ ॥

భక్తేచ్ఛా పూరణార్థ పునఃపునః ఆవిర్భూతమ్
ప్రణమామి త్వామ్ హి ఈశ్వర ప్రేరిత దూతమ్ ।

ఓ, ఈశ్వరా! నీవు మానవ రూపంలో దూతలను పంపిచావు. ఈ దూతలు చాలా విజ్ఞానవంతులు; వారి ఒక శిరసులో, మూడు శిరసుల సామర్థ్యం ఉంది. వారి రెండు హస్తాలు, నాలుగు హస్తాలు చేసే పనిని నిర్వహించే శక్తి గలవి.

ప్రశ్న 105. ఒక దేవతను వ్యభిచారిగా పేర్కొనటం జరిగింది. దీనికి ఇంద్రుడు ఉదాహరణ. అయినప్పటికీ హిందువులు ఆయనను ఎందుకు గౌరవిస్తారు?

సమాధానం: శారీరక దార్ఢ్యత, యుద్ధకౌశలంలోను ఇంద్రుడు ఉన్నతుడు. ఆయన మంచి దూరదృష్టిగల, సూక్ష్మబుద్ధిగల రాజకీయ నాయకుడు, కాని ఆయనకు తన కామవాంఛలపై నియంత్రణ చాలా స్వల్పం; అందువలన ఆయనకు చాలా కళంకాలు అంటుకొన్నాయి. హిందువులు ఇంద్రుని మానవాతీత శక్తులను గౌరవిస్తారు కాని ఆయనకు సంబంధించిన కళంకాలను గౌరవించరు. సూక్ష్మబుద్ధి గల మానవుడు అన్ని సందర్భాల్లోను పరిపూర్ణమైన మానవుడిగా వ్యవహరించడు అని ఇంద్రుని కథ తెలియజేస్తుంది.*

**నోట్:* 1) శస్త్రచికిత్సామందిరంలో గొప్ప శస్త్రచికిత్సాకారునిగా వ్యవహరించిన వైద్యుడు* చాలా సందర్భాల్లో పన్ను చెల్లించకుండా దేశాన్ని వంచించిన ఉదాహరణలున్నాయి.

2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మహోన్నత విజ్ఞాన శాస్త్రవేత్తల్లో ఒకరు. కానీ ఆయన మరో స్త్రీని వివాహం చేసుకోవటానికి తన భార్యను వంచించాడు.

పైన పేర్కొన్న ఉదాహరణల్లో వ్యక్తిగత బలహీనతలున్న మానవులు వాళ్ల సూక్ష్మబుద్ధి, కృషిని పురస్కరించుకొని ప్రజాబాహుళ్యపు గౌరవాన్ని పొందారు. ఇంద్రుని కథ దీనికి అతీతం కాదు.

ప్రశ్న 106. ఇతర మోక్షమార్గాన్ని విశ్వసించే ప్రజలను హిందువులు ఎలా ఆదరించాలి?

సమాధానం: ఇతర మోక్షమార్గాన్ని విశ్వసించే ప్రజల పట్ల హిందువులు గౌరవపూర్వకంగా వ్యవహరించాలి.

ప్రశ్న 107. ఏ వృత్తి హిందువుకు అత్యంత గౌరవప్రదమైంది?

సమాధానం: అత్యున్నత సామర్థ్యం, నిజాయితీతో నిర్వహించే ఏ వృత్తిపరమైన విధి అయినా గౌరవనీయమే; అయినప్పటికీ శారీరక శ్రమతో జీవించే వారు ఈశ్వరునికి అత్యంత ప్రీతిపాత్రులు; అలాగే వ్యాపారం నిర్వహించే వారు సంపదను సృజించి, దాన్ని భావితరాలకు అందజేస్తారు కాబట్టి వాళ్లు ఈశ్వరునికి చాలా యిష్టులు.

ప్రశ్న 108. హిందూత్వం అవిచ్ఛిన్నంగా కొనసాగటానికి, అభివృద్ధి చెందటానికి ఏ సమాజం అధికంగా కృషి చేసింది?

సమాధానం: ఈశ్వరుడు తన సృష్టిని ప్రేమిస్తాడు; సృష్టిలోని వారందరూ ఆర్థికంగా మంచి స్థితిలో ఉండటం చూసి సంతోషిస్తాడు. శ్రామికులు, కళాకారులు యీ విషయంలో అధికంగా కృషి చేశారు. వారి తర్వాత వ్యాపారవేత్తలు రెండవ స్థానంలో ఉన్నారు. విద్యావేత్తలు, రాజకీయనాయకులు మూడవస్థానంలో ఉండగా, యితర వృత్తుల వారందరూ నాలుగో స్థానంలో ఉన్నారు. అయినప్పటికీ సంపద పంపిణీ, ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి చేసిన కృషికి అనుగుణంగా లేదు. హిందువులకు నిర్మాణపరమైన సర్దుబాట్లు చేయవలసిన అవసరం ఉంది.

ప్రశ్న 109. మానవుడు నమ్మటానికి వీలు లేని ఆరు విషయాలు ఏమిటి?

సమాధానం: 1) రాజు వాగ్దానం, 2) అగ్ని వ్యాప్తి, 3) వాయువు వీచే దిశ, 4) నీటి లోతు, 5) సంప్రదాయ మతభావనలను వ్యతిరేకించే వ్యక్తి, 6) ప్రతిపక్ష విశ్వాసపు

వ్యక్తిని ఎట్టి పరిస్థితుల్లోను నమ్మరాదని, అంగీకరించటానికి వీలులేని ఆరు విషయాలని ఈశ్వరుడు నిర్దేశించాడు.

ప్రశ్న 110. విజ్ఞాన శాస్త్రానికి, మతానికి మధ్య సంఘర్షణ ఉందా?

సమాధానం: విశ్వాన్ని గురించి భౌతికపరమైన వివరణను రూపొందించి, ఆ విజ్ఞానాన్ని వినియోగించి ఈశ్వరుని ప్రపంచాన్ని ఉత్కృష్టమైన ప్రదేశంగా రూపొందించటానికి చేసే ప్రయత్నమే విజ్ఞానశాస్త్రం. హిందూత్వంలో విజ్ఞాన శాస్త్రానికి, మతానికి మధ్య సహేతుకమైన సంఘర్షణ లేదు. కొంతమంది కుహనా ప్రవక్తలు, ఈశ్వరుడు, మానవుడు మాట్లాడటానికి వీలైన వ్యక్తి అన్న భావనను ప్రచారం చేసిన సందర్భాల్లోనే మతానికి, విజ్ఞాన శాస్త్రానికి మధ్య సంఘర్షణ ఉత్పన్నమైంది. ఈశ్వరునికి రూపం, రంగు, వర్ణన లేవు; అందువల్ల ఈశ్వరుడు మానవులతో మాట్లాడుతాడన్న సమస్యే ఉత్పన్నం కాదు.

ప్రశ్న 111. మానవుణ్ణి ఎవరు సృష్టించారు? పురాతన మానవుడు ఎలా జీవించాడు?

సమాధానం: మానవజాతి పరిణామక్రమంలో రూపొంది, యీ భూగ్రహం మీద కొన్ని లక్షల సంవత్సరాలుగా మనుగడ కొనసాగిస్తోంది. పురాతన మానవునికి ఈశ్వరుని గురించిగాని, కారణకారణుణ్ణి గురించి గాని పరిజ్ఞానం లేదు. వాళ్ళు, జంతువులను వేటాడటం, పండ్లు కోసుకోవటం, ఆహారాన్ని సంపదను, యితర సమూహాల్లోని స్త్రీలను హరించంటం లాంటి పనులు చేస్తూ ఆటవిక జీవనాన్ని గడిపారు.

ప్రశ్న 112. ఈశ్వరుడు ఎప్పుడు మానవుని రక్షించేందుకు వచ్చాడు?

సమాధానం: జీవనం ప్రారంభమైనప్పటి నుండి ఈశ్వరుడున్నాడు. కానీ అవివేకమైన మానవునకు యీ పరిజ్ఞానం లేదు. ఈశ్వరుడు, చాలామార్లు మహా పురుషులను పంపించాడు. కాని భావాలు పరస్పరం తెలియజేసు కోవటానికి ఎలాంటి భాష లేకపోవటం వల్ల, విభిన్న జాతులు భయంకరంగాను, ఉగ్రంగాను ఉండటం వల్ల వాళ్ళు కార్యసాధకులు కాలేకపోయారు. ఆటవిక జాతులు వాళ్ల తెగ నాయకుణ్ణి మినహా ఎవరినీ నమ్మేవారు కాదు. వాళ్ళు ప్రకృతి విపత్తులు, జబ్బులు, ఉగ్రమైన జంతువులు, యితర తెగల సభ్యులంటే భయపడేవారు. వాళ్లు ఆహారాన్నిగాని, బలులనుగాని సమర్పించుకొంటే యీ విపత్తుల నుండి విముక్తి లభిస్తుందని భావించేవారు. వాళ్ల దేవుణ్ణి, తన అనుచరుల పరిపూర్ణ విశ్వాసాన్ని అభిలషించే ఉన్నతుడైన రాజు లేక తెగనాయకుడని, తన అనుయాయులు స్వేచ్ఛగా ఆలోచించటం ప్రారంభిస్తే ప్రతీకారేచ్ఛ

పెంపొందించుకొంటాడని ఊహించుకొనేవారు. అలాంటి వాళ్లు ఉగ్రంగా ఉండే ప్రాచీన ప్రజల అసత్యమైన దేవుళ్లు. 20,000 సంవత్సరాల క్రితం ఈశ్వరుడు మానవాళికి సాయం చేయాలని నిర్ణయించుకొన్నాడు. తర్వాత ముగ్గురు మహాపురుషులు, బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుడు యీ లోకంలోకి ప్రవేశించారు. వాళ్లు యీ భారత ఉపఖండాన్ని ఐక్యం చేసి, ఈశ్వరుని గురించిన పరిజ్ఞానాన్ని, ఆయన ఆజ్ఞలను వ్యాప్తి చేశారు. వాళ్లు సనాతన ధర్మాన్ని ప్రతిపాదించారు. సనాతన ధర్మం స్థాపించబడటంతో, మానవుడు పశువులాగ జీవించే విధానం నుండి రక్షింపబడ్డాడు.

ప్రశ్న 113. ఆదివాసీల దేవుళ్లకు, ఈశ్వరునికి మధ్యగల బేధం ఏమిటి?

సమాధానం: ఆదివాసీల దేవుళ్లు అసత్యమైన వారు. వాళ్లు అసూయాపరులైన రాజకీయ నాయకులలాంటి వారు; తమ అనుయాయులకు నైతికమైన, అనైతికమైన ప్రయోజనాలను గురించి వాగ్దానం చేస్తారు; తద్వారా తమ నాయకత్వాన్ని విశ్వసించే వారి సంఖ్య పెరుగుతుందని అలా చేస్తారు. వాళ్ల మద్దతుదారులు ఆ దేవుళ్లను విశ్వసించని వారిని హత్యలు, మానభంగాలు లేక ప్రలోభాలతో లొంగదీసుకోవటానికి ప్రయత్నిస్తారు.

నిజమైన భగవంతుని అనుయాయుడు, నాగరికమైన, సభ్య జీవితాన్ని గడపాలన్న భగవంతుని ఆదేశం గురించిన పరిజ్ఞానం కలిగి ఉంటాడు. అలాంటి అనుయాయులకు స్వర్గానికి నిజమైన, దగ్గర దారిని గురించి బోధించటం జరుగుతుంది. ఈశ్వరుని విశ్వసించేవారి సంఖ్య అధికం కావటానికి ఎలాంటి బలప్రయోగము, బలవంతపు ప్రలోభాలు ఉపయోగింపబడవు.

ప్రశ్న 114. భోజ్ ఉత్సవం అంటే ఏమిటి? దాని ప్రయోజనం ఏమిటి?

సమాధానం: భోజ్ ఉత్సవం అంటే రోజంతా ఉపవాసం చేసిన తర్వాత పౌర్ణమి రోజు నిర్వహింపబడే మతపరమైన సామాజిక విందు. ఈ విందు స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులు, పరిచయస్తుల మధ్య వంతుల వారీగా నిర్వహింపబడుతుంది. నెలకొకసారి, పగటి పూట ఉపవాసం చేయటం జరుగుతుంది. భోజోత్సవాన్ని నిర్వహించేవారు లేక పాల్గొనేవారు తప్పక స్వర్గంలో స్థానాన్ని పొందుతారు; అలాగే వాళ్ల సంతానానికి, సంపదకు రక్షణ, భద్రత కలుగుతుంది. హిందువులందరికీ యిది తప్పనిసరి. ఆహారాన్ని, ఈశ్వరునికి, గతించిన పూర్వీకులకు (పురుషులు, స్త్రీలు) కృతజ్ఞతాభివందనాలు తెలియజేసిన తర్వాతనే తీసుకోవాలి. యజ్ఞాలు నిర్వహించటం

కంటే భోజోత్సవం సత్ఫలితాలనిస్తుందని వేదంలో చెప్పబడింది.

ప్రశ్న 115. ఒక వ్యక్తి మరణం తర్వాత అతని ఆస్తిని వారసునికి ఎలా పంపిణీ చేయాలి?

సమాధానం: సంపదంతా ఈశ్వరునికి, ఆయన సృష్టికే చెందుతుంది. సమన్వయపూరితంగా కష్టపడి పని చేయటం, తెలివిగా అవకాశాలను వినియోగించడం ద్వారా మానవుడు సంపదను సృష్టిస్తాడు. ఈ విధంగా అతనికిగాని, ఆమెకుగాని చనిపోయిన వ్యక్తి ఆస్తులపై పరిమితమైన హక్కు ఉంటుంది. ఒక వ్యక్తి చనిపోయిన తర్వాత ఆస్తిపై హక్కు అతని జీవిత భాగస్వామికి సంక్రమిస్తుంది. ఆ జీవిత భాగస్వామి మరణం తర్వాత, అతని సంతతికి ఆస్తిపై సమానమైన హక్కులు సంక్రమిస్తాయి. కాని ఆస్తి పంచుకోవటంలో ఎలాంటి ఆర్థికపరమైన అవకతవకలు జరుగకుండా ఉండాలి. స్థిరాస్తి కుమారులకు చెందాలి, చరాస్తి కుమార్తెలకు చెందాలి.

స్త్రీ వారసురాలు వివాహం జరిగి ఉంటుందని, మరొక కుటుంబంలో భాగంగా ఉంటుందని భావింపబడుతుంది కాబట్టి ఆమెకు స్థిరాస్తిలో ఎలాంటి హక్కు ఉండదు. అయినప్పటికీ స్త్రీ వారసురాలు అవివాహితురాలిగా ఉండాలని నిర్ణయించుకొన్న పక్షంలోను లేక వైధవ్యం పొందితేను, ఆమెకు పురుష సంతానంతో సమానంగా స్థిరాస్తిలో వాటా లభిస్తుంది.

సమానత్వాన్ని పాటించటానికి వీలులేని సందర్భాల్లో, మొత్తం ఆస్తి విలువను నిర్ణయించి, ఆస్తి హక్కు బదలాయింపు జరగకముందే కుమార్తెకు ఆస్తిలోని ఆమె భాగపు విలువను చెల్లించాలి. ఆస్తి పంపకాన్ని గురించి ఎలాంటి వివాదం తలెత్తకుండా ఉండేందుకు సమాజంలోని గౌరవనీయమైన వ్యక్తులను మధ్యవర్తులుగా వ్యవహరించేందుకు ఆహ్వానించాలి. వారసుల్లో ఎవరైనా ఆస్తిలోని తన వాటాను అమ్మాలని నిర్ణయించుకొంటే, ఆ వాటాను కొనుగోలు చేయటానికి, వారసులకు ప్రథమంగా అవకాశం యివ్వాలి.

ప్రశ్న 116. ఏ పురుషుడైనా, స్త్రీ అయినా ఎలా మంచి హిందువుగా మారటానికి వీలుంటుంది?

సమాధానం: ఏ వ్యక్తి అయినా మంచి హిందువుగా జీవనాన్ని కొనసాగించాలని భావిస్తే లేక మంచి హిందువుగా ఉండాలని అభిలషిస్తే ఆ వ్యక్తి హిందూత్వపు ప్రాథమిక సూత్రాలను పాటించవలసిన అవసరం ఉంది. అలాగే 1) పురుషుడు, స్త్రీలను, ఈశ్వరుడు సమానంగా ప్రేమిస్తాడని, ఎవరికీ జీవితాన్ని అనుభవించటంలో అదనపు హక్కులేదని, 2) ఈశ్వరుడు

మానవజాతిలోని అన్ని జాతులను, జంతువులను, ప్రకృతిని సృష్టించాడని, ఏ మానవజాతి ఆయన అభీష్టానికి భిన్నంగా మనుగడ కొనసాగించలేదని, ఏ మానవ జాతి అయినా ఈశ్వరునికి వ్యతిరేకం అని పరిగణించటం మూర్ఖత్వం అని భావించాలి. 3) ఈశ్వరుడు మానవులకు తెలివిని, అవయవాలను యిచ్చాడు. అందువల్ల భూమ్మీద మంచి జీవనం కొనసాగించటానికి మానవుడు కష్టపడి, బాధ్యతాయుతంగాను, పవిత్రంగాను, దయాపూరితంగాను పనిచేసి, తద్వారా స్వర్గానికి వెళ్లటానికి, మరణించిన తర్వాత శాశ్వతానందాన్ని పొందటానికి అర్హుడు కావచ్చు. (ఈశ్వరుడు మానవుని తప్పుడు చేష్టలకు, మూర్ఖపు పనులకు బాధ్యుడు కాడు) 4) ప్రతి వ్యక్తి రోజూ రెండుమార్లు పదిహేను మంత్రాలు పఠించాలి. రోజు కొకసారి పది నిముషాలపాటు ప్రాణాయామం చేయాలి. భోజోత్సవంలో పాల్గొనే ఏర్పాటు చేయాలి. (పౌర్ణమి రాత్రి రోజంతా ఉపవాసం చేసిన తర్వాత సామాజిక విందులు), 5) ధైర్యంగా ఉండి, పిరికితనాన్ని నిరసించాలి. 6) ఏ వ్యక్తి అయినా జీవితంలో మార్గదర్శకత్వం అవసరమైనప్పుడు భగవద్గీతను, వేదాన్ని చదవాలి.

వారి వారి విశ్వాసాన్ని వ్యాప్తి చేయటానికి, వారి మతంపై దాడిచేసే వాళ్లనుండి రక్షించటానికి కష్టపడి పనిచేసే వారందరికీ స్వర్గంలో ఖచ్చితంగా సుఖం, ఆనందం లభిస్తాయి.

# వైదిక విశ్వాసపు హిందూమతం

వేదం, పాపాన్ని అంగీకరించదు. అది అపరాధాన్ని మాత్రమే అంగీకరిస్తుంది. ఏ వ్యక్తినైనా బలహీనుడిగాను, పాపిగాను పరిగణించటమే మహాపరాధమని వేదం చెప్తుంది. వైదిక మతం లేక వేదాలకు సంబంధించిన మతం ప్రపంచంలోనే అతిపురాతన మతపరమైన కార్యకలాపం.

భారతదేశంలో క్రీ.పూ.1800 నుండి వేదం పఠింపబడుతూ ఉంది. హిందూమతం సుమారు 2000 సంవత్సరాల పురాతనమైన మతం; నాగరిక ప్రపంచంలో మతానికి సంబంధించిన ప్రారంభ కేంద్రం. ఈ మతం ఆరంభంలో సనాతన ధర్మంగా, అంటే శాశ్వత జీవన విధానంగా ప్రసిద్ధి.

క్రీ.పూ. 3500 వరకు ఈ సనాతన ధర్మం అవిచ్ఛిన్నంగా ఉంది. క్రీ.పూ. 3500 ప్రాంతంలో భారతదేశం, దాని వాయవ్య సరిహద్దు నుండి అక్రమణదారుల దండయాత్రలకు గురైంది. వాళ్లు భారతీయులను "హిందువుల"నేవారు - అంటే సింధునదీ ప్రాంతంలో విలసిల్లిన నాగరికతను సూచించేందుకు ఆ పదాన్ని వాడారు. అలా ఆ పాలకులు పెట్టిన పేరే స్థిరపడిపోయింది. అలాగే సనాతన ధర్మం నిదానంగా హిందూ ధర్మం లేక హిందూమతం అని ప్రసిద్ధి పొందింది. సనాతనం అంటే శాశ్వతం; ధర్మం అంటే మంచి జీవనవిధానం.

అప్పటినుండి కలియుగం ప్రారంభమైనట్లు విశ్వసించబడుతోంది; వేదం, కర్మకాండలకు సంబంధించిన మంత్రాలను విలీనం చేసుకొని కొంతమేరకు కల్తీ అయిపోయింది.

మౌలిక వేదానికి విజ్ఞాన శాస్త్ర ప్రాతిపదిక ఉంది. వేదమతం భారతదేశానికి విజ్ఞానశాస్త్ర, తత్త్వశాస్త్రపరమైన ప్రాతిపదికను కల్పించి, అత్యున్నతమైన మానవతా భావనల విలువలను, సృష్టించబడిన అన్ని జీవుల పట్ల కారుణ్యాన్ని పెంపొందించింది.

వేదపటుత్వం దాని అద్భుతశక్తిలో యిమిడి ఉంది. అది జబ్బులను నయం చేస్తుంది, నిత్యం వేదపారాయణం చేసే కుటుంబానికి, వాళ్ల స్నేహితుల చుట్టూ రక్షణ కవచాన్ని రూపొందిస్తుంది. నేటి వరకు నిర్వహింపబడిన ప్రయోగాలు, మాటిమాటికీ యీ సత్యాన్నే వెల్లడించాయి. కాని ఆ అద్భుతాలకు కారణాలు మాత్రం వివరించలేకపోయాయి.

చాలా సందర్భాల్లో, బహిరంగ ప్రదేశాల్లో వేదమంత్రాలను సామూహికంగా పారాయణం చేయటం వల్ల ప్రాణాంతక వ్యాధులున్న వారికి స్వస్థత చేకూరింది. వేదమంత్రాలను నిత్యం పారాయణం చేయటమూ, వేదసూక్తాలను అనుసరించటం వల్ల శాంతి, ప్రశాంతత కలుగుతాయని, జీవితంలో అన్ని రంగాల్లోను విజయం లభిస్తుందని విశ్వసించబడింది.

వేదాల ఆవిర్భావాన్ని గురించి విభిన్న అభిప్రాయాలున్నాయి. వేదమంత్రాలు బ్రహ్మ శ్వాస నుండి వెలువడ్డాయన్నది ఒక అభిప్రాయం. అవి ఋషులకు మౌఖికంగా వెల్లడించబడ్డాయని అంగీకరించబడింది. క్రీ.పూ.1800 నుండి క్రీ.శ.1000 వరకు వేదాలు ఉన్నత స్థితిలో ఉన్నాయి. తర్వాత అకస్మాత్తుగా శూన్యం ఏర్పడింది. ప్రస్తుతం జర్మన్‌లు, బ్రిటిష్‌వాళ్లు వ్రాసిన వేదాలు అందుబాటులోఉన్నాయి; అవి కర్మకాండల భాగాన్ని గురించే వివరిస్తాయి. సంప్రదాయం కొన్ని వందల వైదిక శాఖలను ప్రస్తావిస్తుంది, కాని కొంతమందివిగా భావింపబడుతున్న గ్రంథాలు, ఉదాహరణకు ఐతరేయ, సాంఖ్యాయన శాఖలు, ఋగ్వేద, ఆప్తసంభశాఖ; యజుర్వేద శాఖకు సంబంధించిన బోధాయనశాఖ మనుగడలో ఉన్నాయన్న విషయం తక్క మరేమీ తెలియదు. అతి ముఖ్యమైన ప్రతులు కూడా అతి పురాతనమైనవి. అవి వేదాలనబడే (విజ్ఞాన గ్రంథాలు), నాలుగు సంకలనాలు (సంహిత). విశాల ప్రాతిపదికన, వేదాలు అన్నపదంలో (పదాలు) తరువాతి కాలంలోని సాహిత్యం కూడా యిమిడి ఉంది; యివి అన్నీ నాలుగు సంహితలలో ఏదో ఒక దాని ప్రాతిపదికన రూపొందినవే. ఋగ్వేదం, సామవేదం, యజుర్వేదం, అధర్వవేదం అని వేదాలు నాలుగు. ఆసియా మైనర్, ఐరోపా నుండి వచ్చిన దండయాత్రలు చేసిన వారు వైదికమత పతనానికి కారకులయ్యారు. వాళ్లు క్రీ.పూ.3500 ప్రాంతంలో ఎగువ సింధునదీ ప్రాంతంపై దాడి చేశారు. ప్రాథమిక విశ్వాసాలు క్రీ.పూ.1800 కాలానికి చెందినవి. క్రీ.పూ.4500 నుండి 3500 మధ్య కాలంలో వేదం జొరాతుష్ట్రీయులకు ముందు ఉన్న ఇరాన్ దేశపు మతాన్ని ప్రభావితం చేసింది; ఆ వేదాంతానికి వైదిక భారతదేశ తత్త్వశాస్త్రానికి సన్నిహిత సారూప్యం ఉంది.

ప్రారంభంలో వేదాలు సహజంగా ఏకేశ్వరోపాసన స్వభావాన్ని కలిగి ఉండేవి. తర్వాత ఇరాన్ దేశపు పద్ధతులైన సూర్య, ఇంద్ర ఆరాధన పద్ధతులు, బలియిచ్చే కర్మకాండతో సమ్మేళనం చెందాలని ఒత్తిడి చేయటం ప్రారంభమైంది. మతపరమైన భావాల మార్పిడితో భారతదేశంలోని బంగారు నిల్వలు, సంపదను గురించి విదేశాయులకు తెలియటంతో వాళ్లు భారతదేశంలోకి ముట్టడిదారులుగా ప్రవేశించారు. వాళ్లు తమ ఆచారాలను, మతాన్ని వెంట తెచ్చుకొని, స్థానికుల మీద బలవంతంగా రుద్దారు. వాళ్లు స్థానిక స్త్రీలను మానభంగం చేశారు; ప్రజలను వికలాంగులను చేశారు;

వాళ్లను వశపరచుకొన్నారు.

హిందువులు ఎల్లప్పుడూ అహింసాయుతంగానే ఉన్నారు. శాంతియుత మనుగడనే సమర్థించారు; అందువల్ల వాళ్లు క్రమశిక్షణకు, యుద్ధకళకు, ఆత్మరక్షణకు ఎప్పుడూ ప్రాధాన్యాన్నివ్వలేదు. ఫలితంగా, హిందువులు ఎల్లప్పుడూ బలహీనులుగానే ఉండి, దురాక్రమణదారులు పెట్టే బాధలను సహించుకోవలసి వచ్చింది. దురాక్రమణదారులు వేదంలోని ప్రధాన భాగాన్ని తగులబెట్టారు. కొంతమంది విద్వాంసులు, వేదగ్రంథాలతో దక్షిణ భాగంలో చివరిప్రాంతానికి, ఉత్తరాన అగ్రభాగానికి పారిపోయారు.

ఋగ్వేదం లేక సూక్తాలున్న వేదం, సంహితన్నింటిలోకి పురాతనమైంది; యిది 1000 మంత్రాలతో కూర్చబడింది; యివి ఈశ్వరుడన్న ఒకే దేవుని సంబోధిస్తాయి, 'ఓమ్'ను సూచిస్తాయి. మంత్రాల్లో చాలా భాగం, ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఒక వ్యక్తిని సూచిస్తాయి; కాని సాధారణంగా వాటికి కర్మకాండతో పరోక్ష సంబంధం ఉంది. ఋగ్వేద సూక్తాలు ఈశ్వరుని అవగాహన చేసుకోవటానికి ఉద్దేశింపబడినవి.

సామవేదం లేక గీతాల వేదం, చాలా వరకు పూర్తిగా ఋగ్వేదం నుండి స్వీకరించిన సూక్తాల సంకలనం; యివి సంగీత స్వరసంకేతాలతో కూడి ఉండి, ఈశ్వరుని సందేశాన్ని ప్రజల్లో ఆకర్షణీయంగాను, మనోహరంగాను వ్యాప్తి చేయటానికి ఉద్దేశింపబడినవి. అధర్వవేదం చాలావరకు, ప్రాపంచిక, వ్యక్తుల మధ్య సంబంధాలను గూర్చి వివరిస్తే, యజుర్వేదం కర్మకాండలను గురించి వివరిస్తుంది.

వీటి తర్వాత, కాలక్రమంలో బ్రాహ్మణాల వ్యాఖ్యానాలు వస్తాయి. బ్రాహ్మణాలు ఏ వర్ణానికి చెందినవి కావు; అవి పారాయణానికి ఉద్దేశించిన గ్రంథాలు. ఇవి, విభిన్న వేదాలనుండి ప్రత్యేకంగా సంకలనం చేయబడి, కర్మకాండకు సంబంధించిన సూత్రాలను వివరిస్తాయి.

అరణ్యకాలు లేక 'అరణ్యగ్రంథాలు', క్రీ.పూ.12000లో సంకలనం చేయబడి, వాటి నిగూఢమైన లేక ఇంద్రజాలిక స్వభావాన్ని పురస్కరించుకొని, సమాజానికి దూరంగా, అరణ్యాల్లో పఠించటానికి ఉద్దేశింపబడినవి. అవి చాలావరకు కర్మకాండలకు లేక మంత్రాలకు (పవిత్ర సూత్రాలు) సంబంధించిన ప్రతీకాత్మక వివరణలు కలిగి ఉంటాయి. చివరిగా, అతి ముఖ్యమైనవి ఉపనిషత్తులు (క్రీ.పూ. 16000-1000).

ఈ గ్రంథాలు, సాధారణంగా చాలాక్లుప్తంగా ఉండి, సామాన్యప్రజలు, కథకు సంబంధించిన నీతిని తేలికగా అర్థం చేసుకొనే విధంగా, పలు సందర్భాల్లో నీతి కథల రూపంలోనో లేక సంభాషణల రూపంలోనో ఊహాకల్పిత బోధనలను కలిగి ఉంటాయి.

ప్రధాన వేద సంబంధ ఉపనిషత్తులు పదమూడు; మిగిలినవి (సుమారు 100) వేదకాలం తర్వాతివి; వీటిలో చాలా వరకు వేదాలచే ప్రభావితమయ్యాయి.

సంహితలు, బ్రాహ్మణాలు, ఆరణ్యకాలు, ఉపనిషత్తులను కూడా శ్రుతులంటారు; అనగా 'వినబడిన' లేక దివ్యపురుషులచే వెల్లడించబడిన సాహిత్య విభాగం. వేద పారాయణం అద్భుత శక్తినిస్తుంది. దీనికి సాక్ష్యంగా, వేల సంవత్సరాల కొలది భారతదేశం విదేశీపాలకులచే వశపరచుకోబడినా, అది ముట్టడిదారుల మతం ఒత్తిడిని తట్టుకొని, మతపరంగా మార్పు చెందకుండా ఉండటం, వైదిక భారతదేశం హిందూమత అనుయాయిగానే ఉండిపోయిన విషయాన్ని గమనించవచ్చు. వేదపారాయణం భారతీయులకు అస్తవ్యస్తం కాకుండా ఉండేందుకు అవసరమైన సహజశక్తినిచ్చింది.

హిందూ వేదాంతాన్ని అవగాహన చేసుకొనేందుకు దిగువన పేర్కొన్న వైదిక సూక్తాలను చదివి, అర్థం చేసుకొని పారాయణం చేయవచ్చు.

# వేదమంత్రాలు

वेदोऽखिलो धर्ममूलम् ॥1॥

వేదోఖిలో ధర్మమూలమ్ ॥1॥

జీవితంలోని అన్ని అంశాలను, వాస్తవాన్ని గురించి వివరించే వేదాలు సర్వవ్యాప్తరూపం కలిగిఉన్నాయి.

मधु मे जिह्वायां दधातु परमेश्वर ।
येनाऽहं सर्वप्रिय: सर्वजनेभ्य: भूयासम् ॥2॥

మధుమే జిహ్వాయామ్ దధాతు పరమేశ్వర ।
యేనాహమ్ సర్వప్రియః సర్వజనేభ్యః భూయాసమ్ ॥2॥

వెలుగుకు అధిపతియైన భగవానుడా! నేను-జనబాహుళ్యానికి స్తవనీయమైన మాటలు వినిపించేందుకు నన్ను మధుమాధుర్యంతో నింపు.

नासदासीन्नो सदासीत् तदानीं नासीद्रजो नो व्योमा परो यत् ।
किमावरीव: कुह कस्य शर्मन्नम्भ: किमासीद् गहनं गभीरम् ॥
न मृत्युरासीदमृतं न तर्हि न रात्र्या अह्न आसीत् प्रकेत: ।
आनीदवातं स्वधया तदेकं तस्माद्धान्यन्न पर: किं चनास: ॥
तम: आसीत् तमसा गूळहमग्रे ऽप्रकेतं सलिलं सर्वमा इदम् ।
तुच्छयेनाभ्वपिहितं यदासीत् तपसस्तन्महिनाजायतैकम् ॥3॥

నాసదాశీన్నో సదాసీత్ తదానీం నాసీద్రజో నో వ్యోమా పరోయత్ ।
కిమావరీవః కుహ కశ్య శర్మన్నంభః కిమాసీద్ గహనమ్ గభీరమ్ ॥
న మృత్యురాసీదమృతమ్ న తర్హి న రాత్రయా అహ్న ఆసీత్ ప్రకేతః।
ఆనీదవాతమ్ స్వధయా తదేకమ్ తస్మాధ్యాన్యన్న పరః కిమ్ చనాసః॥
తమః ఆసీత్ తమసా గూఢహమగ్రే ప్రకేతమ్ సలిలమ్ సర్వమా యిదమ్ ।
తుచ్ఛయోనాభ్వపిహితమ్ యదాసీత్ తపసస్తన్మహినాజాయతైకమ్ ॥3॥

అప్పుడు అస్థిత్వరహితం, అస్థిత్వంగాని స్పష్టం కాలేదు (అనగా సృష్టికి ముందు, విఘటన సమయంలో), ధూళి (భూమి) లేదు. ఉన్నతాకాశమూ, దానికావల మహోన్నత మైందీ లేదు.

సర్వవ్యాపితమైన మహానందరూపాన్ని ఏ కప్పు ఆవరించి ఉంది? ఐంద్రజాలికుడు విరజిమ్మిన అపారమైన జలరాశా? ఆ జలాలు ఎంత లోతు కలిగివున్నాయి? అంచనా వేయటానికి వీలులేనంత లోతు కలిగిఉన్నాయా?

అప్పుడు మృత్యువు, అమరత్వమూ లేవు, రాత్రి, పగలుకు సంబంధించిన సంకేతాలు కూడా లేవు.

అప్పుడు అక్కడ ఒక జీవనసూత్రం అస్థిత్వం కలిగి ఉంది, కాని గాలిని శ్వాసించకుండా, తన మనుగడకు సంబంధించిన శక్తితోనే మనుగడ కొనిసాగిస్తూ ఉంది; దాని కంటే వేరుగా ఏదీ అస్థిత్వంలో లేదు. అప్పుడు అంధకారం ఉంది. (మరోవిధంగా చెప్పాలంటే అజ్ఞానం, అవిద్య, మాయ) అన్నివైపుల అంతరాలు లేని జలరాశిలో గుర్తింప వీలులేని గాఢాంధకారం ఎల్లెడలా ఆవరించి ఉంది. (అందులోంచి వేర్వేరు పేర్లు, రూపాలుగల విశ్వ భూమిక రూపొందవలసి ఉంది.)

అంతటా పరివ్యాప్తం చెందిన వాస్తవం, అజ్ఞానంతో కప్పబడి, సారం లేకుండా, నిరర్ధకంగా ఉన్నప్పుడు, అభివృద్ధి చెందుతున్న అజ్ఞానం నుండి ఒకే ఒక జీవి ఉద్భవించాడు. (ప్రథమజుడు లేక హిరణ్యగర్భుడు)

यत्राग्निश्चन्द्रमा: सूर्यो वातस्तिष्ठन्त्यर्पिता:
स्कम्भं तं ब्रूहि कतम: स्विदेव स:
यस्य त्रयस्त्रिंशद्देवा अङ· सर्वे समाहिता ॥4॥

యత్రాగ్నిశ్చంద్రమాః సూర్యో వాతాస్థితష్ఠంత్యర్పితః ।
స్కంభం తమ్ బ్రూహి కతమః స్విదేవ సః ।
యస్య త్రయస్త్రింసద్దేవా అంగే సర్వే సమాహితా ॥4॥

ఎవరు విశ్వాన్ని పోషిస్తున్నారు? అగ్ని, చంద్రుడు, సూర్యుడు, వాయువు ఆధారపడుతున్న ఆ ప్రాణి ఎవరు? ప్రతిబింబించిన ఆయన యశస్సులో ఆయన రూపాంతరతల అభివ్యక్తీకరణలుగా మనకు ముప్పై ముగ్గురు దేవతలు కనిపిస్తారు.

पुण्डरीकं नवद्वारं त्रिभिर्गुणैरावृतम् ।

तस्मिन् यद् यक्षमात्मवत् तद् वै ब्रह्मविदो विदुः ॥5॥

పుండరీకమ్ నవద్వారమ్ త్రిభిర్గుణైరావృతమ్ ।

తస్మిన్ యద్ యక్షమాత్మవత్ తద్ వై బ్రహ్మవిదో విదుః ॥5॥

మానవ శరీరానికి తొమ్మిది ద్వారాలున్నాయి. (తొమ్మిది బాహ్యమార్గాలు) శరీరంలో వ్యాపించి, దానిని నియంత్రించే మూడు (సత్వ, రజో, తమస్) సహజసిద్ధగుణాలున్నాయి. శరీరానికి పద్మంతో పోల్చదగిన హృదయం ఉంది; అందులో అర్చించదగిన దివ్యతేజం వసిస్తుంది. బ్రహ్మను గుర్తించిన వ్యక్తి ఆ దివ్యతేజాన్ని ఆత్మ అని తెలుసుకొంటాడు.

ईश्वर: परमैकस्वरूप: ॥

स नित्य: सर्वव्यापी विभुरनादिरनन्तश्च स निराकारो निरूपो वर्णनातीतो निष्कम्पश्च ।

क्वचित् शब्दरूपेण स आत्मानं प्रकाशयति स विधाता

कारणानां कारणं तथा सर्वशक्तिमान् तदिच्छापुरणाय कस्यापि सहायस्य प्रयोजनं न वर्तते

यती द्वितीय: कोऽपि नास्ति ॥6॥

ఈశ్వరః పరమైక స్వరూపః ॥

స నిత్యః సర్వవ్యాపీ విభురనాదిరనంతశ్చ స। నిరాకారో నిరూపో వర్ణనాతీతో నిష్కామశ్చ।

క్వచిత్ శబ్దరూపేణ స ఆత్మానం ప్రకాశయతి స విధాతా ।

కారణానామ్ కారణమ్ తథా సర్వశక్తిమాన్ తదిచ్ఛాపురణాయ కస్యాపి। సహాయస్య ప్రయోజనమ్ న వర్తతే।

యతీద్వితీయః కోపి నాస్తి ॥6॥

ఈశ్వరుడు ఒక మహోన్నత వ్యక్తి. ఆయన పరిపూర్ణుడు, సర్వవ్యాపి, శాశ్వతుడు; ఆది, అంతం లేనివాడు. ఆయన రూప, వర్ణ లేక వర్ణన రహితుడు. కొన్ని సందర్భాల్లో ఆయన శబ్దరూపంలో అభివ్యక్తమౌతాడు. ఆయన సృష్టికర్త, కారణకారణుడు. ఆయన సర్వశక్తిమంతుడు; తన అభీష్టసిద్ధికి ఎవరిసాయమూ ఆయనకు అవసరం లేదు. ఆయన తక్క వేరెవరూ శాశ్వతంగా ఉండరు.

केचित् तत्सायुज्यं लभन्ते, केचिच्च विरहेण वियुज्यन्ते ।

तस्येच्छया सर्वं घटते, तेन विना क: कार्यकरणे समर्थ: ? ॥7॥

కేచిత్ తత్సాయుజ్యమ్ లభంతే కేచిచ్చ విరహేణ వియుజ్యంతే ।

తస్యేచ్ఛయా సర్వమ్ ఘటతే, తేన వినా కః కార్యకరణే సమర్థః? ॥7॥

కొంతమంది ఆయనలో ఐక్యం పొందుతారు యితరులు వేరుగా నిష్క్రమిస్తారు. ఆయన వాంఛించినది సంభవిస్తుంది. ఆయన తక్క వేరెవరికి దేనినైనా నిర్వహించే సామర్థ్యం ఉంది?

स वा एष महानज आत्माऽजरोऽमरोऽमृतोऽभयो
ब्रह्माभयं वै ब्रह्म भवति य एवं वेद ॥8॥

స వ ఏష మహానజ ఆత్మాజరోమరోఅమృతోభయో ।
బ్రహ్మాభయమ్ వై బ్రహ్మాభవతి య ఏవం వేద ॥8॥

ఆత్మవాంఛలు లేనిది, ఏ విధమైన లోటు లేనిది, మరణం పట్ల భయం లేనిది; ఆత్మ వయోపరిమితులు లేనిది, అమరమైంది, ఎప్పుడూ యౌవనవంతం. అలాంటి విషయాలు తెలుసుకొన్న వ్యక్తి బ్రహ్మగా రూపొందుతాడు; ఆయనలాగే భయరహితుడౌతాడు.

एक एवास्ति नापरो विश्वभुवनस्य स्रष्टा ।
पालयिता च संहर्त्ता च पुनरपि सृजनाय तत्
एतदेव दिव्यत्वमीशस्य भास्वत् वर्चसममेयम् ॥9॥

ఏక యేవాస్తి నాపరో విశ్వభువనశ్య స్రష్టా ।
పాలయితా చ సంహర్తా చ పునరపి సృజనాయ తత్ ।
ఏతదేవ దివ్యత్వమీశస్య భాస్వత్ వర్చసమమేయమ్ ॥9॥

ఈ విశ్వాన్ని సృష్టించి, నిర్వహిస్తూ, పునస్సృష్టి చేయటానికి నాశనం చేసే ఒకే వ్యక్తి ఉన్నాడు. ఈ దివ్యత్వం అధిక ప్రకాశవంతంగా ఉండే ఆయన శోభ.

इश्वरस्तस्यैव दूतरूपेण पृथिव्यां प्रेरयति देवान्
तस्माच्च प्रभवति मङ्लं समासेनेह मनुष्यमंण्डले ॥10॥

ఈశ్వరస్తస్యైవ దూతరూపేణ, పృధివ్యామ్ ప్రేరయతి దేవాన్ ।
తస్మాచ్చ ప్రభవతి మంగళం సమాసేనేహ మనుష్యమండలే ॥10॥

ఈశ్వరుడు దేవతలను తన దూతలుగా ప్రపంచంలోకి పంపిస్తాడు; వారివల్ల మానవాళికి మేలు సమకూడుతుంది.

यथाकामं वा उत्तिष्ठन् वा अनन्यमनसा स्तूयमानश्च भगवन्तं
सायं प्रातश्च स्व-समाजेन साधं

प्रार्थनां कुर्वीताहर्निशं भगवत्-सकाशम् ॥
प्रार्थनया क्षीयते सर्वपापं प्राप्स्यते च स्वर्गं
भुयिष्ठं परिमार्जनेन लौहमलं यथा प्रयाति
अयश्च भवति परिशुद्धम् ॥11॥

యథాకామం వా ఉత్తిష్ఠన్ వా అనన్యమనసా స్తూయమానశ్చ భగవంతమ్ ।
సాయం ప్రాతశ్చ స్వ-సమాజేన సార్థం ।
ప్రార్థనాం కుర్వీతాహర్నిశమ్ భగవత్-సకాశం ॥
ప్రార్థనయా క్షీయతే సర్వపాపమ్ ప్రాప్స్యతే చ స్వర్గమ్ ।
భూయిష్టమ్ పరిమార్జనేన లౌహమలం యథా ప్రయాతి ।
అయశ్చ భవతి పరిశుద్ధమ్ ॥11॥

ఉదయం, సాయంత్రం, నిల్చున్న స్థితిలో ఈశ్వరుణ్ణి పూర్తి ఏకాగ్రతతో, నీ వర్గంతో భగవంతుని కీర్తిస్తూ ప్రార్థించు. ప్రార్థన స్వర్గప్రయాణానికి చెల్లించే మార్గరుసుము. మెరుగుపెట్టడంతో త్రుప్పు తొలగిపోయినట్లు నిత్యప్రార్థనతో పాపం తగ్గించబడుతుంది.

सर्वेऽत्र जन्मना अमृतस्य पुत्रा अपापविद्धाश्च ते ।
क्वचित् कल्मषं च कृत्वा केचिदात्मानं क्लेदयन्ति ॥12॥

సర్వేత్ర జన్మనా అమృతస్య పుత్రా అపాపవిద్ధాశ్చ తే ।
క్వచిత్ కల్మషమ్ చ కృత్వా కేచిదాత్మానమ్ క్లేదయన్తి ॥12॥

అన్ని జీవులు పాపరహితంగాను మధువు పూరితంగాను జన్మిస్తాయి; వాటి దుష్కార్యాలు, తాత్కాలికంగా అపవిత్రమైన వాటితో మలినం చేస్తున్నప్పటికీ, జీవనంలో ప్రాథమిక పవిత్రతను కొనసాగిస్తాయి.

उच्चो वा नीचो वा न कोऽपि जनः ।
न च नितरां पापकृन् न वा पवित्रस्वरूपः ॥
ईश्वरकरुणया कश्चित् महत्त्वं लभते ।
तदिच्छया ऋद्धश्च जायते कश्चित्,
श्रमेण तु कश्चिदभ्येति पदमुन्नतम् ॥13॥

ఉచ్చో వా నీచో వా న కోపి జనః ।
న చ నితరామ్ పాపకృణ్ న వా పవిత్రస్వరూపః ॥
ఈశ్వర కరుణాయా కశ్చిత్ మహత్వమ్ లభతే ।
తదిచ్ఛయా రుద్ధశ్చ జాయతే కశ్చిత్
శ్రమేణ తు కశ్చిదభ్యేతి పదమున్నతమ్ ॥13॥

ఏ మానవుడు ఉన్నతుడు లేక అధముడు కాడు; ఏ మానవుడు శిక్షకు గురియైన పాపి లేక పవిత్రీకరింపబడిన వ్యక్తి కాదు. ఈశ్వరుని కరుణ వల్ల వ్యక్తి ఔన్నత్యాన్ని పొందుతాడు. ఆయన యిచ్ఛ ననుసరించి కొంతమంది సంపన్నులుగా జన్మిస్తారు; మిగిలినవారు అందుకు కృషి చేయవలసి ఉంటుంది.

यत्र यत्र मे मनो गच्छति दृश्यते प्रभुम् ।
तस्य कृपां विना न कोऽपि मुक्तिमर्हति ॥14॥

యత్ర యత్ర మే మనోగచ్ఛతి దృశ్యతే ప్రభుమ్ ।
తస్య కృపామ్ వినా న కోపి ముక్తిమర్హతి ॥14॥

వ్యక్తి ఎటుచూచినా భగవంతుడైన ఈశ్వరుని కనుగొనగలడు. ఆయన కరుణ లేకుండా ఎవరూ మోక్షాన్ని సాధించలేరు.

अक्लेशेन वै सम्भवति ईश्वरस्य गुणकीर्तनम्,
तद्गुणानां च निरूपणं तु क्लेशकरमेव प्रतीयते ।
गुरो: कृपया एव तज् ज्ञानमेवाधिगम्यते ॥15॥

అక్లేశేన వై సంభవతి ఈశ్వరస్య గుణకీర్తనమ్ ।
తద్గుణానాం చ నిరూపణమ్ తు క్లేశకరమేవ ప్రతీయతే ।
గురోః కృపయా ఏవ తజ్ జ్ఞానమేవాధిగమ్యతే ॥15॥

ఈశ్వరుని కీర్తించటాన్ని పునరుక్తి చేయటం సులభం కాని మర్మాన్ని అంచనా వేయటం దుష్కరం. గురుకృప వల్ల (ఆధ్యాత్మిక గురువు) అది మననులో అంతర్నిహితమైతే వ్యక్తి ఫలాన్ని సులభంగా పొందగలడు.

वेनस्तत्पश्यन्विश्वा भुवनानि विद्वान् यत्र विश्वं भवत्येकनीडम् ।
यस्मिन्निदं सं च विचैति ओत:प्रोतश्व प्रजासु ॥16॥

వేనస్తత్పశ్యన్విశ్వా భువనాని విద్వాన్ యత్ర విశ్వమ్ భవత్యేకనీడమ్ ।
యస్మన్నిదమ్ సమ్ చ విచైతి ఓతః ప్రోతస్వ ప్రజాసు ॥16॥

అన్ని చలనం గల జీవులకు, స్థిరంగా ఉండే వాటికి, తిర్యక్కులకు, యీదే వాటికి, ఎగిరే వాటికి ఆ ఒక్కడే స్వామి. విశ్వంలో అన్నీ ఐక్యమౌతాయి, దాని నుండి యివి అన్నీ ఆవిర్భవిస్తాయి.

अमोघाशिषस्तस्मिन्नेव सदैव सन्ति परमेश्वरस्य ।

यो जानाति दु:खत्रयजर्जरो मनुष्येह संसारे ॥
स एव ज्ञातुमर्हति दु:खत्रयस्य हेतवश्च परानिवृत्तेरुपायश्च तस्य
स वै विजानाति संसारसागरस्य गहनं रहस्यम् ॥17॥

అమోఘాశిషస్తస్మిన్నేవ సదైవ సంతి పరమేశ్వరస్య ।
యో జానాతి దుఃఖత్రయజర్జరో మనుష్యేహ సంసారే ॥
స ఏవ జ్ఞాతుమర్హతి దుఃఖత్రయస్య హేతవశ్చ పరా-నివృత్తేరుపాయశ్చ తస్య
స వై విజానాతి సంసార సాగరస్య గహనమ్ రహస్యమ్ ॥17॥

దుఃఖం ఉనికి, దానికి కారణాలు, దాని నివారణ మార్గాలు, దాని అంతాన్ని గుర్తించిన వ్యక్తికి ఈశ్వరుని ఆశీర్వచనం లభిస్తుంది. ఆయన ప్రాపంచిక జీవనపు వాస్తవ స్వభావాన్ని అంచనా వేశాడు.

वेदपठनं, पुरोहितेभ्यो दानं, यज्ञस्तापशीतादिकैरात्मपीड़नम्
अमृतत्वलाभाय तपश्चरणमित्यादिकं मोहग्रस्तं परिशुद्धं न करोति ॥18॥

వేదపఠనమ్ పురోహితేభ్యో దానమ్, యజ్ఞస్థాపసితాదికైరాత్మపీడనమ్ ।
అమృతత్వలాభాయ తపశ్చరణమిత్యాదికమ్ । మోహగ్రస్తమ్ పరిశుద్ధమ్ న కరోతి ॥18॥

వేదాలను పఠించటం, పురోహితులకు కానుకలివ్వటం, ఈశ్వరుని గురించి యజ్ఞాలు చేయటం, ఉష్ణ, శీతలాల ద్వారా బాధలకు గురిచేసుకోవటం, అమరత్వం కొరకు నిర్వహించే అలాంటి ప్రాయశ్చిత్తాలేవీ భ్రాంతి నుండి విముక్తం కాని వ్యక్తిని పరిశుద్ధం చేయవు.

श्रद्धया पूजितो वै ईश्वरोऽस्मत्प्रार्थनां पूरयति ।
हे प्रियतम! तवैव सुरक्षाश्रितानां श्रुभैषणां च गृहाण ॥19॥

శ్రద్ధయా పూజితో వై ఈశ్వరోస్మత్ప్రార్థనామ్ పూరయతి ।
హే ప్రియతమ! తవైవ సురక్షాశ్రితానామ్ శ్రుభైషణాం చ గృహాణ ॥19॥

శ్రద్ధాంజలిచే పూజించబడిన ఈశ్వరుడు మన ప్రతి ప్రార్థనను స్వీకరిస్తాడు. ఓ ప్రియతమా! మమ్మునీ రక్షణలో చేర్చుకొని మా పవిత్రమైన కోర్కెలన్నింటినీ అంగీకరించు.

अन्तश्चरन्ति मनसि कामास्तेभ्यो उदितानि
सर्वाणि त्तेष्टितानि कर्माणि इहलोके ॥
एतान् कामान् विलोक्यते विधात्रा ईशलोके
नराणां शुभाशुभ-कर्मफल-विधानकाले ॥
तीक्ष्णभाषणरताश्च ये ये चातिदर्पपरायणाः
तेषां कृते स्वर्गो भवति पराङ्मुखः सर्वदा ॥20॥

అంతశ్చరంతి మనసి కామాస్తేభ్యో ఉదితాని ।
సర్వాణి త్తేష్టితాని కర్మాణి యిహలోకే ॥
ఏతాన్ కామాన్ విలోక్యతే విధాత్రా ఈశలోకే ।
నరాణామ్ శుభాశుభ-కర్మఫల-విధాన కాలే ॥
తీక్షణభాషణరతాశ్చ యే, యే చాతిదర్పపరాయణాః ।
తేషామ్ కృతే స్వర్గో భవతి పరాఙ్ముఖః సర్వదా ॥20॥

ఈశ్వరుని రాజ్యంలో అన్ని చర్యలు వాటిని ప్రేరేపించిన ఉద్దేశాలను బట్టి విచారింపబడతాయి. గర్విష్టిగాని, పరుషంగా మాట్లాడేవ్యక్తిగానీ స్వర్గంలోకి ప్రవేశించలేడు.

नायमात्मा प्रवचनेन लभ्यः न मेधया न बहुधा श्रुतेन ।
यमेवैष वृणुते तेन लभ्यस्तस्यैष आत्मा विवृणुते तनुं स्वाम् ॥21॥

నాయమాత్మా ప్రవచనేన లభ్యః న మేధయా న బహుధా శ్రుతేన ।
యమేవైష వృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మా వివృణుతే తనుమ్ స్వామ్ ॥21॥

ఏ వ్యక్తీ, వివరణాత్మక ప్రవచనాల ద్వారా గాని, మేధోశక్తితో గాని, బహువిధాలైన సూక్తులను వినటం ద్వారా గాని ఈశ్వరుణ్ణి అర్థం చేసుకోలేడు. ప్రేమతో ఆయన అనుగ్రహం పొందిన వ్యక్తికి ఆయన సంపూర్ణ శోభతో కనిపిస్తాడు. అతడే ఆయనను చేరుకోగలడు, ఆయనను తెలుసుకొనగలడు.

शुभेषणा सत्यमक्रोधश्च शुद्धता सत्यवादिता
प्रेम-दयादयो गुणैरन्विताश्च ये जनाः ईश्वरस्तेषां प्रसीदति ॥22॥

శుభేషణా సత్యమక్రోధశ్చ శుద్ధతా సత్యవాదితా ।
ప్రేమ-దయాదయో గుణైరన్వితాశ్చ యే జనాః ఈశ్వరస్తేషాం ప్రసీదతి ॥22॥

నీ వ్యక్తిత్వంలో సౌహార్ధం, ప్రేమ, సత్యసంధత, దయాపరత్వ లక్షణాలను ఈశ్వరుడు ప్రేమిస్తాడు.

यावन्नैव आस्था ईश्वरे भवति पूर्णा
तावन्नाकपृष्ठं च भवति सुदुस्तरम् ।
सा आस्था च तावन्न याति पूर्णतां यावदास्तिकेषु न जायते प्रीतिः ॥23॥

యావన్నైవ ఆస్థా ఈశ్వరే భవతి పూర్ణా ।
తావన్నాకపృష్ఠమ్ చ భవతి సుదుస్తరమ్ ।
సా ఆస్థా చ తావన్న యాతి పూర్ణతాం యావదాస్తికేషు న జాయతే ప్రీతిః ॥23॥

నీకు విశ్వాసం పెంపొందనంత వరకు నీవు స్వర్గంలో ప్రవేశించలేవు; నీవు ఈశ్వరుణ్ణి విశ్వసించే వారిని ప్రేమించనంత వరకు నీ విశ్వాసం పూర్తి కాదు.

प्रतिनियतं प्रार्थनां कुर्वीत सदा तदर्थभावनया सह ।
ततो वै दृश्यते भगवदुद्भासं भाग्यश्रीश्च भवति प्रसन्ना ॥24॥
ప్రతి నియతమ్ ప్రార్థనాం కుర్వీత సదా తదర్థభావనయా సహ ।
తతో వై దృశ్యతే భగవదుద్భాసమ్ భాగ్యశ్రీశ్చ భవతి ప్రసన్నా ॥24॥

ఈశ్వరుని కాంతి ప్రసన్నమైన వారిని అదృష్టం వరిస్తుంది కాబట్టి నీవు క్రమం తప్పకుండా నీప్రార్థనలను కొనసాగించు.

दर्शन-गणितशास्त्रपारगानां भगवत्-प्रेषितमहाजनानां
प्रतिबोधसुकरं तु भगवत्-सृष्टिरहस्यं गहनं गभीरम् ॥
यश्च यस्य धर्ममार्गस्ततः प्रतीपगमनमीश्वरस्यासहनीयम् ॥25॥
దర్శన-గణితశాస్త్రపారగానామ్ భగవత్-ప్రేషితమహాజనానామ్ ।
ప్రతిబోధసుకరమ్ తు భగవత్-సృష్టిరహస్యమ్ గహనం గభీరమ్ ॥
యశ్చ యస్య ధర్మమార్గస్తతః ప్రతీపగమనమీశ్వరస్యాసహనీయమ్ ॥25॥

తత్త్వవేత్తలకు, గణిత శాస్త్రవేత్తలకు, మహాపురుషులకు ఈశ్వరుని సృష్టి గహనతను అంచనావేయటం తేలిక. ఆయన ధర్మపరాయణత్వ అతిక్రమణను సహించడు.

पापरहिताश्च भूत्वा श्रद्धया सेवामहे ईश्वरं नित्यम् ।
महान् वै ईश्वरो धीहीनानां धियं यः प्रचोदयति ॥

तद्वदिहलोके वर्त्तते यः प्राज्ञो धी-सम्पत्समृद्धः ।
स एव नयेत् सुपथा यावदल्पज्ञान् जनान् पृथिव्याम् ॥26॥

పాపరహితాశ్చ భూత్వా శ్రద్ధయా సేవామహే ఈశ్వరమ్ నిత్యమ్ ।
మహన్ వై ఈశ్వరో ధీహీనానామ్ ధియమ్ యః ప్రచోదయతి ॥
తద్వాదిహలోకే వర్తతే యః ప్రజ్ఞో ధీ-సంపత్‌సమృద్ధః ।
స యేవ నయేత్ సుపధా యావదల్పజ్ఞాన జానాన్ పృధివ్యామ్ ॥26॥

పాపము నుండి విముక్తిపొంది భక్తిభావంతో ఈశ్వరుని సేవింతుముగాక. ఉత్తముడైన ఈశ్వరుడు ఆలోచనారహితుల వివేకాన్ని మేల్కొల్పుతాడు. అలాగే యీ ప్రపంచంలో వివేకపరమైన సంపదపరంగా విజ్ఞానవంతుడైన వ్యక్తి, తక్కువ విజ్ఞానం ఉన్న యితర ప్రజలను ధర్మపరాయణ మార్గంలో పయనించటానికి నాయకత్వం వహించాలి.

ईश्वरस्य महद्दानं विवेको विद्यते नृणाम् ।
तस्मादधिकतरं समर्थसाधनमिष्टतरं वा न किंचनास्ति
तत्त्ववीधाय सम्यक् ॥27॥

ఈశ్వరస్య మహద్దానమ్ వివేకో విద్యతే నృణాం ।
తస్మాదదికతరమ్ సమర్ధసాధనమిష్టతరమ్ వా న కించనాస్తి ।
తత్వవిధాయ సమ్యక్ ॥ 27 ॥

తర్కం, మానవునికి ఈశ్వరుని ఉన్నతమైన కానుక. యథార్థంగా జ్ఞానం పొందటానికి తర్కం కంటే మరింత పరిపూర్ణమైంది, వాంఛనీయమైందీ మరేదీలేదు.

नग एव धरामेति, नगश्च प्रतिगच्छति ।
यद् दैवविहितं कर्म तत्तु साध्यं प्रयततः ॥28॥

నగ్న ఏవ ధరామేతి, నగ్నశ్చ ప్రతిగచ్ఛతి ।
యద్ దైవవిహితమ్ కర్మ తత్తు సాధ్యం ప్రయత్నతః

వ్యక్తి నగ్నంగా ప్రపంచంలోనికి ప్రవేశిస్తాడు, నగ్నంగానే నిష్క్రమిస్తాడు. దైవం నిర్దేశించిన విధంగా, వ్యక్తి, ప్రారబ్ధానికి అనుగుణంగా వ్యవహరించాలి.

स एव सुखी सदैव यः स्वार्थपरतामत्येति सर्वशः

सत्यं तेनैव लब्धं शान्तिः शाश्वती तेनैव चाप्ता ॥29॥

స ఏవ సుఖీ సదైవ యః స్వార్థపరతామత్యేతి సర్వశః ।
సత్యం తేనైవ లబ్ధమ్ శాంతిః శాశ్వతీ తేనైవ చాప్తా ॥29॥

స్వార్థాన్ని జయించి, శాంతిని సాధించి, సత్యాన్ని కనుగొన్న వ్యక్తి సుఖవంతుడు.

जीवनं यथाप्तं तमेव वरेण्यमिति विचिन्त्य
गतासूनां च पूरणशक्य धर्मानुगं यस्य जीवितम् ।
जरया पीड्यमानोऽपि यस्तामभिनन्दति च
तेनैव लभ्यं भगवत्-प्रसादं दीर्घमायुश्चेति ध्रुवम् ॥30॥

జీవనమ్ యథాప్తమ్ తమేవ వరేణ్యమితి విచింత్య ।
గతాసూనామ్ చ పూరణశక్యమ్ ధర్మానుగమ్ యస్య జీవితమ్ ।
జరయా పీడ్యమానోఽపి యస్తామభినందతి చ ।
తేనైవ లభ్యం భగవత్ ప్రసాదమ్ దీర్ఘమాయుశ్చేతి ధ్రువమ్ ॥30॥

ఒకరి తర్వాత మరియొకరు మరణం ఏర్పరచిన వ్యవధిని పూరిస్తూ శ్రమించే మీరందరు, వృద్ధాప్యాన్ని ఆహ్వానిస్తూ, జీవితాన్ని ఆమోదించండి. ఈశ్వరుడు మీకు ఆరోగ్యపూరిత, దీర్ఘజీవనాన్ని యిచ్చుగాక.

ये विश्वासनिर्वाहं कुर्वन्ति स्ववचनात् कदापि न प्रविचलन्ति
ईश्वरनाम्ना कृतां प्रतिज्ञां निर्वाहयन्ति ते वै विश्वास-परायणाः ॥31॥

ఏ విశ్వాస నిర్వాహమ్ కుర్వంతి స్వవచనాత్ కదాపి న ప్రచలంతి
ఈశ్వరనామ్నా కృతామ్ ప్రతిజ్ఞామ్ నిర్వాహయంతి తే వై విశ్వాసపరాయణాః ॥31॥

తాము నమ్మిన దానిని నిర్వహించి, తమ వాగ్దానాన్ని మరువని వారు, ఈశ్వరుని కిచ్చిన వాగ్దానాన్ని నిలుపుకొనేవారు ఈశ్వరునికి విశ్వాసపాత్రులు.

प्रीतिं विना भगवद्भक्तेषु श्रद्धा नैव परिपूर्यते
श्रद्धां विना नूनं भवति स्वर्गप्रवेशो दुष्करः ॥32॥

ప్రీతిమ్ వినా భగవద్భక్తేషు శ్రద్ధా నైవ పరిపూర్యతే ।
శ్రద్ధామ్ వినా నూనమ్ భవతి స్వర్గఃప్రవేశో దుష్కరః ॥32॥

ఈశ్వరుని పట్ల పూజ్యభావం లేని పక్షంలో నీవు స్వర్గంలో ప్రవేశించలేవు; ఈశ్వరుడు సృష్టించిన అన్నింటిని ప్రేమించేంతవరకు నీ పూజ్యభావం పరిపూర్ణం కాదు.

यदा सन्तोषमाप्नोति सत्कार्येण असत्कार्येण क्लिश्यति
तदैव हि भवेन्नर: सत्यं सत्यमीश्वरास्थित: ॥33॥

యదా సంతోషమాప్నోతి సత్‌కార్యేణ అసత్‌కార్యేణ క్లిస్యతి ।
తదైవ హి భవేన్నరః సత్యమ్ సత్యమీశ్వరాస్థితః ॥33॥

నీవు నిర్వహించే మంచి పని నీకు ఆనందాన్నిస్తే, నీ చెడు పని నీకు దుఃఖాన్ని కలిగిస్తే నీవు ఈశ్వరుని పట్ల సత్యపూరితంగా ఉన్నట్లు భావించుకోవాలి.

अन्नं यो ददाति बुभुक्षितेभ्य: पीडितानां भवति सहायक:
दु:खार्त्तान् समाश्लिष्यति तस्यैव ईश: प्रसीदति ॥34॥

అన్నమ్ యో దదాతి బుభుక్షితేభ్యః పీడితానామ్ భవతి సహాయకః ।
దుఃఖార్తాన్ సమాశ్లిష్యతి తస్యైవ ఈశః ప్రసీదతి ॥34॥

నీవు మానవ హృదయానికి ఆనందం కలిగిస్తే, ఆకలిగొన్న వారికి అన్నం పెండితే, బాధల్లో ఉన్న వారికి సహాయం చేస్తే, విచారంలో ఉన్న వారికి సాంత్వననిస్తే, అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగేలా ప్రయత్నిస్తే ఈశ్వరుడు సంతోషిస్తాడు.

क्षन्तव्या: सर्वजीवाश्च नापि शप्तव्या अरातयश्च ।
एवं ये मन्यन्ते तेषां प्रसीदति केशव: ॥35॥

క్షంతవ్యాః సర్వజీవాశ్చ నాపి శప్తవ్యా అరాతయశ్చ ।
ఏవం యే మన్యంతే తేషామ్ ప్రసీదతి కేశవః ॥35॥

దయ చూపించు, ప్రత్యర్థిని దూషించకు; అప్పుడు కేశవుడు సంతోషిస్తాడు.

यद् ददाति दक्षिणहस्तेन तन्न वामो विजानीयात्
एवं समाचरेत् बुध एष ईशानुशासनम् ॥36॥

యద్ దదాతి దక్షిణ హస్తేన తన్న వామో విజానీయాత్ ।
ఏవమ్ సమాచరేత్ బుధ యేష ఈశ్వానుశాసనమ్ ॥36॥

దక్షిణ హస్తం చేసే భిక్షాదానం వామహస్తానికి తెలియకుండా ఉండేదే

ఉత్తమమైనది. అలా జీవించు. అదే ఈశ్వరుడు ఆదేశించేది.

परत्र प्रयाते नरे कर्म च तस्य नूनं विरमति इहलोके ।
तथापि तस्य त्राण-दान-जानप्रसारणादि सुकृतस्य कीर्त्या
सुचिरं जीवति स हृदयेषु जनानां प्रीत्या च तमनुचरन्ति जनाः ॥
येन केन प्रकारेण को हि नाम नु जीवति ।
परेषामुपकारार्थं यज्जीवति स जीवति ॥37॥

పరత్ర ప్రయాతే నరే కర్మ చ తస్య నూనమ్ విరమతి ఇహలోకే ।
తథాపి తస్య త్రాణ-దాన-జానప్రసారణాది సుకృతస్య కీర్త్యా ।
సుచిరమ్ జీవతి స హృదయేషు జనానామ్ ప్రీత్యా చ తమనుచరంతి జనాః ॥
ఏన కేన ప్రకారేణ కో హి నామ ను జీవతి ।
పరేషాముపకారార్థమ్ యజ్జీవతి స జీవతి ॥37॥

ఈశ్వరుని రాజ్యంలో ఒక మానవుడు మరణిస్తే, అంతటితో అతను చేసే కార్యకలాపాలు అంతమౌతాయి. అతని దాతృత్వ కార్యకలాపం కొనసాగుతుంది. అతని విజ్ఞాన వ్యాప్తి సృష్టికి సహాయకారిగానే ఉంటుంది. అతని ధర్మపరాయణత్వం అతనికి అనుచరులను సమకూరుస్తుంది. వ్యక్తి ఏవిధంగానైనా జీవించవచ్చు. కాని ఎవడు యితరుల సంక్షేమం కొరకు జీవిస్తాడో అతడే వాస్తవంగా సత్యపూరితంగా జీవించినవాడు.

ईश्वरसृष्टौ जगति क्रोधद्वेषौ दूरतः परिहर ।
यतो हि द्वावेतौ मनुष्याणां सुकृतं ग्रसतः निर्मूलयतश्च
यथा अगिरिन्धनं दहति भस्मीभूतं करोति च ॥38॥

ఈశ్వరసృష్టౌ జగతి క్రోధద్వేషౌ దూరతః పరిహర ।
యతో హి ద్వావేతౌ మనుష్యాణామ్ సుకృతమ్ గ్రసతః నిర్మూలయతశ్చ ।
యథా అగ్నిరింధనమ్ దహతి భస్మీభూతమ్ కరోతి చ ॥38॥

అసూయ, కోపము, అగ్ని అడవిని దహించి, భక్షించినట్లు, మంచి పనులను భక్షించి, హరిస్తాయి కాబట్టి నీవు ఈశ్వరుని రాజ్యంలో వాటికి దూరంగా ఉండాలి.

माता तु सदा स्नेहार्द्रचित्ता नितरां सन्तान-वत्सला ।
सादरं यथा क्रोडे गृहणाति रुरुद्यमानं निजपुत्रम् ॥
ईश्वरस्तु सदा भक्तवत्सलः करुणाघनविग्रहः ।

आत्मनि गृह्णाति तथा भक्तस्यश्रद्धया कृतां स्तुतिम् ॥39॥

మాతా తు సదాస్నేహార్ద్రచిత్తా నితరామ్ సంతాన-వత్సలా ।
సాదరమ్ యథా క్రోడే గృహ్ణాతి రురుద్యమానమ్ నిజపుత్రమ్ ॥
ఈశ్వరస్తు సదా భక్తవత్సలః కరుణాఘనవిగ్రహః ।
ఆత్మని గృహ్ణాతి తథా భక్తస్యశ్రద్ధయా కృతామ్ స్తుతిమ్ ॥39॥

ఎల్లప్పుడు పూర్తిగా వాత్సల్యపూరితంగా ఉండే తల్లి రోదించే తన కుమారుణ్ణి ప్రేమ పూర్వకంగా ఒడిలోకి తీసుకునే విధంగా దయామూర్తి, శాశ్వత ప్రేమమూర్తి, ఈశ్వరుడు తన భక్తులను ఆదరించి, వారి భక్తిపురస్సరంగా తనను గురించి ప్రేమతో పాడినవారి మంత్రాలను ఆమోదిస్తాడు.

इन्द्रं मित्रं वरुणमगिमाहुरथो दिव्यः स सुपर्णो गरुत्मान्ः ।
एकं सद् विप्रा बहुधा वदन्त्यगि यमं मातरिश्वानमाहुः ॥40॥

ఇంద్రమ్ మిత్రమ్ వరుణామగ్నిమాహురథో దివ్యః స సుపర్ణో గరుత్మానః ।
ఏకమ్ సద్ విప్రా బహుధా వదంత్యాగ్నిమ్ యమమ్ మాతారిశ్వనమాహుః ॥40॥

ఇంద్రుడు, మిత్రుడు, వరుణుడు, అగ్ని, దివ్య గరుత్మంతుని గురించి మాట్లాడు. వారు అగ్ని, యముడు, మాతరిశ్వుడు మొదలైన నామాలతో ఋషులచే పిలువబడే ఒకే ఒక వాస్తవ ప్రతిబింబాలు.

उषाकाले अनुदये संध्यायां चास्तमिते रवौ देवं समुपासीत मन्दिरे ।
ध्यायमानश्च तस्य महिमानं देवस्य सायुज्यं प्रार्थय समाजेन सह ॥41॥

ఉషాకాలే అనుదయే సంధ్యాయాం చాస్తమితే రవౌ దేవమ్ సముపాసీత మందిరే ।
ధ్యాయమానశ్చ తస్య మహిమానమ్ దేవస్య సాయుజ్యమ్ ప్రార్థయ సమాజేన సహ ॥41॥

ప్రాతస్సంధ్యాకాలపు అమృతఘడియల్లోను, సూర్యుడస్తమించిన తర్వాత సంధ్యాసమయంలోను, దేవాలయంలో సమాజ సభ్యులతో ప్రార్థనచేస్తూ, ఆయన యశస్సును గురించి ధ్యానం చేస్తూ, దివ్యపురుషునితో సంబంధం కలిగి ఉండు.

यस्यापि प्रेमातिशयमस्ति ईश्वरदर्शनायाचिरात् ।
ईश्वरस्यापि प्रेमातिशयं भवति स्वरूपप्रदर्शनाय तम् ॥42॥

యస్యాపి ప్రేమాతిశయమస్తి ఈశ్వరదర్శనాయాచిరాత్ ।
ఈశ్వరస్యాపి ప్రేమాతిశయమ్ భవతి స్వరూప-ప్రదర్శనాయ తమ్ ॥42॥

ఎవరు ఈశ్వరుణ్ణి కలుసుకోవాలని అభిలషిస్తారో, వారిని కలుసుకోవాలని ఈశ్వరుడు అభిలషిస్తాడు.

यत्र यत्रापि पृथिव्यां वर्त्तते विद्वान् भगवत्सेवकोत्तमः ।
ज्ञानान्वेषणाय गन्तव्यं तत्तत् स्थानं तीर्थभूतं पवित्रम् ॥43॥

యత్ర యత్రాపి పృథివ్యామ్ వర్తతే విద్వాన్ భగవత్-సేవకోత్తమః ।
జ్ఞానాన్వేషణాయ గంతవ్యమ్ తత్తత్ స్థానమ్ తీర్థభూతమ్ పవిత్రమ్ ॥43॥

విజ్ఞానవంతుడైన వ్యక్తి ఈశ్వరుణ్ణి చక్కగా సేవిస్తాడు కాబట్టి, విజ్ఞాన శోధనలో పండితుడైన వ్యక్తి ఉన్న భూభాగంలోని ఏమూలకైనా వెళ్లు.

ज्ञानमाहर, ज्ञानवान् वै सदसद्विवेकमेति ।
ऋतं च चरितुं शक्नुयान् मर्त्ये, गतिनिर्देशमाप्नुयात् च स्वर्गलोके ॥44॥

జ్ఞానమాహర, జ్ఞానవాన్ వై సదసద్ వివేకమేతి ।
రుతమ్ చ చరితుమ్ సక్నుయాన్ మర్త్యే, గతినిర్దేశమాప్నుయాత్ చ స్వర్గలోకే ॥44॥

విజ్ఞానాన్ని సముపార్జించు; అది సాధించిన వానికి, మంచి, చెడును గుర్తించగలిగే సామర్థ్యం లభిస్తుంది; భూమ్మీద, స్వర్గంలోను సరియైన నిర్ణయాన్ని తీసుకోవటంలో అది నీకు సహాయకారి అవుతుంది.

तिष्ठास्मिन् जगत्यां नलिनीदलगतजलबिन्दुवत्
वित्तं वर्धय, मा भव तदासक्तः
कथं त्वमिह ईश्वरेण प्रेरितो यदि न कर्त्तुं जगत् ऋद्धतरम् ! 45॥

తిష్ఠాస్మిన్ జగత్యామ్ నళినీదళగతజలబిందువత్ ।
చిత్తమ్ వర్ధయ, మా భవ తదాసక్తః ।
కథమ్ త్వమిహ ఈశ్వరేణ ప్రేరితో యది న కర్తుమ్ జగత్ రుద్ధతరమ్ ॥45॥

ప్రపంచంలో, తామరాకుపై నీటి బిందువులా మనుగడ కొనసాగించు; ఈశ్వరుడు, యీ ప్రపంచాన్ని సంపన్నం చేయటానికి నిన్ను పంపించాడు కాబట్టి సంపదను సృష్టించు, కాని దానిపట్ల అనుబంధం పెంచుకోవద్దు.

यदि भवति अन्विष्टं शाश्वतमानन्दम्,
भूमानन्दस्वरूपात् प्रार्थय आनन्दमश्नुते ध्रुवम् ॥46॥

యది భవతి అన్విష్టమ్ శాశ్వతమానందమ్ ।
భూమానందస్వరూపాత్ ప్రార్థయ ఆనందమస్నుతే ధృవమ్ ॥46॥

శాశ్వతానందం కొరకు శోధించే వ్యక్తి, ప్రార్థన ద్వారా, సర్వాంతర్యామియైన దివ్యశక్తినుండి దానిని పొందవచ్చు.

यस्याचारा: नीतिधर्मनियताश्चिन्तनं च उत्तमं तत्त्वविकाशकरम्
पितरौ तथाचार्याश्च यस्मात् पूजा च सेवा च यथाविधि-प्राप्ता:
यस्तु स्व-दोषाण् विशोधनाय स्वयमेव यतते सर्वदा
स भवति ईश्वरस्य परमप्रेमप्रसादभाजनमिति न संशयम् ॥47॥

యస్యాచారాః నీతిధర్మనియతాశ్చింతనమ్ చ ఉత్తమమ్ తత్త్వవికాసకరమ్ ।
పితరౌ తథాచార్యశ్చ యస్మాత్ పూజా చ సేవా చ యథావిధిప్రాప్తాః ।
యస్తు స్వ-దోషాణ్ విశోధనాయ స్వయమేవ యతతే సర్వదా ।
స భవతి-ఈశ్వరస్య పరమప్రేమప్రసాదభాజనమితి న సంశయమ్ ॥47॥

నీతిసూత్రాలను పాటించి, సచ్చింతనను, గౌరవాన్ని, పెంపొందించుకొని, తల్లిదండ్రులకు, గురువులకు సేవచేస్తూ, తన దోషాలను దిద్దుకొనే వ్యక్తిని ఈశ్వరుడు ప్రేమిస్తాడు.

महत् वै सत्यं मधुमच्च, सत्ये स्थिते पापान्मुच्यते
सत्याद् बलवत्तरो न कश्चिदपि त्राता विद्यते भूतले ॥48॥

మహత్ వై సత్యమ్ మధుమచ్చ, సత్యే స్థితే పాపాన్ముచ్యతే ।
సత్యాద్ బలవత్తరో న కష్చిదపి త్రాతా విద్యతే భూతలే ॥48॥

సత్యం ఉన్నతమైంది, మధురమైంది; సత్యం నిన్ను చెడునుంచి విముక్తుణ్ణి చేస్తుంది. ఈ ప్రపంచంలో సత్యం కంటే బలమైన రక్షకుడెవరూ లేరు.

मनो हि सर्वकरणानां ज्येष्ठं च श्रेष्ठं च ।
मन:प्रभवा हि प्रवृत्तिराद्या चेष्टितानां कर्मणाम् ॥

सर्वे भावपदार्थाश्च मनस्येव प्रजायन्ते ॥49॥

మనో హి సర్వకరణానామ్ జ్యేష్ఠమ్ చ శ్రేష్ఠంచ ।
మనః ప్రభవా హి ప్రవృత్తిరాద్యా చేష్టితానామ్ కర్మణామ్ ॥
సర్వే భావపదార్థాశ్చ మనస్యేవ ప్రజాయంతే ॥49॥

మనస్సే అన్ని కార్యకలాపాలకు అగ్రగామి; మనస్సే అన్ని జ్ఞానేంద్రియాల్లో ఉన్నతమైంది. అన్ని భావనలు మనసులోనే ఉత్పన్నమౌతాయి.

ईश्वरस्य जीवानां हितार्थं य उत्सृज्यति जीवनं कर्म च
स भवतु प्रेमास्पदं सर्वजनानाम् ।
ईश्वरे तु संशयं यस्य स भवतु घृणाभाजनम् ॥50॥

ఈశ్వరస్య జీవానామ్ హితార్థమ్ య ఉత్సృజ్యతి జీవనమ్ కర్మ చ ।
స భవతు ప్రేమాస్పదమ్ సర్వజనానామ్ ।
ఈశ్వరే తు సంశయమ్ యస్య స భవతు ఘృణాభాజనమ్ ॥50॥

తన జీవితాన్ని, కార్యకలాపాలను ఈశ్వరుని సృష్టికి అంకితం చేసే వ్యక్తిని ప్రేమించు; ఆయనను సందేహించే వ్యక్తిని ద్వేషించు.

ईश्वर परलोके च यस्यास्ति दृढमतिः ।
तेन न कर्त्तव्यं हिंसनं प्रतिवेशिनं कायेन मनसा वापि ॥51॥

ఈశ్వరే పరలోకే చ యస్యాస్తి దృఢమతిః ।
తేన న కర్తవ్యమ్ హింసనమ్ ప్రతివేసినమ్ కాయేన మనసా వాపి ॥51॥

ఈశ్వరుణ్ణి, ఇహలోకానంతర జీవితాన్ని విశ్వసించే వ్యక్తి, తన పొరుగు వ్యక్తిని, భౌతికంగాను, మానసికంగాను గాయపరచకూడదు.

प्रतिवेशिनां कमपि क्षुधार्त्तं पश्यन् तमभुक्तं त्यक्त्वा
धार्मिको जनः स्वयं तु भुरिभोजनं कर्त्तुं न शक्नोति ॥52॥

ప్రతివేసినామ్ కమపి క్షుధార్తమ్ పస్యన్ తమభుక్తమ్ త్యక్త్వా ।
ధార్మికో జనః స్వయమ్ తు భురి భోజనమ్ కర్తుమ్ న శక్నోతి ॥52॥

నిజమైన ధార్మిక వ్యక్తి పొరుగువారు ఆకలిగొని ఉంటే, తన ఆకలిని తీర్చుకొనడు.

जिह्वा यस्य मर्मघातिनी निन्द्यवाक्–भाषणरता ।

यो भवति सदा परपीडन–शोषण–प्रवृत्तिमनस्कः ॥
धर्मानुष्ठानादपि न तस्य निष्कृतिः स्यात् कदाचन ।
न कुत्रापि तस्य हिताय प्रायश्चित्तोऽपि विधीयते ॥53॥

జిహ్వా యస్య మర్మ ఘాతినీ నింద్యవాక్‌భాషణరతా ।
యో భవతి సదా పరపీడన-శోషణ-ప్రవృత్తిమనస్కః ॥
ధర్మానుష్టానాదపి న తస్య నిష్కృతిః స్యాత్ కదాచన ।
న కుత్రాపి తస్య హితాయ ప్రాయశ్చిత్తోపి విధీయతే ॥53॥

మతపరమైన విధులను నిర్వహించటం, దుర్భాషలాడే నాలుక తప్పిదానికి, దోపిడీ మనస్తత్వానికి ప్రాయశ్చిత్తంగా ఉపకరించదు.

प्राज्ञश्च विचक्षणश्च स एवास्ते संयता यस्येन्द्रियभोगवासना
यस्यास्ति च पारितोषिके विरक्तिः ॥
स वै मोहान्धकारे निमग्नो अन्धवदज्ञः प्रचरति संसारे
यो भोगलालसापूरणे ताडितोऽपि क्षमां याचते ईश्वरान्मृषा ॥54॥

ప్రాజ్ఞశ్చ విచక్షణశ్చ స యేవాస్తే సమ్యతా యస్యేంద్రియభోగవాసనా
యస్యాస్తి చ పారితోషికే విరక్తిః ॥
స వై మోహంధకారే నిమగ్నో అంధవదజ్ఞః ప్రచరతి సంసారే ।
యో భోగలాలసాపూరణే తాడితోపి క్షమామ్ యాచతే ఈశ్వరాన్మృషా ॥54॥

తన శారీరక వాంఛలను నియంత్రించుకొని బహుమతులను తిరస్కరించే వ్యక్తి వివేకవంతుడు, జ్ఞాని. కామప్రవృత్తిని కొనసాగిస్తూ, తననుక్షమించమని నిరుపయోగంగా ప్రార్థన చేసే వ్యక్తి అజ్ఞాని.

कुतश्चिद् देशादागतं वा काचन जनजातिजातं वा
ईश्वरादभयप्रार्थिनं शरणार्थिनमाश्रयं प्रदेयं मंगलं च विधेयम् ॥55॥

కుతశ్చిద్ దేశాదాగతమ్ వా కాచన జనజాతిజాతమ్ వా ।
ఈశ్వరాదభయప్రార్థినమ్ శరణార్థినమాశ్రయమ్ । ప్రదేయమ్ మంగళమ్ చ విధేయమ్ ॥55॥

ప్రపంచంలోని ఏ భాగానికి చెందిన వ్యక్తి అయినా, ఏ తెగకు చెందిన వ్యక్తి అయినా భయం కొలదీ భగవంతుని రక్షణనర్థించి, శరణు వేడినట్లైతే వాటిని ఏర్పరచి, అతను సురక్షితంగాను, ఊరటను పొందినట్లు భావించే విధంగా అతనికి మేలు చేయండి.

ईश्वरे केवलं भयं कुर्वाणः सर्वापदि विपदि चैव
न कस्मादपरात् स बिभेति निर्भयं जीवतीति ध्रुवम् ॥56॥

ఈశ్వరే కేవలమ్ భయమ్ కుర్వాణః సర్వాపది విపది చైవ ।
న కస్మాదపరాత్ స విభేతి నిర్భయమ్ జీవతీతి ధృవమ్ ॥56॥

భగవంతుని కొక్కనికే భయపడే వ్యక్తి మరెవరికి భయపడడు; ఎలాంటి విపత్తుకు, ప్రమాదానికీ భయపడడు.

अतिप्राकृतक्रियासिद्धाश्च ईश्वरस्य मांगल्यवार्त्तावहाश्च केवलम् ।
ते च श्रद्धार्हास्तथापि उपास्यस्तु एक एवाद्वितीयः परमेश्वरः ॥57॥

అతిప్రకృతక్రియాసిద్ధాశ్చ ఈశ్వరస్య మాంగళ్యవార్తావహాశ్చ కేవలమ్ ।
తే చ శ్రద్ధార్హాస్తథాపి ఉపాశ్యస్తు యేక యేవాద్వితీయః పరమేశ్వరః ॥57॥

ఈశ్వరుని మంచి వార్తల వార్తాహరులే అద్భుతాలు చేయగల వ్యక్తులు. వారిని గౌరవించాలి, కాని పూజించటం ఏకైక మహోన్నత వ్యక్తి అయిన పరమేశ్వరునికి మాత్రమే పరిమితం చేయాలి.

विभवे सति तु यो नृशंसो विधिं विहाय चरति जीवनम् ।
अन्यायवत्तश्च भिक्षामाददाति तं प्रति ईश्वरो भवति पराङ्मुखः ॥58॥

విభవే సతి తు యో నృశంసో విధిమ్ విహాయ చరతి జీవనమ్ ।
అన్యాయవృత్తశ్చ భిక్షామాదదాతి తమ్ ప్రతి ఈశ్వరో భవతి పరాన్ముఖః ॥58॥

నిర్దయుడైన వ్యక్తి నుండి, నైతిక నియమాలను అలక్ష్యం చేస్తూ జీవించే వ్యక్తి నుండి, యితరులకు హాని కలుగజేసే వ్యక్తి నుండి, సంపన్నుడైనప్పటికీ, భిక్షాటన చేసే మనస్తత్వం గల వ్యక్తి నుండి ఈశ్వరుడు తనను తాను ఉపసంహరించుకొంటాడు.

क्लान्तानां हृदयं य आह्लादयति आर्त्तानां क्लेशं च ।
यो दूरीकरोति स स्वर्गस्य लभते राजमार्गम् ॥59॥

క్లాంతానామ్ హృదయమ్ య ఆహ్లాదయతి ఆర్తానామ్ క్లేశం చ ।
యో దూరీకరోతి స స్వర్గస్య లభతే రాజమార్గమ్ ॥59॥

అలసిన వారి హృదయాలకు ఆనందాన్ని కలుగజేసి, బాధలను అనుభవించే

వారి క్లేశాలను తొలగించే వ్యక్తికి స్వర్గానికి దగ్గరి దారి లభిస్తుంది.

य: समर्थयते विश्वस्तानाआर्त्तानां च सहायक: ।
स पश्येत् स्वर्गद्वारमपावृतमीश्वरमपि सहायकम् ॥60॥

యః సమర్థయతే విశ్వస్తాన్ఆర్తానామ్ చ సహాయకః ।
స పశ్యేత్ సర్గద్వారమపావృమీశ్వరమపి సహాయకమ్ ॥60॥

ఈశ్వరుని విశ్వసించే వారికి, ఆవశ్యక సమయాల్లో సహాయం పడే వ్యక్తికి, అణగారిన వాళ్లకు సాయం చేసే వ్యక్తికి, ఈశ్వరుడు స్వర్గద్వారముఖంలో సహాయం చేస్తాడు.

पृष्ठघातो व्यभिचारादपि भयंकर: । ईश्वर: पृष्ठघातिनं
तावन् न क्षमते यावदेवाहतस्य क्षमामसौ न लभेत ॥61॥

పృష్ఠఘాతో వ్యభిచారాదపి భయంకరః । ఈశ్వరః పృష్ఠఘాతినమ్ ।
తావన్ న క్షమతే యావదేవాహతస్య క్షమామసౌ న లభేత ॥61॥

చాడీలు చెప్పడం వ్యభిచారం కంటే శోచనీయమైంది. చాడీల వల్ల బాధపడ్డ వ్యక్తి క్షమించేంత వరకు ఈశ్వరుడు చాడీకోరుని క్షమించడు.

यस्तु नाचरति भैक्ष्यं परिश्रमेण तु अर्जयति
स्वजीविकां पुरुषस्य तस्य ईश्वर: प्रसीदति ॥62॥

యస్తు నాచరతి భైక్ష్యమ్ పరిశ్రమేణ తు అర్జయతి ।
స్వజీవికామ్ పురుషస్య తస్య ఈశ్వరః ప్రసీదతి ॥62॥

భిక్షాటనతో కాకుండా, తన శ్రమతో జీవనోపాధిని సంపాదించుకొనే వ్యక్తి పట్ల ఈశ్వరుడు కరుణాపూరితంగా ఉంటాడు.

यो ददाति अन्नं स्वजनाय स तवानुगत्यमर्हति
विरोधं तेन सह क्रियते चेत् ईश्वरो भवति विरक्त: ॥63॥

యో దదాతి అన్నమ్ స్వజనాయ స తవానుగత్యమర్హతి ।
విరోధమ్ తేన సహ క్రియతే చేత్ ఈశ్వరో భవతి విరక్తః ॥63॥

నీ కుటుంబానికి ఆహారాన్నిచ్చే వ్యక్తి నీ విశ్వాసానికి పాత్రుడు; అతనికి వ్యతిరేకంగా

తిరుగుబాటు చేయటం ఈశ్వరునికి చికాకు కలిగిస్తుంది.

धनवान् पश्यतु धनवत्तरमुत्तरोत्तरम् ।
दरिद्रोऽपि पश्यतु दरिद्रतरमधः क्रमम् ।
एवमेव विचार्यं तारतम्येन ईश्वर-प्रसादम् ॥64॥

ధనవాన్ పశ్యతు ధనవత్తరముత్తరోత్తరమ్ ।
దరిద్రోపి పశ్యతు దరిద్రతరమధః క్రమమ్ ।
ఏవమేవ విచార్యమ్ తారతమ్యేన ఈశ్వర-ప్రసాదమ్ ॥64॥

సంపన్నుడు తనకంటే ఉన్నతునివైపు దృష్టి సారించాలి; పేదవాడు తనకంటే పేదరికంలో ఉన్న వ్యక్తిని పరిశీలించాలి; అలాగే ఈశ్వరుని కరుణ విశిష్టంగా నిర్ణయించబడాలి.

कामी इन्द्रियदासोऽस्ति कामभोगलालसा नीचत्वं नयति ।
तिष्ठ जगति पद्मपत्रमिवांभसा। एतद्वै ईश्वरानुशासनम् ॥65॥

కామీ యింద్రియదాసోస్తి కామభోగలాలసా నీచత్వమ్ నయతి ।
తిష్ఠ జగతి పద్మపత్రమివాంభసా। ఏతద్వై ఈశ్వరానుశాసనమ్ ॥65॥

అధిక యింద్రియలోలుడు తన కామానికి బానిస. ఆనందాన్వేషణ హీనకరమైంది. ఈశ్వరుడు మానవుణ్ణి పద్మదళాలవలె (నీరు పరివేష్టించి ఉన్నా తడవకుండా ఉండటం) ఉండాలని నిర్దేశించాడు.

विषयसुखत्यागं वा समाजं प्रति यत् कर्त्तव्यम्
तत् त्यागं नैव त्यागमीश्वरप्रीणितम्
कामपाश-विमोचनमिति त्यागमीश्वरसम्मतम् ॥66॥

విషయసుఖత్యాగమ్ వా సమాజమ్ ప్రతి యత్ కర్తవ్యమ్ ।
తత్ త్యాగమ్ నైవ త్యాగమీశ్వరప్రీణితమ్ ।
కామపాశ-విమోచనమితి త్యాగమీశ్వరసమ్మతమ్ ॥66॥

భౌతిక సుఖాలకు దూరంగా ఉండటము, సామాజిక బాధ్యతలను పరిత్యజించటం ఈశ్వరునికి ప్రియమైనవి కావు. ఆయన, వ్యక్తిని వాంఛ నుండి విముక్తమైతేనే మెచ్చుకొంటాడు.

सत्यं यस्य व्रतोपवासम् सन्तोषम् तीर्थभूतम् ।
दिव्यज्ञानं ध्यानं च यज्ञस्वरूपम् ॥
दया च प्रतिमा यस्य क्षमा वै जपमाला ।
तस्य प्रसीदति ईश्वरः पुरतो नित्यम् ॥67॥

సత్యమ్ యస్య వ్రతోపవాసమ్ సంతోషమ్ తీర్థభూతమ్ ।
దివ్యజ్ఞానమ్ ధ్యానమ్ చ యజ్ఞ స్వరూపమ్ ॥
దయా చ ప్రతిమా యస్య క్షమా వై జపమాలా ।
తస్య ప్రసీదతి ఈశ్వరః పురతో నిత్యమ్ ॥67॥

ఎవరు సత్యాన్ని తమ ఉపవాసదీక్షగాను, తృప్తిని వారి తీర్థయాత్రాస్థలంగాను, దివ్యజ్ఞానం, ధ్యానం, శిష్టాచారస్నానంగాను, కారుణ్యాన్ని ప్రతిమ వలెను, క్షమాగుణాన్ని జపమాలగాను రూపొందించుకొంటారో వారే ఈశ్వరకృపకు ప్రథమగణ్యులు.

हिंसनात् स्तेयादनृतात् विरतो भव । एष ईश्वरादेशः ॥68॥

హింసనాత్ స్తేయాదనృతాత్ విరతో భవ । ఏష ఈశ్వరాదేశః ॥68॥

హత్యకు, దొంగతనానికి, అబద్ధం ఆడటానికి దూరంగా ఉండాలని ఈశ్వరుడు నిన్ను ఆదేశిస్తున్నాడు.

ईश्वरं मा दूषय। स्वयं विचारय ।
स्वकृत-पापप्रजातं वै सर्वं तव दुःखभोगम् ॥69॥

ఈశ్వరమ్ మా దూషయ । స్వయం విచారయ ।
స్వకృత-పాపప్రజాతమ్ వై సర్వమ్ తవ దుఃఖభోగమ్ ॥69॥

ఈశ్వరుని పట్ల దోషారోపణ చేయవద్దు; నీవు చేసిన పాపాల వల్ల బాధలకు పాత్రుడవో కాదో నీవే విచారించుకో.

ईश्वरं न दूषय यदि तव वारिणा परिपूरितो दीपो अन्धकारं न दूरीकरोति
यदि वा विनष्टेन्धनेनाग्निप्रज्ज्वलनस्य प्रचेष्टा विफला भवति ॥70॥

ఈశ్వరమ్ న దూషయ యది తవ వారిణా పరిపూరితో దీపో అంధకారమ్ న దూరీకరోతి ।
యది వా వినష్టేంధనేనాగ్నిప్రజ్వలనస్య ప్రచేష్టా విఫలా భవతి ॥70॥

నీటితో నింపిన దీపం అంధకారాన్ని పారదోలని పక్షంలోను లేక నీవు కుళ్లిన కొయ్యతో మంట చేయాలని ప్రయత్నించి విఫలమైన పక్షంలోను ఈశ్వరుని పట్ల

దోషారోపణ చేయవద్దు.

यावत् तृष्णा स्थिता नृषु संसारसुखभोगस्य
तावद् वृथा तपश्चर्या ईश्वरलाभाय यदि वा कृता ॥71॥

యావత్ తృష్ణా స్థితా నృషు సంసారసుఖభోగస్య ।
తావద్ వృథా తపశ్చర్యా ఈశ్వర లాభాయ యది వా కృతా ॥71॥

ఆత్మ, భౌతిక సుఖాల పట్ల లాలస పడుతున్నంత వరకు ఈశ్వర ప్రేరణ కొరకైనా నవయించుకోవటం (కష్టపెట్టుకోవటం) వృథా.

प्राणरक्षार्थमावश्यकीयद्रव्यजातस्य भोगम् न तु पापम् ।
शारीरं स्वास्थ्यरक्षणं सदैव कर्त्तव्यं धर्मसाधनार्थम् ॥
तेन वै वर्त्तते प्रोज्ज्वलः प्रज्ञाप्रदीपः साध्यते चाघकृत्प्रतिरोधम् ॥72॥

ప్రాణరక్షణార్థమావశ్యకీయద్రవ్యజాతస్య భోగమ్ న తు పాపమ్ ।
శరీరమ్ స్వాస్త్యరక్షణమ్ సదైవ కర్తవ్యమ్ ధర్మసాధనార్థమ్ ॥
తేన వై వర్త తే ప్రోజ్వలః ప్రజ్ఞాప్రదీపః సాధ్యతే చాఘకృతప్రతిరోధమ్ ॥72॥

జీవితావసరాలను తీర్చుకోవటం దుష్కర్మకాదు. శరీరాన్ని ఆరోగ్యవంతంగా కాపాడుకోవటం విధి; అలాకాని పక్షంలో వ్యక్తి జ్ఞానజ్యోతిని ప్రకాశవంతంగా వెలిగేలా చేయలేడు, దుష్కార్యాలు చేసే వ్యక్తిని ప్రతిఘటించలేడు.

बोधे वा चिन्तायां कर्मणि वाचि वा
जीविकार्जने वा चेष्टायां शुद्धिलक्षणा स्यात्
सफला प्रार्थना कृता या ईश्वरसकाशम् ॥73॥

భోధే వా చింతాయామ్ కర్మణి వాచి వా ।
జీవికార్జనే వా చేష్టాయామ్ శుద్ధిలక్షణా శ్యాత్ ।
సఫలా ప్రార్థనా కృతా యా ఈశ్వరసకాశం ॥73॥

ఈశ్వరుని గురించి ప్రార్థన చేయుటం వల్ల, అవగాహన, ఆలోచన, వాగ్విషయాలలోను, కార్యకలాపాలు, జీవనోపాధి, ప్రయత్నాలలోను స్వచ్ఛమైన ఫలాలు లభిస్తాయి.

मत्स्यमांसवर्जनं दिगम्बरत्वं वा मस्तकमुण्डनं

कर्दमालिप्ताङ्गं वाग्निहोत्रादिकं चैतानि
कानिचित् कर्माणि मोहग्रस्तं न विशुद्धं कुर्वन्ति ॥74॥

మత్స్యమాంసవిసర్జనమ్ దిగంబరత్వమ్ వా మస్తకముండనమ్ ।
కర్దమాలిప్తాంగమ్ వాగ్నిహోత్రాదికమ్ చైతాని ।
కానిచిత్ కర్మాణి మోహగ్రస్తమ్ న విశుద్ధమ్ కుర్వంతి ॥74॥

చేపలు, మాంసాన్ని విసర్జించటం కాని, వివస్త్రంగా ఉండటంకాని, శిరోముండనం కాని, శరీరానికి బురద పూసుకోవటం కాని, అగ్నిహోత్రాదికాలు చేయటం కాని వ్యక్తిని భ్రమల నుండి దూరం చేయలేవు.

स एव विश्वासवान् यस्य वाचनं कर्म च
निरापदमिति मन्यन्ते भगवत्-प्रजावर्गा: ॥75॥

స ఏవ విశ్వాసవాన్ యస్య వాచనమ్ కర్మ చ ।
నిరాపదమితి మన్యంతే భగవత్-ప్రజావర్గాః ॥75॥

ఎవని మాటలు, చేతల వల్ల ఈశ్వరుని సృష్టి సురక్షితంగా ఉంటుందో అతడే విశ్వాసపాత్రుడు.

ये तु ईश्वर-कर्तृत्वे संशयन्ति कापुरुषा:
ते निकृष्टा: शत्रवश्च ईश्वरस्य, तेषां महती विनष्टि: ॥76॥

ఏ తు ఈశ్వరకృతత్వే సంశయంతి కాపురుషాః ।
తే నికృష్టాః శత్రవశ్చ, ~~ఈశ్వరస్య~~, తేషామ్ మహతీ వినష్టిః ॥76॥

ఈశ్వరేచ్ఛను సందేహించేవారు ఈశ్వరునికి గొప్ప శత్రువులు. వారు పెద్ద వినాశనానికి గురౌతారు.

सत्यमेव वाचम् वदेत् प्रतिज्ञातं निर्वाहयेत् ।
न्यस्तदायं सम्पादयेत् मलिनवासनां च परित्यजेत् ॥77॥

సత్యమేవ వాచమ్ వదేత్ ప్రతిజ్ఞాతమ్ నిర్వాహయేత్ ।
న్యస్తదాయమ్ సంపాదయేత్ మలినవాసనామ్ చ పరిత్యజేత్ ॥77॥

సత్యాన్ని పలుకు, వాగ్దానం చేస్తే నిర్వహించు, విశ్వాసాన్ని నిలుపుకో. అపవిత్రమైన కోరికలు కలిగి ఉండవద్దు.

यावती स्नेहशीला माता सन्तानं प्रति भवति
तदधिको दयामयो भगवान् स्वयंसृष्टान् प्रजान् प्रति ॥
हिंसनं नार्हति प्रजानां यदि तन्न भवति चानिवार्यं
खाद्यसंग्रहार्थं वा आत्मसंरक्षणाथमपरिहार्यम् ॥78॥

యావతీ స్నేహశీలా మాతా సంతానమ్ ప్రతి భవతి ।
తదధికో దయామయో భగవాన్ స్వయమ్సృష్టాన్ ప్రజాన్ ప్రతి ॥
హింసనమ్ నార్హతి ప్రజానామ్ యది తన్న భవతి చానివార్యమ్ ।
ఖ్యాద్యసంగ్రహార్థ వా ఆత్మసంరక్షణార్థమపరిహార్యమ్ ॥ 78 ॥

తాను సృష్టించిన జీవుల పట్ల ఈశ్వరుని దయ, పసిపాప పట్ల తల్లికి ఉండే ప్రేమకన్న అధికం. ఆహారం కొరకు పూర్తిగా అవసరం కాని పక్షంలోను లేక ఆత్మరక్షణ కొరకు అవసరం కాని పక్షంలోను ఈశ్వరుని సృష్టించిన వాటిలో దేనినీ నాశనం చేయవద్దు.

मनो यस्य पवित्रम् वासना च सुसंयता ।
श्लोकोच्चाराश्च मधुस्वनाः स एव भवितुमर्हति
प्रार्थनायां पुरोहितो यजमानेभ्यो वहुदत्तदक्षिणः ॥
कवोष्णमृदुवाक् वै स द्रावणे तु भवति शक्तः ।
यावदेव भ्रान्तिं श्रावकानां वा कुमति च तेषाम् ॥79॥

మనో యస్య పవిత్రమ్ వాసనా చ సుసంయతా ।
శ్లోకోచ్చారాశ్చ మధుస్వనాః స యేవ భవితుమర్హతి ।
ప్రార్థనాయామ్ పురోహితో యజమానేభ్యో వహుదత్తదక్షిణః ॥
కవోష్ణమృదువాక్ వై స ద్రావణే తు భవతి శక్తః ।
యావదేవ భ్రాంతిమ్ శ్రావకానామ్ వా కుమతిం చ తేషామ్ ॥79॥

పవిత్రమైన మనస్సు, వాంఛా నియంత్రణ కలిగిఉండి, శ్లోకాలను శ్రావ్యంగా గానం చేయగల వ్యక్తి ఎవరైనా పురోహితునిగా (గురువు) ప్రార్థనను నిర్వహించవచ్చు; అతనికి ఉపకారులు సమృద్ధిగా కానుక లివ్వవచ్చు. పురోహితుడు దయాపూరితంగా, శ్రోతల పొరపాట్ల పట్ల కనికరం చూపుతూ సున్నితంగాను, ఆదరణతోను మాట్లాడితే శ్రోతల మనస్సులో ఎలాంటి దురభిప్రాయమున్నా తొలగిపోతుంది.

विद्वत्वराणां भाषणश्रवणं चान्यान्
विज्ञानतत्त्वप्रवुद्धकरणमुच्यते च
धर्मकर्मानुष्ठानतुल्यं वा तदधिकवरदम् ॥80॥

విద్వత్వరాణామ్ భాషణశ్రవణమ్ చాన్యాన్ ।
విజ్ఞానతత్త్వప్రవృద్ధకరణముచ్యతే చ ।
ధర్మకర్మానుష్ఠానతుల్యమ్ వా తదధిక వరదమ్ ॥80॥

విద్వాంసుల మాటలు వినటం, యితరులకు విజ్ఞాన శాస్త్ర పాఠాలను గరపటం మతపరమైన సాధనలకు సమానం లేదా వాటికంటే ప్రయోజకరం.

मनीषिणां मसिविन्दुश्च वीराणां रक्तविन्दवः
उभयोऽपि पवित्रौ च अमृतोपमावुच्यते ॥81॥

మనీషిణామ్ మసివిందుశ్చ వీరాణామ్ రక్తవిందవః ।
ఉభయోపి పవిత్రౌ చ అమృతోపమావుచ్యతే ॥81॥

విద్వాంసుల సిరా వీరోచిత మృతవీరుల రక్తమంత పవిత్రమని చెప్పబడింది.

'सुखी भव ईश्वरप्रसादात्'-एवमुवाच्य मित्रमभिनन्द्येत् ।
स यदि साहाय्यं याचते तत् पार्श्वे स्थितो भव सर्वसम्पत् सह ॥82॥

'సుఖీ భవ ఈశ్వరప్రసాదాత్' - ఏవముచాచ్య మిత్రమభినంద్యేత్ ।
స యది సాహాయ్యమ్ యాచతే తత్ పార్శ్వే స్థితో భవ సర్వసంపత్ సహ ॥82॥

స్నేహితునికి అభివాదనలు తెలుపుతున్నప్పుడు అతనికి ఈశ్వరుని దయాగుణాన్ని గుర్తు చేయాలి. నీ స్నేహితునికి నీ సహాయం అవసరమైతే, నీ వనరులన్నీ వినియోగించి అతనికి అండగా నిలబడు.

ईश्वरः स्वयंशुक्रः स्निह्यति पवित्रजनमसंशयम् ।
दिवा उपोष्य नक्तं पावनं पङ्क्तिभोजनं स्वजनैः सह
एवं यस्तु पौर्णमासमाचरति तस्य वै ईश्वरः प्रसीदति ॥83॥

ఈశ్వరః స్వయంసుక్రః స్నిహ్యతి పవిత్రజనమసంశయమ్ ।
దివా ఉపోష్య నక్తమ్ పావనమ్ పంక్తి భోజనమ్ స్వజనైః సహ ।
ఏవమ్ యస్తు పౌర్ణమాసమాచరతి తస్య వై ఈశ్వరః ప్రసీదతి ॥83॥

ఈశ్వరుడు పవిత్రుడు, పవిత్రులను ప్రేమిస్తాడు. పౌర్ణమి రోజు పగలు ఉపవాసం

చేసి, ఆ రాత్రి వెన్నెలలో సమాజసభ్యులతో విందు జరుపుకొంటే ఈశ్వరుడు నీ పాపాలను క్షాళన చేసే విషయంలో ప్రసన్నుడౌతాడు.

ईश्वरसृष्टेषु जीवेषु यो दयावान् तं प्रति ईश्वरोऽपि दयावान् ।
पशुवधश्चेदनिवार्यम् तर्हि तान् स्वल्पतमा पीड़ा भीतिश्च देया ॥
एष ईश्वरादेश: ॥84॥

ఈశ్వరసృష్టేషు జీవేషు యో దయావాన్ తమ్ ప్రతి ఈశ్వరోపి దయావాన్ ।
పశువధశ్చేదనివార్యమ్ తర్హి తాన్ స్వల్పతమా పీడా భీతిశ్చ దేయా ॥
ఏష ఈశ్వరాదేశః ॥84॥

ఎవరు ఈశ్వరుడు సృష్టించిన జీవుల పట్ల కరుణాపూరితంగా ఉంటాడో, అతని పట్ల ఈశ్వరుడు దయచూపుతాడు. ఏ జంతువునైనా చంపవలసివస్తే ఆ ప్రక్రియలో బాధ, భయము అతిస్వల్పంగా ఉండాలి అని ఈశ్వరుడు ఆజ్ఞాపించాడు.

आस्तिको न व्यभिचारी स्यात् परदारं नाभिगच्छेत् ।
न वदेत् प्रतिषिद्धं च सदा सत्ये स्थितो भवेत् ॥85॥

ఆస్తికో న వ్యభిచారీ శ్యాత్ పరదారమ్ నాభిగచ్ఛేత్ ।
న వదేత్ ప్రతిషిద్ధమ్ చ సదా సత్యే స్థితో భవేత్ ॥85॥

ఈశ్వరుని అనుచరులు వ్యభిచరించకూడదు. వాళ్లు యితరుల భార్యను వాంఛించకూడదు; నిషిద్ధమైన మాటలను ఉచ్చరించకూడదు; సత్యం విషయంలో స్థిరంగా ఉండాలి.

पशवश्च भगवत्-सृष्टा: । तान् प्रति सदयो भव ।
यतस्ते च मानुषीवाक्वाचने अशक्ता: ॥
क्षुधार्तेभ्यो तृष्णार्तेभ्यश्च खाद्यं पेयं च दीयताम् ।
ते नैव प्राप्तक्लमा: प्रपीडिताश्च भवन्तु ॥86॥

పశవశ్చ భగవత్-సృష్టాః। తాన్ ప్రతి సదయో భవ ।
యతస్తే చ మానుషీవాక్వాచనే అశక్తాః ॥
క్షుదార్తేభ్యో తృష్ణార్తేభ్యశ్చ ఖాద్యమ్ పేయమ్ చ దీయతామ్ ।
తే నైవ ప్రాప్తక్లమాః ప్రపీడితాశ్చ భవన్తు ॥86॥

ఈశ్వరుడు సృష్టించిన జంతువులు మాట్లాడలేవు కాబట్టి వాటి పట్ల

కరుణాపూరితంగా ఉండు. ఆకలిగొన్న వాటికి ఆహారం యివ్వు, దాహం గొన్నవాటికి నీరు యివ్వు.

श्रावकस्य वोधशक्तिं विभाव्य वक्तुमर्हति वाचम् ।
एषा वै भगवदिच्छा । सर्वविषये युगपदालोच्यमाने
न कश्चिद् विषयो न कस्यापि वोधं गम्यते । भ्रान्तिरेव जायते च ॥87॥

శ్రావకస్య వోధశక్తిమ్ విభావ్య వక్తుమర్హతి వాచమ్ ।
ఏషా వై భగవదిచ్ఛా । సర్వవిషయే యుగపదాలోచ్యమానే ।
నా కశ్చిద్ విషయో న కస్యాపి వోధమ్ గమ్యతే । భ్రాంతిరేవ జాయతే చ ॥87॥

మానవుడు యితరులతో మాట్లాడేటప్పుడు శ్రోతల మానసిక శక్తికి అనుగుణంగా మాట్లాడాలి. అన్ని విషయాలు అందరితో చర్చిస్తే, విషయాన్ని పొరపాటుగా అర్థం చేసుకోవటం జరుగుతుంది, తప్పు జరుగుతుంది.

अन्नं देहि क्षुधार्ताय शुश्रुषस्वातुरं जनम् ।
कश्चिदन्यायेनाबद्धश्चेत् कुरु तस्य बन्धनमोचनम् ॥88॥

అన్నమ్ దేహి క్షుధార్తాయ సుశ్రుషశ్వాతురమ్ జనమ్ ।
కశ్చిదన్యాయేనాబద్ధశ్చేత్ కురు తస్య బంధనమోచనమ్ ॥88॥

ఆకలిగొన్న వారికి ఆహారం పెట్టు, రోగులను సందర్శించు, అన్యాయంగా బంధింపబడితే అతణ్ణి విడిపించు.

सहचराः पापकर्त्तारोऽपि यदि साहाय्यमुपयाचन्ते
पापान्निवार्य तान् कुरुष्व पापविरतान् ॥89॥

సహచరాః పాపకర్తారోపి యది సాహాయ్యముపయాచంతే ।
పాపాన్నివార్య తాన్ కురుస్వ పాపవిరతాన్ ॥89॥

నీ స్నేహితులు పాపులైనప్పటికీ వారికి సాయపడు. పాపిని పాపం నుండి నిరోధిస్తూ, అతనికి సాయపడు.

यो योग्यो यः समर्थश्च करोति कर्म च आत्मनो
परस्य च, तत्सहायः प्रसन्नश्च स्वयं भवति ईश्वरः ॥90॥

యో యోగ్యో యః సమర్థశ్చ కరోతి కర్మ చ ఆత్మనో ।
పరస్య చ, తత్ సహాయః ప్రసన్నశ్చ స్వయమ్ భవతి ఈశ్వరః ॥90॥

శక్తి సామర్థ్యాలు, అర్హతలున్న వ్యక్తి తన కొరకు, యితరుల కొరకు పని చేయాలి. ఈశ్వరుడు అలాంటి వ్యక్తి పట్ల సహాయకారిగాను, కరుణాపూరితంగాను ఉంటాడు.

ईश्वरलाभाय आत्मानं विद्धि
प्रतिजनस्य ज्ञानाहरणमवश्यं करणीयम् ॥91॥

ఈశ్వరలాభాయ ఆత్మానమ్ విద్ధి ।
ప్రతిజనస్య జ్ఞానాహరణమవశ్యమ్ కరణీయమ్ ॥91॥

ఈశ్వరుణ్ణి తెలుసుకోవటానికి నిన్ను నీవు తెలుసుకో. విజ్ఞాన సముపార్జన ప్రతి మానవుని విధ్యుక్త ధర్మం.

नारी तु समादरणीया । एष ईश्वरादेश: ।
सा वै भवति माता च कन्या च भगिनी वा ।
तां प्रति यत् कर्त्तव्यं तदकरणं नरकं नयति ॥92॥

నారీ తు సమాదరణీయా । ఏష ఈశ్వరాదేశః ।
సా వై భవతి మాతా చ కన్యా చ భగినీ వా ।
తామ్ ప్రతి యత్ కర్తవ్యమ్ తదకరణమ్ నరకమ్ నయతి ॥92॥

స్త్రీలు, నీకు తల్లులు, కుమార్తెలు, తోబుట్టువులు కాబట్టి వారిని సమాదరించాలని ఈశ్వరుడు ఆదేశించాడు. స్త్రీల పట్ల నీ బాధ్యతలను విస్మరించటం వల్ల నరకమార్గం తెరవబడుతుంది.

प्रतिदानं वा पुनर्लाभमिच्छन् न कुरुस्व किमपि दानम्
एवमनिच्छन्नपि लभेत्तु पुण्यं जगदपिच भवति तव मित्रम् ॥93॥

ప్రతిదానమ్ వ పునర్లాభమిచ్ఛన్ న కురుస్వ కిమపి దానమ్ ।
ఏవమనిచ్ఛన్నపి లభేత్తు పుణ్యమ్ జగదపిచ భవతి తవ మిత్రమ్ ॥93॥

నీవు ఏదైనా దానం చేస్తే, దానిని తిరిగి దానాన్ని ఆశించకుండా లేక నీవు దానం చేసిన దానిని తిరిగి పొందాలనే వాంఛ లేకుండా దానం చేయాలి. ఆ విధంగా నీవు

పుణ్యాన్ని పొందుతావు. నీవు కోరుకోనప్పటికీ ప్రపంచం కూడా నీ స్నేహితునిగా రూపొందుతుంది.

समुत्पन्ने विवादे तु विचारात् प्रागेव श्रोतव्यम्
उभयपक्षस्य वक्तव्यं यतो विस्पष्टं भवति तथ्यमवितथम् ॥94॥

సముత్పన్నే వివాదే తు విచారాత్ ప్రాగేవ శ్రోతవ్యమ్ ।
ఉభయపక్షస్య వక్తవ్యమ్ యతో విస్పష్టం భవతి తథ్యమవితథమ్ ॥94॥

రెండు వర్గాలు వివాద పరిష్కారానికి నీ దగ్గరకు వస్తే, నీకు వాస్తవం స్పష్టం కావటం ఉచితం కాబట్టి యిరుపక్షాల వాదనలు వినకముందే నిర్ణయానికి రాకూడదు.

यो जीवान् द्रुह्यति तेषामनिष्टं करोति च
सर्वजीवेषु यस्य मैत्रीभावना च नास्ति,
पतितः स समाजच्युतिमर्हति ॥95॥

యో జీవాన్ ద్రుహ్యతి తేషామనిష్టమ్ కరోతి చ ।
సర్వజీవేషు యస్య మైత్రీభావనా చ నాస్తి ।
పతితః స సమాజచ్యుతిమర్హతి ॥95॥

ప్రాణం ఉన్న జీవులకు హాని చేసే, గాయపరిచే వ్యక్తిని, సానుభూతి లేనివానిని సంఘ బహిష్కృతినిగా పరిగణించాలి.

शौर्यं तु जगद्-विजयक्षमं जीवने च सुप्रतिष्ठा
कृतिषु च कीर्त्तिमेतत् सर्वमीश्वरानुग्रहे पूर्णतया निर्भरम्
निश्चितं वै निर्णयमेतद् आस्तिक्यवुद्धेर्विशिष्टलक्षणम् ॥96॥

శౌర్యమ్ తు జగద్విజయక్షమమ్ జీవనే చ సుప్రతిష్ఠా ।
కృతిషు చ కీర్తిమేతత్ సర్వమీశ్వరానుగ్రహే పూర్ణతయా నిర్భరమ్ ।
నిశ్చితమ్ వై నిర్ణయమేతద్ ఆస్థిక్యవుద్ధేర్విశిష్టలక్షణమ్ ॥96॥

ప్రపంచాన్ని జయించే విషయం గురించి ధైర్యం కలిగి ఉండటం, నీ జీవితం, కార్యసాధనల పరంగా ఈశ్వరేచ్ఛపై ఆధారపడి ఉండటం నీ విశ్వాసానికి సంబంధించిన విశిష్ట లక్షణాలు.

यावदायुस्तावदिह सदा दानशीलो नरः प्रेत्यास्माल्लोकात् ।
पश्यति स्वर्गद्वारं विशालं तस्य कृते उन्मुक्तमनर्गलम् ॥97॥

యావదాయుస్తావదిహ సదా దానశీలో నరః ప్రేత్యాస్మాల్లోకాత్ ।
పశ్యతి స్వర్గద్వారమ్ విశాలమ్ తస్య కృతే ఉన్ముక్తమనర్గళమ్ ॥97॥

తన జీవితకాలంలో సదా దానశీలత గల వ్యక్తి, యీ ప్రపంచాన్ని వీడిపోయేటప్పుడు తనకు స్వర్గమహాద్వారం బాగుగా తెరచి ఉంటుందని తెలుసుకొంటాడు.

हृदयं यत् सदा जीवप्रेमपूरितं तदभीष्टतममिह संसारे ॥98॥
హృదయమ్ యత్ సదా జీవప్రేమపూరితమ్ తదభీష్టతమమిహ సంసారే ॥98॥

ఈ ప్రపంచంలో కావలసింది, జీవుల పట్ల పూర్తిగా ప్రేమ నిండిన హృదయం.

आस्ते भग आसीनस्य — चरैवेति चरैवेति ।
चरन् वै मधु विन्दति चरन् स्वादु उदुम्वरम् ॥
पश्य सुर्यस्य श्रेमाणं यो न तन्द्रयते चरन् ।
चरैवेति चरैवेति चरैवेति ॥99॥

ఆస్తే భగ ఆసీనశ్య - చరైవేతి చరైవేతి ।
చరన్ వై మధు విందతి చరన్ స్వాదు ఉదుమ్వరమ్ ॥
పస్య సూర్యస్య శ్రేమాణమ్ యో న తంద్రయతే చరన్ ।
చరైవేతి చరైవేతి చరైవేతి ॥99॥

ఏ వ్యక్తి అయినా ఆసీనుడై ఉంటే అతని సంపద ఆసీనమై ఉంటుంది. (సంపద ఎన్నడూ వృద్ధి చెందదు) వాస్తవంగా, ఏ వ్యక్తి అయినా ముందుకు సాగిపోతూ ఉంటే, ఆ వ్యక్తికి మధువు లభిస్తుంది. అలా సాగిపోతూ ఉంటే (చెట్టు దగ్గరకు) ఏ వ్యక్తికీ ఉదుంవరఫలాలు లభించవు. ఎల్లప్పుడు ప్రయాణిస్తున్న సూర్యుడు ఎంత ప్రకాశవంతంగా ఉన్నాడో గమనించు. అందువల్ల ముందుకు సాగిపో, ముందుకు సాగిపో, వాస్తవంగానే ముందుకు సాగిపో.

ॐ भद्रं कर्णेभि: शृणुयाम देवा: । भद्रं पश्येमाक्षभिर्यजत्रा: ।
स्थिरैरङ्गैस्तुष्टुवांसस्तनूभि: । व्यशेम देवहितं यदायु: ॥
ॐ शान्ति: शान्ति: शान्ति: ॥100॥

ॐ భద్రమ్ కర్ణేభిః శృణుయామ్ దేవాః । భద్రమ్ పస్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరన్గైస్తుష్టువామ్సస్తనూభిః । వ్యసేమ దేవహితమ్ యదాయుః ॥
ॐ శాంతిః శాంతిః శాంతిః ॥100॥

ఓ ఈశ్వరా! మమ్ము మా శ్రవణేంద్రియాల ద్వారా మంచి మాటలు విననిమ్ము, మా కన్నులు మంచి వస్తువులను చూడనిమ్ము. స్థిరమైన శరీరాలతో, అవయవాలతో, యింద్రియాలతో నీ గురించి పాటలు పాడనిమ్ము. అలా నీవు ఆదేశించిన విధంగా పూర్తి జీవితకాలం మమ్ము జీవించనిమ్ము. ఎల్లెడలా శాంతి, శాంతి, శాంతి వికసించనిమ్ము.

## కృష్ణ భగవానుడు, భగవద్గీత

मूकं करोति वाचालं, पंगुं लंघयतेगिकरम् ।
यत् कृपा तमहं वन्दे, परमानन्द माधवम् ॥
మూకమ్ కరోతి వాచాలమ్, పంగుమ్ లంఘయతేగికరమ్ ।
యత్ కృపా తమహమ్ వందే, పరమానంద మాధవమ్ ॥

ఎవని కరుణ మూగవానిని ధారాళంగా మాట్లాడేలా చేస్తుందో, కుంటి వానిని పర్వతాలను లంఘించేలా చేస్తుందో అట్టి బ్రహ్మానందకరమూర్తి, కృష్ణభగవానునికి నేను నమస్కరిస్తున్నాను.

కృష్ణ భగవానుడు మధురలో క్రీ.పూ.1500లో జన్మించాడు. ఆ రోజుల్లో మధురను కంసుడనే రాజు పాలిస్తుండేవాడు. కంసుడు, కృష్ణుని మేనమామ. కృష్ణుడు, వసుదేవ, దేవకీ దంపతుల ఎనిమిదవ సంతానం.

కంసుడు దుష్టుడైన నియంత; అతని నియంతృత్వంలో ఎవ్వరి పట్ల దయాదాక్షిణ్యాలు లేవు. ఋషులు కూడా అతను పెట్టే క్రూరమైన బాధలననుభవించవలసివచ్చింది. కంసుడు, తన తండ్రి, ఉగ్రసేనుని కారాగారంలో బంధించి, సింహాసనాన్ని ఆక్రమించాడు. "నీ సోదరి, దేవకికి జన్మించే ఎనిమిదవ సంతానం నిన్ను

మట్టుపెడుతుంది," అన్న దివ్యవాణి అతనికి వినిపించింది. అందువల్ల దేవకీ వసుదేవుల వివాహం కాగానే వారిద్దరినీ కంసుడు కారాగారంలో బంధించాడు.

దేవకి కారాగారంలో ప్రసవించిన ప్రతిసారి కంసుడు స్వయంగా ఆ బిడ్డను చంపివేసేవాడు. దేవకి ఎనిమిదవ మారు గర్భవతి అయ్యింది. విష్ణుభగవానుని అంశ కారాగారంలో దేవకి ఎనిమిదవ సంతానంగా జీవం పోసుకొంది. ఆ పసివాడే కృష్ణ భగవానుడు.

కృష్ణుడు జన్మించిన రాత్రి ఉరుములు, మెరుపులతో విపరీతంగా వర్షించటంతో వరదలు సంభవించాయి. కారాగారాన్ని కాపలా కాసే భటులు నిద్రలోకి జారుకొన్నారు. అప్పుడు అద్భుతంగా కారాగారం తలుపులు తెరచుకొన్నాయి. కృష్ణభగవానుడు జన్మించగానే వసుదేవునికి ఒక దివ్యసందేశం వినిపించింది. ఆ సందేశం, "ఈ బిడ్డను యమునా నదిని తరించి గోకులం చేర్చు. నీవు, యీ బిడ్డ జన్మించిన విషయం ఎవరికీ తెలియక పూర్వమే కారాగారానికి తిరిగి చేరుకొంటావు" అని ఆదేశించింది. వసుదేవుడు వెంటనే ఆ బిడ్డను చేతుల్లోకి తీసుకొని, తాను కారాగారం నుండి వెళ్లటానికి తలుపులు తెరచి ఉండటం గమనించాడు. వసుదేవుడు యమునా నదిని చేరుకొన్నాడు. నది, ప్రచండమైన గాలులు, ఎడతెరపి లేని వర్షంతో అల్లకల్లోలంగా ఉంది. అయినా వసుదేవుడు నదీ తీరాన్ని చేరగానే, నది చీలి, బిడ్డను తీసుకొని వెళ్తున్న వసుదేవునికి దారినిచ్చింది.

వసుదేవుడు సురక్షితంగా నది అవతలి ప్రదేశానికి వెళ్లాడు. గోకులంలో అందరూ గాఢనిద్రలో ఉన్నారు. ఆయన గోకుల నాయకుడు, నందుడు, అతని భార్య యశోద ఉన్న యింట్లో ప్రవేశించాడు. వసుదేవుడు, బాలుడైన కృష్ణుని నందుని చేతుల్లో పెట్టాడు. నందుడు, బాలుణ్ణి యశోద ప్రక్కలో ఉంచాడు. యశోద, కృష్ణుని పెంచిన తల్లి. ఆమె కృష్ణుని పెంచింది. కృష్ణుడు అంటే నలుపు అని అర్థం. కృష్ణుని శరీరం నల్లగా ఉండేది. అందువల్లనే హిందువులకు నలుపు రంగు మనుష్యులంటే ప్రేమ, గౌరవాలు.

క్రూరుడైన కంసుడు దేవకికి బిడ్డ జన్మించాడని తెలియగానే అప్పుడే పుట్టిన బిడ్డను చంపటానికి కారాగారం వద్దకు వెళ్ళాడు. అయినా దేవకికి జన్మించిన బిడ్డను చంపలేకపోయాడు. దాంతో ఉగ్రుడై బృందావనం, దాని చుట్టుపక్కల ప్రదేశాల్లోని పసి బిడ్డలందరినీ చంపమని ఆజ్ఞాపించాడు. సనాతన ధర్మపునఃస్థాపనకు జన్మించిన కృష్ణునికి ఎలాంటి హాని జరుగలేదు. తరువాతి కాలంలో ఆయనను చంపించటానికి కంసుడు

చేసిన ప్రయత్నాలన్నింటినీ వమ్ము చేశాడు. కంసుడు, కృష్ణుని చిన్నాన్న, అక్రూరుణ్ణి, సామరస్య చర్చల మిషతో మథురకు తీసుకొని రావటానికి పంపించాడు.

కృష్ణుడు, మథురకు రాగానే కంసుడు, మొదట తన కిరాయి హంతకులతోను, తర్వాత ఒక ఉన్మాద మత్తేభంతోను చంపించటానికి ప్రయత్నించాడు. చివరికి, బాహాబాహి యుద్ధంలో కంసుడు కృష్ణుని చేతిలో హతుడయ్యాడు. కృష్ణుడు కంసుని తండ్రి ఉగ్రసేనుని సింహాసనాధిష్టుతుని చేశాడు.

కృష్ణుని బాల్యంలో ఆయనను చంపించటానికి చాలా ప్రయత్నాలు జరిగాయి. ఆయన గోపాలురు, గోపికల మధ్య పెరిగాడు. బృందావనంలో గోపికలు ప్రసిద్ధులు. ఆయన పిల్లనగ్రోవిని చక్కగా మ్రోయించేవాడు. బాల్యంలో కృష్ణుడు తన స్నేహితులకు, అధిక యౌవనశక్తిని, సంగీత, నాట్యరూపాల్లో ఎలా వినియోగించాలో నేర్పాడు. ఈ నాట్యం యిప్పటికీ రాసనృత్యంగా ఆచరింపబడుతోంది.

రాధ అనే గోపిక కృష్ణుని గాఢ స్నేహితురాలు, శిష్యురాలు. పధ్నాలుగు సంవత్సరాల వరకు కృష్ణుడు, తన బాల్యాన్ని ఆటపాటలతో, చిలిపి పనులతో గడిపాడు.

పధ్నాలుగు సంవత్సరాల వయసులో కృష్ణుడు తన బాల్య నివాస ప్రదేశాన్ని వీడి మథుర వెళ్లి, క్రూరుడైన కంసుని వధించాడు. కృష్ణుడు బాల్యంలోనే సాందీపని శిష్యరికంలో వేదాలు పఠించాడు, యుద్ధ తంత్రపు విద్యలన్నీ నేర్చుకొన్నాడు.

కృష్ణుడు, తన జీవితమంతా వంచనకు గురి అయిన వారికి న్యాయం జరగటానికి కృషి చేశాడు. ఆయన పేదలకు సాయం చేయటానికి, వంచనకు గురి అయిన వారికి న్యాయం జరిగేందుకు, తన సుఖాలను, తన జీవితాన్ని గూడా త్యాగం చేశాడు. అలా చేయటంలో, ఆయన ఆ కాలపు శక్తివంతులైన నాయకులతో నిరంతరం పోరాటం జరపవలసి వచ్చింది.

సనాతన ధర్మాన్ని ఏకీకృత ఛత్రం క్రింద కేంద్రీకృత ఉద్యమంగా మలచటం ఆయన ధ్యేయం. నిరుపేదలు కూడా గౌరవప్రదంగా జీవించటానికి అవకాశం లభించి, కేంద్రీకృత సనాతన ధర్మసూత్రాల మాధ్యమం ద్వారా న్యాయం లభించే ధర్మబద్ధమైన రాజ్యాన్ని నెలకొల్పటానికి ఆయన పాండవరాజు, యుధిష్ఠురినికి సహాయం చేశాడు.

కృష్ణుడు జీవించిన కాలంలో, శక్తిమంతుడు, క్రూరుడు, జరాసంధుడు, మగధను

పాలించేవాడు. కంసుడు, జరాసంధుని అల్లుడు. కంసుని మరణం పట్ల ప్రతీకారం తీర్చుకొనేందుకు, భారతదేశపు పశ్చిమ సరిహద్దు ప్రాంతపు అశ్వికతెగల నాయకుడు, కాలయవనుని, జరాసంధుడు ఆహ్వానించాడు. కాలయవనుడు, తన సైన్యంతో హిందూకుష్ పర్వత కనుమలను దాటి భారతదేశంలో ప్రవేశించి, కృష్ణుని నగరం, మథురపై దండయాత్ర చేశాడు. కృష్ణుడు, కాలయవనుని బాహాబాహి యుద్ధంలో వధించాడు.

జరాసంధుడు, కృష్ణభగవానుని అనుచరులను నిరంతరం హింసించేవాడు. వాళ్లను చంపటం, వికలాంగులను చేయటం, బంధించటం లాంటి అకృత్యాలు చేసేవాడు. ఆ దుష్టుడు, మానవ సంహారోద్దేశంతో పలుమార్లు మథురను ముట్టడించాడు; పెద్ద సైన్యాన్ని నియోగించి, నిత్యావసర వస్తువుల సరఫరాకు అవరోధం కలిగించాడు. ప్రతిసారి కృష్ణుడు సాహసపూరితంగా పోరాడి, జరాసంధుని ఓడించేవాడు.

జరాసంధుని అపారమైన సంపద, వనరులతో పోలిస్తే తన వనరులు పరిమితమని కృష్ణుడు గుర్తించాడు. జరాసంధుని విస్తారమైన సైన్యాన్ని రూపుమాపటానికి తనకు 300 సంవత్సరాలు పడుతుందని కృష్ణుడు తెలుసుకొన్నాడు. అలాంటి పరిస్థితుల్లో కృష్ణుడు మథురానగర పేదప్రజలు మరింత రక్తపాతానికి గురికాకూడదని భావించాడు.

మథురానగర సామాన్య ప్రజానీకానికి రక్షణ కల్పించేందుకు, కృష్ణభగవానుడు తన అనుచరులతో సుదీర్ఘ ప్రయాణం చేశాడు. ఆయన అనుచర బృందం సుమారు వేయిమైళ్లు ప్రయాణించి భారతదేశపు పశ్చిమ సముద్ర కోస్తా ప్రాంతాన్ని చేరింది. అక్కడ ఆయన ద్వారకా నగరాన్ని నిర్మించాడు.

ఆయన ద్వారకా నగరపాలనను, తన బంధువులు, వృష్ణి వంశీయులకు అప్పజెప్పాడు. కృష్ణుడు, స్వయంగా ప్రసిద్ధయోధుడు. వివేకవంతుడైన రాజనీతివేత్త, చతురుడైన దౌత్యవేత్త అయినప్పటికీ, ఆయన ఎన్నడూ సింహాసనాన్ని ఆశించలేదు.

ఆయన అన్యాయానికి గురైన ప్రజలకు న్యాయం జరిగేందుకు చాలామంది క్రూరులైన రాజులను ఓడించాడు కాని ఎన్నడూ సింహాసనాన్ని అధిష్ఠించలేదు. ఆయన జయించిన రాజ్యాలను, ఆయా రాజ్యప్రజలకి తిరిగి యిచ్చివేశాడు.

చాలా సంవత్సరాల తర్వాత, 53 సంవత్సరాల వయసులో, తన పాత స్నేహితుల అభిమాన పూర్వక అభ్యర్థనలను పురస్కరించుకొని, కృష్ణుడు, మరోసారి బృందావనాన్ని

సందర్శించాడు. ఆయన బృందావనాన్ని పునస్సందర్శించినప్పుడు ఉత్సాహపూరిత ప్రజలు ఆయన రథానికి పూన్చిన గుఱ్ఱాలను విప్పి, తామే ఆ రథాన్ని లాగారు. నేటికీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరు, కృష్ణుడు బృందావనంలోని పాతమిత్రులను కలుసుకోవటానికి స్వల్పకాలంపాటు బృందావనాన్ని సందర్శించటానికి వెళ్లిన సంఘటన స్మారకంగా రథోత్సవాన్ని నిర్వహిస్తూంటారు.

కృష్ణభగవానుడు పలు సందర్భాల్లో తీవ్రమైన కార్యక్రమాల్లో నిమగ్నమై ఉండేవాడు, అయినప్పటికీ ప్రశాంతంగాను, అనుబంధరహితంగాను ఉండేవాడు. ఆయన బాధలనన్నింటినీ తాను స్వీకరించి, తన జీవితం ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, తీవ్రమైన ప్రకోపాలున్న సమయంలో కూడా బలహీనులకు, అన్యాయానికి గురైన వారికి అండగా నిల్చేవాడు.

ప్రాగ్జ్యోతిషపురంలో ఒక దుష్టుడైన రాజు ఉండేవాడు. అతను తన విలాసార్థం పదహారు వందలమంది స్త్రీలను చెరబట్టాడు. అతను తన రాజ్యంలోని ప్రజలను విపరీతమైన బాధలకు గురిచేశాడు. ఆ రాజ్యప్రజలు అతని క్రూరమైన పాలన నుండి విముక్తి ప్రసాదించమని కృష్ణుని ప్రార్థించారు. కృష్ణభగవానుడు ఆ రాజుతో యుద్ధంచేసి, అతనిని వధించాడు.

కృష్ణుడు ఓడిన రాజు కుమారునికే ఆ రాజ్యాన్ని యిచ్చివేశాడు. పదహారు వందల మంది స్త్రీలకు స్వేచ్ఛ లభించింది, కాని వారిని ఎవరు పోషించాలి, వాళ్ల గౌరవాన్ని ఎవరు కాపాడాలి అన్న ప్రశ్న ఉత్పన్నమైంది. ఈ దురదృష్టంతులైన బంధిత స్త్రీల జీవితాన్ని, గౌరవాన్ని కాపాడేందుకు, కృష్ణుడు బహిరంగ సమావేశంలో, ఆ రోజునుండి ప్రజలందరు ఆ స్త్రీలను కృష్ణుని భార్యలుగానే పరిగణించి, వాళ్ల జీవితావసరాలకు తగిన ఏర్పాటు చేసి, వాళ్ల రక్షణ బాధ్యతను స్వీకరించి, కృష్ణుని భార్యలను గౌరవించే విధంగా ఆ స్త్రీలనందరిని గౌరవించాలని ప్రకటించాడు. ఎవరైనా వాళ్ళ పట్ల అక్రమంగా ప్రవర్తిస్తే అటువంటివారు మరణదండనను ఆహ్వానించినట్లేనని ప్రకటించాడు. అయినప్పటికీ, కృష్ణభగవానుడు వారెవరితోను శారీరక సంబంధాలు పెట్టుకోలేదు. నేటికీ, యిబ్బందుల్లో ఉన్న ప్రతి హిందూ స్త్రీ కృష్ణభగవానుని తన భర్తగాను, రక్షకునిగాను పరిగణించి, ఊరట పొందుతుంది.

కృష్ణ భగవానుడు భూమిపై అవతరించిన మహోన్నతమైన వ్యక్తి. ఆయన అత్యంత కరుణామయుడు, ప్రేమాస్పదుడు, కుశాగ్రబుద్ధిగల విద్వాంసుడు, గొప్పగణిత శాస్త్రవేత్త,

విజ్ఞాన శాస్త్రజ్ఞుడు, కళాకారుడు, ఆకర్షణీయంగా పిల్లనగ్రోవిని మ్రోయించే ప్రతిభ ఉన్న వ్యక్తి. ఆయన మానవులందరి కంటే దృఢమైన వాడు, రాజనీతివేత్త, ఎవరి చేతిలోను ఓటమిని చవి చూడని గొప్ప యోధుడు.

కృష్ణ భగవానుడు ప్రజాబాహుళ్యానికి ప్రీతిపాత్రుడు; నిరాడంబరంగా జీవించాడు. కృష్ణుడు, ఈశ్వరుని కుమారుడని హిందువులు విశ్వసిస్తారు. ఈశ్వరుడు, మానవుల కొరకు అన్ని విధాలైన బాధలననుభవించి, ప్రజాబాహుళ్యపు బాధలు తగ్గించేందుకు, తన కుమారుడు కృష్ణభగవానుని పంపించాడు. ఆయనకు విలాసవంతమైన మహలులో, స్వర్ణ పర్యంకంపై నిదురించటానికి అన్ని అవకాశాలున్నా, అరణ్యంలో, వృక్షం నీడలో పేదవాడు వ్యవహరించే విధంగా విశ్రమించటానికే ప్రాధాన్యాన్నిచ్చాడు.

క్రీ.పూ.1475లో ఆయన వృక్షం నీడలో విశ్రమించి ఉన్నాడు. దూరం నుండి ఆయన గులాబి వర్ణపు పాదాలను చూచి, ఓ బోయవాడు వాటిని ఎఱ్ఱని పక్షిగా భ్రమించి, విషపూరితమైన బాణాన్ని గురిచూసి ప్రయోగించడంతో అది ఆయన పాదాన్ని చీల్చింది. బోయవాడు తన ఘోరమైన తప్పిదాన్ని తెలుసుకొని, విచారగ్రస్తుడై, ఆత్మహత్య చేసుకోవాలని భావించాడు. కాని, కృష్ణ భగవానుడు చిరునవ్వుతో అతనిని ఆశీర్వదించి, తన భౌతికకాయాన్ని త్యజించాడు.

వేల సంవత్సరాలు గతించినప్పటికీ కృష్ణభగవానుని జ్ఞాపకాలు, ఆయన మధురవేణుగానం, యింకా కొన్ని కోట్లమంది భక్తులు హృదయాలలో పదిలంగానే ఉన్నాయి.

కృష్ణభగవానుడు చాలారూపాల్లో పూజింపబడుతున్నాడు. ఆయన పురుషులకు, స్త్రీలకు, బాలిబాలికలతో పాటు, వయోజనులకు అభిమానపాత్రమైన ఆదర్శంగా ఉన్నాడు. ఆయన అత్యంత విరాగియైన సన్యాసి, అద్భుతమైన గృహస్థు; ఆయనకు రాజులకు ఉండవలసిన శక్తి, సంపదలు అన్నీ ఉన్నప్పటికీ, ఏకకాలంలో ఆయన అత్యంత ఆదర్శప్రాయమైన పరిత్యాగభావంతో జీవించాడు.

ఆయన మరణించిన వెంటనే సముద్రగర్భంలో క్రీ.పూ.1475లో సంభవించిన భూకంపం వల్ల ఏర్పడిన ఉన్నత సముద్రతరంగాలు; ద్వారకను, పశ్చిమాన ఉన్న అరేబియా సముద్ర తీరప్రాంతాన్ని ముంచివేశాయి. కృష్ణభగవానుడు హిందూమతపు

చివరిదూత, అనగా దేవత.

కృష్ణ భగవానుడు, ఈశ్వరుని ప్రతినిధి; అందరి రక్షకుడు. ఆయనను ప్రేమించిన వారందరికీ విజయాన్ని, ఉపశమనాన్ని, శాంతి కలుగజేస్తాడు. ఆయన పేదవారిని, బలహీనులను పీడననుండి విముక్తులను చేసి, రక్షిస్తాడు. ఆయన శ్రమించే పేదవారి సంక్షేమం కొరకు తన సుఖాలనన్నింటినీ త్యజించాడు. ఆయన ఎన్నడూ రాజ్యాధికారాన్ని స్వీకరించలేదు. ఆయన సదా సామాన్య ప్రజలకు అండగా ఉన్నాడు.

ఆయనకు సమర్పణం చేసుకొన్న స్త్రీ, పురుషుడెవరికైనా బాధలు, విచారాలనుండి విముక్తి కలిగి వారు శాశ్వతానందాన్ని అనుభవించటానికి స్వర్గం చేరి ఈశ్వరుని సమక్షంలో స్థానాన్ని పొందుతారు. కృష్ణభగవానుడు భగవద్గీతలో నైతికవర్తనులైన విశ్వాసపాత్రులందరి సంక్షేమం కొరకు మళ్లీ భూమ్మీద అవతరిస్తానని వాగ్దానం చేశాడు.

यदा यदाहि धर्मस्य ग्लानिर्भवति भारत
अभ्युथानमधर्मस्य तदात्मानं सृजाम्यहम्
परित्रानाय साधूनाम् विनाशाय च दुब्कृताम्
धर्मसंस्थापनार्थाय सम्भवामि युगे युगे

యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।
అభ్యుత్థానమధర్మశ్య తదాత్మానమ్ సృజామ్యహమ్ ।
పరిత్రాణాయ సాధూనామ్ వినాశాయ చ దుష్కృతామ్ ।
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥

ఈ శ్లోకంలో, కృష్ణ భగవానుడు, "రాజ్యవ్యస్థను అన్యాయం, దుష్కార్యాల నుండి క్షాళనం చేసి, స్త్రీ, పురుషులందరూ గౌరవాభిమానాలతో జీవించటానికి వీలుండే రాజ్యవ్యవస్థను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఏర్పడినప్పుడు నేను మళ్లీ ఆవిర్భవిస్తాను," అని వాగ్దానం చేశాడు.

భగవద్గీత హిందూమతపు విజ్ఞాన నిధి, అనగా వ్యక్తులు అనుసరించవలసిన మంచి హిందూ జీవన విధానం విషయంలో మార్గదర్శకంగా ఉపకరిస్తుంది. హిందువులకు చాలా ముఖ్యమైన పవిత్ర గ్రంథం. ఇతర మతస్తులు కూడా దాన్ని పఠించి, అందులో ప్రస్తావించబడిన విషయాలను తమ దైనందిన జీవితంలో ఆచరించవచ్చు.

భగవద్గీత, కృష్ణుడు చారిత్రాత్మకమైన మహాభారత యుద్ధ ప్రారంభానికి ముందు తన శిష్యుడు, అర్జునునికి చేసిన ఉపదేశాల సంకలనం. ఈ యుద్ధం కౌరవ, పాండవులకు

మధ్య జరిగింది. ఈ యుద్ధం, క్రీ.పూ.1500 సంవత్సరంలో భారతదేశంలోని న్యూఢిల్లీకి వాయవ్యంలో 100 కిలోమీటర్ల దూరాన ఉన్న కురుక్షేత్రంలో జరిగింది.

అర్జునుడు పాండవ పక్షానికి చెందిన గొప్ప యోధుడు. ఈ ఉపదేశాలు చేసే సమయంలో కృష్ణ భగవానుడు మానవాతీత రూపంలో యోగావస్థ (విశ్వరూప ప్రదర్శన)లో ఉండి, ఆ యోగ స్థితిలోనే సంభాషించి, ఆ ఉపదేశాలన్నింటినీ అర్జునుడి ద్వారా ప్రపంచానికంతటికీ అందజేశాడు. భగవద్గీత ద్వారా కృష్ణభగవానుడు హిందువులకు జీవన విధానంలో ఉత్తమమైన మార్గాన్ని బోధించి, ఈశ్వరుని చేరుకోవటానికి ఉత్తమమైన పద్ధతులను సూచించాడు.

కృష్ణ భగవానుడు కర్మయోగం (కృషి ద్వారా సాధన) జ్ఞానయోగం (విజ్ఞాన సముపార్జన ద్వారా సాధన) కంటే ఉన్నతమైందని చెప్పాడు; ఈశ్వరుడు సర్వోన్నతుడని, అవిభాజ్యుడని, ఆద్యంతాలు లేనివాడని చెప్పాడు. ఈశ్వరుడు అన్ని కారణాలకు కారణుడు.

కృష్ణ భగవానుడు, కులవ్యవస్థ, వ్యక్తుల సామర్థ్యాలకు అనుగుణమైన శ్రమవిభజన అని, ఈశ్వరుడు ఆదేశించింది కాదని చెప్పాడు. ఈ సృష్టిలో అంతా ఈశ్వరుని సృజనే అని చెప్పాడు. ఈశ్వరునికి దేన్ని గురించి అయినా గాని, ఏ వ్యక్తి పట్ల అయినా ద్వేషం ఉన్నట్లైతే అలాంటి వాటిని, వ్యక్తిని తానే నిర్మూలించి ఉండేవాడు. అందుకొరకు ఆయన తన అనుచరులు ఆ కార్యాన్ని నిర్వహించాలని, వారిపై ఆధారపడి ఉండేవాడు కాదు.

కపటులు (మిథ్యాచారులు) ఎన్నటికీ మోక్షప్రాప్తిని పొందలేరని, వాళ్లు ప్రమాదకారులని, వర్జనీయులని భగవద్గీత బోధిస్తుంది. ఫలితం స్వయం ప్రవర్తకం, అది పరిస్థితులకు అనుగుణంగా మన కృషికి తగినట్లు ఉంటుంది కాబట్టి సత్వర ఫలితాలను ఆశించకుండా మన పనిని ఉత్తమమైన మార్గంలో నిర్వహించటానికి ప్రయత్నించాలి అని భగవద్గీత బోధిస్తుంది.

ప్రాపంచిక విషయాలను పరిత్యజించటం, అనగా సన్యసించటం సులభమని, అది ఈశ్వరునికి సంతుష్టికరం కాదని భగవద్గీత చెబుతుంది. కృష్ణ భగవానుడు, కర్మయోగం ద్వారా (కష్టించి పనిచేయటం, నిజాయితీతో కూడిన సూక్ష్మబుద్ధిని వినియోగించటం ద్వారా విజయసాధన) జీవనపోరాటం కొనసాగించి, ఆ పోరాటాల్లో విజయం సాధించాలని తన అనుచరులను ప్రోత్సహించాడు.

వాస్తవమైన విజ్ఞానం, అసత్యం అన్న పొగ తెరచే ఆవరింపబడి ఉంటుందని భగవద్గీత బోధిస్తుంది. అధికారం కొరకు ప్రయత్నించే కపటులచే యీ అసత్యం ప్రచారం చేయబడుతుంది. భగవద్గీతలో 700 శ్లోకాలు, పద్దెనిమిది అధ్యాయాలున్నాయి. భగవద్గీతలోని కొన్ని మౌలిక శ్లోకాలు ఉద్యోగ నిర్వహణ చేస్తున్న వారి కొరకు దిగువన పొందుపరచబడ్డాయి.

## భగవద్గీత శ్లోకాలు

1

ये यथा मां प्रपद्यन्ते तांस्तथैव भजाम्यहम् ।
मम वर्त्मानुवर्तन्ते मनुष्याः पार्थ सर्वशः ।

యే యథా మామ్ ప్రపద్యంతే తామ్స్తథైవ భజామ్యహమ్ ।

మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః ॥

అర్జునా! మనుష్యులు ఏ విధంగా ఈశ్వరుని చేరుకోవటానికి ప్రయత్నిస్తారో అదే విధంగా నేను వారిని అనుగ్రహిస్తాను. మానవులు సర్వవిధాల నా మార్గాన్ని అనుసరిస్తారు.

2

कर्मण्येवाधिकारस्ते मा फलेषु कदाचन ।
मा कर्मफलहेतुर्भूर्मा ते सङोऽस्त्वकर्मणि ।

కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ।
మా కర్మఫలహేతుర్భూర్మా తే సంగోస్త్వకర్మణి ॥

నీకు కర్మలు చేసేందుకు మాత్రమే అధికారం ఉంది. వాటి ఫలాన్ని గురించి ఆశపడకు. ఫలితం స్వయంప్రవర్తకం. దాన్ని నిరోధించటానికి వీలులేదు కాబట్టి నీ కర్మలకు అనుగుణంగా ఫలితం ఉంటుంది. వాటిని గురించి ఆలోచించే విషయంలో సహనం కోల్పోవద్దు.

3

यदा ते मोहकलिलं बुद्धिर्व्यतितरिष्यति ।
तदा गन्तासि निर्वेदं श्रोतव्यस्य श्रुतस्य च ।

యదా తే మోహకలిలమ్ బుద్ధిర్వ్యతితరిష్యతి ।
తదా గంతాసి నిర్వేదమ్ శ్రోతవ్యస్య శ్రుతస్య చ ॥

నీ మనస్సు పూర్తిగా భ్రాంతి పంకిలాన్ని తరించినప్పుడు, నీవు యీ ప్రపంచంలోని సుఖాలకు, ఆ పిమ్మట నీవు విన్న వాటితోపాటు యింకా వినపడని వాటిని గురించి కూడా ఉదాసీనంగా మారిపోతావు.

4

नमः पुरस्तादथ पृष्ठतस्ते नमोऽस्तु ते सर्वत एव सर्व ।
अनन्तवीर्यामितविक्रमस्त्वं सर्वं समाप्नोषि ततोऽसि सर्वः ।

నమః పరస్తాదథ పృష్ఠతస్తే నమోస్తు తే సర్వత్ ఏవ సర్వ ।
అనంతవీర్యమితవిక్రమస్త్వమ్ సర్వ సమాప్నోషి తతోసి సర్వః ॥

ఓ అనంత శక్తి సమన్వితుడవైన ఈశ్వరా! సర్వవిధాల నేను నీకు నమస్కరిస్తున్నాను. అన్నింటికంటే అద్వితీయుడవైన ఓ పరమాత్మా నేను అన్ని ప్రకారాల నీకు ప్రణామాలర్పిస్తున్నాను. నీకు అనంతమైన శక్తి ఉంది, నీవు సర్వవ్యాపివి, అన్నీ నీవే.

5

ज्ञेयं यत्तत्प्रवक्ष्यामि यज्ज्ञात्वामृतमश्नुते ।
अनादिमत्परं ब्रह्म न सत्तन्नासदुच्यते ।

జ్ఞేయమ్ యత్తత్ప్రవక్ష్యామి యజ్ఞాత్వామృతమశ్నుతే ।
అనాదిమత్పరమ్ బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే ॥

ఎవరిని గురించి తెలుసుకొంటే మహోన్నతమైన ఆనందం కలుగుతుందో ఆయనను గురించి తప్పక తెలుసుకోవాలి. ఆది లేని వ్యక్తి అయిన మహోన్నతుడైన ఈశ్వరుడు సత్ (ఉండటం) అనిగాని, అసత్ (రాహిత్యం) అనిగాని చెప్పబడలేదు.

6

दिवि सूर्यसहस्रस्य भवेद्युगपदुत्थिता ।
यदि भाः सदृशी सा स्याद्भासस्तस्य महात्मनः ।

దివి సూర్యసహస్రస్య భవేద్యుగపదుత్థితా ।
యది భాః సదృశీ సా స్యాద్భాసస్తస్య మహాత్మనః ॥

ఆకాశంలో ఒక్కమారుగా వేయిమంది సూర్యులుద్భవించినట్లు అనంతకాంతిపుంజం ప్రభవించినా, ఆ కాంతిపుంజం కూడా శక్తివంతుడైన ఈశ్వరుని దేదీప్యతను పోలదు.

7

सर्वतः पाणिपादं तत्सर्वतोऽक्षिशिरोमुखम् ।
सर्वतः श्रुतिमल्लोके सर्वमावृत्य तिष्ठति ।

సర్వతః పాణిపాదమ్ తత్సర్వతోక్షిశిరోముఖమ్ ।
సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి ॥

ఆయనకు అన్నివైపుల హస్తములు, పాదములు, కన్నులు, అన్ని దిక్కులలోను శిరస్సులు, ముఖములు, అన్నివైపుల కర్ణములున్నట్లు విశ్వమంతటా వ్యాపించి ఉన్నాడు.

8

नादत्ते कस्यचित्पापं न चैव सुकृतं विभुः ।
अज्ञानेनावृतं ज्ञानं तेन मुह्यन्ति जन्तवः ।

నాదత్తే కస్యచిత్పాపమ్ న చైవ సుకృతమ్ విభుః ।
అజ్ఞానేనావృతమ్ జ్ఞానం తేన ముహ్యంతి జంతవః ॥

ఈశ్వరుడు ఏ వ్యక్తి పుణ్య, పాపములచే ప్రభావితం కాని అతీతుడు. విజ్ఞానం, అవివేకంచే ఆవరింపబడి ఉంటుంది. తత్ఫలితంగా మనుష్యులు నిరంతరం భ్రమకు లోనౌతారు.

9

ज्ञानेन तु तदज्ञानं येषां नाशितमात्मनः ।
तेषामादित्यवज्ज्ञानं प्रकाशयति तत्परम् ।

జ్ఞానేన తు తదజ్ఞానమ్ యేషామ్ నాశితమాత్మనః ।
తేషామాదిత్యవజ్ఞానమ్ ప్రకాశయతి తత్పరమ్ ॥

ఈశ్వరుని గురించిన జ్ఞానంతో అజ్ఞానాన్ని తొలగించుకోవాలి. అప్పుడు జ్ఞానం సూర్యుని వలె ప్రకాశిస్తుంది; ఉన్నతమైన జ్ఞానం విజయాన్ని కలిగిస్తుంది.

10

बलं बलवतां चाहं कामरागविवर्जितम् ।
धर्माविरुद्धो भूतेषु कामोऽस्मि भरतर्षभ ।

బలమ్ బలవతామ్ చాహమ్ కామరాగవివర్జితమ్ ।
ధర్మావిరుద్ధో భూతేషు కామోస్మి భరతర్షభ ॥

ఈశ్వరుడు బలవంతుల బలం; కామోద్వేగాలకు అతీతుడు. ప్రాణులలో ఆయన ధర్మానికి వ్యతిరేకం కాని కామవాంఛ.

11

उत्तमः पुरुषस्त्वन्यः परमात्मेत्युदाहृतः ।
यो लोकत्रयमाविश्य बिभर्त्यव्यय ईश्वरः ।

ఉత్తమః పురుష్వన్యః పరమాత్మేత్యుదాహృతః ।
యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః ॥

ఈశ్వరుడు సర్వోన్నతుడైన భగవంతుడు. ఆయన కారణకారణుడైన అనంతమైన వ్యక్తి. ఆయన అన్నింటినీ సంరక్షిస్తూ, నిర్వహిస్తూ ఉంటాడు. ఆయన నశ్వరం కాని భగవంతుడని, మహోన్నతమైన దైవం అని ప్రతీతి.

12

मूढग्राहेणात्मनो यत्पीडया क्रियते तपः ।
परस्योत्सादनार्थं वा तत्तामसमुदाहृतम् ।

మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః ।
పరస్యోత్సాదనార్థమ్ వా తత్తామసముదాహృతమ్ ॥

అక్రమ పద్ధతుల్లోను, స్వకీయ హింసాపూరిత పద్ధతులతోను కూడిన నిష్ఠ లేక యితరులకు హాని చేయటానికి ఉద్దేశించిన నిష్ట తామసికమని వర్ణింపబడింది.

13

दातव्यमिति यद्दानं दीयतेऽनुपकारिणे ।
देशे काले च पात्रे च तद्दानं सात्तिकं स्मृतम् ।

దాతవ్యమితి యద్దానమ్ దీయతేనుపకారిణే ।
దేశే కాలే చ పాత్రే చ తద్దానమ్ సాత్తికమ్ స్మృతమ్ ॥

దానం చేసే వ్యక్తి ప్రదేశము, సమయాన్ని పరిగణించకుండా, విధ్యుక్త భావనతో దానం చేస్తే అది సాత్వికంగా పరిగణింపబడుతుంది.

14

यत्तु प्रत्युपकारार्थं फलमुद्दिश्य वा पुनः ।
दीयते च परिक्लिष्टं तद्दानं राजसं स्मृतम् ।

యత్తు ప్రత్యుపకారార్థమ్ ఫలముద్దిస్య వా పునః ।
దీయతే చ పరిక్లిష్టమ్ తద్దానమ్ రాజసమ్ స్మృతమ్ ॥

అయిష్టంగాను, ప్రత్యుపకార భావంతోను లేక బహుమానం లభిస్తుందన్న ఉద్దేశంతో యిచ్చే దానం రాజసికమని పరిగణింపబడుతుంది.

15

ईश्वरः सर्वभूतानां हृद्देशेऽर्जुन तिष्ठति ।
भ्रामयन्सर्वभूतानि यन्त्रारूढानि मायया ।

ఈశ్వరః సర్వభూతానామ్ హృద్దేశేర్జున తిష్ఠతి ।
భ్రామయన్సర్వభూతాని యంత్రారూఢాని మాయయా ॥

ఈశ్వరుడు సమస్త ప్రాణుల యందు తిష్ఠ వేసి తన భ్రమాత్మక శక్తిచే వాటి కర్మల కనుగుణంగా వాటిని త్రిప్పుతున్నాడు.

16

परस्तस्मात्तु भावोऽन्योऽव्यक्तोऽव्यक्तात्सनातनः ।
यः स सर्वेषु भूतेषु नश्यत्सु न विनश्यति ।

పరస్తస్మాత్తు భావోన్యోవ్యక్తోవ్యక్తాత్సనాతనః ।
యః స సర్వేషు భూతేషు నస్యత్సు న వినశ్యతి ॥

ప్రపంచంలోని అన్ని జీవులు ఏదో ఒక రోజు మరణించినా, నశ్వరం కాని సర్వోన్నత దివ్యమైన వ్యక్తి, ప్రస్ఫుటం కాని దానికావల ప్రస్ఫుటంగా ఉన్నాడు.

17

अश्रद्धया हुतं दत्तं तपस्तप्तं कृतं च यत् ।
असदित्युच्यते पार्थ न च तत्प्रेत्य नो इह ।

అశ్రద్ధయా హుతమ్ దత్తమ్ తపస్తప్తమ్ కృతమ్ చ యత్ ।
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ ॥

విశ్వాసరాహిత్యంతో చేసిన పిండప్రదానం, యిచ్చిన దానం, ఆచరించిన నిష్ఠగాని, యింకా నిర్వహించిన ఏ సత్కార్యమైనా నిష్ఫలమని, ఫలితం లేనిదని చెప్పబడుతోంది.

18

यद्यदाचरति श्रेष्ठस्तत्तदेवेतरो जनः ।
स यत्प्रमाणं कुरुते लोकस्तदनुवर्तते ।

యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః ।
స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే ॥

గొప్ప వ్యక్తి ఏ పనిని చేస్తాడో, దానినే యితరులు కూడా చేస్తారు. అతడు నెలకొల్పిన ప్రమాణాన్నే సాధారణ ప్రజానీకం అనుసరిస్తుంది.

19

उत्सीदेयुरिमे लोका न कुर्यां कर्म चेदहम् ।
संकरस्य च कर्ता स्यामुपहन्यामिमाः प्रजाः ।

ఉత్సీదేయురిమే లోకా న కుర్యామ్ కర్మ చేదహమ్ ।
సంకరస్య చ కర్తా స్యాముపహన్యామిమాః ప్రజాః ॥

ఈశ్వరుడు కర్మలు నిర్వహించకపోతే ప్రపంచం అంతరిస్తుంది. అలాగే కర్మ చేయకపోవటం ద్వారా వ్యక్తి అస్తవ్యస్థతను కలుగచేస్తాడు, అంతిమంగా సాధారణ ప్రజానీక వినాశానికి కారకుడౌతాడు.

20

इन्द्रियाणि पराण्याहुरिन्द्रियेभ्यः परं मनः ।
मनसस्तु परा बुद्धिर्यो बुद्धेः परतस्तु सः ।

ఇంద్రియాణి పరాణ్యాహురింద్రియేభ్యః పరం మనః ।
మనసస్తు పరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తు సః ॥

దేహాదుల కంటే యింద్రియములు శ్రేష్ఠములు; కాని యింద్రియాల కంటే మనస్సు గొప్పది. మనస్సు కంటే అధికమైంది బుద్ధి; బుద్ధి కంటే ఈశ్వరుడు (ఆత్మ) గొప్పవాడు.

21

ब्राह्मणक्षत्रियविशां शुद्राणां च परंतप ।
कर्माणि प्रविभक्तानि स्वभावप्रभवैर्गुणैः ।

బ్రాహ్మణక్షత్రియవిశామ్ శూద్రాణామ్ చ పరంతప ।
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః ॥

బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు, శూద్రులు వారి వృత్తిపరమైన లక్షణాలను బట్టి విభజింపబడాలి.

22

संन्यासस्तु महाबाहो दुःखमाप्तुमयोगतः ।
योगयुक्तो मुनिर्ब्रह्म नचिरेणाधिगच्छति ।

సన్యాసస్తు మహాబాహో దుఃఖమాప్తుమయోగతః ।
యోగయుక్తో మునిర్బ్రహ్మ నచిరేణాధిగచ్ఛతి ॥

కర్మయోగాన్ని అనుష్టింపకుండా సాంఖ్యయోగం లేక మనస్సు, యింద్రియాలు, శరీరసంబంధమైన కర్మలపరమైన కర్తృత్వ పరిత్యాగం సాధించడం కష్టం; భగవంతునిపై మనసు కేంద్రీకరించిన కర్మ యోగి అచిరకాలంలోనే బ్రహ్మను (భగవంతుని) తెలుసుకొంటాడు.

23

न कर्तृत्वं न कर्माणि लोकस्य सृजति प्रभुः ।
न कर्मफलसंयोगं स्वभावस्तु प्रवर्तते ।

న కర్తృత్వమ్ న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః
న కర్మఫలసంయోగమ్ స్వభావస్తు ప్రవర్తతే ॥

ఈశ్వరుడు మనుష్యుల కర్తృత్వాన్ని లేక కర్మలనుగాని, కర్మల ఫలితాన్ని గాని నిర్ణయించడు; కాని మనుష్యుని ప్రకృతే కర్తృత్వాదులను కలుగజేస్తుంది.

24

सर्वकर्माण्यपि सदा कुर्वाणो मद्व्यपाश्रयः ।
मत्प्रसादादवाप्नोति शाश्वतं पदमव्ययम् ।

సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః ।
మత్ప్రసాదాద్వాప్రోతి శాశ్వతమ్ పదమవ్యయమ్ ॥

ఈశ్వరుని పై ఆధారపడిన కర్మయోగి, అన్ని పనులు నిర్వహిస్తున్నప్పటికీ, ఆయన కరుణను, శాశ్వతమైన, అమృత స్థితిని పొందుతాడు.

25

नियतं कुरु कर्म त्वं कर्म ज्यायो ह्यकर्मणः ।
शरीरयात्रापि च ते न प्रसिद्ध्येदकर्मणः ।

నియతం కురు కర్మ త్వమ్ కర్మ జ్యాయో హ్యకర్మణః ।
శరీర యాత్రాపి చ తేన ప్రసిద్ధ్యేదకర్మణః ॥

కార్యాచరణ రాహిత్యం కంటే కార్యాచరణ ఉత్కృష్టం కాబట్టి నీకు నిర్దేశించిన విధిని నిర్వర్తించు. అన్ని రకాలైన కార్యాచరణల నుండి విరమించుకొంటే వ్యక్తి తన శరీరాన్ని కూడా పోషించుకోలేడు.

26

मोघाशा मोघकर्माणो मोघज्ञाना विचेतसः ।
राक्षसीमासुरो चैव प्रकृतिं मोहिनो श्रिताः ।

మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః ।
రాక్షసీమాసురీమ్ చైవ ప్రకృతిమ్ మోహినీమ్ శ్రితాః ॥

స్వర్గపరమైన అవాస్తమైన ఆశలతో దారి తప్పిన వ్యక్తులు, వినాశనకరమైన కార్యాచరణలతోను, నిష్ఫలమైన కర్మకాండలతో రాక్షసపూరిత, మోసపూరిత స్వభావాన్ని అలవరచుకొంటారు.

27

यान्ति देवव्रता देवान्पितन्यान्ति पितृव्रताः ।
भुतानि यान्ति भूतेज्या यान्ति मद्याजिनोऽपि माम् ।

యాంతి దేవవ్రతా దేవాన్పితృన్యాంతి పితృవ్రతాః ।
భూతాని యాంతి భూతేజ్య యాంతి మద్యాజినోపి మామ్ ॥

దేవుళ్ల పట్ల సంకల్పం గలవారు దేవుళ్లను చేరుకొంటారు; భూతాలను అర్చించేవారు భూతాలను చేరుకొంటారు. భగవంతుని అర్చించేవారు భగవంతుని చేరుకొంటారు.

28

यः सर्वत्रानभिस्नेहस्तत्तत्प्राप्य शुभाशुभम् ।
नाभिनन्दति न द्वेष्टि तस्य प्रज्ञा प्रतिष्ठिता ।

యః సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్య శుభాశుభమ్ ।
నాభినందతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

ఏ విషయం పట్ల అనుబంధం లేని వ్యక్తి, మంచి జరిగినప్పుడు సంతోషించడు, చెడు జరిగినపుడు బాధపడడు. అతని మనస్సు స్థిరంగా ఉంటుంది.

29

क्रोधाद्भवति सम्मोहः सम्मोहात्स्मृतिविभ्रमः ।
स्मृतिभ्रंशाद्बुद्धिनाशो बुद्धिनाशात्प्रणश्यति ।

క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతివిభ్రమః ।
స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి ॥

కోపము వల్ల అవివేకం కలుగుతుంది. అవివేకం వల్ల మతి భ్రమ కలుగుతుంది. బుద్ధి నశిస్తుంది. బుద్ధినాశనం వల్ల వ్యక్తి పూర్తిగా నాశనాన్ని పొందుతాడు.

30

न कर्मणामनारम्भान्नैष्कर्म्यं पुरुषोऽश्नुते ।
न च संन्यसनादेव सिद्धिं समधिगच्छति ।

న కర్మణామనారమ్భాన్నైష్కర్మ్యం పురుషోऽశ్నుతే ।
న చ సన్యాసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి ॥

మానవుడు విధ్యుక్త కర్మలను నిర్వహించినంత మాత్రాన కర్మ నుండి విముక్తి పొందడు; అలాగే కర్మాచరణ విరమించినంత మాత్రాన మానవుడు పరిపూర్ణతను పొందలేడు.

31

न हि कश्चित्क्षणमपि जातु तिष्ठत्यकर्मकृत् ।
कार्यते ह्यवशः कर्म सर्वः प्रकृतिजैर्गुणैः ।

న హి కశ్చిత్క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్ ।
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతి జైర్గుణైః ॥

ఏ మానవుడూ ఒక్క క్షణమైనా కర్మల నాచరించకుండా ఉండలేడు. ప్రతి వ్యక్తి ప్రకృతి గుణాల వల్ల కర్మలను చేస్తూనే ఉన్నాడు.

32

तस्मादसक्तः सततं कार्यं कर्म समाचर ।
असक्तो ह्याचरन्कर्म परमाप्नोति पुरुषः ।

తస్మాదసక్తః సతతమ్ కార్యం కర్మ సమాచార ।
అసక్త్యే హ్యచరంకర్మ పరమాప్రోతి పురుషః ॥

నీ విధిని అనుబంధరహితంగా, సమర్థవంతంగా నిర్వహించు. అనుబంధరహితంగా విధిని నిర్వహించటం వల్ల మానవుడు ఈశ్వరుని చేరుకొంటాడు.

33

य इमं परमं गुह्यं मद्भक्तेष्टभिधास्यति ।
भक्तिं मयि परां कृत्वा मामेवैष्यत्यसंशयः ।

య ఇమమ్ పరమమ్ గుహ్యమ్ మద్భక్తేష్టభిధాస్యతి ।
భక్తిమ్ మయి పరామ్ కృత్వా మామేవైష్యత్యసంశయః ॥

ఎవరు ఈశ్వరుని పట్ల అత్యంత భక్తి శ్రద్ధలతో యీ పవిత్ర గ్రంథపు గహనమైన సందేశాలను ప్రజలకు బోధిస్తారో వారు స్వర్గం చేరుకొంటారు. ఇది నిస్సంశయం.

34

चातुर्वण्यं मया सृष्टं गुणकर्मविभागशः ।
तस्य कर्तारमपि मां विद्ध्यकर्तारमव्ययम् ।

చాతుర్వర్ణ్యం మయా సృష్టమ్ గుణకర్మ విభాగశః ।
తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్ ॥

సమాజంలోని నాలుగు వర్ణాలు ప్రధాన లక్షణాలు, తదనుగుణమైన విధుల నిర్వహణను అనుసరించి సృజించబడ్డాయి. అవి నాలాంటి మానవులచే సృజించబడ్డాయి. అమరుడైన ఈశ్వరునికి ప్రమేయం లేదు.

35

श्रेयान्स्वधर्मो विगुणः परधर्मात्स्वनुष्ठितात् ।
स्वधर्मे निधनं श्रेयः परधर्मो भयावहः ।

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః ॥

చక్కగా ఆచరింపబడిన యితర ధర్మముల కంటె గుణము లేనిదైనను స్వధర్మమే

శ్రేష్టమైనది. స్వకీయ ధర్మ నిర్వహణలో మరణం శ్రేయస్కరమౌతుంది. పరధర్మం భయదాయకం.

36

संन्यासः कर्मयोगश्च निःश्रेयसकरावुभौ ।
तयोस्तु कर्मसंन्यासात्कर्मयोगो विशिष्यते ।

సన్యాసః కర్మయోగశ్చ నిఃశ్రేయసకరావుభౌ ।
తయోస్తు కర్మ సన్న్యాసాత్కర్మయోగో విశిష్యతే ॥

జ్ఞానయోగము, కర్మయోగము, రెండూ ఉత్కృష్టమైన ఆనంద కారకాలవుతాయి. ఈ రెంటిలో కర్మయోగం (ఆచరించటానికి సులభం అయినందున) జ్ఞానయోగం కంటే ఉత్తమమైనది.

37

सांख्ययोगौ पृथग्बालाः प्रवदन्ति न पण्डिताः ।
एकमप्यास्थितः सम्यगुभयोर्विन्दते फलम् ।

సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదన్తి న పణ్డితాః ।
ఏకమప్యాస్థితః సమ్యగుభయోర్విన్దతే ఫలమ్ ॥

విజ్ఞానవంతులకు భిన్నంగా అవివేకులు, జ్ఞానయోగము, సాంఖ్యయోగము వేర్వేరు ఫలితాలనిస్తాయని చెబుతారు. రెండింటిలోను మంచి పరిజ్ఞానం ఉన్న వ్యక్తికి రెండింటి ఫలితాలు లభిస్తాయి. (అనగా భగవత్ సాక్షాత్కారం)

38

नियतं सङरहितमरागद्वेषतः कृतम् ।
अफलप्रेप्सुना कर्म यत्तत्सात्त्विकमुच्यते ।

నియతమ్ సంగరహితమరాగద్వేషతః కృతమ్ ।
అఫలప్రేప్సునా కర్మ యత్తత్సాత్త్వికముచ్యతే ॥

శాస్త్రసమ్మతమై, ఫలాపేక్షగాని, ఆసక్తిగాని, అభిమానముగాని, రాగద్వేషములు

గాని లేకుండా చేయబడు కర్మ సాత్త్వికమనబడుతుంది.

39

रागी कर्मफलप्रेप्सुर्लुब्धो हिंसात्मकोऽशुचिः ।
हर्षशोकान्वितः कर्ता राजसः परिकीर्तितः ।

రాగీ కర్మఫలప్రేప్సుర్లుబ్ధో హింసాత్మకోశుచిః ।
హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః ॥

అనురాగ యుక్తుడు, కర్మఫలము కోరువాడు, లోభి, హింసాస్వభావము కలవాడు, అపవిత్రుడై ఉండేవాడు, సంతోష, దుఃఖములతో కూడినవాడు అయిన కర్త రాజసికుడని చెప్పబడును.

40

यतः प्रवृत्तिर्भूतानां येन सर्वमिदं ततम् ।
स्वकर्मणा तमभ्यर्च्य सिद्धिं विन्दति मानवः ।

యతః ప్రవృత్తిర్భూతానామ్ యేన సర్వమిదమ్ తతమ్ ।
సర్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిమ్ విందతి మానవః ॥

మానవుడు స్వకీయమైన సహజవిధులను నిర్వహిస్తూ, ఈశ్వరుని అర్చిస్తూ సర్వోన్నత పరిపూర్ణతను సాధిస్తాడు. భగవంతుని నుండే సృష్టి ప్రవాహం ఆవిర్భవించింది; ఆయనచే యీ విశ్వమంతా ఆవరించబడి ఉంది.

41

कर्मेन्द्रियाणि संयम्य य आस्ते मनसा स्मरन् ।
इन्द्रियार्थान्विमूढात्मा मिथ्याचारः स उच्यते ।

కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్ ।
ఇంద్రియార్థాన్విమూఢాత్మా మిథ్యాచారః స ఉచ్యతే ॥

ఇంద్రియ భాగాలను, కర్మలను బాహ్యంగా నిరోధించే వ్యక్తి మానసికంగా యింద్రియపరమైన విషయమగ్నుడై ఉంటాడు. అలాంటి మోసపూరిత జ్ఞానం గల వ్యక్తి కపటి.

42

अधिष्ठानं तथा कर्ता करणं च पृथग्विधम् ।
विविधाश्च पृथक्चेष्टा दैवं चैवात्र पञ्चमम् ।

అధిష్టానమ్ తథా కర్తా కరణమ్ చ పృథగ్విధమ్ ।
వివిధాశ్చ పృథక్చేష్టా దైవమ్ చైవాత్ర పంచమమ్ ॥

కర్మాచరణ సమయము, చిత్తశుద్ధి, అనుసరించిన వివిధ పద్ధతులు, యితర శక్తుల సమ్మేళనం, ఈశ్వరేచ్ఛలాంటి నిర్వహణాపరమైన అంశాలన్నీ కర్మసాధన విషయంలో సహాయకారులు అవుతాయి.

43

यज्ञदानतपःकर्म न त्याज्यं कार्यमेव तत् ।
यज्ञो दानं तपश्चैव पावनानि मनीषिणाम् ।

యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యమ్ కార్యమేవ తత్ ।
యజ్ఞో దానమ్ తపశ్చైవ పావనాని మనీషిణామ్ ॥

త్యాగం, దానం, తపస్సు ఈశ్వరునికి యిష్టమైనవి కాబట్టి వాటిని నిర్వహించవచ్చు. ఈ కర్మలు విజ్ఞానవంతులను పవిత్రకరించేవి.

44

दुःखमित्येव यत्कर्म कायक्लेशभयात्यजेत् ।
स कृत्वा राजसं त्यागं नैव त्यागफलं लभेत् ।

దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయాత్త్యజేత్ ।
స కృత్వా రాజసమ్ త్యాగమ్ నైవ త్యాగఫలమ్ లభేత్ ॥

శారీరక అసౌకర్య భయంతో ఎవరైనా కర్మలను త్యజిస్తే అలాంటి పరిత్యాగం రాజసికమని చెప్పబడుతుంది. దానివల్ల పరిత్యాగఫలం లభించదు.

45

न हि देहभृता शक्यं त्यक्तुं कर्माण्यशेषतः ।
यस्तु कर्मफलत्यागी स त्यागीत्यभिधीयते ।

న హి దేహభృతా శక్యమ్ త్యక్తుమ్ కర్మాణ్యశేషతః ।
యస్తు కర్మ ఫలత్యాగీ స త్యాగీ త్యభిధీయతే ॥

శరీరధారియైన ఏ వ్యక్తీ పూర్తిగా కర్మలను విడనాడరాదు. కర్మఫలం పట్ల త్యాగబుద్ధి కలవాడే నిజమైన త్యాగి అని చెప్పబడుతున్నాడు.

46

इदं ते नातपस्काय नाभक्ताय कदाचन ।
न चाशुश्रूषवे वाच्यं न च मां योऽभ्यसूयति ।

ఇదమ్ తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన ।
న చాసుశ్రూషవే వాచ్యమ్ న చ మామ్ యోభ్యసూయతి ॥

భగవద్గీతలోని యీ శుభసందేశాన్ని, తపోనిష్ఠలేని వానికి, భక్తిభావ రహితునికి, అనాసక్తుడైన వానికి, ఈశ్వరుని గురించి దోషారోపణ చేసే వానికి ఎట్టి పరిస్థితుల్లోను వివరించకూడదు.

47

अश्रद्दधानाः पुरुषा धर्मस्यास्य परंतप ।
अप्राप्य मां निवर्तन्ते मृत्युसंसारवर्त्मनि ।

అశ్రద్ధానాః పురుషా ధర్మస్యాశ్య పరంతప ।
అప్రాప్య మామ్ నివర్తంతే మృత్యుసంసారవర్మని ॥

తన మతం పట్ల విశ్వాసం లేని వ్యక్తి ఈశ్వరుని అవగాహన చేసుకోవటంలో విఫలమౌతాడు. ఎలాంటి అభిలాష ఉన్నా, అలాంటి వ్యక్తి నిరాశ, మృత్యుమార్గంలో సంచరిస్తూంటాడు.

48

क्लैब्यं मा स्म गमः पार्थ नैतत्त्वय्युपपद्यते ।
क्षुद्रं हृदयदौर्बल्यं त्यक्त्वोत्तिष्ठ परंतप ।

క్లైబ్యం మా స్మ గమః పార్థ నైతత్త్వయ్యుపపద్యతే ।
క్షుద్రమ్ హృదయదౌర్బల్యమ్ త్యక్త్వోతిష్ఠ పరంతప ॥

భీరుత్వానికి లొంగిపోకూడదు. పిరికిదనాన్ని, దుర్బల మనస్తత్వాన్ని పారద్రోలు. శత్రువులకు హుతాశనుడవైన నీవు దృఢచిత్తంతో స్థిరంగా ఉండు.

# ధైనందిన ప్రార్థన - ప్రతి హిందువు నిర్వహించవలసింది మంత్రము

(ఈశ్వరుని అనుగ్రహం కొరకు నిర్వహించే ప్రార్థన)

హిందువులందరు ప్రతిరోజు రెండుమార్లు దిగువ పొందుపరుచబడిన మంత్రాలను పఠించి, ప్రాణాయామం చేయాలి. స్త్రీ, పురుషులందరు, పది సంవత్సరాలు పైబడిన బాలబాలికలందరు యీ మంత్రాలను పఠించాలి. ఈ మంత్రాలను శ్రవణీయంగా వేదపరమైన మాధుర్యంతో కూడిన లయతో పఠిస్తే, అవి పఠించిన వ్యక్తికి ఆరోగ్యాన్ని, సంపదను, శక్తిని, శాంతిని, ప్రశాంతను కలుగజేస్తాయి. పఠించిన వ్యక్తి తన ప్రయత్నాల్లో విజయం సాధిస్తాడని, సుఖప్రదమైన జీవితాన్ని గడుపుతాడని విశ్వసించబడుతోంది. ఈ పఠనం ఏ సమయంలోనైనా, ఏ ప్రదేశంలోనైనా చేయవచ్చు కాని ఉత్తమ ఫలితాల కోసం, దేవాలయంలో గాని, తోటలోగాని, యితరులతో పాటు బృందగాన రూపంలో, ప్రాతఃసాయం సంధ్యలలో ప్రార్థన నిర్వహించాలి. చాలా వేల సంవత్సరాలుగా యీ మంత్రాలు శక్తివంతమైనవిగా నిర్ధారింపబడ్డాయి. మధురమైన యిలాంటి పఠనం మానవాతీతమైన ప్రకంపనలను సృష్టిస్తుంది; అవి పఠించే వ్యక్తి చుట్టూ అదృశ్య రక్షణ కవచం రూపొందుతుంది. ఆధునిక విజ్ఞాన శాస్త్రం యీ మంత్రాల శక్తికి కారణాలను యింకా వెల్లడించవలసి ఉంది. ఏ వ్యక్తి అయినా, అతను హిందువు కాకపోయినా యీ మంత్రాలను పఠించి ఉత్తమ ప్రయోజనాలను పొందవచ్చును.

ॐ श्री विष्णु: ॐ श्री विष्णु: ॐ श्री विष्णु:

ॐ भूर्भुव: स्व: तत्सवितुवरेण्यं भर्गो देवस्य धीमहि ।

धियो यो न: प्रचोदयात् ॥

ॐ శ్రీవిష్ణుః ॐ శ్రీవిష్ణుః ॐ శ్రీవిష్ణుః ।

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ।

ధియో యో నః ప్రచోదయాత్ ॥

ॐ जवाकुसुमसंकाशं काश्यपेयं महाद्युतिम् ।

घ्वान्तारिं सर्वपापघ्नं प्रणतोऽस्मि दिवाकरम् ॥

ॐ జవాకుసుమసంకాశమ్ కాశ్యపేయమ్ మహాద్యుతిమ్ ।

ధ్వాంతారిమ్ సర్వపాపఘ్నమ్ ప్రణతోస్మి దివాకరమ్ ॥

ॐ वक्रतुण्ड महाकाय सूर्यकोटिसमप्रभ

निर्विघ्नं कुरू मे देव सर्वकार्येषु सर्वदा ॥

ॐ नमो गणपतये । ॐ नमो गणपतये ॥

ॐ వక్రతుండ మహాకాయ సూర్యకోటిసమప్రభ ।

నిర్విఘ్నమ్ కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా ॥

ॐ నమో గణపతయే । ॐ నమో గణపతయే ॥

ॐ वन्दे सर्वभूते विराजमानम् ईश्वरम् एकमेवाद्वितीयम् ।
प्रणमामि देवरूपेण तान् सर्वान् ईश्वरप्रेरितदूतान् ॥
ईश्वर-प्रेरिता दूता आगच्छन्ति देवरूपेण पुनः पुनः ।
तन्मध्ये श्रेष्ठत्रयं ब्रह्मविष्णुमहेश्वराः ॥

ॐ వందేసర్వభూతే విరాజమానమ్ ఈశ్వరమ్ ఏకమేవాద్వితీయమ్ ।
ప్రణమామి దేవరూపేణ తాన్ సర్వాన్ ఈశ్వరప్రేరితదూతాన్ ॥
ఈశ్వర ప్రేరితా దూతా ఆగచ్ఛంతి దేవరూపేణ పునః పునః
తన్మధ్యే శ్రేష్ఠత్రయమ్ బ్రహ్మావిష్ణుమహేశ్వరాః ॥

ॐ नमो ब्रह्मण्य देवाय गो ब्राह्मण हिताय च ।
जगद्धिताय कृष्णाय गोविन्दाय नमो नमः ॥

ॐ నమో బ్రహ్మణ్య దేవాయ గో బ్రాహ్మణ హితాయ చ ।
జగద్ధితాయ కృష్ణాయ గోవిందాయ నమో నమః ॥

ॐ कृष्णाय वासुदेवाय हरये परमात्मने ।
प्रणत क्लेशनाशाय गोविन्दाय नमो नमः ॥

ॐ కృష్ణాయ వాసుదేవాయ హరయే పరమాత్మనే ।
ప్రణత్ క్లేశనాశాయ గోవిందాయ నమో నమః ॥

ॐ नागेन्द्रहाराय त्रिलोचनाय भस्माङ्गरागाय महेश्वराय ।
नित्याय शुद्धाय दिगम्बराय तस्मै नकाराय नमः शिवाय ॥

ॐ నాగేంద్రహారాయ త్రిలోచనాయ భస్మాంగరాగాయ మహేశ్వరాయ ।
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ తస్మై నకారాయ నమః శివాయ ॥

ॐ मन्दाकिनी सलिल-चन्दनचर्चिताय
नन्दीश्वर-प्रमथनाथ-महेश्वराय ।
मन्दारपुष्प-बहुपुष्प सुपुजिताय तस्मै मकाराय नमः शिवाय ॥

ॐ మందాకినీ సలిల-చందన చర్చితాయ ।
నందీశ్వర-ప్రమథనాథ-మహేశ్వరాయ ।

మందారపుష్ప-బహుపుష్ప సుపుజితాయ తస్మై మకారాయ నమః శివాయ ॥

ॐ नमः शिवाय शान्ताय कारणत्रयहेतवे ।
निवेदयामि चात्मानं त्वं गतिः परमेश्वरः ॥

ॐ నమః శివాయ శాంతాయ కారణత్రయహేతవే ।
నివేదయామి చాత్మానమ్ త్వమ్ గతిః పరమేశ్వరః ॥

ॐ त्र्यंम्बकं यजामहे सुगन्धिं पुष्टिवर्धनम् ।
उर्वारुकमिव बन्धनान्मृत्योर्मुक्षीय मामृतात् ॥

ॐ త్ర్యంబకమ్ యజామహే సుగంధిమ్ పుష్టివర్ధనమ్ ।
ఉర్వారుకమివ బంధనాన్మృత్యోర్ముక్షీయ మామృతాత్ ॥

ॐ सर्वमङ्गलमङ्गल्यें, शिवे सर्वार्थसाधिके ।
शरण्ये त्र्यम्बके गौरि नारायणि नमोऽस्त ते!

ॐ సర్వమంగళ మంగళ్యేమ్, శివే సర్వార్థసాధికే ।
శరణ్యే త్రయంబకే గౌరీ నారాయణి నమోస్తుతే ।

ॐ त्रिमस्तकानां ज्ञानम् एकशिरे अवस्थितं ।
चतुर्बाहुतुल्यबलं द्विहस्ते रोपितम् ॥
भक्तेच्छापूरणाथ पुनः पुनः आविर्भूतम् ।
प्रणमामि तं हि ईश्वरप्रेरितदूतम् ॥

ॐ త్రిమస్తకానామ్ జ్ఞానమ్, ఏకశిరే అవస్థితమ్ ।
చతుర్బాహుతుల్యబలమ్ ద్విహస్తే రోపితమ్ ॥
భక్తేచ్ఛాపూరణార్థమ్ పునః పునః ఆవిర్భూతమ్ ।
ప్రణమామి తమ్ హి ఈశ్వరప్రేరితదూతమ్ ॥

ॐ य आस्तिको धर्मनिष्ठः स वै शूरो न नास्तिकः ।
नास्तिकः कापुरुषोऽभुत् पृथिव्यां परिधावति ॥
एकाशं स्वोपार्जनेस्य देयम् दीनजनाय ।

यो भुंजीत–स्वयमेव, स मोघं केवलादी च ॥

ॐ య ఆస్తికో ధర్మనిష్ఠః స వై శూరో న నాస్తికః ।
నాస్తికః కాపురుషోభుత్ పృథివ్యామ్ పరిధావతి ॥
ఏకాశమ్ స్వోపార్జనేశ్య దేయమ్ దీనజనాయ ।
యో భుంజీత-స్వయమేవ, స మోఘం కేవలాదీ చ ॥

ॐ ईशावास्यमिदं सर्वं यत् किञ्च जगत्यां जगत् ।
तेन त्यक्तेन भुञ्जीथा मा गृधः कस्यस्विद्धनम् ॥

ॐ ఈశావాస్యమిదమ్ సర్వమ్ యత్ కించ జగత్యామ్ జగత్ ।
తేన త్యక్తేన భుంజీథా మా గృధః కస్యస్విద్ధనమ్ ॥

ॐ त्वमेव माता च पिता त्वमेव, त्वमेव बन्धुश्च सखा त्वमेव ।
त्वमेव विद्या द्रविणं त्वमेव, त्वमेव सर्व मम देवदेव ॥

ॐ త్వ మేవ మాతా చ పితా త్వమేవ, త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ ।
త్వమేవ విద్యా ద్రవిణమ్ త్వమేవ, త్వమేవ సర్వమ్ మమ దేవదేవ ॥

ఎ) పదిహేను మంత్రాలు పఠించటం, బి) ప్రాణాయామం చేయటం, సి) భోజోత్సవం నిర్వహించడం (స్మృతి శాస్త్రంలోని 116వ సమాధానం చూడండి) ప్రతి హిందూ స్త్రీ, పురుషుడు నిర్వహించవలసిన మతపరమైన విధి. పదిహేను మంత్రాలు పఠించిన తర్వాత, ప్రతిఒక్కరు పదినిమిషాల పాటు కుర్చీలో కూర్చొని కాని, లేదా నేలమీద పద్మాసన భంగిమలో కూర్చొని ప్రాణాయామం చేయాలి. సమయాభావం వల్ల మంత్రపఠనంతో పాటు ప్రాణాయామం చేయటానికి వీలుకాని పక్షంలో రోజులో కనీసం ఒకసారైనా చేయాలి. ప్రాణాయామం చేసేటప్పుడు ఎప్పుడు తిన్నగా, వెన్నెముక వంపులేకుండా, విరామస్థితిలో కూర్చొని చేయాలి. ప్రాణాయామం చేసేటప్పుడు మనసులో ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా ఉండాలి. మంత్రాలు పఠించటం, ప్రాణాయామం చేయటం వల్ల యీ ప్రపంచంలోను, స్వర్గంలోను వ్యక్తుల స్థితిగతులు చాలా వరకు మెరుగు పడతాయి. ముముక్షువు ఎల్లప్పుడు, అంతిమంగా ఈశ్వరుని అనుగ్రహాన్ని, న్యాయాన్ని పొందుతాడు.

ప్రాణాయామం చాలా తేలిక. ఒక పర్యాయం చేయటానికి, బొటన వ్రేలితో

కుడినాసికా రంధ్రాన్ని మూసి, ఎడమ నాసికా రంధ్రంతో వీలైనంత ఎక్కువ గాలి పీల్చాలి. తరువాత, ఎడమ నాసికారంధ్రాన్ని చూపుడు వ్రేలితో మూసి, కుడినాసికా రంధ్రాన్ని తెరచి గాలిని వదలాలి. పిమ్మట కుడి నాసికా రంధ్రంతో గాలి పీల్చాలి; అప్పుడు కుడినాసికా రంధ్రాన్ని మూసి, ఎడమ నాసికా రంధ్రాని తెరచి, దాని ద్వారా గాలిని వదలాలి. ఇలా కనీసం పది నిముషాలపాటు చేయాలి. ఈ ప్రాణాయామాన్ని యోగోపాధ్యాయుని ద్వారా కూడా నేర్చుకోవచ్చు.

మతపరమైన విధులు నిర్వహించే హిందువులకు వారి జీవనకాలంలో మంచి ఆరోగ్యం, గౌరవం, భద్రత, సంపద లభిస్తాయి. మరణానంతరం స్వర్గప్రాప్తి కలుగుతుంది. (స్మృతిశాస్త్రంలోని 91వ ప్రశ్న, సమాధానం చూడండి) ఈశ్వరుడే ఏకైక సర్వోన్నత వ్యక్తి, అయనే యీ క్రమబద్ధమైన సృష్టిలో అన్నింటినీ సృష్టించి, నిర్వహిస్తూంటాడు. ఈశ్వరుడు మానవులకు రక్షణ కల్పిస్తూ, మన ప్రార్థనలకు స్పందిస్తూంటాడు. పథకం ప్రకారం అన్నట్లు ఈశ్వరుని అభివ్యక్తీకరణ విజ్ఞానశాస్త్ర వివరణకు అతీతంగా ఉంటుంది. ఈశ్వరుడు, మానవుడు గమనించటానికి వీలైన చిహ్నాలకు తావీయడు.

మంత్రాలు పఠించే వ్యక్తి, వారి సన్నిహితులు, ప్రియతమమైన వ్యక్తులు, యీ మంత్రపఠనం వల్ల ఆపదల నుండి రక్షణ పొందుతారు. పైన పేర్కొన్న పదిహేను మంత్రాలు సామాన్య మానవునికి అనుకూలమైన సంఖ్య. అయినప్పటికీ, ఎవరికైనా సమయం, అభిలాష ఉంటే, దేవతలను పూజించే విభిన్న కార్యక్రమాల్లోను లేక వివాహాలు, అపరకర్మలు మొదలైన వాటిని నిర్వహించేటప్పుడు అదనపు మంత్రాలను చదువవచ్చు.

## భజన - భగవంతుని యశస్సును గానం చేయటం

భజనలు, భగవంతుని యశస్సును గానం చేసే పాటలు; వీటిని మతపరమైన, సామాజిక కార్యక్రమాల్లో, బృందగానం చేయటం మంచిది.

भजतामीशं जपतामीशं समवेतं सर्व जनेषु रे
नाशित सर्व प्रभेदजनो ईशमनसि खलु स वसति रे ॥
भजतामीशं जपतामीशं समवेतं सर्व जनेषु रे
य विश्वसिति परमेश्वरं भयहीनः खलु स भवति रे ॥
भजतामीशं जपतामीशं समवेतं सर्व जनेषु रे
यः करोति स्वधर्म रक्षामीश मनसि खलु स वसति रे ॥
भजतामीशं जपतामीशं समवेतं सर्व जनेषु रे
यः पुजयति परमेश्वर-अमर लोकं खलु स गच्छति रे ॥

భజతామీశమ్ జపతామీశమ్ సమవేతమ్ సర్వ జనేషు రే ।
నాసిత సర్వ ప్రభేదజనో ఈశమనసి ఖలు స వసతి రే ॥
భజతామీశమ్ జపతామీశమ్ సమవేతమ్ సర్వజనేషురే ।
య విశ్వసితి పరమేశ్వరమ్ భయహీనః ఖలు స భవతి రే ॥
భజతామీశమ్ జపతామీశమ్ సమవేతమ్ సర్వ జనేషు రే ।
యః కరోతి స్వధర్మ రక్షామీశ మనసి ఖలు స వసతి రే ॥
భజతామీశమ్ జపతామీశమ్ సమవేతమ్ సర్వ జనేషు రే ।
యః పూజయతి పరమేశ్వర-అమర లోకమ్ ఖలు స గచ్ఛతి రే ॥

# స్వర్గము, నరకము

స్వర్గము, స్వర్గసుఖ సంబంధ సౌకార్యాలలో ఏడు స్థాయీ భేదాలున్నాయి. ఈశ్వరుడు, మానవుణ్ణి ధైర్యవంతంగా జీవించటానికి, ఆయనకు యిష్టమైన పనుల కొరకు కృషి చేసే ప్రత్యేకోద్దేశంతో పంపిస్తాడు.

ఆయన, తనను విశ్వసించే వారిని, తన ప్రజాబాహుళ్యానికి మేలు చేయాలని, తన ఆదేశాల పట్ల భయభక్తులు కలిగి ఉండాలని కోరుకొంటాడు. స్వర్గంలో దిగువస్థాయిల్లో ఉండే మానవుడు, యీ ప్రపంచంలో తన తప్పిదాలను అంగీకరించిన తర్వాత పునర్జన్మ పొందుతాడు. అతను, తాను వీడిన ప్రపంచంలో సత్కార్యాలు చేసేందుకు అవకాశం యివ్వవలసిందని ఈశ్వరుణ్ణి వేడుకొంటాడు.

ఈశ్వరుణ్ణుండి దూరమయ్యే ప్రజాబాహుళ్యాన్ని కాపాడుకొనే విషయంలో మహోన్నతమైన త్యాగం చేసేందుకు ధైర్యం చేసే ముముక్షువుకు, భగవంతుని ఉగ్రతకు భయపడే వ్యక్తికి, దైనందిన ప్రార్థన విషయంలో వినయంగా ఉండే వ్యక్తికి, నిత్యం ప్రాణాయామం చేసే వ్యక్తికి, ప్రతినెల భోజోత్సవం నిర్వహించటంగాని, లేక ఆ ఉత్సవంలో పాల్గొనే వ్యక్తికి, యీ ప్రపంచాన్ని మెరుగుపరచే విధంగా కష్టించి కృషిచేసే వ్యక్తికి, కష్టాల్లో ఉన్నవాళ్లను ఆదుకొని, దేవాలయానికి, పురోహితునికి సాయపడే వ్యక్తికి, దేశపు చట్టాన్ని గౌరవించే వ్యక్తికి, ఉన్నతస్థాయీ స్వర్గం ఉద్దేశింపబడింది.

ముముక్షువు స్వర్గానికి వెళతాడు. స్వర్గంలో ఈశ్వరుడు, ముముక్షువు కొరకు సముద్రతీరంలో ఒక నివాస స్థలాన్ని కేటాయిస్తాడు, వెనుక భాగంలో మంచుతో కప్పబడిన పర్వతాలుంటాయి. ముముక్షువుకు, అతనిని ప్రశంసించే స్నేహితులుంటారు; గౌరవం, ప్రాధాన్యం, ఆనందం, వాస్తవమైన విజ్ఞానం లభిస్తాయి.

ముముక్షువుకు తాను కోరుకొన్న, రుచికరమైన ఆహారం లభిస్తుంది; అత్యంత సంతృప్తికరమైన వైవాహిక జీవితం కొరకు ఆకర్షణీయమైన, ఆరోగ్యవంతమైన, ఉల్లాసవంతమైన జీవన భాగస్వామి (భగవద్గీతలోని 11వ శ్లోకం చూడండి) లభిస్తుంది; ప్రతిరోజు భావప్రాప్తి కలుగుతుంది. వైవాహిక భాగస్వామి, ప్రతిరోజు, ముముక్షువు సదామెచ్చుకొన్న మానవ నాయకుడు, నాయికల రూపాన్ని ధరించటం జరుగుతుంది.

అడిగిందే తడవుగా, అన్ని మంచి, వాంఛనీయమైన వస్తువులు అందుబాటులో ఉంటాయి. ముముక్షువు నిత్యం ఈశ్వరుని సాన్నిహిత్యంలో ఉంటాడు, స్వర్గంలో సర్వోన్నతమైన ఆనందాన్ని అనుభవిస్తాడు.

ముముక్షువులకు శత్రువు నరకానికి వెళతాడు; అలాంటి వ్యక్తిని మరిగే నూనెలో వేస్తారు; కుష్టురోగ పీడిత వైవాహిక భాగస్వామి లభించటం జరుగుతుంది. అలాంటి వ్యక్తి చేత జెముడు లాంటి ముళ్లను తినిపిస్తారు. ఆహారంగా పదమూడు రోజుల పాటు కుళ్లిన, ధర్గంధ పూరిత మాంసం లభిస్తుంది. అలాంటి వ్యక్తి ఎప్పుడూ దప్పికతో బాధపడుతూంటాడు, పూర్తిగా, విభిన్నమైన బాధాకరమైన జబ్బులు బాధపెడు తూంటాయి.

అలాంటి వ్యక్తికి, దుష్టులు, శిక్షింపబడిన పాపులు, దుర్గంధపూరిత, మృతకళేబరాలు స్నేహితులుగా ఉంటారు.

ఈశ్వరుని ఆగ్రహానికి భయపడని వారు, ఆయన ఆదేశాల పట్ల గౌరవం లేనివారు, విరుద్ధవిశ్వాసం గల వారిచే హిందువులు పరివృతులై ఉండటానికి తమను వినియోగించుకొనేందుకు అనుమతించేవారు, ఈశ్వరుడంటే గౌరవం లేని వారు నరకానికి వెళతారు.

ఈశ్వరుని పట్ల విశ్వాసం గల వారిని సామూహికంగా హత్య చేయటానికి బీజాలు వెదజల్లే పంచమాంగదళ సభ్యులు, వాళ్ల కార్యకలాపాలు, పొరపాట్లు, తప్పిదాల వల్ల భవిష్యత్‌లో ఈశ్వరుని విశ్వసించే వారిని హత్య చేయటానికి సహాయపడేవారు, నరకానికి వెళతారు.

ఇలాంటి పంచమాంగ దళ సభ్యులకు తీవ్రమైన శిక్ష విధించబడేలా కృషి చేయటానికి, అలాంటి వాళ్లు యీ ప్రపంచం నుండి త్వరగా నిష్క్రమించేలా చేయటానికి కృషి చేసే ఏ ముముక్షు హిందువైనా స్వర్గానికి వెళ్లటం జరుగుతుంది; అలాంటి వ్యక్తి పాపాలు ప్రక్షాళనం అవుతాయి.

## విగ్రహారాధన

"మనలో ప్రతి ఒక్కరమూ చక్రవర్తుల చక్రవర్తి, ఈశ్వరునికి వారసులమే"

హిందువులకు ఈశ్వరుడొక్కడే సర్వోన్నతమైన దేవుడు. ఈ సర్వోన్నతుని, ఆయన

నుండి యీ యావత్ విశ్వంలోని పేర్లు, రూపాలు ఉద్భవించిన రూపంగా వర్ణించటం జరుగుతుంది. అయనలోనే యీ ప్రపంచం అంతా మనుగడ కొనసాగిస్తూ ఉంది; అయనలోనే యీ ప్రపంచంగా అంతిమంగా ఐక్యమౌతుంది. ఆయన సర్వశక్తిమంతుడు, సర్వవ్యాపి అయినందువల్ల ఈశ్వరుడు (ఈశ్వరుని దేవత/దేవుడు/ఈశ్వరన్/కడవుళ్/ ఇరవాన్ అని కూడా అంటారు) తక్క ఏ యితర దేవుడు ఉండే ప్రశ్న ఉత్పన్నం కాదు. అయనకు తన విధుల నిర్వహణలో యితర భాగస్వాముల సహాయం అవసరం లేదు. వేదశ్లోకం ఆయనను గురించి దిగువ పేర్కొన్న విధంగా చెప్తుంది.

ईश्वर: परमैकस्वरूप: ॥

स नित्य:सर्वव्यापी विभुरनादिरनन्तश्च स निराकारो निरूपो वर्णनातीतो निष्कम्पश्च ।
क्वचित् शब्दरूपेण स आत्मानं प्रकाशयति स विधाता
कारणानां कारणं तथा सर्वशक्तिमान् तदिच्छापुरणाय कस्यापि सहायस्य प्रयोजनं न वर्तते
यती द्वितीय: कोऽपि नास्ति ॥

ఈశ్వరః పరమైక స్వరూపః ॥
స నిత్యః సర్వవ్యాపీ విభురనాదిరనంతశ్చ స నిరాకారో నిరూపో వర్ణనాతీతో నిష్కంపశ్చ।
క్వచిత్ శబ్దరూపేణ స ఆత్మానమ్ ప్రకాశయతి స విధాతా ।
కారణానామ్ కారణమ్ తథా సర్వశక్తిమాన్ తదిచ్ఛాపురణాయ కస్యాపి సహాయస్య ప్రయోజనమ్ న వర్తతే।
యతీ ద్వితీయః కోపి నాస్తి ॥

ఈశ్వరుడు ఒకే ఒక సర్వోన్నత వ్యక్తి. ఆయన పరిపూర్ణుడు, సర్వవ్యాపి, అనంతుడు; అది, అంతం లేని వాడు. ఆయనకు రూపం, రంగు లేవు, వర్ణనకతీతుడు. ఒక్కొక్కపుడు ఆయన శబ్ద రూపంలో అభివ్యక్త మౌతాడు. ఆయన సృష్టికర్త, కారణకారణుడు. ఆయన సర్వశక్తిమంతుడు; తన అభీష్ట సిద్ధికి ఆయనకు ఎవరి సాయం అవసరం లేదు. ఆయన తక్క మరెవరు శాశ్వతంగా మనుగడలో ఉండరు.

ఈ సర్వోన్నతమైన సత్యం ఈశ్వరుడు; ఆ సత్యాన్నే విష్ణువు అని కూడా అంటారు. విష్ణువును, బిష్ణువుతోను, బ్రహ్మను, బ్రమ్హతోను కలిపి వేయకూడదు. బిష్ణ, బ్రమ్హ, సనాతన ధర్మపు మొదటి ప్రవక్తలు. వీరి పేర్ల అక్షర క్రమంలోని సారూప్యం కొన్ని

సందర్భాల్లో అస్పష్టతను సృష్టిస్తుంది కాబట్టి వీరిని గురించి జాగ్రత్తగా వ్యవహరించాలి. 'విష్ణు' అన్న పదం 'విస్' అన్న ధాతువు నుండి రూపొందింది. అనగా వ్యాప్తి చెందటం, విష్ణువు సర్వవ్యాపి; ఈశ్వరునికి ఆది, అంతం లేదు.

ఈశ్వరునికి తల్లిదండ్రులతో అవసరం లేదు. ఆయనకు సర్వోన్నతుడనే పేరు తల్లిదండ్రులు పెట్టింది కాదు; మానవులే ఆయనకు ఆ పేరు పెట్టారు. విభిన్న మతస్థులు ఆయనను వేర్వేరు పేర్లతో పిలుస్తారు. హిందువులు ఆయనను ఈశ్వరుడు/విష్ణువు/ బ్రహ్మ/దేవుడు/ఈశ్వరన్/కడవుళ్/ఇరైవాన్ మొదలైన పేర్లతో పిలిచారు. ఈశ్వరుని ప్రతీక ॐ (ఓమ్)

వేదం ఈశ్వరుణ్ణి గురించి యీక్రింది విధంగా వివరిస్తోంది.

इश्वर: तस्य दूतरूपेण पृथिव्यां प्रेरयति देवान्
तस्माच्च मङ्लं मनुष्यत्वं प्रापोति ॥

ఈశ్వరః తస్య దూతరూపేణ పృథివ్యామ్ ప్రేరయతి దేవాన్ ।
తస్మాచ్చ మంగళమ్ మనుష్యత్వం ప్రాప్నోతి ॥

ఈశ్వరుడు, దేవతలను తన సందేశహరులుగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు పంపిస్తాడు; దానివల్ల మానవాళికి మేలు చేకూరుతుంది.

స్త్రీ, పురుషులు, సంపూర్ణమైన, సామరస్యపూరిత జీవన మార్గంలో పయనించటానికి వీలుగా ప్రపంచంలోని ప్రజలకు మార్గదర్శకత్వం వహించటానికి, ఈశ్వరుడు, తనలో ఒక భాగాన్ని దూతలుగా (దేవతలు) పంపిస్తాడని హిందువులు విశ్వసిస్తారు.

ఈ దూతలను, హిందువులు, ఈశ్వరుని ప్రతిరూపంగా పరిగణిస్తారు; వారిని దేవతలంటారు. వీరు అధిక ప్రేమాస్పదమైన, గౌరవనీయమైన హిందూనాయకానాయికలు. ఈ ప్రపంచంలో వారి లీలల తర్వాత (మర్త్యమానవులుగా ప్రాపంచిక జీవనం) వారు తిరిగి వెళ్లి, ఈశ్వరునిలో ఐక్యం చెందుతారని హిందువులు విశ్వసిస్తారు.

దేవతలు యీ ప్రపంచంలో ఉండకపోయినా మార్గదర్శకత్వం వహిస్తూ, సహాయకారులుగా ఉంటారని హిందువుల విశ్వాసం. హిందువులు యీ దూతల విగ్రహాలను రూపొందించి, వాటిని మాధ్యమంగా వినియోగించి, ఈశ్వరుని ప్రార్థిస్తారు. ఈ దూతలే విగ్రహాలుగా లేక దేవతలుగా ప్రసిద్ధి వహించారు.

విగ్రహం ఈశ్వరుడు కాదని హిందువులకు ఎరుకే. విగ్రహం ఈశ్వరుని పట్ల మనసును కేంద్రీకరించటానికి, మాధ్యమం మాత్రమే. ప్రతిమ పట్ల గౌరవం ప్రదర్శించటం, వాస్తవంగా సర్వశక్తిమంతుడైన భగవంతుని, పరిచితమైన ప్రతిమ ద్వారా ప్రార్థించటమే.

ఎవరైనా ప్రపంచంలో ఎక్కడ కనిపించినా, తన జాతీయ పతాకానికి వందనం చేస్తారు. ప్రతి ఒక్కరికి, జాతీయ పతాకం, రంగుల్లో ఉండే వస్త్రభాగం అనీ, అది దేశం కాదనీ తెలుసు. అయినప్పటికీ, తమ జాతీయ పతాకానికి అవమానం జరుగుతున్నదన్న భావన కలిగినప్పుడు, వ్యక్తులు, తమ జీవితాన్ని కూడా త్యాగం చేయటానికి సిద్ధమౌతారు. జాతీయ పతాకం పట్ల గౌరవ భావం, విగ్రహారాధన విషయంలో ఉదాహరణగా ఉపకరిస్తుంది.

ఎవరు విగ్రహం ముందు ప్రార్థన చేసినా, అది ఈశ్వరుని గురించి గాని, రాతితో చేసిన విగ్రహానికి మాత్రం కాదు. అందువల్లే అన్ని మంత్రాలకు ముందు ప్రార్థన ప్రారంభంలో 'ఓమ్' అని, అనగా ॐ ను ఉచ్చరిస్తారు; దీనికి సంస్కృతంలో "ఈశ్వరుడే సర్వోన్నతుడు" అని అర్థం.

హిందువులు అర్చనానంతరం విగ్రహాన్ని నీటిలో నిమజ్జనం చేస్తారు; యిది విగ్రహాన్ని తయారుచేసిన పదార్థం ముఖ్యం కాదని ఋజువు చేస్తుంది. ఈశ్వర భావనపై మనసు కేంద్రీకరించటానికి విగ్రహం ఉపయోగకారి అవుతుంది.

ఆయుధాలను ప్రయోగించటంలోను, విజ్ఞాన రంగంలోను మానవాతీతమైన విజయాలను కథకులు అత్యుక్తం చేసి, దేవతలను గురించి పౌరాణిక గాథలను సృష్టించారు. అత్యుత్సాహం గల కళాకారులు, శిల్పులు, వాళ్ల రూపకాత్మక, విశృంఖల ఊహలకు అనుగుణంగా వాటికి అసహజమైన రూపాన్ని కల్పించారు. దేవతలందరూ మానవులే; ఎవరూ సహజనియమాతీతులు కారు. దేవతలందరికీ ఒక శిరస్సు, రెండు హస్తాలుంటాయి.

హిందూమంత్రాలు దీనిని ఈక్రింది విధంగా వివరిస్తాయి.

त्रिमस्तकानां ज्ञानम् एकशिरे अवस्थितं
चतुर्बाहुतुल्यबलं द्विहस्ते रोपितम् ॥
भक्तेच्छापूरणाथ पुनः पुनः आविर्भूतम्
प्रणमामि त्वां हि ईश्वरप्रेरितदूतम् ॥

త్రిమస్తకానామ్ జ్ఞానమ్ ఏకశిరే అవస్థితమ్ ।
చతుర్బాహుతుల్యబలమ్ ద్విహస్తే రోపితమ్ ॥
భక్తేచ్ఛాపూరణార్థమ్ పునః పునః ఆవిర్భూతమ్ ।
ప్రణమామి త్వామ్ హి ఈశ్వరప్రేరిత దూతమ్ ॥

ఓ ఈశ్వరా! కాలానుగుణంగా నీవు మానవ రూపంలో దూతలను పంపించావు. ఈ దూతలు చాలా వివేకవంతులు; వారి ఒక శిరస్సులో మూడు శిరస్సుల సామర్థ్యాలున్నాయి. వారి రెండు హస్తాలు, నాలుగు హస్తాల పనిని నిర్వహించే సామర్థ్యం కలవి. మేము యీ ఈశ్వర దూతలకు నమస్కరిస్తున్నాము.

గత 20,000 సంవత్సరాల కాలంలో హిందువులకు చాలా మంది దూతలను/ప్రవక్తలను ప్రసాదించటం జరిగింది; వీరందరిని ఆదిదేవతల (బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుడు) అవతారాలుగా పరిగణించటం జరిగింది. ఉదాహరణకు సుమారు 5000 సంవత్సరాల క్రితం రాముడు జన్మించాడు; అలాగే సుమారు 3500 సంవత్సరాల క్రితం కృష్ణుడు జన్మించాడు. ఈ యిరువురూ విష్ణువు అవతారాలుగా పరిగణింపబడి, శ్రద్ధాంజలిని, భక్తి, గౌరవాలను అందుకోవటం జరుగుతోంది.

హిందువు ఈశ్వరుణ్ణి ప్రేమిస్తాడు; ఎల్లప్పుడూ ఈశ్వరునికి సన్నిహితంగా ఉండాలని కోరుకొంటాడు. అందువల్ల వేదాలు, భగవద్గీత పఠించని సామాన్య హిందువులు విగ్రహాలను ఆరాధిస్తారు. వేదాలను గురించి, భగవద్గీతను గురించి పరిజ్ఞానం ఉన్న హిందువులకు ఈశ్వరుడొక్కడే అన్న విషయం తెలుసు. మానవుడు అర్పించగల అన్నింటికీ ఆయన అర్హుడు. విగ్రహాలు ఆయన ప్రతిరూపాలే. ఈశ్వరుని ప్రార్థించటమే ఉచితం.

హిందూమతం వ్యాప్తి చెందే సమయంలో అన్ని తెగల పట్ల సహనం ప్రదర్శించి, వారిని, ప్రపంచంలోని యితర ప్రాంతాల ప్రజలను విలీనం చేసుకొని, వాళ్ల జీవన విధానం, వాళ్ల నాయకులు, విగ్రహాల పట్ల గౌరవాన్ని ప్రదర్శించింది. దీని ఫలితంగా చాలా విగ్రహాలు, హిందూ విగ్రహాలుగా పరిగణించబడ్డాయి. ఈ విగ్రహాలు ఒక విభాగపు హిందువులచే పూజింపబడితే, మరో విభాగం వారికి వీటి ఉనికే తెలియకపోవచ్చు; వాళ్లు యీ విగ్రహాలను ఆమోదించక పోవటమూ జరుగుతుంది.దేవుని పేరు గూడా, ప్రాంతీయ భాషాభేదానికి అనుగుణంగా మారుతుంది.

ఉత్తర భారతదేశంలో భగవంతుని ఈశ్వరునిగా పూజిస్తే, దక్షిణ రాష్ట్రాల్లో భగవంతుని మూర్తి/విగ్రహం, ఈశ్వరుడు (భగవంతుడు) వేంకటేశ్వరస్వామి/బాలాజీ/విష్ణువు/మురుగన్/షణ్ముఖ/కుమారస్వామి (కార్తికేయుడు)గా, ఆయా ప్రాంతాలకు అనుగుణంగా పూజించటం జరుగుతుంది.

అయినప్పటికీ హిందువులందరు సర్వవ్యాపి, సర్వశక్తిమంతుడు అయిన సర్వోన్నత వ్యక్తి (ఈశ్వరుడు/దేవతే/దేవుడు/దేవతై/కడవుళ్/ఇరైవాన్) కారణకారణుడి అద్వితీయతను విశ్వసిస్తారు కాబట్టి ఐక్యంగా ఉన్నారు.

భగవద్గీతలోని ఏడవ అధ్యాయంలోని యిరవైయవ శ్లోకం, ఈశ్వరుని ప్రార్థించటం వల్లనే మానవునికి ఫలితం లభిస్తుందని, విచక్షణాజ్ఞానం కోల్పోయి, ప్రకృతి స్వభావాన్ని గురించి అజ్ఞాన పూరితమైన వారు దేవతలను, అనగా దేవతల విగ్రహాలను పూజిస్తారని చెప్తుంది.

कामैस्तैस्तैर्हतज्ञाना: प्रपद्यन्तेऽन्यदेवता: ।
तं तं नियममास्थाय प्रकृत्या नियता: स्वया ॥

కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యన్తేన్యదేవతాః ।
తమ్ తమ్ నియమమాస్థాయ ప్రకృత్య నియతాః స్వయా ॥

విభిన్నమైన కోరికలచే విజ్ఞానం హరింపబడినవారు, తమ స్వీయస్వభావ ప్రేరేపితులై ఈశ్వరునితో పాటు యితర దేవతలను, ఆయా దేవతలపరమైన నియమాలను వర్తింపజేస్తూ, అర్చిస్తారు.

# కులవ్యవస్థ

కులవ్యవస్థ, మధ్య ఆసియా ప్రాంత ఆక్రమణదారులు, హిందువులను విభజించి, పాలించటానికి ప్రవేశపెట్టిన సామాజిక దోపిడీ; నైతికపరంగా భ్రష్టమైన విధానం. ఈ ఆక్రమణదారులు భారతదేశంలోకి ప్రవేశించక పూర్వం విశాల ప్రాతిపదికన నాలుగుశ్రేణుల శ్రమ విభజన ఉండేది. ఋగ్వేద కాల ప్రారంభంలో ఒకే కుటుంబంలోని సభ్యులు వేర్వేరు వృత్తులను అవలంబించేవారు. విద్యావ్యాసంగాన్ని ఎంచుకొన్న వారిని బ్రాహ్మణులని, యుద్ధకళల్లో ప్రావీణ్యం సాధించాలని ఎంచుకొన్న వారిని క్షత్రియులని, అధికంగా ఆస్తి కలిగి వివేకవంతులైన వారు లేక వ్యాపారం నిర్వహించే వారిని వైశ్యులని, చేతిపనుల వారిని, నైపుణ్యం గల చేతివృత్తుల వారిని శూద్రులు అనేవారు. ప్రతివారు వాళ్లకు యిష్టమున్న, ప్రత్యేక నైపుణ్యం ఉన్న వృత్తులను అవలంబించే వారు.

క్రీ.పూ.4500 నుండి 3500 ప్రాంతంలో మధ్య ఆసియా ప్రాంతం నుండి దేశద్రిమ్మరులైన అశ్వారూఢ యోధ సమూహాలు భారతదేశంపై దండయాత్రలు చేశాయి. ఈ నూతన పాలకులు, వృత్తిపరమైన ఆర్థిక వర్గీకరణను బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అన్న ప్రధాన కులాలుగా మార్చివేశారు.

విద్యనార్జించని వారు, ఎలాంటి ప్రత్యేక నైపుణ్యం లేనివారి పట్ల నూతన పాలకులు ఎలాంటి ఆసక్తి ప్రదర్శించకుండా వాళ్ల మానాన వాళ్ళను వదలివేశారు. నేడు వాళ్లను దళితులు అంటున్నారు.

కులవ్యవస్థ ఒక సాంఘిక విధానం; ఆ విధానంలో నైపుణ్యం, విజ్ఞానం, తల్లిదండ్రుల నుండి సంతానానికి సంక్రమించేవి. ఆ కాలంలో సాంకేతిక శిక్షణగాని, పాఠశాలలు గాని లేవు; కాగితమూ లేక లిఖితపూర్వక గ్రంథాలు లేవు; నైపుణ్యం, విజ్ఞానం సముపార్జించటానికి ఎలాంటి మార్గాలు లేవు. నైపుణ్యతల పరమైన శిక్షణ, విజ్ఞానం, ఒక తరం నుండి మరో తరానికి సంక్రమించేవి. హిందువులలో ఒక కులం నుండి మరొక కులానికి మారటం అమలులో ఉండేది; యిది సామాన్యంగా కూడా ఉండేది.

రక్తపిపాసులైన ఆక్రమణదారులు శాంతికాముక దేశాన్ని వశపరచుకొన్నారు కాని యీ దేశవాసుల నైతిక బలం, విశ్వాసాలపరమైన ధైర్యాన్ని సంతరించుకోలేకపోయారు.

ఆక్రమణదారులు, నూతన పాలకులయ్యారు. వాళ్లు యీ కులవ్యవస్థను

దుర్వినియోగం చేసి, ఆర్థిక పరమైన శ్రమ విభజనను కుహనా మత విషయంగా రూపొందించి, యీ వ్యవస్థను విడివిడి భాగాలుగా, మతపరమైన ఆమోదం ఉన్నట్లు పాలించ ప్రయత్నించారు. ప్రపంచంలో ప్రతి ప్రదేశంలో దీర్ఘకాలం కొనసాగింపబడిన సామాజిక తప్పిదానికి, చట్టానికి ఉండే శక్తిని సంతరించుకొంటుందన్న విషయం యీ సందర్భంగా గమనించవలసిన విషయం. చాలా కఠినమైన నియమాలున్న కుల వ్యవస్థ, హిందూ సమాజపు తీవ్రమైన తప్పిదం; దీనిని కపట రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కొరకు వినియోగించుకొని, విభజించి పాలించటానికి ఉపయోగించుకొన్నారు. ఈ కుల వ్యవస్థ వలన ప్రయోజనం పొందినవారు, దానిని సమర్థించారు.

సనాతన ధర్మతత్త్వం హిందువులకు మహత్తరమైన నైతిక బలాన్నిచ్చింది; ఆక్రమణదారులు యీ విశ్వాసానికి చెందిన ప్రజలను మతాంతీకరణ చేయటం కష్టం అని గ్రహించారు.

దాదాపుగా అన్ని సమయాల్లోను హిందువులను విభజించి, వాళ్లను బలహీన పరచటానికి యీ నూతన పాలకులకు కపటుల (మిథ్యాచారులు) నుండి సహాయం లభించింది. ఈ కపటులు (మిథ్యాచారులు) పంచమాంగదళ సభ్యులు; వీరు ముముక్షువులైన హిందువులుగా, మానవతావాదులుగా నటించేవారు, కాని వాళ్లు వాస్తవంగా తమ స్వార్థప్రయోజనాలు అనగా అహం, లాలసను నెరవేర్చుకొనేందుకు, అధికారంలో ఉన్నవారిని సంతుష్టి పరచేందుకు సమాజాన్ని ధ్వంసం చేశారు. చాలామార్లు వీళ్లు ప్రజలను తప్పుద్రోవ పట్టించి, విదేశీ విజేతలు దేశంలోకి ప్రవేశించి, హిందువులను దోచుకోవటానికి మార్గం సుగమం చేశారు.

ప్రజలు అధికంగా నిరక్షరాస్యులు, అజ్ఞానులు; సరియైన సమాచారం అందుబాటులో లేకుండా ఉండేవారు; దయనీయమైన పేదరికంతో ఉండేవారు. కాలం గడచిన కొలదీ నూతన పాలకుల ఆస్థానాల్లో యీ స్వార్థ ప్రయోజనదారుల సంఖ్య పెరిగి, స్వల్ప స్థాయిలో ఉన్న వనరులను కబళించే పోటీలో ప్రతి వర్గమూ 'అంతరంగిక వర్గం', 'బాహ్యవర్గం' మనస్తత్వాన్ని పెంపొందించుకొంది.

కొన్ని వేల సంవత్సరాల పాటు కొనసాగిన యీ ఆర్థిక విభజన కుల వ్యవస్థను సామాజిక రుగ్మతగా మార్చివేసింది. ఈ దోపిడీని కొనసాగించటానికి, కపటులు యీ వ్యవస్థకు

మతం రంగును పులిమారు.

భగవద్గీత కులవ్యవస్థకు వ్యతిరేకం. భగవద్గీత కులం, వృత్తిపరమైన లక్షణాలను అనుసరించి, ప్రజలు ఏర్పరచుకొన్న శ్రమ విభజన అని స్పష్టంగా వివరించింది. ఈశ్వరునికి (అనగా మతానికి) యీ విషయంలో ప్రమేయం లేదు. దిగువన పేర్కొన్న భగవద్గీతలోని రెండు శ్లోకాలు ఆసక్తిదాయకమైనవి.

ब्राह्मणक्षत्रियविशां शुद्राणां च परंतप ।
कर्माणि प्रविभक्तानि स्वभावप्रभवैर्गुणैः ।

బ్రాహ్మణక్షత్రియవిశామ్ శూద్రాణామ్ చ పరంతప ।
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః ॥

బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులుగా వర్గీకరించటం వ్యక్తుల వృత్తిపరమైన అభివ్యక్తీకరణ పరంగా జరగాలి.

चातुर्वर्ण्यं मया सृष्टं गुणकर्मविभागशः ।
तस्य कर्तारमपि मां विद्ध्यकर्तारमव्ययम् ।

చాతుర్వర్ణ్యమ్ మయా సృష్టమ్ గుణకర్మవిభాగశః ।
తస్య కర్తారమపి మామ్ విద్ధ్యకర్తారమవ్యయమ్ ॥

సమాజంలో నాలుగు వర్ణాలు ప్రధానంగా ఉన్నాయి; అవి ముఖ్య లక్షణాలు, తదనుగుణమైన విధుల నిర్వహణాపరమైన ప్రమేయాన్ని అనుసరించి ఉన్నాయి. అవి మనలాంటి మానవులచే ఏర్పరచబడినవి. ఈ విషయంలో ఈశ్వరుని ప్రమేయం లేదు.

ఆర్థిక, రాజకీయపరమైన వికృతచర్యలు మతాన్ని దుర్గంధపూరితమైన మురికి గుంటగా మార్చివేశాయి. హిందువులు అనైక్యం పాలయ్యారు. సనాతన ధర్మం, అనగా హిందూమతం ఎప్పుడూ కులవ్యవస్థను నిర్దేశింపలేదు. కాని దాన్ని అనుసరించేవారు, అజ్ఞానం వల్ల, బలవంతం వల్ల సహించారు.

ఎవరైనా కులవ్యవస్థను నిరసించి, హిందువుల ఐక్యత కొరకు కృషిచేస్తే వాళ్లకు స్వర్గంలో శాశ్వత స్థానం లభిస్తుందని, వాళ్ల పూర్వులకు గూడా స్వర్గ ప్రాప్తికి సహాయకులౌతారని ఈశ్వరుడు ఆదేశించాడని చెప్పబడింది.

కులవ్యవస్థ రాజకీయ, ఆర్థికపరమైన దోపిడీ అని మతపరమైన విషయం కాదని

ఋజువు చేయటానికి బెంగాల్‌ను పరిశీలిస్తే యీ విషయం స్పష్టమౌతుంది. క్రీ.శ.1200 సంవత్సరంలో భారతదేశంలోని బెంగాల్‌లో, బల్లాల్‌సేన్ అనే శక్తివంతుడైన రాజుండేవాడు. అతని పాలనలో నాథ్ బ్రాహ్మణులు (రుద్రజ బ్రాహ్మణులు అని కూడా అంటారు) అధికంగా గౌరవింపబడే బ్రాహ్మణులుగా పరిగణింపబడేవారు. వాళ్లు రాజపురోహితులుగా వ్యవహరించేవారు. పీతాంబర్‌నాథ్, బల్లాల్‌సేనునికి రాజపురోహితుడు. రాజుగారి తండ్రి మరణించినప్పుడు, రాజు, పీతాంబర్‌నాథ్‌ను పిండదానాన్ని (వ్యక్తి మరణసంబంధమైన సంస్కారాల్లో యివ్వబడే ఒక వస్తువు) రాజుగారి కానుకగా స్వీకరించమని కోరాడు. అందుకు పీతాంబర్‌నాథ్, రాజుగారి నుండి అంత్యక్రియలకు సంబంధించిన ఏ కానుకను స్వీకరించనని తిరస్కరించాడు. రాజుగారు యీ తిరస్కారాన్ని అవమానంగా పరిగణించి, అహంభావంతో కూడిన ఆగ్రహంతో శ్రీ పీతాంబర్‌నాథ్ యజ్ఞోపవీతాన్ని లాగివేసి (యజ్ఞోపవీతం బ్రాహ్మణ కులానికి గుర్తు) తదాదిగా రుద్రజ/నాథ్ బ్రహ్మణులుగా చెప్పబడేవారు (అనగా ఉన్నత కులస్తులు), శూద్రులుగా పరిగణింపబడాలని, (అనగా తక్కువ కులం) రాజాజ్ఞను జారీ చేశాడు.

బల్లాల్‌సేన్ కాలం నుండి, నాథ్/రుద్రజ తెగ వ్యక్తులు బెంగాల్‌లో శూద్రులుగా పరిగణింపబడ్డారు, కాని బెంగాల్ వెలుపల యిదే నాథ్‌లు అధికంగా గౌరవింపబడే బ్రాహ్మణ పురోహితులు. కులవ్యవస్థ హిందూ మతానికి సంబంధించిన విషయం కాదు, జిత్తులమారి రాజకీయ నాయకులు హిందూ సమాజాన్ని రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకొన్న దాని ఫలితం అని ఋజువు చేయటానికి యిదొక ఉదాహరణ.

పురాణాల్లో, నాథ్ బ్రాహ్మణులు (రుద్రజ బ్రాహ్మణులు) ఈశ్వర భగవానుని (రుద్రభగవానుడని కూడా అంటారు) సంతతివారని చెప్పబడింది. నేపాల్‌లో (ఒకే ఒక హిందూరాజ్యం) నేటికీ రాజపురోహితుడు నాథ్ బ్రాహ్మణుడే. కోల్‌కతలో (భారతదేశం) ప్రసిద్ధ కాళీ దేవాయలపు మొదటి పూజారి శ్రీ చౌరింఘీనాథ్. కోల్‌కతలోని ప్రధాన మార్గం ఆయన స్మృత్యర్థం చౌరింఘీ మార్గంగా నామకరణం చేయబడింది.

మహాభారతంలోని ఆరణ్యపర్వంలో, అనగా పాండవుల అరణ్యవాసంలో జరిగిన సంఘటనల్లో యుధిష్ఠిరుని నలుగురు సోదరులు యక్షుని వల్ల స్పృహ కోల్పోయారు. ఆ నలుగురు సోదరులు యక్షుని అనుమతి లేకుండా అతని సరస్సులోని జలాలను త్రాగారు. వారి అగ్రజుడు, యధిష్ఠిరుడు, ఆ నలుగురిని వెదకుతూ వెళ్లగా, యక్షుడు, తన పండ్రెండు ప్రశ్నలకు సరియైన సమాధానాలిస్తే, అతని నలుగురు సోదరులను పునర్జీవితులను చేస్తానని అన్నాడు.

యక్షుడు, యుధిష్ఠిరుని అడిగిన తొమ్మిదవ ప్రశ్న యీ దిగువ పేర్కొన్న విధంగా ఉంది.

राजन् कुलेन वृत्तेन स्वाध्यायेन श्रुतेन वा ।
ब्राह्मण्यं केन भवति प्रब्रूह्येतत् सुनिश्चितम् ॥

(वनपर्व ३१३ अध्याय, श्लोक १०७)

రాజన్ కులేన వృత్తేన స్వాధ్యాయేన శ్రుతేన వా ।
బ్రాహ్మణ్యమ్ కేన భవతి ప్రబ్రూహ్యేతత్ సునిశ్చితమ్ ॥

"ఎవరైనా బ్రాహ్మణుడిగా ఎలా రూపొందుతాడు? - జన్మవల్లనా, అధ్యయనం వల్లనా లేక విజ్ఞానం వల్లనా?

(అరణ్యపర్వం 313 అధ్యాయం, శ్లోకం 107)

దానికి యుధిష్ఠరుడు క్రింది విధంగా సమాధానం యిచ్చాడు.

शृणु यक्ष कुलं तात न स्वाध्यायो न च श्रुतम् ।
कारणं हि द्विजंत्वे च वृत्तमेव न संशय: ॥

(वनपर्व ३१३ अध्याय, श्लोक १०८)

శ్రుణు యక్ష కులమ్ తాత్ న స్వాధ్యాయో న చ శ్రుతమ్ ।
కారణమ్ హి ద్విజంత్వే చ వృత్తమేవ న సంశయః ॥

(అరణ్య పర్వం 313 అధ్యాయం, శ్లోకం 108)

"జన్మ వలన కాదు, అధ్యయనం వల్ల కాదు, జ్ఞానం వల్ల కాదు, వ్యక్తిత్వం మాత్రమే ఏ వ్యక్తినైనా బ్రాహ్మణుడిగా రూపొందిస్తుంది."

మానవుడు ఒక ప్రత్యేక కులానికి చెందటం జన్మవల్ల కాక ఎంపిక చేసుకోవటం వల్ల అని ఋజువు చేయటానికి మహాభారతంలోని యీ ఉదంతం ఉదాహరణ.

భారతీయ కులవ్యవస్థ, ఆర్థికపరమైన విషయాల నిర్వహణ వల్ల (ఉద్యోగాల పంపిణీ) రాజకీయ స్వార్థప్రయోజనాల వల్ల అవిర్భవించింది.

భారతదేశంలో గుప్తుల కాలంలో బ్రాహ్మణులు, క్షత్రియులు, సామాన్య విషయం లాగా చేతివృత్తుల వారి వ్యాపారాన్ని చేపట్టేవారు. మయూర శర్మ అనే బ్రాహ్మణుడు యోధవృత్తిని స్వీకరించి కదంబ రాజ్యాన్ని స్థాపించాడు. మాత్రివిష్ణు పేరుగల మరో

బ్రాహ్మణుడు క్షత్రియ వృత్తిని స్వీకరించి, గుప్తుల రాజ్యంలో ఒక రాష్ట్ర పాలకుడయ్యాడు. ప్రదోషశర్మ, శూద్ర కులస్తుడు, అయినా క్షత్రియునిగా పనిచేసి ఒక రాష్ట్రానికి పాలకుడయ్యాడు.

గుప్తుల కాలంలో చాలామంది బ్రాహ్మణులు అడవుల్లో వేటాడే లాభదాయక వృత్తిని చేపట్టారు. శూద్ర నేపథ్యం ఉన్న చాలా మంది వ్యక్తులు మాందసోర్‌లోని సూర్యదేవాలయాన్ని నిర్మించారు. హిందూ సమాజంలో కులం అన్నది శ్రమ విభజన మాత్రమే అని ఋజువు చేయటానికి యివి కొన్ని ఉదాహరణలు. వేదకాలంలో శూద్రుల విషయంలో గాని, మరెవరైనాగాని, దళితుడుగాని, అంతటరానివాడనే భావనాపరంగా అస్పృశ్యతా భావన ఉండేది కాదు. ఏ వ్యక్తినైనా నిరసించటం, స్త్రీ అయినా, పురుషుడు అయినా సమాజానికి అంగీకార యోగ్యంగాని లేక ఉపయోగకరంగాని కార్యకలాపాన్ని చేపట్టడం వల్లనే జరిగేది. అయినప్పటికీ, సమాజపరంగా ఎలాంటి నిందాపూర్వక స్థితినైనా ప్రాయశ్చిత్తం ద్వారాను, లేక వ్యక్తి తన ప్రవర్తనను మార్చుకోవటం ద్వారా మెరుగుపరచుకొనే పరిస్థితి ఉండేది.

పురాతన కాలంలో అధ్యయన ప్రక్రియ దీర్ఘంగా ఉండి, అరణ్య వాతావరణ పరిస్థితుల్లో కొన్ని దశాబ్దాల పాటు కొనసాగేది. గురుశిష్యుల మధ్య జ్ఞాన మార్పిడి ప్రక్రియ ఉండేది. లిఖిత ప్రతులు అరుదు కావటం వల్ల అధ్యయనం సాధారణంగా మౌఖికంగా ఉండేది. సహజమైన, నిరంతర పరిచయం ద్వారా సంతానానికి కుటుంబం నిర్వహించే పనులను గురించి పరిజ్ఞానం ఉండటం వల్ల వాళ్లని తల్లిదండ్రులు స్వతస్సిద్ధంగానే సంప్రదాయిక వృత్తుల్లోకి ప్రవేశపెట్టడం జరిగేది. కాలం గడిచిన మీదట, సమాజం అలాంటి ఫలితాన్ని ఆశించకపోయినప్పటికీ యీ విధంగా వృత్తులను ఎంపిక చేసుకొనే విధానంలో మార్పు సంభవించి, అంతటా వృత్తి ప్రాతిపదిక గల కుటుంబాల సంప్రదాయం ప్రారంభమైంది.

హిందూసమాజం సరళంగా ఉండేది; ప్రజలకు, వాళ్లు నిర్వహించే పనులను ఎంపిక చేసుకోవటంలో స్వేచ్ఛ ఉండేది. (ఉదాహరణ: సత్యకాముడు జన్మతః శూద్రుడు, కాని వేదాధ్యయనంతో అత్యంత గౌరవనీయ బ్రాహ్మణుడయ్యాడు. వేదకాలంలో ఎవరైనా పురోహితుడు కావటానికి అవకాశం ఉండేవి. బ్రాహ్మణ స్థానానికి రక్షణ కల్పించవలసిన పరిస్థితే ఉత్పన్నం అయ్యేది కాదు. ఆ విషయాన్ని గురించి వేద శ్లోకం దిగువన పేర్కొన్న విధంగా చెప్తుంది.

पवित्रात्मा संयतेन्द्रिय: पेशलां मधु जीऔवा च
तं गुरुं श्रद्धया श्रृणु उपहार च प्रयच्छतु ॥

పవిత్రాత్మా సంయతేంద్రియః పేశలామ్ మధు జిహ్వాచ ।
తమ్ గురుమ్ శ్రద్ధయా శ్రుణు ఉపహార చ ప్రయచ్ఛతు ॥

స్వచ్ఛమైన మనసు, కోర్కెలపై నియంత్రణ కలిగి, శ్లోకాలను మధురంగా పఠించగల ఏ వ్యక్తి అయినా పురోహితుడు (గురువు)గా ప్రార్థనను నిర్వహించవచ్చు; అతనికి దాతలు విరివిగా దానం చేయవచ్చు.

ఒకే కులంలో ఉన్నవారు వివాహం చేసుకొంటే, దానివల్ల ఎలాంటి అనిశ్చితిని ఎదుర్కొనకుండా, ఎలాంటి అదనపు శిక్షణా కాలం లేకుండా కుటుంబసంబంధ వృత్తిలో త్వరగా నిమగ్నమైపోవటానికి సాధ్యం అవుతుంది కాబట్టి, వృత్తిపరంగా అది ప్రయోజనకరమూ, సౌకర్యవంతంగాను ఉంటుందని భావించటం జరిగింది. అంతేకాక ఇలాంటి వివాహంలో వధువు, వరుడు, ఎలాంటి అనూహ్యమైన అపరిచితమైన, నిరాదరపూర్వక, అవాంఛిత వైవాహిక సామాజిక పరిస్థితులను ఎదుర్కొనవలసిన అవసరం ఉండదు.

చాలా విభిన్నమైన నేపథ్యం ఉన్న వ్యక్తుల మధ్య కూడా వివాహాలు అనుమతించబడ్డాయి; అలాంటివి తరచూ జరిగాయి. (మహాభారతంలో శూద్రుడైన మత్స్యకారుని కుమార్తె సత్యవతి, క్షత్రియుడు, రాజు అయిన శంతనుణ్ణి వివాహమాడటం మనం గమనించవచ్చు; వారి వివాహానికి సమాజం ఎలాంటి అవరోధాలు కల్పించలేదు.) ఈ కుల వ్యవస్థ ప్రాథమికంగా నిర్హేతుకమైన సాంఘికాచారం; యిది కాలం గడిచిన కొద్దీ పాలకుల ఆదేశాల మేరకు, సౌకర్యం గాను ఉండటం వల్ల ఆవిర్భవించింది. దానివల్ల ప్రజలు తమ కుటుంబ వృత్తులకే పరిమితమైపోయి, ఒకే రకమైన కుటుంబాలలోని వ్యక్తులను, అనగా ఒకే వృత్తుల కుటుంబాల వారిని వివాహమాడారు. అయినప్పటికీ, ఒక కులంలో పుట్టడం వల్ల పేదరికం లేక భౌతికమైన దోపిడీ సంభవిస్తే అది విచారకరమైన విషయం. అలాంటిది హిందూ మతానికి ఆమోదయోగ్యం కాదు. ప్రతి ఒక్కరూ బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలి. ఈ విషయంలో సామవేదం ఉపయుక్తంగా ఉంటుంది. ఈశ్వరుడు దోపిడీని మెచ్చడు; తన అనుచరులు, ప్రతి ఒక్కరినీ సమానంగా ఆదరించాలని, బాధల్లో ఉన్న వారికి ఊరట కల్పించాలని ఈశ్వరుడు అభిలషిస్తాడు.

यो ददाति बुभूक्षितेभ्य: पीडितानां सहायक:

दु:खार्ताणां समाश्लिष्यति तमेव ईश: प्रसीदति ॥

యో దదాతి బుభూక్షతేభ్యః పీడితానామ్ సహాయకః ।
దుఃఖార్తాణామ్ సమాశ్లిష్యతి తమేవ ఈశః ప్రసీదతి ॥

నీవు ఒక మానవుని హృదయానికి ఆనందం చేకూరిస్తే, ఆకలిగొన్న వారికి ఆహారం పెడితే, బాధలలో ఉన్న వారికి సహాయం చేస్తే, విచారగ్రస్తుల విచారాన్ని తగ్గిస్తే, బాధితులకు జరిగిన అన్యాయాన్ని తొలగిస్తే ఈశ్వరుడు సంతోషిస్తాడు.

వేలకొలది సంవత్సరాలు విదేశీపాలకుల అధీనంలో బానిసత్వాన్ని అనుభవించిన తర్వాత భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం లభించింది; చెడు సామాజిక విభజనను, అనగా కుల వ్యవస్థను నిర్మూలించటానికి స్వేచ్ఛ లభించింది. కొన్ని తరాల తరబడి కులం కారణంగా నష్టపోయిన వారికి న్యాయం జరిగేందుకు భారతదేశం ఉద్యోగ నియామకాల్లో రక్షణ కల్పించే విధంగాను, విద్యాసంస్థల్లో ప్రవేశించే విషయంలోను కొన్ని రక్షణపరమైన నిబంధనలను రూపొందించింది.

కుల వ్యవస్థను పాటించడం భారతదేశంలో శిక్షార్హమైన నేరం. ఆధునిక విద్యావంతులైన హిందువులు కులవ్యవస్థకు అనుకూలురు కారు; దాన్ని దృఢంగా నిరసిస్తున్నారు.

# మను స్మృతి

సుమారు క్రీ.పూ.3500 సంవత్సర కాలంలో భారతదేశ వాయవ్య సరిహద్దు నుండి ఆక్రమణదారుల సమూహాలు భారతదేశంలోకి ప్రవేశించి, కొన్ని ప్రాంతాలను జయించాయి. అలా జయించిన వారు ఆ ప్రాంతవాసుల లౌకిక జీవనంపై ఆధిపత్యం సాధించటంతో పాటు సాంస్కృతిక జీవనంపై ఆధిపత్యాన్ని సాధించటానికి ప్రయత్నించారు. వాళ్లు భారతీయ మతజీవనంలో, వాళ్ల కర్మకాండలతో కూడిన మతాన్ని చొప్పించటానికి ప్రయత్నించారు. వాళ్లు అధికస్థాయిలో వేదాలను కూడా ప్రభావితం చేయటానికి ప్రయత్నించారు. మతపరమైన విషయాల్లోను, వ్యక్తుల మధ్య సంబంధాలు, సామాజిక ప్రవర్తన విషయాల్లోను వేదాలు మార్గదర్శకాలు; అవి ఏకేశ్వరోపాసనా ప్రధానాలు. అలాంటి వేదవిహిత మతం, ఇరానీయుల సూర్య, యింద్రారాధనను, బలులకు సంబంధించిన కర్మకాండలతో సమ్మేళనం అయ్యేలా ఒత్తిడికి గురైంది. చాలామంది ఋషులు దక్షిణ భారతదేశానికి, హిమాలయాల్లోని గుహల్లోకి పారిపోయారు. ఇరానియన్లు, ఆసియా మైనర్ పాలకులు సమాజాన్ని విభజించి, తమకు అనుకూలంగా బలహీనంగా మార్చి, తమ రాచరిక వ్యవస్థకు లోబడి, ఉపయోగకరంగా ఉండేలా మార్చాలని ప్రయత్నించారు. తరువాత క్రీ.పూ.2500 ప్రాంతంలో మనువు బలమైన, సామాజికోద్యోగవితరణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, దానికి మనుస్మృతి అని పేరుపెట్టాడు. మనువు సూక్ష్మ బుద్ధి గల మేధావి; ఆయన వైదికయుగపు మలిదశలో జీవించాడు. వేదం, సనాతన ధర్మపు వాస్తవమతం (అనగా హిందూమతం) మనుస్మృతి విదేశీ అధికారాన్ని సమర్థించేందుకు ఉద్దేశింపబడింది. మనువుచే సృష్టించబడిన సామాజిక విభజన రూపంలో తమపై ప్రయోగింపబడిన కుట్రను అర్థం చేసుకోవటం మంచిది. అయినప్పటికీ, మనువు చేసిన గణితశాస్త్ర కృషి అమోఘమైంది. విజ్ఞానశాస్త్రపరంగా ఉపయోగ కరమైంది.

మనువు ధర్మశాస్త్రాన్ని గురించి, సంస్కృతంలో రచించిన పురాతన సిద్ధాంత గ్రంథకర్త. మనువు అన్న పేరుకు అర్థం 'మానవుడు'. జర్మన్ భాషలో యిలాంటి పదానికి, దీనికి చాలా సారూప్యం ఉంది. మనువును జర్మన్‌లు ఉపయోగించే 'మానస్'తో కూడా పోల్చారు. హీబ్రూ పదం, 'ఆడమ్' (యీ పదానికి కూడా మానవుడనే అర్థం) లాగే, మనువు సమాంతర, స్వతంత్ర పరిణామం అన్న విషయం చర్చనీయాంశంగా పరిగణింపబడే అవకాశం ఉన్నప్పటికీ

'మను' అన్న పదం, పురాతన యిండో-యూరోపియన్ సంప్రదాయాన్ని ప్రతిబింబించ వచ్చు. వేదకాలానంతరపు ముఖ్య మతగ్రంథం, 'శతపథ బ్రాహ్మణం'లో ఒక మత్స్యం, దానికి మనువు చేసిన మేలుని పురస్కరించుకొని, ఒక పెనుప్రళయం మానవాళిలో అధిక భాగాన్ని నాశనం చేస్తుందని మనువుకు హెచ్చరిక చేసినట్లు చెప్తుంది. అందువల్ల అతను ఒక ఓడను నిర్మించి, మత్స్యం సలహా ప్రకారం, ప్రళయం సంభవించినప్పుడు ఓడను దాని కొమ్ముకు కట్టడంతో, ఒక పర్వతంపైన సురక్షిత ప్రాంతానికి చేర్చబడ్డాడు. పురాణాల్లో యీ మత్స్యం విష్ణువు అవతారంగా పరిగణింపబడింది.

పురాణాలలోను, మనుస్మృతిలోను ప్రతిపాదింపబడినట్లు హిందూమతపు మలిదశకు సంబంధించిన అఖండ విశ్వనిర్మాణశాస్త్ర ప్రతిపాదనల ప్రకారం పధ్నాలుగు మంది మనువులున్నట్లు చెప్పబడింది. అనగా మహత్తరమైన కాలచక్రంలోని 8,640,000,000 సంవత్సరాల పధ్నాలుగు అనుబంధ విశ్వకాలాలకు, అనగా ఒక్కో కల్పానికి ఒక్కో మనువు చొప్పున పధ్నాలుగు మంది మనువులుండేవారు. ఒక్కో కల్పాన్ని మన్వంతరం అన్నారు. మనం యిప్పుడు జీవించి ఉన్నకాలం ఆ కాలచక్రంలో ఏడవది. పధ్నాలుగవ మనువు తర్వాత యీ భూమి సర్వం అంతమౌతుందని విశ్వసింపబడటం జరుగుతోంది. ఆ తర్వాత, యీ అనంతమైన సృష్టి, లయ ప్రక్రియలో భాగంగా, నూతన సృష్టి, ప్రారంభమౌతుంది. అయినప్పటికీ, యీ విశ్వం ఉనికి అనంతంగా ఉంటుంది.

రెండు కాళ్లతో నడుస్తూ, జంతు ప్రవృత్తిగల మానవుడు గత పదిహేను మిలియన్ల సంవత్సరాల నుండి జీవిస్తూ ఉన్నప్పటికీ కొంతమేరకు మంచి, చెడులను గురించిన విచక్షణా జ్ఞానం, చైతన్యం గల మానవుడు గత 2.5 మిలియన్ల సంవత్సరాలుగా మనుగడలో ఉన్నట్లు అంచనా వేయటం జరిగింది. ఈశ్వరుడు యీ సౌరవ్యవస్థను 4000 మిలియన్ల సంవత్సరాల క్రితం సృష్టించాడు; యిది మరో 8640×360×100 మిలియన్ల సంవత్సరాలు ఉనికిలో ఉంటుంది. మనువు గణితశాస్త్ర ప్రకారం, ఈశ్వరుడు, మన సౌరవ్యవస్థకు 100 సంవత్సరాల ఈశ్వర జీవనాన్ని యిచ్చాడు.

'మనుస్మృతి' ('ధర్మశాస్త్రం' లేక 'మనుధర్మశాస్త్రం') లేక మరింత సాంప్రదాయికంగా చెప్పాలంటే మానవధర్మశాస్త్రం, అనగా మానవాళికి సంబంధించిన మతగ్రంథం, న్యాయపరమైన, తత్సంబంధిత విషయాలను గురించిన గ్రంథం. ఈ గ్రంథం, రాజ పరిపాలనలో పారదర్శకతకు, పరిశుద్ధతకు ప్రాధాన్యాన్నిస్తుంది. పాలితుల ఆదాయంలో,

గరిష్టంగా ఆరుశాతం పన్ను వసూలు చేయటానికి రాజుకు అనుమతి ఉంటే, దేశంగా సుభిక్షంగా ఉంటుందని ఆయన ప్రతిపాదించాడు. రేఖామాత్రంగా పౌర, నేర న్యాయాన్ని గురించి, వివరించటంతో పాటు యీ గ్రంథం, మానవ జీవితంలోని విద్యార్థి జీవనం (ఆశ్రమ) వైవాహిక, గృహస్థ జీవనం, వైరాగ్యజీవనం, అంతిమంగా సన్యాస జీవనం లేక వానప్రస్థ జీవనాన్ని గురించి విపులంగా వివరిస్తుంది. దేశాన్ని విభజించి, బలహీనపరచేందుకు విదేశీపాలకులు, శ్రమవిభజనను అనుచితంగా అనువర్తింపజేశారు. ఉద్యోగ విభజన సామాజిక విభజనగా పరిణమించి, తత్ఫలితంగా కులవ్యవస్థ చారిత్రక ప్రాతిపదికగా రూపొంది సామాజిక వర్గీకరణగా భ్రష్టత్వం పొందింది. ఇలా మనుస్మృతి, భారతీయ రాజకీయ, సామాజిక వ్యవస్థ భ్రష్టత్వాన్ని గురించిన విలువైన సమాచారానికి మూలాధారం. ఈ విధంగా మనుస్మృతి హిందువులను బలహీనులను చేసింది. వేదం కంటే మనుస్మృతికి ప్రాధాన్యాన్నిచ్చినందుకు శిక్షగా, భారతదేశం, చాలా విదేశాల ఆక్రమణకు గురైంది. పవిత్రమైన వైదిక మతం, భగవద్గీత ఉపదేశాల ప్రకారం, కులవ్యవస్థ, న్యాయవిరుద్ధమైన, నేరపూరిత విధానం. కొన్ని సందర్భాల్లో ప్రజలు, తమకు తెలియకుండా కూడా కులవ్యవస్థను పాటిస్తారు. చాలామంది భారత రాజకీయ నాయకులు తమ వర్గప్రయోజనాల కొరకు దేశాన్ని బలహీనంగాను, విభక్తంగాను ఉంచటానికి మనుస్మృతిని వాడుకొంటున్నారు. వాళ్లందరూ ఈశ్వరుని శత్రువులుగా పరిగణింపబడతారు.

# ఉపనిషత్‌లు

ఉపనిషత్ అంటే అజ్ఞానాన్ని పూర్తిగా రూపుమాపటం. అది ఆధ్యాత్మికాన్వేషిని ఈశ్వరునికి సన్నిహితం చేస్తుంది. ఉపనిషత్తుల మంత్రాలు ఆధ్యాత్మికాభిలాషి మనసులో పవిత్రమైన ఆలోచనలను జాగృతం చేస్తాయి. ఉదాత్త స్వరంతో మంత్రాలను గానం చేస్తే అన్నివైపుల ప్రకంపనాలతో దివ్యవాతావరణం రూపొందుతుంది.

ఉపనిషత్‌లు 108 ఉన్నాయి. కఠ, కేన, ముండక, మాండూక్య, ప్రశ్న, ఛాందోగ్య, శ్వేతాశ్వతర, ఈశావాస్య, నారాయణ, మహానారాయణ, తైత్తిరీయ, సూర్యోపనిషత్, బృహదారణ్యక ఉపనిషత్తులు వాటిలో చాలా ప్రసిద్ధమైనవి.

ఉపనిషత్‌లు (క్రీ.పూ.16000-1000) దివ్యసంబంధి విషయాల స్వభావాన్ని, మోక్షసూత్రాలు, మార్గాలను పరిశీలిస్తాయి. వేదాల సాంప్రదాయంలో అవి అంతిమ దశకు ప్రాతినిధ్యం వహిస్తాయి. అందువల్ల, అవి వెల్లడించే భావచింతనాభివృద్ధి వేదాంతంగా (వేదాలలోని తుది అధ్యాయాలు) ప్రసిద్ధి చెందింది. పురాతనమైన ఉపనిషత్‌లలో చాలావరకు వేదాల నుండి తర్వాతి కాలంలో రూపొందినవి. అయినప్పటికీ, అవి ఋగ్వేదంలోని చివరి మంత్రాల అంతర్నిహిత అర్థాన్ని వివరిస్తూ, మత, భౌతిక జీవన విషయాలపరమైన తాత్త్విక, ఆచరణాత్మక దృక్పథాలను విశదం చేస్తాయి. ఈ వేదాంతం, వ్యక్తి, ఆత్మ, విశ్వాత్మ లేక సర్వోన్నతుడైన బ్రహ్మ ఒక్కటేనని చెప్తుంది; యీ వ్యక్తిత్వం, ఛాందోగ్యోపనిషత్‌లోని 'తత్ త్వమ్ అసి' అన్న పదబంధం రూపంలో సారాంశీకరింపబడింది. కఠోపనిషత్‌లో అమరజీవిత స్వభావం చర్చించబడింది. పునర్జన్మ, మాయాసంబంధి సిద్ధాంతం, భౌతిక ప్రపంచపు మిథ్యాస్వభావం లాంటి యితర విషయాలు చర్చించబడ్డాయి. (శ్వేతాశ్వతరోపనిషత్‌లో)

ఉపనిషత్‌లలోని ఖండికలు సాధారణంగా, చాలా చిన్నవిగా ఉండి, పలు సందర్భాల్లో, నీతి కథల రూపంలో, సామాన్య మానవులు అందులోని నీతిని తేలికగా అర్థం చేసుకొనటానికి వీలుగా సంభాషణ రూపంలో ఉంటాయి. వైదిక ఉపనిషత్‌లుగా పేరుపొందినవి పదమూడు; మిగిలిన సుమారు వంద ఉపనిషత్‌లలో, చాలావరకు వేదాలచే ప్రభావితమైనప్పటికీ, బహుశ వేదోత్తర కాలానికి చెందినవిగా భావింపబడుతున్నాయి. పలు సందర్భాల్లో, కవులు, రచయితలు, కళాకారులు ఉపయోగించిన నీతికథలు దేవతల యుద్ధకౌశలానికి ప్రాధాన్యతనిచ్చాయి. ఆ కథల్లో దేవతలు, విభిన్న తరహా ఆయుధాలను ధరించి, చాలా హస్తాలున్నట్లు చిత్రించబడ్డారు.

# ప్రపంచపు భౌమకాల పట్టిక - విష్ణువు దశావతారాలు

| మహాయుగం (Era) | యుగం (Sub-Era) | శకం (Epoch) | ప్రారంభం- ముగింపు (మిలియన్ల సంవత్సరాలు) | |
|---|---|---|---|---|
| సెనోజోయిక్ (Cenozoic) | క్వాటర్నరీ (Quaternary) | హోలోసీన్ (Holocene) | 0.0115–0.00 | బుద్ధభగవానుడు, శ్రీకృష్ణుడు & శ్రీరామావతారాలు |
| | | ప్లీస్టోసీన్ (Pleistocene) | 1.81–0.0115 | పరశురామావతారం |
| | టెర్టియరీ (Tertiary) | ప్లియోసీన్ (Pliocene) | 2.59–3.60 | వామనావతారం |
| | | మియోసీన్ (Miocene) | 7.25–20.4 | నరసింహావతారం |
| | | ఓలిగోసీన్ (Oligocene) | 23.4–28.4 | |
| | | ఇయోసీన్ (Eocene) | 37.2–48.6 | వరాహావతారం |
| | | పేలియోసీన్ (Paleocene) | 58.7–61.7 | |
| మెసోజోయిక్ (Mesozoic) | క్రెటేషియస్ (Cretaceous) | | 70.6–140 | పరివర్తన దశ |
| | జురాసిక్ (Jurassic) | | 151–197 | |
| | ట్రయాసిక్ (Triassic) | | 204–250 | |
| పేలియోజోయిక్ (Paleozoic) | పెర్మియన్ (Permian) | | 254–295 | కూర్మావతారం మత్స్యావతారం |
| | కార్బొనిఫెరస్(Carboniferous) | | 304–345 | |
| | డేవోనియన్ (Devonian) | | 375–411 | |
| | సైలూరియన్ (Silurian) | | 419–439 | బ్రహ్మమహాయుగం |
| | ఆర్డోవీషియన్ (Ordovician) | | 446–479 | |
| | కాంబ్రియన్ (Cambrian) | | 496–534 | |
| ప్రికేంబ్రియన్ (Pre-cambrian) | ప్రోటరోజోయిక్ (Proterozoic) | | 630–2300 | |
| | ఆర్చియన్ (Archean) | | 2800–3600 | |
| | హేడియన్ (Hadean) | | 3850–4150 | |

# విష్ణువు దశావతరాలు

హిందూమతంలో భూమి క్రమ పరిణామపు విజ్ఞానశాస్త్ర కాలక్రమం విష్ణువు దశావతారాల ద్వారా వివరించబడింది. విష్ణువు, పరమాత్మకు, అనగా ఈశ్వరునికి సమానార్థకం. ప్రతి జీవికి ఆత్మ ఉంటుంది. (అనగా పరమాత్మలో భాగమైన ఆత్మ)

శూన్యం నుండి నేటి మానవుని వరకు విష్ణువు (అంటే ఈశ్వరుడు) ఎలా క్రమపరిణామాన్ని రూపొందించాడో, ఆయన యొక్క దశావతారాల చరిత్ర, అనగా ఆత్మకు సంబంధించిన పది అవస్థల ద్వారా వివరించబడింది. మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ (సగం మానవుడు, సగం సింహం) వామన, పరశురామ, రామ, శ్రీకృష్ణ, బుద్ధభగవానుడు, కల్కి, విష్ణువు పది అవతారాలు.

చాలా పురాతన కాలంలో ఈశ్వరేచ్ఛకు అనుగుణంగా ఉష్ణవాయురూప పదార్థంలో కొంతభాగం, సూర్యుణ్ణుండి విడిపోయి, సూర్యుడి చుట్టూ పరిభ్రమించటం మొదలుపెట్టింది. ఆ పదార్థం చల్లబడిన తర్వాత భూగ్రహంగా ఘనీభవించింది. ప్రారంభ దశలో, భూమిపై అధికభాగం నీరుతో నిండి ఉండేది. భూమి మీద మొదటి జీవరాశి చేపగా ఆవిర్భవించింది. (అనగా మత్స్యం) భూమి క్రమ పరిణామంలో పేలియోజోయిక్ సైలూరియన్ - డేవోనియన్ కాల సమయం (Paleozoic Silurian Devonian time period) భూమి పరిణామ దశలో మత్స్యకాలంగా ప్రసిద్ధి చెందింది. ఆ సమయంలో వేదం పునరుత్పత్తి ప్రక్రియను బోధించింది. విష్ణువు మొదటి అవతారం, మత్స్యావతారం.

భూమి క్రమ పరిణామపు తదుపరి కాలం పేలియోజోయిక్ మహాయుగపు కార్బొనిఫెరస్ శకం, (Carboni ferous epoch of paleozoic era) అనగా జీవులు ఉభయచరాలుగా పరిణమించిన దశ. ఈ దశలో జంతువులు ప్రాణవాయువును నేరుగా గాలినుండే స్వీకరించటం నేర్చుకొన్నాయి. కూర్మ రూపం విష్ణువు రెండవ అవతారం, అనగా నీటిలోను, భూమిమీద జీవించగల జంతువు.

విష్ణువు మూడవ అవతారం, వరాహ రూపం. ఈ దశలో, యీ జంతువు భూమిమీద జీవిస్తున్నప్పటికీ, మట్టి, బురదలో సౌకర్యవంతంగా ఉంటుంది. ఆ జీవి భూమిమీద

జన్మనివ్వటాన్ని నేర్చుకొన్న క్షీరదం. స్వభావ రీత్యా భూమి ఉపరితలం నుండి ఆహారాన్ని సేకరించుకోవటానికి యీ జీవి తన దంతాలను, కోరలను వినియోగించింది. భూమి క్రమ పరిణామ దశలో యిది టెర్టియరీ కాలానికి చెందిన ఇయోసీన్ - పేలియోసీన్ శకం. (Ecocene-paleocene epoch)

విష్ణువు నాలుగవ అవతారం, నరసింహావతారం, అనగా సగం మానవుడు సగం జంతువు. ఉదాహరణకు చింపాంజీ, ఒరాంగ్ ఉటాంగ్, గొరిల్లా మొదలైనవి సగం మానవ లక్షణాలు, సగం జంతువుల లక్షణాలు కలిగిన జంతువులు. నరసింహుడు, తన కోరలు, గోళ్లతో దుష్టుడైన హిరణ్యకశిపుని వధించినట్లు పౌరాణిక కథలు వివరిస్తున్నాయి. క్రమ పరిణామంలో కీటకాలు నిరంతరం మానవుడు వినియోగించే ఆహారాన్ని నాశనం చేస్తూండేవి. మానవులు అరణ్యాలపై ఆధారపడి జీవించేవారు; వారి ప్రధాన ఆహారం అరటిపండ్లు. అరటి తోటలను ఒక రకమైన కీటకం ధ్వంసం చేస్తూండేడి. ఈ దశలో సగం మానవరూపంలోను, సగం జంతు రూపంలోను ఉన్న నరసింహుడు తన కోరలను, గోళ్లను ఉపయోగించి అరటి తోటలను ఆ కీటకాల బారి నుండి కాపాడి, మానవుడు వినియోగించే అరటి పండ్లను రక్షించే పద్ధతిని రూపొందించాడు. నేటికీ యీ అరటిని నాశనం చేసే కీటకాలు ఒరాంగ్ ఉటాంగ్, బబూన్ మొదలైన వాటికి శత్రువులుగా ఉన్నాయి. ఈ విధంగా, అరటి పండు మానవ మనుగడకు చాలా ముఖ్యమైన ఆహారంగా ఉండిపోవటంతో హిందూ మతసంబంధమైన పండుగల్లో అరటిపండు ప్రత్యేకస్థానాన్ని పొందింది. ఇది భూమి పరిణామ ప్రక్రియలో సెనోజోయిక్ మహాయుగానికి (Cenozoic era) చెందిన ఒలిగోసీన్-మయోసీన్ శకం (Oligocene-Miocene epoch).

విష్ణువు ఐదవ అవతారం వామనావతారం. (పరిణామ క్రమంలో అది నియోజీన్ కాలపు (Neogene period) మయోసీన్ విభాగానికి (Miocene division) చెందింది. ఈ రూపంలో మానవుడు రెండు కాళ్లపై నిలబడి, కదలటానికి చేతులను సహాయకారులుగా ఉపయోగించాడు. ఆ దశలో మానవుడు నేటి మానవుని ఎత్తులో సగం పరిమాణంలో ఉండేవాడు. దీన్నే వామనావతారం అన్నారు.

విష్ణువు ఆరవ అవతారం, మానవుని పూర్ణరూపమైన పరశురామావతారం. ఆ రూపంలో మానవుడు తన మనుగడకు గొడ్డలిని వినియోగించాడు. ఆ దశలో మానవుడు

శారీరక బలంతోనే మనుగడ కొనసాగించ కుండా, మేథోపరంగా కూడా మనుగడ మార్గాలను రూపొందించుకున్నాడు. అతను వ్యవసాయిక పద్ధతుల ద్వారా ఆహారాన్ని ఉత్పత్తి చేయటంలో గొడ్డలిని వినియోగించాడు. అందువల్లే పురాతన మతసాహిత్యంలో ఆ దశలోని మానవుణ్ణి 'అగ్నిహోత్రి' అన్నారు. అనగా అగ్ని వినియోగం విషయంలో ఆధిపత్యం కలిగివుండే వ్యక్తి. పరశురాముడు కార్తవీర్యార్జునుణ్ణి వధించాడు. (క్షత్రియ వృక్షంగా ప్రసిద్ధి) ఇరవై ఒక్కమార్లు క్షత్రియులను వధించి, తాను నిర్వహించిన విధిని సమర్థించుకోవటానికి గొడ్డలిని తన తల్లి వక్షంపై ఉంచాడు. కార్తవీర్యార్జునుడంటే వేయి శాఖలు గల గట్టి కలప ఉండే వృక్షం. పరశురాముడు తన గొడ్డలిని వినియోగించి వ్యవసాయానికి అనుగుణంగా ఉండేందుకు కార్తవీర్యార్జున వృక్షాలున్న అడవిని నిర్మూలించాడు. ఇరవై ఒక్క మారులు క్షత్రియులను నిర్మూలించిన కథలోని అంతరార్థం యిదే. ఆయన గొడ్డలిని వినియోగించి మాతృహృదయాన్ని ఛేదించాడు. అంటే గట్టిగా ఉన్న భూమిని, వ్యవసాయం చేయటానికి యోగ్యంగా మెత్తని రూపంలోకి మార్చటానికి గొడ్డలిని వినియోగించాడు. ఈ కాలం నుండి మానవుని మనుగడలో వ్యవసాయ ప్రాతిపదిక గల మానవ నాగరికత ప్రారంభమైంది. పరశురాముడు తన నూతన ఆయుధమైన గొడ్డలిని వినియోగించటంతో అజేయుడయ్యాడు. వ్యవసాయిక విప్లవాగ్రగామి అయిన పరశురాముడు విష్ణువు ఆరవ అవతారం. భూమి క్రమ పరిణామంలో ప్లీస్టోసీన్ శకానికి (Pleistocene period) చెందిన క్వాటర్నరీ (Quaternary) కాలానికి చెందింది, అనగా మానవునికి వ్యవసాయపు ఆదిమ పద్ధతి తెలిసిన కాలం.

రామావతారం, విష్ణువు ఏడవ అవతారం. ఆయన ధనుస్సు, బాణాన్ని వినియోగించి దూరం నుండి ఎదుర్కోగలిగాడు. ఆయన వినియోగించిన ధనుస్సు, బాణం, గొడ్డలి కంటే మరింత శక్తివంతంగా పనిచేశాయి. భగవంతుడైన శ్రీరాముని కాలం నుండి రాజ్యప్రాతిపదిక గల వాస్తవ మానవ నాగరికత ప్రారంభమైంది. ఆయన రాజ్యానికి సంబంధించిన విధాన నిర్ణయంలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యతను యిచ్చాడు. రాముడు ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెట్టడమే కాక అహల్యను గూడా రక్షించాడు. అనగా బీడు భూములను వ్యవసాయ యోగ్యంగా చేయటానికి నాగలితో దున్నటం. రాముణ్ణి, సీతాపతి అని కూడా అంటారు. అనగా సీత యజమాని. సంస్కృత పదం, 'సీత' అంటే నాగలి కఱ్ఱు. ఆయన తన విజ్ఞానాన్ని వ్యవసాయాన్ని విస్తారంగా అభివృద్ధి చేయటానికి వినియోగించాడు. తత్ఫలితంగా సామాన్య

మానవుడు ఆర్థికంగా అభివృద్ధి చెందాడు. ఆయన భూమి క్రమపరిణామంలో సెనోజోయిక్ మహాయుగంలోని (Cenozoic era) హోలోసీన్ శకానికి (Holocene epoch) చెందిన వాడు.

ఎనిమిదవ అవతారం కృష్ణుడు. ఆయన అన్ని విధాల పరిపూర్ణుడైన మానవుడు. ఆయన విజ్ఞానశాస్త్ర పరిజ్ఞానం, తత్త్వశాస్త్రం, నైతిక విలువల వినియోగ ప్రాధాన్యాన్ని గురించి ప్రచారం చేశాడు. ఆయన మంచి, చెడులకు సంబంధించిన ప్రమాణాలను రూపొందించాడు. అలాగే మానవులందరూ శాంతియుతంగాను, గౌరవంతోను జీవించటానికి వీలైన రాజకీయ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.

బుద్ధభగవానుడు - సిద్ధార్థ గౌతముడు లేక బుద్ధదేవుడు విష్ణువు తొమ్మిదవ అవతారం. ఆయన ప్రపంచానికి, 'అహింసో పరమధర్మ', అన్న మధురమైన మాటలనందించాడు; అనగా అహింస ఉన్నతమైన విలువగలది అని అర్థం.

'కల్కి', విష్ణువు పదవ అవతారం. ఉష్ణ పరమాణు సంబంధ సాధనాలతో సామాన్య ప్రజల బాధలను నిర్మూలించేవాడని దీని అర్థం.

# భగవాన్ మహావీరుడు

భగవాన్ మహావీరుడు, వైశాలికి చెందిన క్షత్రియ నాయకుడు, సిద్ధార్థుని కుమారుడు. ఆయన క్రీ.పూ. 399లో మార్చి 30వ తేదీన జన్మించాడు. భగవాన్ మహావీరునికి అన్నీ ఉన్నాయి. ఆయనకు భారీ సంపద, సౌందర్యవతియైన భార్య, మంచి కుటుంబం ఉంది. ఆయన జంతువులను బలియిచ్చే కర్మకాండను నిరసించాడు. మహావీరుడు వేదానికి పునరావిర్భావం ఉందన్న భావనను సమర్థించాడు; యజ్ఞసంబంధమైన కర్మకాండలను నిరసించాడు. ఆయన మానవ జీవితానికి సంబంధించిన సత్యాన్ని కనుగొనాలని ప్రాపంచిక సౌకర్యాలను, కుటుంబ జీవనాన్ని త్యజించాడు.

మోక్షసాధనే అత్యుత్తమమైన ఆనందమని, ఆయన తన శిష్యులకు బోధించాడు. నిజాయితీతో కూడిన చింతన, జీవనం, విశ్వాసం వల్ల మోక్షం లభిస్తుంది. ఆయన యీ మూడింటినీ 'త్రిరత్నాలు' అన్నాడు.

భగవాన్ మహావీరుడు, పార్శ్వనాథ తీర్థంకరుని అనుచరుడు. తీర్థంకరుడు జైనమతాన్ని స్థాపించాడు. భగవాన్ మహావీరుడు విప్లవాత్మక భావాలు గల వ్యక్తి. వైదిక కర్మకాండలు, జంతుబలి ఆయనను బాధపెట్టాయి. ఆయన కులవ్యవస్థ పట్ల అభ్యంతరం వ్యక్తం చేశాడు. బ్రాహ్మణుల కృషి ఉన్నతమైందిగా భావించనవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డాడు. కర్మకాండలకు కట్టుబడిన బ్రాహ్మణుల కృషి కంటే వైశ్యుల, అనగా వ్యాపారవర్గ ప్రజల కృషి అధికం అని నిరూపించాడు. వైశాలికి చెందిన వ్యాపార వర్గం భగవాన్ మహావీరునికి మద్దతు నిచ్చి, ఆయనను అనుసరించనారంభించింది. వాళ్లు తమను తాము జైనులము అని చెప్పుకొనేవారు.

1) అహింస, 2) నిజాయితీగా జీవించటం, 3) దొంగతనం చేయకుండటం, 4) యితరుల ఆస్తిని అపేక్షించకపోవటం అన్న నాలుగు ప్రధాన సూత్రాలను జైనమతం ప్రతిపాదించింది. భగవాన్ మహావీరుడు, బ్రహ్మచర్యాన్ని ఐదవ సూత్రంగా చేర్చాడు. భగవాన్ మహావీరుడు 'పూర్వ' అన్న ముఖ్యగ్రంథాన్ని రచించాడు. ఈ పుస్తకంలో 12 అధ్యాయాలున్నాయి. మహావీరుని అనుచరులు యీ గ్రంథాన్ని వారికి మార్గదర్శకంగా స్వీకరించారు. 'జైన కల్పసూత్రము, జైన భాగావళి సూత్రము', భగవాన్ మహావీరుని వేదాంతాన్ని అవగాహన చేసుకోవటానికి ముఖ్యాధారాలు. మహావీరుని అనుయాయులను జైనులంటారు; వాళ్లు పూర్తిగా శాకాహారులు.

# శ్రీ శంకరుడు (శంకరాచార్యుడు)

శంకరాచార్యుడు ఉన్నత తత్త్వవేత్త; ఆయన జీవిత కాలంలో ఉన్నతమైన హిందువుగా పరిగణింప బడ్డాడు. శంకరుడు భారత ఉపఖండపు పశ్చిమతీరంలో, కేరళలోని కాలడిలో క్రీ.శ.788లో జన్మించాడని భావిస్తారు.

శంకరుడు బాల్యంలోనే వేద పాఠశాలలో అధ్యయనం చేశాడు. ఆయన తన నిశితమైన మేధస్సుతో వైదిక విషయాలను శోధించి, ఖచ్చితమైన నిర్వచనాలను, నిర్దిష్టమైన విశ్లేషణతో సమన్వయపూరిత తత్త్వశాస్త్రాన్ని రూపొందించాడు. ప్రపంచంలోని క్షుద్రవిషయాల వల్ల తన మనస్సు కలుషితం కాక పూర్వమే సన్యసించాడు. ఏకేశ్వరోపాసనను స్వీకరించి, యీ ప్రపంచానికి మౌలిక స్వచ్ఛతను చేకూర్చే కృషిపట్ల తన జీవితాన్ని అంకితం చేశాడు.

తన తల్లికి అంతిమ క్షణాల్లో ఆమె సరసన ఉంటానని వాగ్దానం చేసి, సన్యాసాన్ని గురించిన రహస్యాలను బోధించి, సర్వోన్నతుడైన భగవంతుని చేరుకోవటానికి మార్గాన్ని చూపించగల గురువును అన్వేషిస్తూ యీ మోహరహిత సన్యాసి యింటి నుండి పయనమయ్యాడు. నర్మదా నదీ తీరంలో ఓంకార్‌నాథ్‌లో ఆయనకు గురువు గోవింద భగవత్పాదుని రూపంలో సాక్షాత్కరించాడు. శంకరుడు గోవింద భగవత్పాదుని శిష్యునిగా చేరి, విజ్ఞానార్జనలో నమ్రత, వినయాలను పాటిస్తూ సర్వోన్నత సత్యాన్ని గురించి శోధన చేయనారంభించాడు.

పరస్పర విరుద్ధాలుగా భావింపబడుతున్న అద్వైత, ద్వైత దృక్పథాల సమ్మేళనంగా అద్వైత వేదాంతాన్ని (ఏకేశ్వర సిద్ధాంతం) రూపొందించమన్న గురువుగారి ఆదేశ నిర్వహణ కొరకు వైదికమతం, సంస్కృతికి పురాతన కేంద్రంగా పరిగణింపబడుతున్న వారణాసికి వెళ్లి, శంకరుడు 'ఏకేశ్వర' సిద్ధాంతాన్ని ప్రచారం చేయనారంభించాడు. ఆయన విభిన్నతత్త్వ శాఖలకు సంబంధించిన నాయకులతో వాదించి, అసత్య భావనలు, సమస్యలను ఖండించి, తన తత్త్వ మార్గోన్నత్యాన్ని నిరూపించాడు. అక్కడే ఆయన నలుగురి శిష్యుల్లో ప్రథముడు, తరువాతి కాలంలో పద్మపాదుడుగా ప్రసిద్ధిపొందిన సనందనుడు ఆయనకు శిష్యుడయ్యాడు.

వారణాసి నుండి యీ ఆధ్యాత్మిక మహోన్నత శృంగం తన శిష్యులతో సమన్వయ వేదాంతాన్ని ప్రచారం చేస్తూ బదరీనాథ్ వెళ్లాడు. ప్రయాగ, హరిద్వార్, ఋషీకేశం, శ్రీనగర్, రుద్రప్రయాగ, నందప్రయాగ, కామరూప, గోముఖి లాంటి పుణ్యప్రదేశాలను దర్శించాడు. తాను పయనించిన మార్గంలోని వివిధ దేవతలను అర్చించి, నిర్గుణ బ్రహ్మను అనగా ఈశ్వరుని సాక్షాత్కరించుకొన్న వ్యక్తి దేవతల విగ్రహాల (దూతల విగ్రహాలు) పట్ల భక్తి ప్రపత్తులు ప్రదర్శించటం వల్ల ఏమీ కోల్పోడని నిరూపించాడు. శంకరుడు ఉపనిషత్‌లు, భగవద్గీత, బ్రహ్మసూత్రాలకు వ్యాఖ్యానాలు రచించి, తన సిద్ధాంతానికి పటిష్టమైన ప్రాతిపదికను రూపొందించాడు.

అటు పిమ్మట శంకరుడు చాలా ప్రదేశాలు సందర్శించి, విభిన్న విశ్వాసాల, శాఖల నాయకులతో చర్చలు జరిపి, తన అద్భుతవాదనా పటిమతో అసత్య విశ్వాసాలను, లోపభూయిష్టమైన భావనలను ఖండించాడు.

శంకరుడు యీ విశాల ఉపఖండాన్ని నాలుగుమార్లు పర్యటించి, భారతదేశపు ప్రధానకేంద్రాలలో నాలుగు ముఖ్యపీఠాలను నెలకొల్పాడు. ఆ నాలుగు పీఠాలు దక్షిణాన శృంగేరి పర్వతాల్లో శృంగేరి మఠం, పశ్చిమాన ద్వారకలో శారదా మఠం, ఉత్తరాన బదరికాశ్రమంలో జ్యోతిర్మఠం, తూర్పున పూరీలో గోవర్ధన మఠాలు. తన శిష్యులలో నలుగురు ముఖ్యులను యీ మఠాలకు ప్రధానాచార్యులుగా నియమించి, మఠాలకు సంబంధించిన పరివ్రాజకుల, ప్రజల ఆధ్యాత్మిక సంక్షేమ బాధ్యతలను అప్పగించాడు. ఆయన ఒక్కో మఠానికి ఒక వేదాన్ని ప్రత్యేకించాడు. ఆ ఏర్పాటులో ఋగ్వేదం గోవర్ధన మఠానికి, శృంగేరి మఠానికి యజుర్వేదం, సామవేదం శారదా మఠానికి, జ్యోతిర్మఠానికి అధర్వ వేదాన్ని ప్రత్యేకించడం జరిగింది.

ఆ కాలంలో భారతీయ సమాజాన్ని పలు అసహ్యకరమైన ఉపాసనా విధానాలు భ్రష్టం చేశాయి. దేవాలయాలు అవినీతిపరులైన పూజారుల బృందాల హస్తాల్లో ఉండేవి. వీళ్లు వికారమైన పూజావిధానాలను, జంతుబలులను నిర్వహిస్తూండేవారు. శంకరుడు, తన వాదనా పటిమతో, పవిత్రగ్రంథాల ఆధారంతో యీ వికృతపూజావిధానాలు వేదతత్త్వాన్ని

కలుషితం చేస్తున్నాయని ఋజువు చేశాడు. ఏకేశ్వరార్చనాపరమైన ఉదాత్త సూత్రాలను ప్రవచించి యీ కలుషిత అచారాలను శంకరుడు సంస్కరించాడు. భగవంతుని దూతల పట్ల గౌరవ ప్రదర్శన కొరకే విగ్రహారాధన అనీ, ఈశ్వరుణ్ణి ప్రార్థించటం ద్వారానే సత్ఫలితం లభిస్తుందని ఆయన ఋజువు చేశాడు.

సన్యాస వ్యవస్థను నియంత్రించే నియమాలపై శంకరునికి తన తల్లిపై ఉన్న గౌరవం ఆధిపత్యాన్ని సాధించటంతో, ఆమె మరణించిన తర్వాత, శంకరుడు, తన బంధువుల తీవ్ర వ్యతిరేకతను ఖాతరు చేయకుండా, తల్లికి అంత్యక్రియలు నిర్వహించాడు. ఆ కాలంలో సన్యాసులు, తల్లిదండ్రులకు అంత్యక్రియలు నిర్వహించటం నిషిద్ధం.

శంకరుడు హిమాలయాల్లోని కేదార్‌నాథ్‌లో, ముప్పై రెండవ ఏట పరమపదించాడు.

# హిందూసన్యాసి వివేకానందుడు - ఆయన వేదాంతం

స్వామి వివేకానంద హిందూమతాన్ని వైదిక మూలాలకు కొనిపోయాడు. ఆయన 1863, జనవరి 12న జన్మించాడు. "ఉపనిషత్‌ల ప్రతిపుట నాకు ధైర్యాన్ని కలుగజేసింది. జ్ఞాపకం ఉంచుకోవలసింది యీ ఒక్క విషయమే. నా యావజ్జీవితంలోను నేను నేర్చుకొన్నది యీ పాఠం మాత్రమే. ఓ మానవుడా! ధైర్యం వహించు, బలహీనంగా ఉండవద్దు" అని ఆయన చెప్పాడు.

"ఒక జాతిగా మనకు లభించిన ప్రతి విషయం, మనల్ని బలహీనపరచింది," అని స్వామి వివేకానంద చెప్పాడు. ఆ కాలంలో జాతీయ జీవనానికి ఒకే ఒక దృక్పథం ఉన్నట్లు నాకు కనిపిస్తోంది; అది, కత్తిని చూపి, మనపై పాదాలుంచటానికి సాహసించిన ప్రతి వ్యక్తి పాదాల ముంగిట వానపాముల్లాగా మారిపోయి, ప్రాకేటంత బలహీనులుగా మనల్ని మార్చివేయటం.

నేను వాంఛించేది యినుము లాంటి దృఢమైన కండరాలు, ఉక్కులాంటి ధైర్యం. అలాంటి శరీరంతో పిడుగును సృష్టించగలిగే దృఢత్వాన్ని, పౌరుషాన్ని అర్చించే మనస్సు ఉండాలి.

నీలోనే శక్తి అంతా ఉంది; నీవు ఏమైనా చేయగలవు; నీవు కోరుకున్న వాటిని అన్నింటినీ చేయగలవు. దీనికి ఎవరి మార్గదర్శకత్వం అవసరం లేదు. ధైర్యంగా నిలిచి, నీలో ఉన్న దివ్యత్వాన్ని వ్యక్తం చేయి.

మన ప్రజలకు వీరులు కావాలి; వీరులు కండి. పర్వతం లాగా దృఢంగా, స్థిరంగా ఉండండి. సత్యం ఎల్లప్పుడూ జయిస్తుంది. ప్రజాబాహుళ్యానికి, జాతీయ రక్తనాళాల్లో నూతన శక్తిని, ఉత్సాహాన్ని రగుల్కొల్ప గల విద్యుత్ లాంటి నూతనమైన అగ్ని కావాలి. ధైర్యంగా ఉండు. మానవుడు మరణించేది ఒక్కమారే. నా శిష్యులు పిరికివారు కారాదు. నేను పిరికిదనాన్ని ద్వేషిస్తాను. గాఢమైన మానసిక సమతౌల్యాన్ని కాపాడుకో. నీ గురించి ఆకతాయిలు ఏమి అంటున్నా వాటిని గురించి ఏమీ పట్టించుకోకు. ఉదాసీనత! ఉదాసీనత! ఉదాసీనత! శక్తివంతమైన అవరోధాలున్నప్పటికీ ఘనకార్యాలు

నిర్వహించబడ్డాయి. పౌరుషశక్తిని ప్రదర్శించండి.

మిత్రమా! ఎందుకు ఏడుస్తావు? నీలోనే శక్తి అంతా ఉంది; ఓ, దృఢశాలీ! నీ శక్తివంతమైన స్వభావాన్ని మేల్కొలుపు! అప్పుడు యీ యావత్ విశ్వం నీ పాదాలకు మోకరిల్లుతుంది. తమ శరీరాలతో ప్రమేయం పెట్టుకొనే మూర్ఖులు మాత్రమే, "మేము బలహీనులం, బలహీనులం, బలహీనులం" అని దీనంగా రోదిస్తారు. దేశానికి కావలసింది కార్యాచరణ, విజ్ఞాన శాస్త్రపరమైన మేధస్సు. మనకు కావలసింది గొప్ప స్ఫూర్తి, ప్రచండమైన శక్తి, అపారమైన ఉత్సాహం. కార్యాచరణ స్ఫూర్తి, ధైర్యంగల వ్యక్తికే లక్ష్మీ దేవత అనుకూలిస్తుంది. వెనుదిరిగి చూడనవసరం లేదు; ముందుకు సాగిపో!

మనకు అనంతమైన శక్తి, అనంతోత్సాహం, అనంత ధైర్యం, అనంతమైన ఓర్పు కావాలి; యివి ఉంటేనే ఘనకార్యాలు సాధించవీలౌతుంది.

వేదం ఎలాంటి పాపాన్ని గుర్తించదు; తప్పిదాన్ని మాత్రమే గుర్తిస్తుంది. "నేను బలహీనుణ్ణి, నేను పాపిని, నేను అధముణ్ణి, నాకు ఎలాంటి శక్తి లేదు, నేను యీ పని చేయలేను, అది చేయలేను అనుకోవటమే గొప్ప తప్పిదం", అని వేదం చెప్తోంది.

బలమే జీవం, బలహీనత మృత్యువు; బలమే సముచితం, జీవం అమరం, శాశ్వతం. బలహీనత నిరంతర క్లేశం, దుఃఖం. నిశ్చయాత్మకంగా, దృఢంగా ఉండు; బాల్యం నుండి సహాయకరమైన ఆలోచనలు నీ మెదడులో చోటు చేసుకోవాలి.

బలహీనతే బాధలకు ముఖ్య కారణం. మనం బలహీనంగా ఉండటం వల్లనే మనం అధమ స్థాయిలో ఉన్నాం. మనం బలహీనంగా ఉండటం వల్లనే అబద్ధాలాడుతాం, దొంగిలిస్తాం, హత్యలు చేస్తాం, యితర నేరాలు చేస్తాం. మనం బలహీనంగా ఉండటం వల్లనే బాధలను అనుభవిస్తున్నాం. మనం బలహీనంగా ఉండటం వల్లనే మరణిస్తాం. మనలను బలహీనపరచటానికి ఏమీ లేకపోతే మృత్యువు, దుఃఖం అన్నవే ఉండవు.

మనకు అవసరమైనది బలమే. బలమే ప్రపంచ రుగ్మతకు ఔషధం. బలహీనులు, బలవంతుల చేత క్రౌర్యానికి గురైతే అవసరమైన ఔషధం బలమే. అజ్ఞానులు, పండితుల చేత బాధింపబడితే వారికి అవసరమైన ఔషధం బలమే. పాపులు, యితర పాపుల క్రౌర్యానికి లోనైనప్పుడు వారికి కావలసిన ఔషధం బలమే.

అవనతం కాకుండా ఉండండి; ధైర్యంగా, దృఢంగా నిలబడండి. యావత్బాధ్యతను మీ భుజస్కంధాల పైనే స్వీకరించండి; నీ విధికి నీవే సృష్టికర్తవని తెలుసుకో; నీకు అవసరమైన

బలం, రక్షణ నీలోనే ఉంది. అందువల్ల నీ భవిష్యత్‌ను నీవే రూపొందించుకో.

ఎల్లవేళలా మనం రుజాగ్రస్తులమని భావించటం వల్ల, ఆ రుగ్మత నయం కాదు; దానికి ఔషధం అవసరం. బలహీనతను జ్ఞాపకం చేసుకోవటం అధిక దోహదకారి కాదు. ఇతరులను దృఢవంతులుగా రూపొందించు; ఎల్లవేళలా బలహీనతను గురించి చింతించడం వల్ల దృఢత్వం సంక్రమించదు. బలహీనతను గురించి చింతించటం బలహీనతకు చికిత్స కాదు; దృఢత్వాన్ని గురించి ఆలోచించటమే చికిత్స.

ఈ ప్రపంచంలోను, మతపరమైన ప్రపంచంలోను భయమే భ్రష్టత్వానికి, పాపానికి నిజమైన కారణం అన్నది వాస్తవం. భయమే దుఃఖాన్ని, మరణాన్ని కలుగజేస్తుంది, దుష్కర్మలను జనింపచేస్తుంది. మరి భయం దేనివల్ల ఉత్పన్నమౌతుంది? మన స్వభావంలోని అజ్ఞానం వల్ల, మనలో ప్రతి ఒక్కరం, చక్రవర్తులకు మహాచక్రవర్తి ఈశ్వరునికి వారసులం.

బలహీనత అన్న ఒక్క పదంతో అన్ని పాపాలను, దుష్కర్మలను సారాంశీకరించ వచ్చునని తెలుసుకోండి. అన్ని దుష్కర్మలు చేయటానికి బలహీనతే ప్రేరక శక్తి. బలహీనతలే అన్ని రకాలైన స్వార్థానికి ఆధారం. వాస్తవంలో, వ్యక్తులలో లేని గుణాలను బలహీనతే ప్రస్ఫుటం చేస్తుంది.

లక్ష్యసాధనకు ఏ విధంగానైనా, అవసరమైతే సముద్రాంతర్భాగానికి వెళ్లవలసి వచ్చినా, లేక మృత్యువును ముఖాముఖి ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ, నిగూఢమైన విషయాలను, విశ్వరహస్యాలను ఛేదించగల బృహత్తర దృఢసంకల్పం మన ప్రజాబాహుళ్యానికి అవసరం.

మనం దీర్ఘకాలంగా విలపించాం; యిక ఎంతమాత్రం విలపించకూడదు; ధైర్యంగా నిలబడండి; పురుషుడి లాగా వ్యవహరించండి. మనకు మానవత్వాన్ని రూపొందించే మతమూ, సిద్ధాంతాలు అవసరం. సర్వత్రా మానవత్వాన్ని పెంపొందించే మతం అవసరం. నిన్ను భౌతికంగా మేధోపరంగా, ఆధ్యాత్మికంగా బలహీనపరచే దేనినైనా తిరస్కరించు; అలాంటి వాటిలో వాస్తవం లేదు; అవి వాస్తవం కాజాలవు - యిదే సత్యపరమైన శోధన. సత్యం బలవర్ధకమూ, పవిత్రమూ. సత్యమే అన్ని రకాలైన విజ్ఞానం. సత్యం బలవర్ధకం, వికాసవంతం, శక్తిదాయకం కావాలి.

మనం చిలుకలాగా చాలా విషయాలను గురించి మాట్లాడుతాం. కాని వాటిని ఎప్పుడూ అమలు చేయం; మాట్లాడటం, ఏమీ చేయకుండా ఉండటం మనకొక అలవాటైపోయింది. దానికి కారణమేమిటి? మన భౌతిక బలహీనత. ఇలాంటి బలహీనమైన మస్తిష్కం ఏ పని చేయటానికైనా దుర్బలమే. దానిని మనం శక్తివంతమైనదిగా

రూపొందించాలి. ప్రథమంగా యువకులు దార్ఢ్యంగా ఉండాలి. మతం తరువాతి స్థానాన్ని ఆక్రమిస్తుంది. నీలో దృఢశక్తిగల రక్తం ప్రవహిస్తుంటేనే కృష్ణుని మహత్తరమైన మేధస్సును, దార్ఢ్యతను అవగాహన చేసుకోవటానికి వీలౌతుంది. నీ శరీరం నీ పాదాలపై దృఢంగా నిలబడి, నీవు నేను పురుషుణ్ణి అని భావించినప్పుడే ఉపనిషత్‌లను, ఆత్మవైభవాన్ని చక్కగా అవగాహన చేసుకోగలవు.

నైతికంగా వ్యవహరించు, హృదయపూర్వకంగా, నిష్కర్షగా నైతిక మానవుడిగా వ్యవహరించు; ప్రాణాలకు తెగించి ధైర్యంగా వ్యవహరించు. భీరువులు పాపాలు చేస్తారు; ధైర్యవంతులు ఎన్నడూ పాపం చేయరు. ఏ వ్యక్తినైనా ప్రేమించు. ప్రతి వ్యక్తినీ ప్రేమించు.

ఈ జీవితం ఎంత కాలం ఉంటుంది? మేల్కో, ప్రగతి చక్రాన్ని త్రిప్పటానికి నీ భుజశక్తిని వినియోగించు. నీవు ప్రపంచంలోకి ప్రవేశించావు; ఈ లోకాన్ని వీడిపోయేముందు నీ ముద్రను వీడివెళ్లు. దీనికి భిన్నమైతే నీకు, చెట్లు, రాళ్లకు మధ్య వ్యత్యాసం ఏమిటి? అవి కూడా జీవం పోసుకుంటాయి, జీవిస్తాయి, అంతరిస్తాయి.

ధైర్యంగా ఉండు. భారతదేశంలోని బాలబాలికలు అందరికంటే ధైర్యంగా ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లోను యీ విషయంలో రాజీ ప్రసక్తి లేదు. నీ గౌరవానికి భంగం కలుగుతుందని, అనవసరమైన సంఘర్షణకు కారణమౌతానన్న భయాన్ని విడనాడు. సత్యాచరణ విషయంలో ఎన్ని ప్రలోభాలు ఎదురైనప్పటికీ, నీవు సత్యానికి బద్ధుడవై ఉంటే నీకు దివ్యశక్తి లభిస్తుందని, అలాంటప్పుడు నీవు వాస్తవాలు కావని నమ్మిన విషయాలను నీ ముందు మాట్లాడటానికి మనుష్యులు సంకోచిస్తారన్న దృఢవిశ్వాసం కలిగి ఉండు. నీవు సత్యమార్గాన్నుంచి చలించకుండా, ఏకధాటిగా పధ్నాలుగు సంవత్సరాలు సత్యాన్ని సేవిస్తే, ప్రజలకు నీవు ఏమి చెప్పినా విశ్వసిస్తారు.

# సంస్కృత నామాలు, పదాల అర్థాలు

అవతారవాదం - హిందువులు పునర్జన్మను విశ్వసిస్తారు, అనగా వ్యక్తి గత జన్మలోని లక్షణాలతో పునర్జన్మిస్తాడని విశ్వసిస్తారు. బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరులు హిందూ మతపు ముగ్గురు ప్రధాన వక్తలు. మహాలక్ష్మి, విష్ణువు భార్య; మహేశ్వరుని భార్య, భగవతి; కార్తికేయుడు, శ్రీ గణేషుడు వారి కుమారులు. కాలానుగుణంగా, ఉన్నతమైన మానవులు హిందూ సమాజానికి ప్రవక్తలుగా ప్రసాదించ బడ్డారు; వారిలో చాలామంది అవతారాలుగా పరిగణింపబడ్డారు. ఉదాహరణకు శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, వేంకటేశ్వరుడు, బాలాజీలు, విష్ణువు అవతారాలుగా పరిగణింపబడ్డారు. శివుడు, నటరాజు, సుబ్రహ్మణ్యస్వామి, మహేశ్వరుని అవతారాలుగా పరిగణింప బడ్డారు. దుర్గ, కాళి, భగవతి అవతారాలు.

అసురుడు - సమాజ సంక్షేమాన్ని గురించి పట్టించుకోని వ్యక్తి; స్వభావ రీత్యా స్వార్థపరుడు, రాక్షసత్వం గల వ్యక్తి.

బ్రహ్మ - ఈశ్వరుని విభిన్న నామాల్లో ఒక నామం.

బ్రమ్హ - సనాతన ధర్మపు (హిందూమతం)ముగ్గురు ప్రథమ ప్రతిపాదకుల్లో ఒకరి పేరు. ఆయన మధ్య భారతదేశంలో నివసించాడు.

విష్ణువు - ఈయన సనాతన ధర్మపు ముగ్గురు ప్రథమ ప్రతిపాదకుల్లో

ఒకరు. దక్షిణ భారతదేశానికి చెందినవారు. ఈయనను నారాయణుడని లేక వేంకటేశ్వరస్వామి అని కూడా అంటారు.

బ్రహ్మచర్యం - బ్రహ్మచర్యాన్ని ఆచరించటం; ఏదో ఒక ఉదాత్తమైన విషయం పట్ల పూర్తి మానసిక కేంద్రీకరణను సాధించటానికి కోర్కెలను, యింద్రియాలపై నియంత్రణ సాధించటానికి అవలంబించే విధానం.

భజన - ఈశ్వరుని కీర్తిస్తూ పాడే మధురమైన పాటలు.

బ్రాహ్మణుడు / బ్రామ్హణుడు - విద్యావేత్తగా జీవనోపాధిని సంపాదించు కొనే వ్యక్తి. పురాతన కాలంలో బ్రాహ్మణులు, వేదాలు, యింకా యితర పవిత్ర గ్రంథాలను గురించిన విజ్ఞానాన్ని వ్యాప్తి చేయటానికి ముఖ్య ఆధారాలు.

దేవతలు - దేవతలు, నాయకులుగా, మార్గదర్శకులుగా, రక్షకుల లాగా వ్యవహరించే వారు; ప్రజల గౌరవ భక్తి, ప్రపత్తులను పొందే దూతలు/ప్రవక్తలు. వారు మానవులు కావటం వల్ల వారికి మానవ సంబంధమైన పరిమితులున్నాయి. వారందరు అప్పటి సామాజిక పరిస్థితులు, జీవించిన కాలం వల్ల ప్రభావితులయ్యారు. అందువల్ల వారి కార్యకలాపాలు ఆధునిక మానవుని మనస్సులో సందేహాలు కలిగించవచ్చు. అయిన ప్పటికీ, మనం యిప్పుడు అనుభవిస్తున్న నాగరికతా ఫలాల విషయంలో వారి నిశ్చితకృషిని పురస్కరించుకొని మనం వారికి ప్రణామాలు చేయవలసి ఉంటుంది.

ధర్మం - ఏ వ్యక్తి అయినా తన జీవన విధానంలో పాటించ వలసిన

నైతిక విలువలు.

దళితుడు - ఎలాంటి ప్రత్యేక నైపుణ్యాన్ని సంతరించుకోవటానికి అనుమతి లభించకపోవటంతో నైపుణ్యం అవసరం లేని సామాన్య శ్రామికుడిగా జీవనోపాధిని సంపాదించుకోవలసిన పరిస్థితులను ఎదుర్కొన్న వ్యక్తి.

భగవద్గీత - దైనందిన జీవితంలో పవిత్ర జీవనాన్ని గడుపుతున్న వారు అనుసరించవలసిన కృష్ణభగవానుని ధర్మోపదేశాలు.

క్షత్రియులు - యుద్ధతంత్ర పరిజ్ఞానం కలిగి, దేశరక్షణ కొరకు గానీ, లేదా ఏదైనా సంస్థ లాంటి వాటి రక్షణ కొరకు కృషి చేస్తూ జీవనోపాధిని సంపాదించుకొనే వ్యక్తి.


మహేశ్వరుడు - సనాతన ధర్మాన్ని (హిందూ మతం) ప్రతిపాదించిన ముగ్గురు ప్రథముల్లో ఒకరు; ఉత్తర భారతదేశపు కాశ్మీరానికి చెందినవారు. ఆయనకు శివుడు, రుద్రుడు, నటరాజు, సుబ్రహ్మణ్యస్వామి లాంటి చాలా యితర నామాలున్నాయి.

ముని - ఋషి భావనను, సామాన్య మానవుని ప్రయోజనం కొరకు సులభమైన భాషలో సంపూర్ణంగా వివరించగలిగి, ఋషిత్వాన్ని సాధించగల ఉన్నత స్థాయి సాధువు.

ఋషి - ఇంతకు పూర్వం మానవాళికి తెలియని నూతన భావనను సాక్షాత్కారం చేసుకోవటానికి ఈశ్వరునిచే ప్రేరేపితుడైన అత్యంత ఉన్నత స్థాయి సాధువు / ప్రవక్త.

రాక్షసుడు - దుష్ట ప్రవృత్తి గల వ్యక్తి.

| | |
|---|---|
| సనాతన ధర్మం- | మానవ నాగరికతలో పురాతనమైన మతం. తరువాత హిందూమతం అని జనవ్యాప్తిలో ఉన్న పేరును సంతరించుకొంది. |
| శూద్రుడు - | నైపుణ్యం గల చేతివృత్తుల వ్యక్తి; జీవనోపాధి కొరకు శారీరక శ్రమ చేసే వ్యక్తి. |
| విష్ణువు - | ఈశ్వరుని విభిన్న నామాల్లో ఒక నామం. 'విష్ణు' అన్న పదం, 'అంతటా వ్యాపించి ఉండు' అన్న సంస్కృత ధాతువు 'విస్' నుండి ఆవిర్భవించింది. విష్ణువు సర్వవ్యాపి. |
| వేదాలు - | సనాతన ధర్మపు (హిందూమతం) అతి పురాతన పవిత్ర గ్రంథాలు; యివి ప్రయోజనకరమైన జీవనాన్ని గడపటంలో మార్గదర్శకంగా ఉపకరిస్తాయి. |
| వైశ్యుడు - | వ్యాపార నిర్వహణ చేసే వ్యక్తి; వ్యాపార నిర్వహణ ద్వారా జీవనోపాధిని సంపాదించుకొనే వ్యక్తి. |




**Mahamrityunjoy Trisul**

**Mahamrityunjoy Axe**

**Mahamrityunjoy Sword**

This sword or axe or Trisul containing replica of Ishwar's angels becomes "Mahamrityunjoy", i.e., a guarantee against accidental disaster. Any one who keeps any one of these items at home and master the art of using these sword or axe or Trisul will be blessed by Ishwar to be healthy, wealthy, successful & very powerful.




Badrinath Dham existing since the time of Veda is the oldest Hindu shrine (Altitude 3133 M).

The Holy Book of Hindu religion has dealt with Veda, Gita, Manusanghita, Smriti Shastras etc, in capsule form. For a Hindu family person, this much knowledge about Hinduism is minimum requirement & is almost adequate.

Pandit Pradip Ramnath, Priest of Badrinath Dham



Indian Space Research Organisation Ministry of Science & Technology, India.

Every chapter of The Holy Book of Hindu Religion bears the stamp of a scientific mind and eternal human values. I recommend to all the young people to go through the chapters like Idol Worship, Caste System & Ten Incarnations of Vishnu etc. This book covers almost 90% of the knowledge required for an ordinary person to understand the strength of this humanist religion.

Dr Samiran Das, Space Scientist , ISRO,INDIA




Kedarnath Dham existing since the time of Mahabharat is the holiest Hindu shrine (Altitude 3584M).

I have liked The Holy Book of Hindu Religion. I think that all Hindus should read this book.

Pandit MahendarSukla, Priest of Kedarnath Dham



Indian Institute of Technology, Kharagpur, Ministry of Human Resource Development, India.

Throughout my life I served science and neither had time nor had any interest to read scriptures. Recently I studied The Holy Book of Hindu Religion. It was a turning point. Had I read this book during my student days, I would have surely achieved much more in life.

Prof. Dr. B.B.Ghosh, I.I.T. Kharagpur

ISBN 81-903418-7-1